సమావేశము - IV
వాల్యూము - I
నెం. 5

వెల : రూ. 115-00
17 సెప్టెంబరు, 2019
మంగళవారం,
(శక సం. 1941,
భాద్రపదం బ. - 3)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజి. నెం.
1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	వాయిదా ప్రతిపాదనలు	...	18
3.	ప్రభుత్వ బిల్లు - పురపాలికల బిల్లు, 2019	...	19
4.	జీరో అవర్	...	19
5.	2019-2020 సంవత్సరానికి వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెట్) క్రింద పేర్కొన్న గ్రాంట్ల మంజూరు కొరకు :	...	30

1. పురపాలక మరియు పట్టణాభివృద్ధి
2. పంచాయతీరాజ్
3. గ్రామీణాభివృద్ధి
4. రోడ్లు మరియు భవనములు
5. భారీ మరియు మధ్యతరహా నీటిపారుదల
6. చిన్నతరహా నీటిపారుదల
7. ఇంధనం

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ బి. కమలాకర్
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(నాలుగవ సమావేశము - ఐదవ రోజు)

మంగళవారము, సెప్టెంబరు 17, 2019

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR. SPEAKER:- Please resume your seats. Now, we will take up Question Hour.

ప్రశ్న నెం. 24 (31)

సర్వశ్రీ చల్లా ధర్మారెడ్డి, బాల్కసుమన్, కోనేరు కోనప్ప, ఎమ్మెల్యేలు:- వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్ శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రైతు బంధు పథకం క్రింద ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహయాన్ని కల్పిస్తున్న విషయం వాస్తవమేనా, అయినచో, ఆ వివరములెవ్వి;

(ఆ) ఇటీవల ప్రభుత్వం ఆ పథకం క్రింద రైతులకు కల్పిస్తున్న పెట్టుబడి సహాయాన్ని పెంచిన విషయం వాస్తవమేనా; అయినచో ఆ వివరములెవ్వి;

(ఇ) ఈ పథకం వల్ల లబ్ధి పొందుతున్న రైతులెంతమంది; మరియు

(ఈ) సదరు పథకం కొరకు ఖర్చుచేస్తున్న నిధుల మొత్తం ఎంత?

వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖా మంత్రి (శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి):- (అ) అవునండీ.

2018-19వ సంవత్సరములో రైతు బంధు పథకం క్రింద ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ.4000/-ల చొప్పున, ఏడాదికి రూ.8000/-లను పెట్టుబడికి మద్దతుగా రైతులకు అందచేయడమైనది.

(ఆ) అవునండీ.

2019-20వ సంవత్సరానికి గాను రైతు బంధు పథకం క్రింద ప్రతి సీజనుకు ఎకరానికి 4000/-రూపాయల నుండి 5000/- రూపాయలకు పెంచి, ఏడాదికి 10,000/- రూపాయల చొప్పున పెట్టుబడికి మద్దతుగా రైతులకు అందచేయుచున్నాము.

(ఇ) 2018-19వ సంవత్సరానికి గాను 51లక్షల 50వేల రైతులకు అందచేశాము. 2019-20వ సంవత్సరానికి గాను ఖరీఫ్ సీజనుకు 56లక్షల 76వేల రైతులకు అందచేయుచున్నాము.

(ఈ) 2018-19వ సంవత్సరం ఖరీఫ్ మరియు రబీ సీజన్‌లు కలిపి 10వేల 505 కోట్ల రూపాయలను రైతలకు అందచేయడం జరిగింది. 2019-20వ సంవత్సరం ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు గాను 7వేల 254కోట్ల రూపాయల అందచేయుచున్నాము.

శ్రీ బాల్కసుమన్:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పినట్టుగా రైతుబంధు పథకానికి సంబంధించి ఖరీఫ్ సీజన్‌లో కొంతమందికి డబ్బులు రాలేదని మా నియోజకవర్గంలోగాని, ఇతర నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు రైతులు నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో రైతుబంధు పథకం ద్వారా డబ్బులు రాని వారికి ఎప్పటిలోగా చెల్లిస్తారు? ఏదైనా కటాఫ్ తేది ప్రభుత్వం పెట్టుకుందా తెలియజేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. "రైతుబంధు" పథకం మంచి పథకమని

ఐక్యరాజ్యసమితి కూడా కొనియాడింది. గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో తమరు గతంలో వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ పథకం ప్రారంభమయ్యింది. ఈ పథకం వల్ల రాష్ట్ర రైతాంగానికి పెద్దఎత్తున మేలు కలుగుతుంది. రైతుబంధు పథకాన్ని ఐదు ఎకరాలకు, పది ఎకరాలకు పరిమితం చేస్తారని బయట కొన్ని వార్తలు వింటున్నాం. అవి వాస్తవమేనా? తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

మన రాష్ట్రప్రభుత్వం చేపట్టిన "రైతుబంధు" కార్యక్రమాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం "ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన" అనే కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు నీతి ఆయోగ్ సమావేశంలో గానీ, ప్రధాన మంత్రిగారిని కలిసిన పలు సందర్భాల్లో దేశ రైతాంగం కోసం కేంద్ర ప్రభుత్వంగా మీరు కూడా కొంత సహాయం చేయాలని, మేము చెప్పామని గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాల్లో చెప్పారు. మనం చేపట్టిన రైతు బంధు కార్యక్రమాన్ని అనుసరించుకొని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కొత్త పథకాన్ని తీసుకువచ్చారని మనకు తెలుసు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కార్యక్రమం ద్వారా రైతులకు రెండు, మూడు విడతలుగా రెండు వేల రూపాయలు ఇవ్వడానికి దానిలో రకరకాలు ఆంక్షలు ఉన్నాయి. అయినప్పటికి దాని ద్వారా రాష్ట్రంలో ఎంత మంది రైతాంగానికి ఆ పథకం ద్వారా లబ్ధి చేకూరింది. రైతుబంధు పథకం ద్వారా ఎంత మంది రైతులకు లబ్ధి చేకూరింది. రైతుబంధు పథకానికి, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకానికి తేడాలను గౌరవ మంత్రివర్యులు తమరి ద్వారా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు కోనప్ప:- అధ్యక్ష, రైతుబంధు పథకం భారతదేశం మొత్తం కొనియాడిన పథకం. ఐక్య రాజ్యసమితి కూడా ఈ పథకాన్ని ప్రశంసించింది. ముఖ్యంగా మా నియోజకవర్గంలో భూ ప్రక్షాళన రికార్డులు సరి చేసే సందర్భంలో చాలా మంది రైతులకు పాస్ బుక్‌లు అందలేదు. దానివల్ల చాలా మంది రైతులకు రైతుబంధు పథకం పూర్తిగా రైతులకు చేరడం లేదు. ముఖ్యంగా చింతలమానేపల్లి మండలంలో 30శాతం రైతులకు భూ ప్రక్షాళన పూర్తి కాక రైతులు లబ్ధి పొందడం లేదు. దయచేసి మంత్రివర్యులు ఈ సమస్యను పరిష్కారం చేసి అక్కడి రైతులకు లబ్ధి చేకురే విధంగా ఆదేశాలు ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

10.10 ఉ. **శ్రీ నోముల నర్సింహయ్య:-** అధ్యక్షా, రైతులకు రాయితీలు ఇవ్వడం కోసం కేంద్ర ప్రభుత్వం కూడా మనం అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని ఆసరాగా చేసుకొని ఒక కార్యక్రమం చేపట్టింది. దాన్ని ఎవరు ప్రాసెస్ చేస్తున్నారు? ఎవరి ద్వారా డబ్బులు ఇవ్వడానికి అవకాశం ఉంది? కేంద్ర ప్రభుత్వం నేరుగా ఇస్తోందా లేక మన వ్యవసాయ శాఖను అనుసరించి ఇస్తున్నారా? వాటి వివరాలను ఇవ్వండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతులకు చాలా గొప్ప ఊరట కలుగుతోంది. చాలా మంది రకరకాలుగా గొప్పలు చెప్పుకొని వాళ్లకు ఓట్లు వస్తాయని అనుకున్నారు. ఒక విషయం చెబుతాను. మర్రిరెడ్డి గూడెంలో ఇద్దరు పెద్ద రైతులు ఏమన్నారంటే, ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి ఇటువంటి పని చేయలేదు, మా వాడైనా మీ వాడైనా. కేసీఆర్ గారు రైతులందరికీ ఒక గొప్ప కార్యక్రమం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకానికి సంబంధించిన ప్రాసెస్ ఏమిటి? కోనప్ప గారు అడిగిన ప్రశ్న నన్ను కూడా వేధిస్తోంది. చాలా మందికి పాసుపుస్తకాలు రాలేదు. అన్ని హక్కులుండి కూడా రకరకాల పేర్లతో గిరిజనులకు సంబంధించిన పాసుపుస్తకాలు నిరాకరించబడుతున్నాయి. వాళ్లకి ఇస్తారా ఇవ్వరా? ఏమి చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ బానోత్ శంకర్‌నాయక్:- అధ్యక్షా, భారతదేశంలో ఏ పాలకులు, ఏ ప్రభుత్వం చేయని విధంగా మన ప్రియతమ నాయకులు రైతుబంధు పథకాన్ని అమలు చేస్తున్నారు. భారతదేశంలో రైతే రాజు, రైతే వెన్నెముక అంటారు, అలాంటి రైతు బాగుండాలని రైతుబంధు, రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టి, రైతుబంధు క్రింద పెట్టుబడి సహాయంగా ఎకరానికి సంవత్సరానికి రూ.10వేలు ఇవ్వడం చాలా సంతోషం. నా నియోజకవర్గంలోని రైతులలో ట్రైబల్స్ ఎక్కువ. అయోధ్య, ఆమనగల్, మల్యాల వంటి గ్రామాలలో ఎంజాయ్‌మెంటు సర్వేలు జరిగిన తర్వాత కూడా చాలా ఇబ్బందికరంగా ఉంది. కొన్ని గ్రామాలలో రైతులు చనిపోవడం జరిగింది. పాసుపుస్తకాలు లేవని వారికి రైతు బీమా వర్తింపజేయలేదు. రైతుబంధు స్కీమును పదెకరాలకు రెస్ట్రిక్ట్ చేస్తే బాగుంటుంది. నాకు కూడా వంద ఎకరాల భూమి ఉంది. కానీ ఈ విషయంలో

ఏదో ఒకటి చేస్తే ప్రభుత్వానికి, అందరికీ బాగుంటుంది. పోడు భూములకు సంబంధించి వెంటనే పాసుపుస్తకాలు జారీ చేయడానికి చర్యలు తీసుకొని వారికి కూడా న్యాయం చేస్తారని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సుంకె రవిశంకర్:- అధ్యక్షా, ధన్యవాదాలు. తొలకరి జల్లులు పడగానే పెట్టుబడి సాయం కోసం గతంలో షావుకారు దగ్గరకు పోయి అప్పు చేసేది రైతన్న. ఈ దేశానికి అన్నం పెట్టే రైతు, వెన్నెముకైన రైతన్న అప్పు చేసి పంటలు పండించే దుస్థితి ఉండేది. ముఖ్యమంత్రి గారు రైతు బిడ్డ కనుక రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్ కనుక పెట్టుబడి సాయం క్రింద రైతుకు ఎకరానికి గతంలో నాలుగు వేలు ఇచ్చినా, ఇప్పుడు ఐదు వేలు ఇస్తున్నారు. రైతే రాజుగా ఉండాలనే లక్ష్యం, ధ్యేయంతో పని చేస్తున్న ప్రభుత్వం ఇది. మా చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మార్వోల నిర్లక్ష్యంగా భూ రికార్డుల ప్రక్షాళన సరిగా జరగకపోవడం వల్ల, వివిధ కారణాలతో రైతులు చనిపోయినా వారికి రైతు బీమా వర్తించని పరిస్థితి ఉంది. మన పథకాన్ని కాపీ కొట్టి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం తీసుకొచ్చింది. ఈ పథకం క్రింద మొత్తం కేంద్రమే ఇస్తుందా లేక మన ప్రభుత్వం కూడా ఏమైనా ఇస్తుందా? ఎంతవరకు మనం ఇస్తున్నామో చెప్పాలని కోరుతున్నాను. మన ప్రభుత్వం రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా ఖర్చు చేస్తోందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోడెం వీరయ్య:- అధ్యక్షా, తమరి ద్వారా వ్యవసాయ శాఖామంత్రి గారిని సూటిగా అడిగేది ఒక్కటే. గిరిజన ప్రాంతాలలో ఉన్న చాలా మంది ట్రైబల్ రైతులకు పట్టా పాసుపుస్తకాలు రాలేదు. అక్కడ ఇప్పటి వరకు ఒక టెర్మ్ మాత్రమే రైతుబంధు పథకాన్ని వర్తింపజేశారు. రైతుబంధు డబ్బులు ఇప్పటి వరకు రాక రైతులందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. భద్రాచలం, ములుగు ఏరియా అంతా షెడ్యూల్ ఏరియా కాబట్టి ఆ గిరిజన రైతులందరికీ ఎప్పటి లోగా పట్టా పాసుపుస్తకాలు ఇచ్చి, రైతుబంధు పథకాన్ని వర్తింపజేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు:- అధ్యక్షా, ధన్యవాదాలు. నా నియోజకవర్గంలో చారకొండ మండలంలో సిరిసనగండ్ల సీతారామస్వామి దేవాలయం ఉంది. టెంపుల్‌కి సంబంధించిన ఎండోమెంట్ భూములను అక్కడ ఉండే దళిత, బంజారా జాతి వ్యవసాయదారులు ఎంతో కాలంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. వాళ్లకు ఆ భూములపై హక్కులు లేని కారణంగా రైతుబంధు పథకం వర్తించడం లేదు. వారు దీర్ఘకాలంగా ఆ భూముల్లో వ్యవసాయం చేస్తున్నారు కాబట్టివారికి కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలి.

మా నియోజకవర్గంలో పదర కొత్త మండలం. అలాగే లింగాల మండలం ఉంది. ఈ రెండు మండలాలలో ఫారెస్టు, రెవెన్యూ వివాదాలు ఏర్పడి 40 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న భూములకు సంబంధించి వివాదం ఏర్పడి అక్కడ కూడా రైతుబంధు పథకాన్ని వర్తింపజేయడం లేదు. వాళ్ల పొసెషన్ ఆసరాగా చేసుకొని రైతుబంధు పథకాన్ని వారికి కూడా వర్తింపజేస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా పెద్ద ఆశయంతో, ఎక్కడా అవినీతి జరగకుండా ఉండాలని చేపట్టిన కార్యక్రమం ఇది. చాలా చోట్ల రెవెన్యూ ఉద్యోగులు అభాసుపాలయ్యారు. ఈ భూముల దగ్గర ఎంతోమంది రైతులను ఉద్యోగులు అవస్థలు పెట్టారు. వారి పేరు మీదున్న భూములను వీరి పేరు మీద, తర్వాత పోయి డబ్బులు ఇస్తే మళ్లీ వాళ్ల పేరు మీద చేయడం జరిగింది. దాని మీద మంత్రిగారు కొంచెం దృష్టి పెట్టాలని కోరుతున్నాను. మున్సిపాలిటీల ప్రక్కన ఉన్న రైతుల భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వలేదు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా, వాళ్లు కూడా రైతులే కాబట్టి, మున్సిపాలిటీకి కిలోమీటరు, కిలోమీటరున్నర దూరం వరకున్న భూములకు ఇవ్వకపోయినా, ఇంకా దూరంగా ఉన్న భూములకైనా పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సర్వశ్రీ బాల్కసుమన్ గారు, కోనప్పగారు, శంకర్‌నాయక్ గారు, శంకర్ గారు, బాలరాజు గారు, నోముల నర్సింహయ్య గారు, విద్యాసాగర్ గారు, పోడెం వీరయ్య గారు అందరూ అడిగిన ప్రశ్నలకు సమగ్రంగా సమాచారం ఇస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం క్రింద అనేక రకాల షరతులున్నాయి. అయితే

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి రైతుబంధు పథకానికి షరతులు ఏమీ లేవు. కేవలం రైతు అయి ఉండాలి. సిసిఎల్ఏ దగ్గర నమోదై, కొత్త పాసుబుక్ రైతు వద్ద ఉండాలి. భూమితో నిమిత్తం లేదు. ఒక గుంట కావచ్చు, లేదా ల్యాండ్ సీలింగ్ యాక్ట్ పరిధిలో ఉన్న మొత్తం భూమి కావచ్చు, ఎంత ఉన్నా ప్రతి రైతుకూ ఇవ్వడం జరుగుతోంది. అధ్యక్షా, తమరు వ్యవసాయ శాఖామంత్రిగా ఉన్నప్పుడే ఈ రైతుబంధు పథకాన్ని ప్రారంభించబడి, దేశంలో కానీ ప్రపంచంలో కానీ అనేక అభినందనలు పొందుతున్న గొప్ప పథకం ఇది. ఆ విషయం మీకు, గౌరవ సభ్యులందరికీ తెలుసు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం క్రింద కేవలం రూ.6వేలు మాత్రమే ఇస్తారు, అది కూడా మూడు ఇన్‌స్టాల్‌మెంట్లలో ఇస్తారు. ఎవరికి ఇస్తారంటే – ఆ రైతు ఇన్‌కమ్ ట్యాక్స్ పేయర్ అయివుండకూడదు. గవర్నమెంటు ఎంప్లాయిమెంటు ఉండకూడదు. గవర్నమెంటు ఎంప్లాయిమెంటులో 4th class category కన్నా పైన ఉండకూడదు. పెన్షనర్ అయి వుండకూడదు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండకూడదు. ప్రొఫెషనల్స్ లైక్ డాక్టర్స్, ఇంజనీర్స్, లేకపోతే అడ్వకేట్స్ అయివుండకూడదు. ఈ రకంగా అనేక షరతులు పెట్టి మూడు ఇన్‌స్టాల్‌మెంట్లలో ఇస్తున్నారు. మన తెలంగాణ ప్రభుత్వం శ్రమకోర్చి రైతుబంధు, రైతు బీమా కోసం తయారుచేసిన డేటా బేస్‌నే వాళ్ళ ప్రామాణికంగా చేసుకున్నారు. భారతదేశంలో ఈ పథకాన్ని అమలు చేయాలనుకున్నపుడు, వారికి ఏ ఒక్క రాష్ట్రంలో కూడా డేటా లేదు, ప్రాతిపదిక లేదు. రైతుల సమగ్ర సమాచారం తీసుకోవడానికి వారికి అవకాశం లేకపోయింది. తెలంగాణా రాష్ట్రంలో ఉన్న డేటా బేస్‌ను ఆధారంగా చేసుకొని, భారతదేశంలో ఆ పథకాన్ని అమలు చేయడానికి వారికి ఒక వెసులుబాటు కలిగింది. తద్వారా ఈ రాష్ట్రంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం క్రింద 33 లక్షల మంది రైతులను క్వాలిఫై చేస్తున్నట్లుగా నమోదు చేసుకొని ప్రకటించడం జరిగింది. అందులో మూడు ఇన్‌స్టాల్‌మెంట్లకు సంబంధించి ఇప్పటి వరకు మన రాష్ట్రంలో 75 వేల మంది రైతులకు రూ.125 కోట్లు మాత్రమే కేంద్ర ప్రభుత్వం చెల్లింపులు చేసింది.

10.20 ఉ. ఇక్కడ ఒక సంవత్సరంలోనే అంటే గత సంవత్సరం పదివేల కోట్ల రూపాయల పైచిలుకు రైతుబంధు ద్వారా అమలుచేస్తే కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది నామమాత్రం మాత్రమే. మేం విద్యార్థులుగా ఉన్నప్పుడు ఇదే శాసనసభలో స్వర్గీయ నర్రా రాఘవరెడ్డి గారు మాట్లాడిన క్రమంలో సరైన కేటాయింపులు లేని సందర్భం గురించి ఉదాహరణకు వారు ఒక సామెత చెప్పేవారు. ఊరంతటికీ ఒక కోడి అంటే ఇంటికొక రెక్కవచ్చింది అన్నట్లుగా ఉంటుందని చెప్పేవారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి కింద అందిస్తున్న ఆర్థిక సహాయం ఆ తీరుగా ఉంది తప్పితే సంతృప్తి కలిగించేది కాదు, ఆదుకునేది కాదు, అవసరాలకు వచ్చేది కాదు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అయిదెకరాల భూమి ఉండే రైతుకు రైతుబంధు పథకం ద్వారా సంవత్సరానికి రూ.50వేలు వస్తుంది. ఏడెకరాల లోపు భూమి ఉండే ఏ రైతుకైనా సరే ఆసరా పథకానికి అర్హత వస్తుంది. ఆ విధంగా అయిదెకరాల భూమి కలిగిన వ్యవసాయదారునికి రైతుబంధు పథకం కింద రూ.50వేలు కేసీఆర్ గారి ప్రభుత్వం ఇవ్వడంతోబాటు నెలకు రూ.2016 చొప్పున ఆసరా పెన్షన్ వస్తున్నదంటే సంవత్సరానికి రూ.24వేల పైచిలుకు వస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు 92 శాతం మంది సన్న, చిన్నకారు రైతులు ఉన్నారు. అందులో ఉండే అత్యధికులు ఆసరా పెన్షన్‌కు అర్హులుగా ఉన్నారు. అంటే రైతుబంధుతోబాటు ఆసరా పెన్షన్ ద్వారా కూడా లబ్ధి జరిగి సగటున అయిదెకరాల భూమి ఉండే రైతుకు రాష్ట్రంలో రూ.75వేలు సాలీన తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం మొక్కుబడిగా ప్రవేశపెట్టిన కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద మూడు కిస్తులలో ఇస్తున్న 6వేల రూపాయలు ఏ మూలకు సరిపోయేది కాదు. అయినా కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తులో కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని అమలు చేస్తుందని కేసీఆర్ గారి ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టలేదు. మన రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని అమలుచేయడాన్ని చూసిన తర్వాతనే కేంద్ర ప్రభుత్వం కంటితుడుపు చర్యగా కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని అమలుచేస్తే దేశవ్యాప్తంగా వారి ప్రభుత్వానికి లబ్ధి చేకూరు తుందనే దూరదృష్టితో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు తప్ప నిజంగా నిండు మనసుతో దేశంలోని రాష్ట్రరైతాంగాన్ని అభివృద్ధి కోసం

తీసుకొచ్చిన పథకం కాదు. భవిష్యత్తులో రైతుబంధు పథకాన్ని ఏమైనా లిమిట్ చేస్తారా అనే ప్రశ్నను గౌరవ సభ్యులు అడిగారు. సాక్షాత్తూ గౌరవ ముఖ్యమంత్రిగారే మొన్న 9వ తారీఖునాడు బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలోనే వారు నిండు శాసనసభలో ప్రకటించడం జరిగింది. రైతుబంధు, రైతు బీమా ఇప్పుడున్న నార్మ్స్ ప్రకారమే భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని చెప్పారు. కాబట్టి ఎలాంటి సంశయం ఉండాల్సిన అవసరం లేదు. కొద్ది మంది బయట అపోహలు సృష్టించే ప్రయత్నం చేసినా దానిని విశ్వసించవద్దని, ముఖ్యమంత్రి గారి మాటకు మించిన శాసనం ఈ రాష్ట్రంలో లేదు, పైగా నిండు శాసనసభలో ఇచ్చిన మాట కాబట్టి దయచేసి దానిని పరిగణనలోనికి తీసుకోవాలని కోరుతూ, మిగిలిన రైతుబంధు పథకానికి సంబంధించి ఇంకా ఎంత మందికి ఇవ్వాలన్నారు. ఈ ఖరీఫ్‌లో వేం ఇవ్వదల్చుకున్నది 7వేలా 254 కోట్ల రూపాయలు. మనం ఇచ్చే ఈ మొత్తాన్ని ఇప్పటికి 4వేలా 380 కోట్లా 89 లక్షలు డిస్ట్రిబ్యూట్ చేశాము. మిగిలిన 2వేలా 578 కోట్లు కేవలం 13 లక్షలా 18వేల మంది రైతులకు రైతుబంధును చెల్లించాల్సి ఉన్నది. దీనిని కూడా వీలైనంత త్వరగా డిస్‌బర్స్ చేస్తామని తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో గానీ దేశంలో గానీ అత్యంత కీలక రంగం వ్యవసాయమని అందరికీ తెలుసు. మనలాంటి దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి దాదాపు 1966-67వ సంవత్సరం వరకు వ్యవసాయ రంగంలో ఉత్పత్తులనేవి జనాభాకు తగిన మోతాదులలో లేని పరిస్థితులలో ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటే తప్ప ఇక్కడ ఉండే పేదవారి కడుపు నింపలేని దుస్థితి ఆనాడు కొనసాగుతున్న తరుణంలో ప్రపంచవ్యాప్తంగా వచ్చిన కొన్ని మార్పులను బట్టి వ్యవసాయ రంగంలో తీసుకరావల్సిన మార్పులకు సంబంధించి అమెరికా దేశానికి చెందిన ప్రఖ్యాత అగ్రానమస్ నార్మల్ బొర్లాగ్ అనే ప్రఖ్యాత శాస్త్రవేత్త మానవాళి ఎల్లప్పుడు ఆచంద్రతారారకం గుర్తుపెట్టుకోదగిన వ్యవసాయ పరిశోధకుడు, ధన్యుడు, ఆయన ముందుచూపుతో వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మార్పుల వల్ల, ఆర్కిటెక్చర్, డిజైన్‌లలో చేంజ్ తీసుకరావడం వల్ల సమూలమైన మార్పులు తెచ్చి పొట్టి రకాలను ప్రవేశపెట్టి ప్రపంచమంతా ఇది అనుసరణీయమని చెప్పిన తరువాత భారతదేశంలో అంతర్జాతీయ సస్య విప్లవ పితామహుడు నార్మన్ బర్లాగ్ అయితే ఆ స్ఫూర్తిని అందుకొని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆనాడు భారతదేశంలో స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి కంకణం కట్టుకున్నవారు డా.స్వామినాథన్.

స్వామినాథన్ గారి కృషివల్ల భారతదేశంలో సస్య విప్లవం ముందుకెళ్లి 1966-67 సంవత్సరంలో 50 మిలియన్ టన్నుల ఆహార ఉత్పత్తి ఉన్నటువంటిది ఇప్పుడు మనం ప్రపంచంలో 280 నుంచి 290 మిలియన్ టన్నుల ఆహార ఉత్పత్తి దశకు ఈ భారతదేశం చేరుకున్నది. ఈ పరిస్థితులలో తెలంగాణ ప్రాంతంలో కూడా భూములుండి, పారే నదీ జలాలుండి, కష్టం చేసే మనుషులుండి, అనుకూల వాతావరణముండి కూడా ఈ వనరులు సద్వినియోగం కాక రాష్ట్రానికి, జాతికి ఉపయోగపడే ఉత్పత్తి చెయ్యలేని దురవస్థను చూసిన తరువాతనే ఈ వనరులను సద్వినియోగం చేసుకోవాలంటే దానికి సరైన విధానం ఈ రాష్ట్ర ప్రజల చేతుల్లో ఉండాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని సాధించుకున్నది కేసీఆర్ గారి నాయకత్వం. ఈ మూల సిద్ధాంతాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయాన్ని బలోపేతం చేయాలంటే కేవలం కొన్ని రకాల రాయితీలు మాత్రమే సరిపోవు, సంపూర్ణ మద్దతు రాష్ట్ర రైతాంగానికి ఇవ్వడం మూలంగానే ఈ రాష్ట్ర వ్యవసాయం ముందుకెళుతుందని భావించి రైతుబంధు పథకాన్ని ప్రవేశ పెట్టారు. రైతుబంధు పథకం కేవలం భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే వ్యవసాయ రంగానికి సంబంధించి అత్యద్భుతమైన ఫలితాలు సాధించి ముందుగా ఉన్నామనుకునే దేశాలలో కూడా రైతాంగానికి ఇంత భారీ ప్రయోజనం చేకూర్చే పథకాలు లేవు. అవి కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయి. అందువల్ల ఈ పథకం అమలుకు సంబంధించి కొంత మంది గౌరవ శాసనసభ్యులు ప్రత్యేకంగా ట్రైబల్ ప్రాంతానికి చెందిన వారి గురించి అడిగారు. అటవీ భూములు, పోడు భూములు, ROFRకు సంబంధించిన భూములకు గానీ రెతుబంధు వర్తింపజేసే విషయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. దీని గురించి మొన్న ముఖ్యమంత్రిగారు సభలో ప్రకటించడం జరిగింది. కాబట్టి వారు త్వరలో ఒక విధానపరమైన పాలసీని తీసుకొని ప్రకటిస్తారు. తప్పకుండా ఈ ప్రభుత్వం వారిపట్ల సానుకూల దృక్పథంతో ఉంది. మారుమూల ప్రాంతాలలో

J-132-2

నివసించే ఎస్సీ, ఎస్టీలు అదే విధంగా అటవీ భూముల మీద ఆధారపడే రైతులందరికీ న్యాయం జరగడానికి రైతుబంధు ఫలాలు అందే విధంగా ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు చేపడుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విన్నవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ప్రశ్న నెం. 57 (32)

అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో తరిగిపోయిన అడవులను పునరుజ్జీవింప చేయడానికి ప్రభుత్వం తెలంగాణకు హరితహారం అనే పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఈ పథకం క్రింద ఇప్పటివరకు నాటిన నారు మొక్కల సంఖ్య ఎంత;

(ఇ) వాటిని పరిరక్షించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఈ) ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఉ) ఆ వివరాలు ఏమిటి?

అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):- (అ) అవునండీ. తరిగిపోయిన అడవులను పునరుజ్జీవింప చేయడమనేది తెలంగాణకు హరితహారం క్రింద ఒక కార్యక్రమంగా ఉంది.

(ఆ) తరిగిపోయిన అడవులను పునరుజ్జీవింప చేయడంతోపాటు ఈ కార్యక్రమం క్రింద ఇప్పటివరకు దాదాపు 174.01 కోట్ల నారు మొక్కలను నాటడమైంది.

(ఇ) వీలైనంత మేరకు ట్రీ గార్డులు, నీటిని పోయడం, పహారా, రక్షణలు కల్పించడం ద్వారా మొక్కలను సంరక్షించడానికి ఆయా శాఖలు/ఏజెన్సీలు అన్ని చర్యలను తీసుకుంటున్నాయి. నాటిన మొక్కలలో 85 శాతం మొక్కలు బ్రతికేటట్లు చూడటానికి ప్రస్తుతం పంచాయతీ చట్టానికి అవసరమైన సవరణలు చేయడమైంది.

(ఈ మరియు ఉ) స్థానికంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడంతోబాటు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో భారీయెత్తున ప్రచారాన్ని చేయడమవుతున్నది. ఈ కార్యక్రమాన్ని గత ఐదు సంవత్సరాలుగా నిర్వహించడమవుతున్నది. కళాజాతులు, పేపర్ ప్రకటనలు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా ప్రకటనలు, పోస్టర్లు, స్థానిక స్థాయిలో పరిచయ కార్యక్రమం మొదలైన వాటి ద్వారా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టడమైనది.

శ్రీ పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి చొరవతో తెలంగాణ భూభాగంలో 33 శాతానికి అడవులను పెంచాలనే గొప్ప లక్ష్యంతో తీసుకున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా బ్రహ్మాండంగా 4వ విడత హరితహారం కార్యక్రమం కొనసాగుతున్నది.

10.30 ఉ. అధ్యక్షా, ఇందులో ప్రత్యేకంగా అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి భూములను పరిగణలోనికి తీసుకుంటే 24శాతం అటవీ ప్రాంతం ఉంటే, 11శాతం సామాజిక అడవుల పేరుపైన, ఇతర గ్రామాల్లో గానీ, రోడ్ల వెంబడి గానీ, ప్రభుత్వ భూముల్లో గానీ, చెట్లు నాటడానికి ముందుకు వచ్చిన రైతుల గట్లపైన గానీ, హరితహారం కార్యక్రమం చేసుకొని ప్రత్యేక ప్రణాళికతో ముందుకుపోవడం జరుగుతుంది. ప్రత్యేకంగా ఇప్పటివరకు నాలుగు విడుతలుగా కొనసాగుతున్న హరితహారంలో నాటిన మొక్కల్లో ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారంగా దాదాపుగా 65 నుండి 70శాతం సర్వైవ్ అవుతున్నాయని చెబుతున్నారు, సంతోషం. కానీ, ముఖ్యంగా 33శాతం అడవులు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమంలో 24శాతం అటవీ ప్రాంతానికి సంబంధించిన భూములు ఉంటే, 11 శాతమే మిగతా తెలంగాణ భూభాగమంతా మనం ప్రయత్నం చేస్తున్నాము. దానికి శాఖలు, ప్రజాప్రతినిధులు క్రిందిస్థాయి ప్రజల నుండి మొదలుకుంటే గౌరవ ముఖ్యమంత్రి స్థాయి వరకు ఒక ఉద్యమంగా చేపట్టి పవిత్ర లక్ష్యంతో అందరు పాల్గొంటున్నారు. వంద శాతం ఇది నెరవేర డానికి నా సూచన ఏమిటంటే, పోడు వ్యవసాయం చేసుకునే రైతులెవరైతే తెలంగాణ రాకముందు వరకు కూడా అదే భూమిని నమ్ముకొని ఇతర ప్రాంతాల్లో భూములు లేనటువంటి గిరిజనులు గానీ, గిరిజనేతరులు గానీ, చిన్న, సన్నకారు రైతులు గానీ, పోడుపై ఆధారపడుతున్న వారు ఎవరైతే ఉన్నారో, వారి సమస్య కూడా పరిష్కరిద్దామని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక భరోసా ఇచ్చారు.

ఆ భరోసాతో వేలమంది అటవీప్రాంత గ్రామాల్లో నివశించేవారు భరోసాగా ఉన్నారు. అందుకు వారికి సభ ద్వారా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

కాబట్టి, పోడు భూముల్లో కూడా హరితహారం కార్యక్రమం చేపట్టడం ద్వారా పోడు భూమిలో పెట్టిన హరితహారం ద్వారా ఆర్థికపరంగా వారి ఆదాయం పెంచుకొని కుటుంబం బ్రతికేటువంటి, జీవనోపాధి ఇచ్చే చెట్లను పెంచడం ద్వారా వారికి మాత్రమే వాటిపై హక్కును కల్పించాలి. హక్కులు కూడా అనేక రకాలుగా కల్పించవచ్చు. చెట్టుపై హక్కును తప్పకుండా ఇవ్వవచ్చు. భూమిపై హక్కులివ్వడం వేరు. చెట్లను ఇచ్చి ఉపాధినిచ్చే హక్కులివ్వడం వేరు. కాబట్టి పండ్ల చెట్లను గానీ, సర్వ్‌డ్ గానీ, సుబాబులు గానీ, ఇతర యూకలిప్టస్ లాంటివి. అంటే ప్రతి సంవత్సరం కూడా పంటను కోసుకొని అమ్ముకుంటే డబ్బులు వచ్చి వారు బ్రతికేటువంటి అవకాశం ఉన్నటువంటి చెట్లను సరఫరా చేయడం ద్వారా ఈ సమస్యను తప్పకుండా 100శాతం అచీవ్ అవుతామని చెప్పి నా విశ్వాసం. కాబట్టి, నా ఈ సూచనను పరిశీలించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. మెతుకు ఆనంద్:– అధ్యక్షా, వికారాబాద్‌లో డాక్టర్‌గా ఉన్నటువంటి నాకు మొట్టమొదటిసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి శాసనసభకు రావడానికి కారణమైనటువంటి గౌరవనీయులు, పెద్దలు శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారికి, అదేవిధంగా నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించి శాసనసభకు పంపించినటువంటి మా వికారాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ, మొట్టమొదటిసారిగా నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన తమరికి శిరస్సువంచి నమస్కరించి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

హరితహారం కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని తెలియజేస్తున్నాను. చెట్లు నాటించెను అని అశోకుడు చరిత్రలో ఏవిధంగానైతే నిలిచిపోయారో అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చరిత్రలో నిలిచిపోతారని తెలియజేస్తున్నాను. మొన్నటివరకు నేను డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తున్న సందర్భంలో చాలా రోగాలు కలుషితమైన గాలితో, కలుషితమైన నీటితో వస్తాయనేది గమనించాను. అందుకే ప్రభుత్వం ప్రజలకు మంచినీరు అందించాలనే ఒక మంచి ఉద్దేశంతో మిషన్ భగీరథ కార్యక్రమం తీసుకోవడాన్ని నేను హర్షిస్తున్నాను. అట్లాగే మంచి ఆక్సీజన్ అందించాలనే ఉద్దేశంతో చెట్లను నాటాలని హరితహారం కార్యక్రమం తీసుకోవడం జరిగింది. భవిష్యత్ పరిస్థితులు గమనిస్తే ఆక్సీజన్ క్లబ్‌లు వెలిసే పరిస్థితి ఉంది. కాబట్టి, ఇంతమంచి కార్యక్రమం తీసుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను.

అదేవిధంగా మనిషిసగటున ఒకరోజు మూడు సిలిండర్లకు సరిపోయేంత ఆక్సీజన్‌ను పీల్చే అవకాశం ఉంది. యావరేజ్‌గా ఒక్కసిలిండర్ ధర రూ.700/– తీసుకున్నా, మూడు సిలిండర్లకు దాదాపు రూ.2100/–లు ఖర్చయ్యే అవకాశం ఉంది. అట్లాగే సంవత్సరానికి రూ.7,66,000/– అయ్యే అవకాశం ఉంది. అదేవిధంగా ఒక మనిషి సగటున 65 సంవత్సరాలు బ్రతికితే వారికి సుమారు రూ.5కోట్లు ఖర్చు అవుతుంది.

లక్షల కోట్ల మొక్కలు నాటుతున్నప్పటికీ, వాటిని సంరక్షించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తెలియజేయాలని కోరుతున్నాను. మా నియోజకవర్గ పరిధిలోని అనంతగిరి అడవుల్లో రీజువనేషన్ కార్యక్రమాలు ఏమైనా చేపడుతున్నారా తెలియజేయాలని కోరుతున్నాను. చాలా చోట్ల ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేస్తున్నప్పటికీ, కొన్ని చోట్ల నాటుతున్న చెట్లకి కంపలు పెడుతున్నారు. కానీ, ఏదైనా అనుకోని సందర్భంలో వాటికి నిప్పంటితే అటువంటి సందర్భంలో నాటిన మొక్కలు కూడా కాలిపోకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

అట్లాగే భవన నిర్మాణ అనుమతులు కోరుతున్నప్పుడు తప్పనిసరిగా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలనే నియమం ఎలా అయితే పెట్టారో, అదే క్రమంలో ఇన్ని మొక్కలు నాటితేనే భవన నిర్మాణ అనుమతులిస్తామనే మాట ఏమైనా ఉందా, ఒకవేళ లేకపోతే భవిష్యత్తులో ఏమైనా పెట్టే అవకాశం ఉందా తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే మొక్కలను మంచిగా పెంచేవారికి ఏమైనా ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీ బాల్కసుమన్:– నల్లమల అడవుల్లో యురేనియం త్రవ్వకాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని నిన్ననే గౌరవ మంత్రివర్యులు శాసనసభలో ఒక అద్భుతమైన తీర్మానాన్ని పాస్ చేసుకోవడం జరిగింది. అందుకు వారిని

అభినందిస్తున్నాను. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నల్లమల అడవులున్నాయి, అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో Kawal Tiger Reserve Forest ఉంది. కాబట్టి, ఈ రెండు పెద్ద అడవుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో తెలియజేయాలని కోరుతున్నాను. నల్లమల్ల అడవుల సంరక్షణ విషయంలో అక్కడ నివసిస్తున్న చెంచులకు గానీ, ప్రజానీకానికి గాని ఆత్మస్థైర్యం నింపే విషయంలో ప్రత్యేకంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో తెలియజేయాలని కోరుతున్నాను. ఈ మధ్యకాలంలో యురేనియంపై కొంత చర్చ జరిగింది కాబట్టి, అచ్చంపేట శాసనసభ్యులు శ్రీ గువ్వల బాలరాజు గారు దానిని తీవ్రంగా వ్యతిరేకించారు కాబట్టి, వారి నియోజకవర్గం పరిధితో స్పెషల్ డ్రైవ్ క్రింద హరితహారం కార్యక్రమం చేపట్టే అవకాశాలు ఏమైనా ఉన్నాయా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ మెతుకు ఆనంద్ గారు మరియు శ్రీ బాల్కసుమన్ గారు మాట్లాడుతూ, హరితహారంపై కొంత సమాచారాన్ని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత అడవులు తరిగిపోతున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని మంచి నీరు, స్వచ్ఛ మైన గాలి, మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ హరితహారం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ నాలుగు సంవత్సరాల్లో దాదాపు 230కోట్ల మొక్కలను నాటడం ద్వారా రాష్ట్రంలో గ్రీన్ కవరేజ్ ఏరియా 24శాతం నుండి 33 శాతానికి పెంచాలనే లక్ష్యాన్ని పెట్టుకోవడం జరిగింది. ఇప్పటికే దాదాపు 174.74కోట్ల మొక్కలు నాటడం జరిగింది. అటవీ ప్రాంతాల్లో 20కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం పెట్టుకోగా, 16,943,000కోట్ల మొక్కలు నాటడం జరిగింది. క్షీణించిన అడవుల పునర్జీవనంలో భాగంగా 80కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం పెట్టుకోగా, 25.970కోట్ల మొక్కలు నాటడం జరిగింది. అటవీ ప్రాంతానికి వెలుపల ఉన్న భాగంలో 120కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం పెట్టుకోగా, 125.526కోట్ల మొక్కలు నాటడం జరిగింది. జిహెచ్ఎంసి పరిధిలో 3కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం పెట్టుకోగా, 2.612కోట్ల మొక్కలు నాటడం జరిగింది. హెచ్ఎమ్‌డిఎ పరిధిలో 7కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం పెట్టుకోగా, 3.733కోట్లు నాటడం జరిగింది. మొత్తానికి ఈ హరితహారం కార్యక్రమం క్రింద ఖర్చు పెట్టిన వ్యయం రూ.3,765.30కోట్లు MGNREGS ద్వారా రూ.2407.49కోట్లు, అటవీ శాఖ ద్వారా రూ.1134.54కోట్లు, జిహెచ్ఎంసి ద్వారా రూ.59.24కోట్లు, హెచ్ఎండిఏ ద్వారా రూ.164.03కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

10.40 ఉ. అటవీ శాఖ ఇప్పటివరకు సాధించిన లక్ష్యాలు క్షీణించిన అడవుల పునరుజ్జీవనము, చేయవలసిన పనుల జాబితాను రూపొందించాము. సభ్యులు డాక్టర్ ఆనంద్‌గారు కోరినట్లు ఈ క్షీణించిన అడవుల పునరుజ్జీవ కార్యక్రమాన్ని తప్పకుండా చేపట్టడం జరుగుతుంది. సరిహద్దు రక్షణ మరియు ఫైర్ లైన్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. వేసవికాలంలో ఆకులు రాలినప్పుడు, అగ్నిప్రమాదాలు జరిగి, అంటుకుంటే ఆ మంటలు వ్యాపించకుండా, ఎక్కడికక్కడ ఫైర్‌లైన్స్ ఏర్పాటుచేసి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కలుపు తీయడం, తీగలు కత్తిరించడం, నేల మరియు తేమ పరిరక్షణ పనులు కూడా చేపట్టడం జరుగుతుంది. ఇప్పటివరకు సాధించిన విజయాలు, క్షీణించిన అడవుల పునరుజ్జీవనం 2.65 లక్షల హెక్టార్లు, పశువుల నివారణ కొరకు కందకాలు తవ్వినది 8,287 కిలోమీటర్లు. అటవీ అగ్ని నివారణ 6875 కిలోమీటర్లు. 28.97 కోట్ల రూట్ స్టాక్స్‌కి చికిత్సలు అందించబడినాయి. హెక్టారుకి సగటున 981 రూట్‌స్టాక్స్‌కి చికిత్స చేయబడినాయి. ఇతర విజయాలు ఇప్పటివరకు పెంచిన మొత్తం బ్లాక్ తోటలు 28,862 హెక్టార్లు, 7,409 కిలోమీటర్ల ఎవెన్యూ తోటలు పెంచబడినాయి. 77 అర్బన్ పార్కులు పెంచడానికి నిర్ణయించగా, వాటిలో 30 ఇప్పటికే పూర్తయినాయి. హెచ్ఎండిఏ పరిధిలో పట్టణ అటవీ ప్రాంతాలు మొత్తం 102, అందులో 188 బ్లాకులు ఉన్నాయి. అదే విధంగా హెచ్ఎండిఏ పరిధిలో 59 అటవీ ఉద్యానవనాలు అభివృద్ధి చేయబడినాయి.

ఈ విధంగా అడవుల పెంపుదలకు ప్రతి సంవత్సరం వంద కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో రోడ్లకు ఇరుపక్కల మరియు కొత్త చట్టం ప్రకారం గ్రామాలలో 85 శాతం మొక్కలను బతికించాలని 30 రోజుల కార్యక్రమాన్ని చేపట్టి, గ్రామ సర్పంచ్‌లు మరియు ఇతర ప్రజాప్రతినిధులందరి భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. మున్సిపాలిటీ

వార్డుల్లో కూడా నాటిన మొక్కల్లో 85 శాతం రక్షించాలని చట్టం చేయడం జరిగింది. అలాగే ఈ పోడు భూముల విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే సభలో చెప్పడం జరిగింది. ఈ విషయంలో త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఆ తరువాత ఈ పోడు భూములలోకి ఇతరులెవరూ వెళ్లకుండా చర్యలు తీసుకుంటూ, గిరిజనులకు ఉపయోగపడే మొక్కలను ఈ పోడు భూములలో పెంచుకోవడానికి వీలుగా, వారికి మొక్కల పంపిణీ జరుగుతుంది. గ్రామ పంచాయతీ పరిధిలోనే నర్సరీలను అభివృద్ధి చేసుకోవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎవరికి ఏ మొక్కలు అవసరమవుంటాయో వాటిని గ్రామపంచాయతీల ద్వారా నర్సరీలను డెవలప్ చేసుకుని అటవీ క్షేత్రాలు మరియు పోడు భూముల్లో ఈ మొక్కలను ఏర్పాటుచేసుకున్నట్లయితే, గిరిజనుల జీవనోపాధికి ఉపయోగపడే అవకాశముంటుంది.

అదే విధంగా గౌరవసభ్యులు శ్రీ బాల్కసుమన్‌గారు కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ మరియు నల్లమల అడవులలో యురేనియం తవ్వకాల గురించి చెప్పారు. ఆ విషయమై ఇటీవలే సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. వాటి పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ఎటువంటి ఒత్తిడి తీసుకువచ్చినాగాని, వాటికి అవకాశం ఇవ్వకుండా మనందరం కలిసి అడవులను రక్షించుకునే ప్రయత్నం చేద్దామని తమరి ద్వారా సభకు తెలియజేసుకుంటున్నాను.

MR. SPEAKER:- LAQ No. 11 (33) is postponed at the request of the Hon'ble Member. Now, Question No.88.

ప్రశ్న నెం.88 (34)

సర్వశ్రీ గువ్వల బాలరాజు, ఆశన్నగారి జీవన్ రెడ్డి, కె. మహేష్‌రెడ్డి:- ఇంధనశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రభుత్వం సౌర, పవన విద్యుత్తు వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) గత మూడు సంవత్సరాలలో ఎన్ని మెగావాట్ల సౌర, పవన విద్యుత్తును ఉత్పత్తి చేయడమయింది; ఆ వివరాలేమిటి?

ఇంధనశాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్ రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) సౌర స్థాపిత సామర్థ్యం 3627 మెగావాట్లు, పవన స్థాపిత సామర్థ్యం 100.8 మెగావాట్లు. మొత్తం ఎన్సిఇ సామర్థ్యం 38938 మెగావాటు (సౌర, పవన మరియు ఇతర పునరుత్పాదాక వనరులతో సహా).

(ఇ) తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలలో సౌర మరియు పవన విద్యుత్తు ఉత్పత్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఎంయులలో (మిలియన్ యూనిట్లు).

విద్యుత్తు ఉత్పాదన	2016-17	2017-18	2018-19
సౌర	1031	3751	5977
పవన	207.24	164.09	228.36

శ్రీ గువ్వల బాలరాజు:- అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే విద్యుత్తు సమస్యను పరిష్కరించిన కారణంగా రైతాంగానికి, పారిశ్రామికవేత్తలకు మరియు వినియోగదారులకు చాలా మేలు జరిగింది. ముఖ్యంగా ఈ సమస్యను అధిగమించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి, సోలార్ పవర్ పగటి పూటనే ఉత్పత్తి అవుతుంది కాబట్టి, దానిని రాత్రి సమయంలో వాడుకోవడానికి స్టోరేజీ విధానం ఏమిటో చెప్పవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఈ సోలార్ విద్యుత్తును కొనుగోలు చేసే సందర్భంలో 2015-16వ సంవత్సరంలో ఏ రేటుకి కొన్నారు, అలాగే గత ప్రభుత్వాలు ఇతర రాష్ట్రాల నుండి కొన్న రేటు ఏమిటి, మరియు ప్రస్తుత ప్రభుత్వం కొన్న రేటుకు ఉన్న వ్యత్యాసం ఎంత అనేది వివరంగా చెప్పాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, దేశ చరిత్రలో 29 రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్రంలో 24 గంటలపాటు రైతులకు ఉచితంగా విద్యుత్తును మనం ఇస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికి అంటే సమైక్య రాష్ట్రంలో జరిగిన విద్యుత్తు ఉత్పత్తి

J-132-3

ఎంత, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సోలార్ మరియు పవన విద్యుత్తు ఉత్పత్తి ఎంత చేయగలిగారు, అందుకు అయిన ఖర్చు ఎంత, అలాగే రైతులకు ఇచ్చిన సబ్సిడీ ఎంత, అనేటటువంటి విషయాలను తెలుపవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. దేశంలో ఇతర రాష్ట్రాలలో మరియు కేంద్రంలో వాళ్ల ప్రభుత్వాలు ఉన్నప్పటికీ ఇవ్వలేని కరెంటును, అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక అద్భుతాన్ని మన ముఖ్యమంత్రిగారు ఆవిష్కరిస్తున్నారు. ఎందుకు ఇది చెబుతున్నానంటే నేను కూడా ఒక రైతు కుటుంబం నుండి వచ్చాను. తమరు కూడా ఒక రైతు కుటుంబం నుండే వచ్చారు. ఇదే కరెంటు కోసం ఆనాడు నిద్రలు లేకుండా, పొలాల దగ్గర కాపలా కాశాము. ఆనాడు కరెంటు లేక చర్చ జరిగేది. కాని నేడు కరెంటు పోతే అది వార్త అవుతున్నది. రేపు రాబోయే రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ఎక్కడా లేని విధంగా భారీ ఎత్తున నిర్మాణం జరిగింది. దాని కొరకు అదనంగా కరెంటు కావలసి ఉంటుంది. ఎంత అదనపు కరెంటు మనకు అవసరం పడుతుంది, అదనంగా కరెంటును ఉత్పత్తి చేయడానికి ఖర్చు ఎంతవుతుందో చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. మహేష్ రెడ్డి:- అధ్యక్షా, మొదటగా నాకు ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం రాకముందు, సమైక్య పాలనలో విద్యుత్తు సమస్య చాలా తీవ్రంగా ఉండేది. మన ప్రభుత్వం వచ్చిన తరువాత కరెంటు సమస్యను ఏ విధంగా అధిగమిస్తారనేది మేధావులు, రాష్ట్ర ప్రజానీకం వేచి చూసింది. ముఖ్యమంత్రిగారు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఈ విద్యుత్తు సమస్య గురించి ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరునెలల్లోనే పగటిపూట 9 గంటల కరెంటు వ్యవసాయానికి ఇవ్వడంతోపాటు, తరువాత 24 గంటల ఉచిత కరెంటును ఇవ్వడం చాలా అభినందనీయం. దేశ చరిత్రలో ఒక్క తెలంగాణ ప్రభుత్వానికే ఈ ఘనత దక్కిందని మనవి చేసుకుంటున్నాను. మన రాష్ట్రంలో తలసరి విద్యుత్తు వినియోగం రోజురోజుకి పెరుగుతున్నది. మన రాష్ట్రంలో వ్యవసాయ రంగంతోపాటు, అటు పారిశ్రామికంగా కూడా అవసరాలు పెరుగుతున్నాయి. అందుకని మనం ఏ రకంగా విద్యుత్తుని ఉత్పత్తి చేస్తున్నాము, అలాగే సోలార్ మరియు పవన విద్యుత్తు ఉత్పత్తిని కూడా మనం ప్రారంభించుకున్నాము. ఈ విషయంలో ప్రోత్సాహకాలు కల్పించడానికి మనం సబ్సిడీ ఇస్తున్నామా అనేది తెలుపవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

10.50 ఉ.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బాలరాజు గారు అడిగిన స్టోరేజికి సంబంధించిన అంశం పరిగణనలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ జరుగుతోంది. ప్రస్తుతానికి విద్యుత్తు యొక్క యూనిట్ ధర చాలా ఎక్కువగా ఉంది. కాబట్టి, ఏ దేశానికి సంబంధించిన ప్రభుత్వాలు గాని, రాష్ట్రాలకి సంబంధించిన ప్రభుత్వాలు గాని ముందుకు రావడంలేదు. ఈ రాష్ట్రప్రభుత్వం కూడా ఈ విషయమై ఆలోచిస్తోంది. ముఖ్యమంత్రిగారు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు. ఏమాత్రం ధరలు తగ్గినా తప్పకుండా విద్యుత్తును ఆదా చేసుకునే పద్ధతుల్లో ఉండే టెక్నాలజీని వాడుకునే ప్రయత్నం చేస్తున్నాము.

తెలంగాణ రాష్ట్రం రాక ముందు వరకు సోలార్ ధరలు ఆకాశాన్నంటేవి. మొదటిసారి మన రాష్ట్రప్రభుత్వం తీసుకున్న విధానం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి చేసే అవకాశం వచ్చింది. ఎక్కడికక్కడ సబ్‌స్టేషన్ల వద్దనే నిర్మాణం చేసే అవకాశం ఉత్పత్తిదారులకు కల్పించడం వలన రూ.5.17పైసలకు ఒక యూనిట్ చొప్పున వచ్చే అవకాశం మొదటి సారిగా వచ్చింది. భారతదేశంలో విద్యుత్తు ధరలు తగ్గాయి అంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మనం తీసుకున్న విధానం వల్లనే అని చెప్పవచ్చు. 2015-16 సంవత్సరంలో పిలిచిన బిడ్లలో మనకు అతి తక్కువగా రూ.5.17పైసలుగా వస్తే, మిగతా రాష్ట్రాల్లో రూ.6, రూ.7, కొన్నిచోట్ల రూ.12 కూడా రావడం జరిగింది.

ధరల విషయానికి వస్తే, 2010 సంవత్సరంలో జె ఎన్ ఎన్ ఎస్ ఎమ్ ద్వారా రూ.17.91పైసలకు ఎన్.టి.పి.సి.రూ.10.66పైసలకు తీసుకున్నారు. 2012 సంవత్సరంలో రూ.6.49పైసలకు, 2013 సంవత్సరంలో రూ.6.45 పైసలకు, 2014 సంవత్సరంలో రూ.6.72 పైసలకు, 2015 సంవత్సరంలో మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.5.17పైసల నుండి రూ.5.72పైసల వరకు అంటే, యావరేజ్‌గా రూ.5.55పైసలకు విద్యుత్తును తీసుకోవడం

జరిగింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ధరలు తగ్గి కిందికి వచ్చాయంటే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలు, జెన్‌కో, ట్రాన్స్‌కో తీసుకున్న చర్యల ద్వారానే అనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు సంప్రదాయేతర ఇంధన వనరుల గురించిన ప్రశ్నలు, ఇతర అనుబంధ ప్రశ్నలు కూడా వేశారు. రైతులకు సంబంధించిన సబ్సిడీని ప్రతి సంవత్సరం రూ.5వేలు నుండి రూ.6వేలు కోట్ల రూపాయల వరకు డిస్కంలకు చెల్లిస్తోంది. సోలార్ విద్యుత్తు స్టోరేజీకి సంబంధించి ఆలోచిస్తున్నాము. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో తక్కువ ఖర్చుతో నిర్మాణం చేసే అవకాశం వస్తే అప్పుడు ప్రభుత్వం తీసుకోడానికి సిద్ధంగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న సంఖ్య : 43 (38)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్, మహ్మద్ మోజంఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కౌసర్ మొహియుద్దీన్:- విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో 2012 & 2017 డి.ఎస్.సి రిక్రూట్‌మెంట్‌లో ఎస్.సి. / ఎస్.టి / బి.సి. / మహిళ రిజర్వుడు కేటగిరీలలో అభ్యర్థులు లభ్యంగా లేనందువల్ల అనేక ఉర్దూ ఉపాధ్యాయుల పదవులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) రాష్ట్రంలో ఉర్దూ ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేకంగా ఉపాధ్యాయుల నియామక పరీక్షను నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా; అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) గత ప్రభుత్వాలు ఈ పదవులను భర్తీ చేయడానికి పూర్వపు డి.ఎస్.సిలలో ఈ పదవులను ఓపెన్ కేటగిరీకి డీ-రిజర్వు చేసిన విషయం వాస్తవమేనా;

(ఈ) రాష్ట్రంలో ఉర్దూ మాధ్యమానికి రిజర్వ్ చేసి ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ పదవుల భర్తీకి మరియు ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులకు ప్రత్యేకంగా పరీక్షను నిర్వహించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

విద్యా శాఖ మంత్రి (శ్రీమతి పి. సబిత):- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) 2008 డిఎస్‌సిలోని ఖాళీలకు లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ నిర్వహించకుండా డీ-రిజర్వు చేస్తూ 05-06-2008 తేదీగల, విద్యాశాఖ , జి .ఓ.ఎంఎస్.నెం.74 తోపాటు 02-06-2008 తేదీ గల విద్యాశాఖ, జి.ఓ.ఎం.ఎస్. నెం. 72లను ప్రభుత్వం జారీ చేసింది. గౌరవ ట్రిబ్యునల్ హైకోర్టు డబ్ల్యు.పి.నెం.16046/2010 మరియు డబ్ల్యు.పి. నెం.23517/2009లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది.

(ఈ) ఎస్.సి/ఎస్.టి./బి.సి. రిజర్వుడ్ క్యాటగిరీలలో భర్తీ చేయని ఉర్దూ ఉపాధ్యాయ పదవుల సంఖ్య హైదరాబాద్‌లోని టిఎస్‌పిఎస్‌సి నుండి అందిన తరువాత రాష్ట్ర, సబార్డినేట్ సర్వీసు నియమావళిలోని 22వ నియమం ప్రకారం అవసరమైన చర్యలను చేపట్టడమవుతుంది.

جناب محمد معظم خاں (JANAB MOHD.MOAZAM KHAN, BAHADURPURA CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ ایجوکیشن منسٹر صاحبہ سے چند اور سوالات پوچھنا چاہ رہا ہوں۔

In teachers' recruitment, how many Urdu teacher posts are vacant and how many posts are notified? How many Urdu teacher posts are reserved for SC, ST, BC and Women candidates?

یہاں Question(b) کا جواب No دیا گیا ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحبہ سے یہ کہنا چاہ رہا ہوں کہ گزشتہ سیشن میں سی ایم صاحب ہاؤز میں موجود تھے۔ ہمارے اکبر الدین اویسی صاحب کے DSC سے متعلق سوال پر اس وقت کے ایجوکیشن منسٹر جناب کڈیم سری ہری صاحب بھی یہاں پر موجود تھے اور انہوں نے کہا تھا کہ اردو میڈیم ٹیچرس کی جائیدادوں کو پُر کرنے کے سلسلہ میں ایک میٹنگ طلب کی جائے گی، لیکن آج تک وہ میٹنگ نہیں ہوئی۔ اس سلسلہ میں کیا پیش رفت ہوئی، میں یہ پوچھنا چاہ رہا ہوں۔

At present, how many Primary and Upper Primary Urdu Medium High Schools are there in Telangana State and how many Urdu Medium schools are having own buildings?

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN, KARWAN CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ ریاست تلنگانہ کے District Headquarters میں اردو میڈیم اسکولس کی جو عمارتیں ہیں، وہ تمام کی تمام بوسیدہ حالت میں ہیں۔ میں نے پچھلے سال میری پارٹی کی جانب سے ریاست کے چند اضلاع جیسے سنگاریڈی، ظہیر آباد، کاماریڈی، راما گنڈم، کریم نگر، میدک وغیرہ کا دورہ کیا تھا۔ ان اضلاع میں اسکولس کے طلباء کے لئے نہ furniture ہے نہ toilets and bathrooms ہیں اور نہ ہی پینے کے پانی کی سہولت ہے۔ یہاں کے طلباء کو بنیادی سہولیات سے محروم رکھا جا رہا ہے۔ میں حکومت کو یہ بتانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں اردو میڈیم کے 70% پرائمری اور ہائی اسکولس کرایہ کی عمارتوں میں چلائے جا رہے ہیں۔ حیدرآباد اور ریاست کے دیگر اضلاع میں حکومت کے پاس سرکاری اراضیات موجود ہیں۔ اگر ان اراضیات پر حکومت کی جانب سے اپنی عمارتیں تعمیر کی جائیں تو کرایہ کی عمارتوں کے لئے حکومت کو جو سالانہ کرایہ دینا پڑتا ہے وہ بھی بچ سکتا ہے۔ آج کئی نئی عمارتوں کی ضرورت ہے اور تمام اسکولس میں furniture، پینے کے پانی کی سہولت اور toilets and bathrooms کی ضرورت ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو مطلع کر رہا ہوں۔

11.00 ఉ. **పి. సబిత:-** అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మౌజంఖాన్‌గారు, కౌసర్ మోయినుద్దీన్‌గారు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా 2017వసంవత్సరంలో ఖాళీగా ఉన్న మొత్తం 8729 ఉపాధ్యాయ పోస్టులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నియమకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో 900 ఉర్దూ మీడియం పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 900 ఉర్దూ మీడియం పోస్టులకు కేవలం 336 మంది మాత్రమే అర్హత సాధించారు. 2008వ సంవత్సరం డిఎస్సీలో ఎస్సీ, ఎస్టీ బి.సిలకు రిజర్వ్ చేసిన పోస్టులను డీరిజర్వ్ చేయడానికి జి.ఓ.నెం.72,74ల ద్వారా ప్రయత్నం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబునల్ హైకోర్టు కొట్టివేయడం జరిగింది. భర్తీ కాకుండా మిగిలిపోయిన 564 ఉర్దూ పోస్టులను భర్తీ చేసేందుకు లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ నిర్వహించడం జరుగుతుంది. అప్పటికి భర్తీ కాని ఉర్దూ పోస్టులు ఏవైనా ఉంటే తర్వాత స్టేట్ అండ్ సబార్డినేట్ రూల్స్ ప్రకారం రూల్. 22 ప్రకారం డీరిజర్వ్ చేసి ఓపెన్ క్యాటగిరిగా భర్తీ చేయడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు రెండు రోజుల క్రితం గౌరవ శాసనసభ్యులు అడిగినట్లు ఒక మీటింగును ఏర్పాటు చేయమని చెప్పారు. రెండు రోజుల్లో గౌరవ శాసనసభ్యులతో అధికారులను పిలిచి సమావేశాన్ని ఏర్పాటు చేస్తాము.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉర్దూ మీడియం పోస్టులు ఎన్ని ఉన్నాయో తెలియజేయాలని సభ్యులు అడిగారు. ఉర్దూ మీడియంకు సంబంధించిన 1109 ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 5964 మంజూరైనా ఉర్దూ మీడియం పోస్టులు ఉంటే, 4418పోస్టులను భర్తీ చేశాము. ప్రభుత్వం నిర్ణయించిన 900 ఉర్దూ మీడియం పోస్టుల్లో 300పైగా రెక్రూట్ చేయడం జరిగింది. మిగిలిన పోస్టులకు భర్తీ చేయడానికి త్వరలోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఉర్దూ మీడియం స్కూళ్లలో మౌలిక సదుపాయాల గురించి అడిగారు. ఉర్దూ మీడియం స్కూళ్లలోనే కాదు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అక్కడక్కడ స్కూల్ బిల్డింగ్ సమస్య, టాయిలెట్ సమస్య వంటి సమస్యలున్నాయి. ఒక ప్రణాళికను తయారు చేస్తున్నారు. వీలైనంత త్వరగా అవసరాన్ని బట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఉపాధ్యాయులు రిజర్వేషన్లు రిక్రూట్‌మెంట్‌లో ఏ విధంగా పెట్టారని సభ్యులు అడిగారు. ఎస్సీ 191, ఎస్టీ 120, బి.సి. ఎ 92, బి.సి. బి 57, బిసి సి 21, బి.సి. డి 57 ఆ విధంగా రిజర్వేషన్లు పెట్టాము. వీలైనంత త్వరగా లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ నిర్వహించడానికి విద్యాశాఖ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించినట్లు రెండు మూడు రోజుల్లో సమావేశాన్ని ఏర్పాటు చేసి సభ్యులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుంది.

MR.SPEAKER:- It is already 11.30 AM. From now onwards, I will allow only single supplementary.

ప్రశ్న నెం . 54 (36)

సర్వశ్రీ దానం నాగేందర్, మాగంటి గోపీనాథ్, బాల్క సుమన్:- హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో శాంతి భద్రతలను మెరుగ్గా పర్యవేక్షించడానికి హైదరాబాదులోని బంజారాహిల్స్‌లో ఏకీకృత పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రభుత్వం నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, సదరు పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి;

(ఇ) అట్టి పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయి;

(ఈ) ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి;

(ఉ) ఆ వివరాలు ఏమిటి ?

హోం శాఖ మంత్రి (శ్రీ మహ్మద్ మహమూద్ అలీ) :- (అ) అవునండీ.

(ఆ) అన్ని టవర్ల ఆర్‌సిసి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. డాటా సెంటర్ మరియు స్కై బ్రిడ్జిస్టీలు నిర్మాణం పూర్తియింది. ముగింపు పనులు పురోగతిలో వున్నాయి.

(ఇ) 2019 డిసెంబర్ 31 నాటికల్లా పని పూర్తవుతుందని ఆశించడమయింది.

(ఈ) ఈ ఏకీకృత కమాండ్ & కంట్రోల్ కేంద్రం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి; వాటిలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి.

(ఉ) ఇది అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీస్ సేవలను అందిస్తుంది. ఈ కేంద్రం లక్షకు పైగా సిసిటివిలు , ట్రాఫిక్ నిర్వహణ సాంకేతిక పరిజ్ఞానాలు, నేర నియంత్రణ ప్రక్రియ మొదలైన వాటితో అనుసంధానమై ఉంది.

(ఆ) సంఘటన నిర్వహణ వ్యవస్థ కోసం ఒక స్టాప్ హబ్‌గా పని చేస్తుంది.

(ఇ) అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, రెవిన్యూ జిహెచ్‌యంసి, ఆర్ & బి, ఆరోగ్యం వంటి ఇతర శాఖలతో సత్వర సంప్రదింపు కోసం ఒక బహుళ ఏజెన్సీ అపరేషన్ కేంద్రంగా పని చేస్తుంది.

(ఉ) 350 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో దీనిని నిర్మించారు . ఇందులో 4 టవర్లు, డేటా సెంటర్ & కమాండ్ కంట్రోల్ సెంటర్‌లు ఉన్నాయి. మొత్తం నిర్మిత ఏరియా 602 లక్షల చదరపు అడుగులుగా ఉంది.

శ్రీ దానం నాగేందర్:- అధ్యక్షా, ఇంటిగ్రేటెడ్ పోలీసు కమాండ్ కంట్రోల్‌ను భారతదేశంలోనే మొట్టమొదటగా ఏర్పాటు చేస్తున్న రాష్ట్రం మన రాష్ట్రం అని భావిస్తున్నాను. దీనికి ప్రధానంగా గౌరవ ముఖ్యమంత్రిగారు భారతదేశంలో ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దేశంలో ఉన్న క్రైమ్ రేటును దృష్టిలో ఉంచుకుని మన రాష్ట్రంలో ప్రత్యేకంగా హైదరాబాదు సిటీలో ఉన్న సంస్కృతి కానీ మిగతా అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని సింగపూర్ మాదిరిగా హైదరాబాద్ నగరం క్రైమ్ ఫ్రీ సిటీగా ఉండాలనే ఆలోచనతో ఈ కమాండ్ కంట్రోల్‌ను తీసుకుని రావడం జరిగింది. గౌరవ మంత్రిగారు సమాధానంలో ప్రధానంగా Traffic Management technologies, Crime Control process, it will act as One Stop Hubగా చెప్పడం జరిగింది. మూడవ ప్రశ్నకు సమాధానంగా it will act as a Multi Agency Operation Center for quick contact with other departments like Fire, Disaster Management, Revenue, GHMC, R&B, Health, అని చెప్పడం జరిగింది. Quick contactకు సంబంధించి టోల్‌ఫ్రీ కానీ, సింగిల్ లైన్ నెంబరు ఏదైనా ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే మీరిచ్చిన సమాధానంలో కొన్ని డిపార్ట్‌మెంట్లు అనుసంధానమై ఉందని తెలుస్తున్నది. ఇటీవల ముంబైలో వర్షాలు రావడం వల్ల అక్కడ మొత్తం నష్టానికి గురైంది. వివిధ శాఖలకు ఇప్పటికే అనుసంధానం చేశారు కాబట్టి, లక్ష సి.సి.కెమెరాలను పెట్టారని చెప్పారు. దీనికి ఒక టోల్ ఫ్రీ నెంబరు ఏదైనా ఇస్తారా అని అడుగుతున్నాను. లక్ష సి.సి. కెమెరాలను ఎక్కడైతే పెట్టారో అవి కేవలం హైదరాబాద్ సిటీ సైబరాబాద్‌లోనే ఉన్నాయా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయా అనేది నా ప్రధానమైన ప్రశ్న? ఏ సంస్థతో దీన్ని అనుసంధానం చేస్తున్నారు, అంటే టెక్నాలజీ వైజ్‌గా మనం చూసినట్లయితే గూగుల్‌తో అనుసంధానం చేశారా లేకపోతే భువన్‌తో చేశారా లేక ఎన్ ఆర్ సి ఎస్‌తో చేస్తున్నారా అనేది కూడా చెప్పాల్సిన అవసరం ఉన్నది. గూగుల్‌తో అనుసంధానం చేసినట్లయితే అది పబ్లిక్ డొమైన్‌లో ఉంటుంది. రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి సంబంధించిన డేటా అంతా అందులోనే ఉంటుంది. క్రైమ్ డేటా మొత్తం ఇందులోనే ఉంటుంది. సెక్యూరిటీ సమస్యలు చాలా ఉంటాయి కాబట్టి గూగుల్ సర్చ్ చేస్తే అన్ని అంశాలు బయటకు వస్తాయి కాబట్టి అది ప్రమాదకరమైన సంకేతాలను ఇస్తుంది. దేశానికి సంబంధించి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఒకటుంది. ఇందులో సమాచారం పెట్టినట్లయితే మన డేటా మన

ఆధీనంలోనే ఉంటుంది, వేరే వాళ్లు చూసే అవకాశం ఉండదని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పోలీసు యంత్రాంగాన్ని ఎంత ప్రశంసించినా తక్కువేనని చెబుతున్నాను. మా నియోజక వర్గంలోని పంజాగుట్ట పోలీసు స్టేషన్ దేశంలోనే నెం.1 పోలీసు స్టేషన్‌గా గుర్తింపుబడింది. ఇంటిగ్రేటెడ్ పోలీసు కమాండ్ కంట్రోల్‌ను రాష్ట్రంలో మొదలుపెట్టిన తర్వాత, మార్చి 2019వ సంవత్సరంలో ప్రధానమంత్రిగారు 5 నార్త్ఈస్ట్ స్టేట్స్‌లో ఇంటిగ్రేటెడ్ పోలీసు కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడం కోసం ఫౌండేషన్ స్టోన్ మాత్రమే వేశారు. 50 స్మార్ట్ సిటీలను గుర్తించడం జరిగింది. మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి 4,5 సిటీలను గుర్తించడం జరిగింది. మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవడం జరుగుతున్నది. రాష్ట్రంలో ఇన్ని అవకాశాలు వచ్చిన తర్వాత ఇతర దేశాలు, రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయి. అయితే ఈ కమాండ్ కంట్రోల్ కేవలం హైదరాబాద్ సిటీ సైబరాబాద్‌కే పరిమితం అవుతుందా తెలంగాణ వ్యాప్తంగా ఏర్పాటు చేసే అవకాశం ఏదైనా ఉందా అని మంత్రి గారిని కోరుతున్నాను. లక్ష సి.సి. కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. లక్ష సి.సి. కెమెరాలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారనే విషయాన్ని తెలియజేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

11.10 ఉ. **శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:–** అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు దానం నాగేందర్ గారు కమాండ్ అండ్ కంట్రోల్ అంశం గురించి ప్రస్తావించారు. కమాండ్ అండ్ కంట్రోల్ భారతదేశంలో ఎక్కడా లేదు. మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ తయారు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. టవర్–ఎ జి+19, టవర్–బి జి+4, టవర్–సి జి+2, టవర్–డి జి+1 స్టోరేజిలు నాలుగు ఉన్నాయి. 2015-2016 సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఎస్ఓఆర్ ద్వారా రూ.350 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అందువల్ల తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడంలో ఉపయోగపడుతుంది. టవర్ ఎ,బి,సి,డిల నిర్మాణ పనులు మాత్రం పూర్తయ్యాయి. మిగతా టవర్ల ఆర్‌సిసి నిర్మాణ పనులు పరిశీలనలో ఉన్నాయి.

స్కైబ్రిడ్జి స్టీలు నిర్మాణం పూర్తయింది. అందులో ఫ్లోరింగ్, సీలింగ్, పార్టిషన్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. External development works, Data Centre Internet worksకు సంబంధించిన పనులు 2019, డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వీటి కోసం ఒక పెద్ద హాలును ఏర్పాటు చేయడమయింది. అందులో ఒక లక్ష సి.సి. కెమెరాలు ఒకే సమయంలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. దానివల్ల రాష్ట్రంలో ఎక్కడ నేరం జరిగినా వెంటనే తెలిసిపోతుంది. హైదరాబాద్, రంగారెడ్డి, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ టవర్లు ప్రారంభించిన తర్వాత, మొత్తం తెలంగాణలో ఎక్కడ, ఏ చిన్న నేరం జరిగినా వెంటనే తెలిసిపోతుంది. అందులో తగినట్లుగా వైర్‌లెస్ సిస్టం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టవర్ల ద్వారా ట్రాఫిక్ నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానాలు, నేర నియంత్రణ ప్రక్రియ మొదలైన వాటిని నిరోధించడానికి అనుసంధానం చేయడం జరిగింది.

గౌరవ శాసనసభ్యులు దానం నాగేందర్ గారు రాష్ట్రంలో సి.సి. కెమెరాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారని అడిగారు. ఈ సి.సి కెమెరాల ప్రక్రియ ఇంటర్నెట్ గూగుల్ ద్వారా ఆపరేట్ చేయబడుతుంది. మంచి సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్నది. అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, రెవిన్యూ, జిహెచ్ఎంసి మొదలైన అన్ని శాఖలకు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. ఇది జిహెచ్ఎంసికి చాలా ప్రధానమైనది. రాష్ట్రంలో ఎక్కడెక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి, రోడ్ల మీద ఎక్కడ చెత్త చెదారాలు పడి ఉన్నాయి, ఎక్కడ పరిశుభ్రంగా లేదు అనేది సి.సి కెమెరాల ద్వారా మనం తెలుసుకుని, వాటిని నియంత్రించవచ్చు.

SRI DANAM NAGENDER:- Sir, through this august House, I would like to say that the Hon'ble Minister has to instill confidence among the people of the State. నా విన్నపం ఏమిటంటే,

صاحب! آپ اردو میں بولئے۔ مجھے سمجھ میں آتا ہے۔ میں اللہ کے فضل سے فصیح اردو بات کرتا ہوں۔

جناب محمد محمود علی (JANAB MOHD.MAHMOOD ALI): پورے تلنگانہ میں فصیح اردو چلتی ہے۔

శ్రీ దానం నాగేందర్:– అధ్యక్ష, ఆ డేటాను గూగుల్‌కి అనుసంధానం చేయడం వల్ల అందరికి అందుబాటులో ఉంటుంది కాబట్టి దుర్వినియోగం జరిగే అవకాశముంది. Otherwise, you can cross check with the department to take extraordinary measures. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి హైదరాబాద్ పట్టణంలో మొట్టమొదటి సారిగా ప్రవేశ పెడితే, కేంద్రప్రభుత్వం దీనిని రోల్ మోడల్‌గా తీసుకుని ఐదు ఉత్తరాది రాష్ట్రాలలో అమలుచేయడం జరిగింది. ఎక్కడా ఎటువంటి నేరాలు జరుగకుండా, క్రైమ్ రేటు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని, డిజిపి గారు ఇటీవల కాలంలో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వినాయక చవితి, హనుమాన్ శోభాయాత్ర, బక్రీద్, రంజాన్ వంటి పండుగలు వచ్చినప్పుడు ఎక్కడైనా చిన్న నేరం జరిగినా కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా కొద్ది నిమిషాలలోనే నేరస్తులను పట్టుకునే అవకాశం ఉందనేది అందరికి తెలుసు. అటువంటి ఆలోచనతోనే దీనిని తీసుకురావడం జరిగింది. నేను చెప్పేది, ఈరోజు జిఐఎస్, జిపిఎస్ వంటి చాలా సదుపాయాలు ఉన్నాయి. వీటిద్వారా తీసుకున్నట్లయితే మన డేటా మన కంట్రోల్‌లో ఉంటుందనేది నా ఆలోచన. ఈనాడు పంజాగుట్ట పోలీస్ స్టేషన్ దేశంలోనే ఆదర్శ పోలీస్‌స్టేషన్‌గా పేరు గడించింది. ఇలాంటి పోలీస్‌స్టేషన్లు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా, తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:– గౌరవ శాసన సభ్యులు దానం నాగేందర్ గారు చెప్పినట్లు, this will not operate on Google Sir. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ భారతదేశంలో ఆదర్శ పోలీస్ స్టేషన్‌గా రెండవ స్థానంలో ఉంది. డేటా జనరల్ నెట్‌వర్క్‌లో లేదు. సేఫ్ నెట్‌వర్క్‌లో ఉంది. మొత్తం భారతదేశంలోనే ఇటువంటి టవర్లను ఎక్కడా నిర్మించలేదు. కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మీకు తెలంగాణ వస్తే శాంతిభద్రతలకు రక్షణ ఉండదు, నక్సలిజం ఎక్కువవుతుంది, నేరాలు పెరిగిపోతాయన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మా ముఖ్యమంత్రి గారు శాంతిభద్రతలు కాపాడే విషయంలో పోలీస్ శాఖను బలోపేతం చేయడం జరిగింది. టవర్ల నిర్మాణాలు పూర్తయిన తరువాత తెలంగాణలో అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

ప్రశ్న నెం.26(37)

శ్రీమతి డి. అనసూయ, శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులు ఏళ్ల తరబడి తమ హక్కుల కోసం పోరాడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) గిరిజనులు తమ సాంప్రదాయక పోడు వ్యవసాయం గుర్తింపునకు, సదరు భూములపై హక్కులను కల్పించాలని పోరాడుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) గిరిజన కేంద్రం రూపొందించిన అటవీ హక్కుల చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయితే, సదరు చట్టాన్ని అమలు చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):– (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) లేదండీ. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌జిఎఫ్ఆర్ చట్టాన్ని అమలు చేస్తున్నది.

(ఈ) (1) ఇప్పటి వరకు 94774 వ్యక్తిగత క్లెయిమ్‌లను, 721 సాముదాయక క్లెయిమ్‌లను పంపడమయింది. 89956 వ్యక్తిగత క్లెయిమ్‌లు అనర్హమైనవిగా గిరిజన సంక్షేమ శాఖ కనుగొన్నది.

(2) గిరిజనేతరుల క్లెయిమ్‌ల గుర్తింపు, ఎవరేని ఈ గిరిజనేతర క్లెయిమ్‌దారుల భౌతిక స్వాధీనతలో అటవీభూమి ఉన్నదా అనే విషయాన్ని పరిశీలించడం కోసం అటవీ, రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖలతో ఒక సంయుక్త సర్వే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కలెక్టర్లందరికీ సూచించింది. సంయుక్త విచారణ అనంతరం జిల్లా స్థాయి కమిటీలు స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయడం ద్వారా తిరస్కరించడం కోసం అనర్హ క్లెయిమ్‌లను ప్రాసెస్ చేయవలసిందిగా కూడా సూచనలను జారీ చేయడమయింది.

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టం కోసం ఏళ్ల తరబడి అడివినే నమ్ముకొని, చావు, బ్రతుకులు అడవితో ముడిపడినటువంటి జాతులు చేస్తున్న పోరాటాలు ఉన్నాయా, అంటే లేవని మంత్రి గారు చెప్పారు. సాక్షాత్తు జల్, జంగిల్, జమీన్ కొరకు ఆరోజు కొమరంభీమ్ గారు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి మంత్రిగారు ఈ విధంగా మాట్లాడటం సబబేనా అని నేను అడుగుతున్నాను. ఈ దేశంలో ఆనాడు బ్రిటీష్‌వారి నుంచి మొదలుపెడితే, లేదా కాకతీయుల కాలం నుండి చూసినట్లయితే, భూమి కోసం, స్వయంపాలన కోసం 13వ శతాబ్దంలో ఆనాటి వీర వనితలు, ఈనాటి మా ఇలవేల్పులు అయిన వనదేవతలు, సమ్మక్క సారలమ్మల నుండి మొదలుకొని కొమరంభీమ్ వరకు పోరాటం చేశారు. అదేవిధంగా కమ్యూనిస్టు మరియు విప్లవ పార్టీలు కూడా అడవులను ఆధారంగా చేసుకొని జీవిస్తున్న గిరిజన ప్రజల హక్కుల కొరకు పోరాడిన వాస్తవాన్ని మనం మరచిపోకూడదు.

ఈ క్రమంలో 2005 మరియు 2006వ సంవత్సరంలో యుపిఏ ఛైర్‌పర్సన్ ఆదేశాల ప్రకారం యుపిఏ-1 ప్రభుత్వం 2005, డిసెంబర్ 13 నాటికి ఎవరైతే సాగులో ఉన్నారో, వారందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని చెప్పింది వాస్తవం కాదా? ఈరోజు మంత్రిగారు అసలు అటువంటి పోరాటాలు ఏమీ లేవని చెబుతున్నారు. కాగజ్‌నగర్ దగ్గర కొత్త సార్సాల గురించి శాసనసభ్యులు చాలా మంది మాట్లాడారు. అదే విధంగా కొలాంగొంది అనే గ్రామంలోని రైతులను ఆ భూమి నుండి ఖాళీ చేయిస్తే, వారికోసం హైకోర్టు జోక్యం చేసుకున్న విషయాన్ని కూడా మరచిపోవడం బాధాకరం.

2006 సంవత్సరంలో వచ్చినటువంటి ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్. శంకరన్ గారు ఆరోజు గిరిజనుల యొక్క అటవీ హక్కులను కాపాడాలని, వారి యొక్క అధ్యక్షతన రూల్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ సూచించిన మేరకు అటవీ ఉత్పత్తుల సేకరణ గాని, ఇతరత్రా అవసరాలకు గాని, గిరిజనులు అక్కడే జీవిస్తున్నారు కాబట్టి, వారికి సాంప్రదాయబద్ధంగా రావలసిన భూమి హక్కులు, అటవీ హక్కుల గురించి చర్చించడం జరిగింది. ఒక గిరిజన వ్యక్తికి ఐదు నుండి పది ఎకరాలు ఉండవచ్చని సాక్షాత్తు పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

11.20 ఉ. 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు మీరు ఎంత మందికి పట్టాలు ఇచ్చారో తెలుపవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఉత్తర తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలో ఎక్కడా కూడా పట్టాలు రావడం లేదు. వికారాబాద్ జిల్లాలోని కుల్చారం ఏరియాలో వంద సంవత్సరాల నుంచి భూమి సాగుచేస్తున్న వారికి పట్టాలు రావడం లేదని గౌరవ సభ్యులు చెప్పారు. డెబ్బై సంవత్సరాలుగా అటవీ భూముల్లో ఉన్న గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వవచ్చని అటవీ హక్కుల చట్టం చెబుతోంది. రోడ్లు, కరెంటు, చెక్ డ్యాం, మిషన్ కాకతీయ చెరువులు మొదలైన వాటిని ప్రభుత్వం ఇస్తుంది. ఉన్న వాటిని బలోపేతం చేయకుండా అటవీ అధికారులు అడ్డుకుంటే, మాకు అభివృద్ధి ఛాయలు ఎలా అందుతాయని ప్రభుత్వాన్ని తమరి ద్వారా అడుగుతున్నాను. ఖచ్చితంగా మా భూములకు పార్లమెంటు చట్టాన్ని అనుసరించి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను. అప్పటి పహాణీలకు ఈనాటి తెలంగాణ రైతు ప్రభుత్వం పట్టాలు జారీ చేస్తే ఆ పట్టాలు చెల్లవని అటవీ అధికారులు ఆ భూములలో మొక్కలు నాటుతున్నారు. అదేవిధంగా రెవెన్యూ, ఐటిడిఏ, అటవీ అధికారులు జాయింట్ సర్వే చేసి ఈ సమస్యను పరిష్కరించాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇప్పటివరకు శాసన సభా వేదికగా మూడుసార్లు చెప్పారు. దానిని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చివరిగా ఒకరి అభివృద్ధి మరొకరి జీవన విధానాన్ని విధ్వంసం చేయడానికి ఉపయోగపడకూడదు. అది సామాజిక న్యాయానికే వ్యతిరేక విధానంగా మీ ద్వారా మా సమస్యలను తెలియజేస్తున్నాను. అక్కడ వెంటనే అటవీ అధికారుల యొక్క దాడులను ఆపాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అనసూయ గారు చెప్పిన విషయంలో ముఖ్యంగా భారత ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం పరిధిలోనే కార్యక్రమాలన్ని కొనసాగుతున్నాయి. ప్రభుత్వం గిరిజనుల పట్ల ప్రత్యక్షంగా

గానీ, పరోక్షంగా గానీ ఎక్కడా కూడా అణగదొక్కడం గానీ, బయటకు పంపడం గానీ జరగడంలేదు. భారత ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు అటవీ హక్కుల గుర్తింపు చట్టాన్ని 2006వ సంవత్సరంలో అమలు చేసింది. షెడ్యూల్డ్ తెగలు మర్రియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు అటవీ హక్కుల గుర్తింపు నియమాలు 2008వ సంవత్సరంలో చేసింది. ఈ చట్టం 31 డిసెంబర్, 2007వ సంవత్సరం నుంచి అమలులో ఉంది. సెక్షన్-11 ఆర్వోయఫ్ఆర్ ప్రకారంగా భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ చట్టం మరియు నియమాకాలను అమలు చేయడానికి నోడల్ ఏజెన్సీగా గుర్తింపు పొందింది. గిరిజనులు ఏదైన అటవీ భూమిని వ్యక్తులుగా లేదా సమాజంగా కలిగి ఉంటే, చట్ట ప్రకారం 31 డిసెంబర్, 2005వ సంవత్సరం నాటికి కలిగి ఉన్న గిరిజనులకు అటవీ హక్కులు ఇవ్వాలని, ఇతర సాంప్రదాయ అటవీ నివాసాలు 75 సంవత్సరాల నుండి వారి వద్ద ఉంటే వారికి కూడా అటవీ హక్కులు ఇవ్వవచ్చు. అదేవిధంగా యఫ్ఆర్ఏ అమలు కోసం డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ 1మార్చి, 2008 నుండి 30 అక్టోబర్ 2008 వరకు కమ్యూనికేట్ చేశారు. కమీషనర్ గిరిజన సంక్షేమ శాఖ సమాచారం ప్రకారం 26 ఆగస్టు, 2019 వరకు వ్యక్తిగత మరియు సమాజంగా కలిగిన హక్కులను 31 జూలై, 2019 నాటికి ఈ క్రింది విధంగా ఉన్నాయి. వచ్చిన మొత్తం అర్జీలు రెండు లక్షల ఏడు వేల నాలుగువందల మూడు, 11,66,497 ఎకరాల భూమి ఉంది. స్వీకరించబడిన వ్యక్తిగత అర్జీలు 2,03,976, వాటిలో 6,95,872ఎకరాలు గుర్తించడం జరిగింది. స్వీకరించబడిన సంఘ అధ్యక్షులు 3,467 దానిలో 4,07,605ఎకరాల భూమి ఉంది. పంపిణీ చేయబడిన వ్యక్తి గత హక్కులు 94,774 దానిలో 3,03,970ఎకరాలు, పంపిణీ చేయబడిన సంఘాల హక్కులు 721వారికి 4,54,054ఎకరాల భూమి వారికి పంపిణీ చేయబడింది. అనర్హులైన వ్యక్తిగత అర్జీలు 89,956 ఉన్నాయి. దానిలో 3,27,880ఎకరాలు ఉన్నాయి. దానిలో అర్హులైన సంఘ అర్జీలు 1682, దానిలో 11,998ఎకరాలు. పరిష్కరించాల్సిన వ్యక్తిగత అర్జీలు 19,246 దీనిలో 64,242 ఎకరాలు. పరిష్కరించాల్సిన సంఘ అర్జీలు 1024 దానిలో 4,567ఎకరాలు. కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ 31 ఆగస్టు 2019 సమాచారం ప్రకారం గిరిజనేతర వాదనలు పరిశీలించడానికి అటవీ, రెవెన్యూ మరియు గిరిజన సంక్షేమ శాఖల సంయుక్త సర్వే పని చేపట్టాలని జిల్లా కలెక్టర్లందరికి సూచించడం జరిగింది. ఈ 2,03,976 సంఖ్య యొక్క గిరిజనేతర హక్కుదారులను ఎవరైనా 13 డిసెంబర్, 2005 నాటికి అటవీ భూములను భౌతికంగా కలిగి ఉంటే తనిఖీ చేయడానికి ఆఖరి తేది 30.09.2019 నాటికి పని పూర్తి చేయాల్సి ఉంది. ఉమ్మడి విచారణ తరువాత జిల్లా స్థాయి కమిటీల సమాచార ఆదేశాల ద్వారా తిరస్కరణకు అనర్హులైన వాదనలు ప్రాసెస్ చేయడానికి సూచనలు జారీ చేయడమైనది. అదే విధంగా 2007-08వ సంవత్సరం నుండి 2018-19వ సంవత్సరం వరకు 71,754.46 ఎకరాల విస్తీర్ణం అటవీ భూమి కొత్తగా ఆక్రమించారని కూడా తెలియజేయడం జరుగుతుంది. ఆక్రమణదారులపై ఆర్వోయఫ్ఆర్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవ శాసన సభ్యురాలు చెప్పిన విధంగా అటవీ హక్కుల విషయంగా గౌరవ ముఖ్యమంత్రిగారు పోడు వ్యవసాయంపై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. మనకు ఇచ్చిన సమచారం మేరకు అటవీ క్షేత్రంలో లేకుండా పోడు వ్యవసాయం చేస్తున్న వారిని ఏ విధంగా ఆదుకోవాలనే విషయంలో ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన విధంగా అప్పటివరకు ఫారెస్ట్ శాఖవారు ఎవ్వరిని అడ్డుకోరు, ఎవ్వరిని నిర్బంధించడం లేదు. ట్రెంచ్ కొట్టకుండా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అడవిని రక్షించుకోవడం మనందరి బాధ్యత కాబట్టి గౌరవ సభ్యులకు మీ ద్వారా సమాధానం చెప్పడం జరిగింది.

MR. SPEAKER:- LAQ. NO. 18 Minister for Agriculture

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

భట్టి విక్రమార్కగారు తమరు చెప్పినప్పటికీ బిఏసిలో 11 గంటల తరువాత కేవలం సింగల్ సప్లిమెంటరీ అని మనం నిర్ణయం తీసుకున్నాము. Please Cooperate. I have allowed the Member already. అనసూయ గారు అడిగిన దానికి సమాధానం మంత్రిగారు చెప్పారు. Please Cooperate.

11.30 ఉ. Bhatti garu, even though you are a signatory, we have taken a decision in the BAC to the effect that only single

supplementary will be allowed after 11' O clock. I have allowed only a single supplementary to the previous question also. Please co-operate. I have already allowed one of your Members. I don't allow further. It is already 11.30 am. The remaining LAQs are deemed to have been answered. Question Hour is over.

L.A.Q.No.18 (Starred) (38)

Given Notice By:- Sarvasri Kranthi Kiran Chanti, Gurka Jaipal Yadav and Smt. Ajmera Rekha:- Will the Minister for Agriculture & Marketing be pleased to state:

(a) the number of Agricultural Market Yards in the State;

(b) whether there is any proposal to set up new Market Yards in the State; if so, the details thereof;

(c) whether it is a fact that the State Government is providing reservations to S.Cs, S.Ts, B.Cs and Women in Agricultural Market Committees; and

(d) if so, the details thereof?

MINISTER FOR AGRICULTURE AND COOPERATION (SRI S. NIRANJAN REDDY):- (a) At present (189) Agricultural Market Committees functioning in the State.

(b) Yes sir, at present Eleven (11) proposals are under examination of the Government and will be considered as per the feasibility.

(c) Yes sir.

(d) The Reservations to the post of Agricultural Market Committee Chairmans as follows:-

- (27) AMCs are reserved for SC category.
- (11) AMCs are reserved for ST category.
- (51) AMCs are reserved for BC category.
- (89) AMCs considered for OC category.
- Remaining (11) AMCs are also allotted to ST category as per the PESA rules.

33% reserved for Women in each category which comes to (64) Agricultural Market Committees for Women.

L.A.Q.No.43 (Starred) (40)

Given Notice By:- Sarvasri Akbaruddin Owaisi, Mumtaz Ahmed Khan, Mohd. Moazam Khan, Jaffar Hussain, Syed Ahmed Pasha Quadri, Ahmed Bin Abdullah Balala and Kausar Mohiuddin:- Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that a number of Urdu Teacher Posts are vacant due to non availability of candidates in reserved categories of S.C/S.T./B.C./ Women in DSC-2012 & 2017 recruitment in the State;

(b) whether it is a fact that the Government has assured to conduct separate exam for recruitment of Urdu Teacher Posts in the State; if so, the details thereof;

(c) whether it is a fact that in previous D.S.Cs., the then State Governments de-reserved these posts to open category to fill up the posts; and

(d) the steps taken to conduct separate exam for Urdu Teacher Posts and to fill up the vacant reserved Urdu Medium Teacher Posts in the State?

MINISTER FOR SCHOOL EDUCATION (SMT. P. SABITHA):- (a) Yes Sir.

(b) No Sir.

(c) The Government issued G.O.Ms.No.72, Edn., dated 02.06.2008, read with G.O.Ms.No.74, Edn., dated 05.06.2008, for de-reserving the vacancies of DSC-2008 without conduct of limited recruitment. The Hon'ble Tribunal/High Court set-aside Government Orders issued in W.P.No.16046/ 2010 and in W.P.No.23517/2009.

(d) Soon after receipt of the unfilled Urdu Teacher Posts in reserved categories of S.C/S.T/B.C from the TSPSC, Hyderabad necessary steps will be taken up as per Rule 22 of State and Subordinate Service Rules.

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:– రాష్ట్రంలో ఇంటర్మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకనంలో జరిగిన అవకతవకలు మరియు విద్యార్థుల ఆత్మహత్యలపై చర్చించాలని కోరుతూ గౌరవనీయులు శ్రీ భట్టి విక్రమార్క గారితోబాటు ఇతర సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

Now, I request the Minister for Municipal Administration & Urban Development to move the Motion for leave to introduce the Telangana Municipalities Bill, 2019.

SRI K. TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Municipalities Bill, 2019".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Municipalities Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

జీరో అవర్

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే, జీరో అవర్‌లో దయచేసి ఒక అంశం గురించి మాత్రమే ప్రస్తావించండి.

శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్:- అధ్యక్షా, అత్యంత దుర్గంధాల మధ్య, దుర్భరమైన జీవితాలను గడుపుతున్న పారిశుధ్య కార్మికులకు, మా కోదాడ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా, గ్రామ పంచాయతీగా మొదలైనప్పటి నుంచి పని చేస్తూ, మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తర్వాత కూడా దాంట్లోనే పని చేస్తున్నారు. మున్సిపాలిటీగా మారడం వల్ల మాకు పర్మనెంట్ అవుతుంది, బెనిఫిట్స్ వస్తాయనే ఆలోచనతో పని చేస్తున్నారు. మా ప్రక్కన ఉన్న మిర్యాలగూడలో ఎన్.ఎం.ఆర్. లను పర్మనెంట్ చేశారు. కానీ మా కోదాడ పట్టణంలో తమను పట్టించుకునే నాయకుడు, నాథుడు లేడనే ఆవేదనలో ఆ వర్కర్స్ ఉన్నారు. 30 సంవత్సరాలుగా మున్సిపాలిటీనే నమ్ముకొని పని చేస్తున్న ఆ వర్కర్స్ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.టి.రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మల్లయ్య యాదవ్ గారు కోదాడ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించిన సమస్యను లేవనెత్తారు. వారి సమస్యను నోట్ చేసుకున్నాం. తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

శ్రీ పెద్ది సుదర్శన్‌రెడ్డి:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఒకే ఒక మున్సిపాలిటీ నర్సంపేట మున్సిపాలిటీ ఉంది. దినదినాభివృద్ధి చెందుతున్న, మంచి గ్రోత్ ఉన్న పట్టణం అది. గౌరవ మంత్రివర్యులు ఆ మున్సిపాలిటీకి స్పెషల్‌గా డెవలప్ ఫండ్స్ కేటాయించారు. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ సర్వే నెంబర్లతో కూడిన విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో అభివృద్ధికి ఆటంకాలు కలుగుతున్నాయి. గతంలో కెసిఆర్ గారు జీ.ఓ.నెంబర్లు 58, 59 లు జారీ చేసినపుడు, మా దగ్గర 58 జీఓను వర్తింపజేస్తూ 660 మంది పేదలకు ఇళ్లస్థలాల కోసం పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. 59 జీఓ నర్సంపేట పట్టణంలో ఒక్కరికి కూడా అమలు కాలేదు. కారణం ఏమంటే, గత ప్రభుత్వాలు ల్యాండ్ అసైన్‌మెంట్ చేయడం వల్ల, అసైనీస్ ఎవరైతే ఉన్నారో వాళ్లంతా పేదవాళ్లే, వారివారి అవసరాల కోసం దాన్ని అమ్ముకోవడం జరిగింది. పట్టణానికి వలస వచ్చిన వాళ్లు తెలిసో తెలియకో చాలా మంది ఇంటి స్థలాల కోసం అసైనీస్ నుంచి ఆ స్థలాలను కొనుగోలు చేశారు. మొత్తం మా పట్టణంలో 8700 హౌస్‌హోల్డ్ ఉంటే, అందులో దాదాపు 3900 ఇళ్లు అసైన్ చేయబడిన స్థలాలలో నిర్మాణం అయి వున్నాయి. దాని వల్ల బ్యాంకులకు లోను కోసం పోయినా, ఇతరత్రా అవసరాలకు పోయినా, విలువ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని గతంలో పురపాలక శాఖామంత్రి కెటిఆర్ గారి దృష్టికి తేవడం జరిగింది. నర్సంపేట పట్టణంలో దాదాపు 50 శాతం బిపిఎల్ ఫ్యామిలీస్ ప్రభుత్వం అసైన్ చేసిన స్థలాలలో ఇళ్లు కట్టుకొని ఉన్నారు. వాళ్లందరికీ పట్టాలు ఇచ్చి రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.టి. రామారావు:- అధ్యక్షా, గౌరవ నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు నర్సంపేట పట్టణంలో అసైన్డ్ భూములు, వాటి క్రమబద్ధీకరణ, జీ.ఓ. నెం.59 క్రిందకు రాని అంశాన్ని ప్రస్తావించారు. గౌరవ సభ్యుల కోరిక మేరకు రెవెన్యూ శాఖాధికారులు మరియు మున్సిపల్ శాఖాధికారులతో సంయుక్తంగా సమావేశం నిర్వహించి దానికి పరిష్కారం కనుగొంటాం.

جناب محمد معظم خان (JANAB MOHD.MOAZAM KHAN, BAHADURPURA CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ ریونیو منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ شہر حیدرآباد میں جتنے بھی منڈل دفاتر ہیں، ان میں 2017 اور 2018 کی درخواستیں زیر التواء ہیں۔ ایم آر اوز ان درخواستوں کی یکسوئی کر رہے ہیں اور نہ ہی نئی درخواستیں قبول کر رہے ہیں۔ دوسری بات یہ ہے کہ حکومت تلنگانہ کی جانب سے الیکشن سے پہلے یہ اعلان کیا گیا تھا کہ آسرا پنشن کے لئے عمر کی حد کم کرتے ہوئے 57 سال کی جائے گی۔ عوام میں اس تعلق سے سخت بے چینی ہے۔ اس بے چینی کے مدنظر میں ریونیو منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ عوام نے ایک امید کے ساتھ آپ کو اقتدار سونپا ہے۔ آپ کو چاہئے کہ عوام کی اس امید کو قائم رکھیں۔ عمر کی حد میں کمی اور نئی درخواستوں کو قبول کرنے کے سلسلہ میں تمام کلکٹرس اور MROs کو احکامات جاری کئے جانے چاہئیں۔ شکریہ۔

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మోజంఖాన్ గారు ప్రస్తావించిన 57 సంవత్సరాలకు తగ్గించే అంశం ఏదైతే ఉందో అది నోట్ చేసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈ విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది.

డా. మెతుకు ఆనంద్:- అధ్యక్షా, మా వికారాబాద్ చిరకాల వాంఛ అయిన ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయడం, మా జిల్లాను జోగులాంబ జోన్ నుంచి చార్మినార్ జోన్‌కి మార్చాలనే కోరికను నెరవేర్చినందుకు వికారాబాదు ప్రాంత వాసుల తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. తెలంగాణ ఊటీగా పిలువబడుతూ, మూసీ నదికి జన్మనిచ్చి, అనంత పద్మనాభస్వామికి నిలయమైన మా వికారాబాదుకు ఐదు కిలోమీటర్ల దూరంలో అనంతగిరి హిల్స్ ఉంది, అది తమరికి కూడా తెలుసు. మన ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాలలో చెప్పిన మాట ఏమంటే .. 'అనంతగిరీకా హవా, లాకోం మరీజోంకా దవా' అని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని అక్కడికి రమ్మని విజ్ఞప్తి చేయడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించారు.

నేను పుట్టని కాలం నుంచి మా వికారాబాద్‌లో రైల్వే జంక్షన్ ఉంది. అది మా అదృష్టం. కాకపోతే దురదృష్టం ఏమంటే, వికారాబాదు పట్టణం చుట్టూ కూడా రైల్వే ట్రాక్ ఉంది. ఒకే ఒక చోట తప్ప ఎక్కడా కూడా రైల్వే ఓవర్ బ్రిడ్జెస్, రైల్వే అండర్ బ్రిడ్జెస్ కానీ లేవు. ఉన్న ఒకే ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వికారాబాదు ఎంట్రెన్స్‌లో ఉంది. వికారాబాదు హైదారాబాదుకు పెద్ద దూరంలో లేదు. 60, 70 కిలోమీటర్ల దూరంలో ఉంది, ఒక గంట ప్రయాణం. కానీ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల, ముందుచూపు లేకుండా, ఇరుకుగా వంకరగా కట్టిన ఆ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ దగ్గర రోజు రోజుకి ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. అక్కడ ప్రమాదాలు జరిగి కాళ్లు, చేతులు విరగ్గొట్టుకున్న వాళ్లున్నారు, చాలా మంది చనిపోయిన సందర్భాలున్నాయి. నేను రైల్వే డిపార్టుమెంటు వాళ్లతో మాట్లాడితే వాళ్లు చెప్పిన వాస్తవం ఏమంటే, రైల్వే పోర్షన్ మాత్రమే కాంక్రీట్‌తో కట్టారు, మిగిలినదంతా మట్టితో కట్టారనే విషయాన్ని తెలియజేశారు. ఆ బ్రిడ్జ్ మొత్తం లూజ్ సాయిల్‌లో ఉంది. నేను గెలిచిన తర్వాత ఒకటి రెండుసార్లు మైనర్ రిపేర్లు చేసినా కానీ రోజు రోజుకీ అది క్రిందకు దిగిపోతోంది. వికారాబాదు నుంచి తాండూరు, కర్ణాటకకు వెళ్లే ఒకే ఒక దారిగా ఆ బ్రిడ్జ్ ఉంది. అర్ అండ్ బి అధికారులతో నేను మాట్లాడితే వాళ్లు చెప్పిన విషయం ఏమంటే, ఎక్కువగా ల్యాండ్ అక్విజిషన్ లేకుండా దాన్ని పటిష్టపరచవచ్చు, అదే విధంగా వెడల్పు చేయవచ్చనే విషయాన్ని వారు చెప్పారు. నేను ఈ విషయాన్ని గౌరవ మంత్రి గారి దృష్టిలో పెట్టడం జరిగింది. కాబట్టి ఇరుకుగా, వంకరగా ఉండి ప్రమాదాలకు కారణమవుతున్న ఈ బ్రిడ్జ్‌ని వీలైనంత త్వరగా రిపేర్ చేసి మా ప్రాంత వాసుల సమస్యను పరిష్కరించాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, వికారాబాదు శాసనసభ్యులు శ్రీ మెతుకు ఆనంద్ గారు ప్రస్తావించిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సమస్య గురించి అధికారులతో మాట్లాడి, తగు రీతిగా పరిశీలించి, చర్యలు తీసుకోబడతాయని వారికి హామీ ఇస్తున్నాను.

11.40 ఉ. **శ్రీ పోడెం వీరయ్య:-** అధ్యక్షా, భద్రాచలం హెడ్‌క్వార్టర్‌ను మునిసిపాలిటీ చేస్తున్నారా? ఎందుకంటే మా దగ్గర గ్రామ పంచాయతీ ఎన్నికలు గానీ, జడ్‌పిటిసి ఎన్నికలు గానీ జరగలేదు. కాబట్టి ఏం చేస్తున్నారని తమరి ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి పంపిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ దాస్యం వినయ్ భాస్కర్:- అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీ తరువాత తెలంగాణ రాష్ట్రంలో కాకతీయ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యూనివర్సిటీ ఏర్పాటు కోసం 1968లో సుమారు 563 ఎకరాల భూమిని లష్కర్ సింగారం, కుమార్‌పల్లి, పల్లెడుపుల గ్రామాల నుంచి భూమి సేకరించడం జరిగింది. అందులో 100 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నది. ఈ భూసేకరణ తరువాత 1976 ఆగస్టు, 19న చేయడం జరిగింది. ఇందులో కొంత భూమిని బ్యాంకు కోసం, పోలీస్ స్టేషన్ కోసం, సిఆర్‌పిఎఫ్ అంటే ప్రభుత్వ రంగ సంస్థలకు ఇవ్వడం జరిగింది. ఈ యూనివర్సిటీ పేరుమీద ఉన్న ఖాళీ స్థలాలు 2009-10 సంవత్సరం నుంచి అన్యాక్రాంతం అయ్యాయి. సమైక్య రాష్ట్రంలో కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చాలా మంది విద్యార్థి సంఘాలు, మేధావి సంఘాలు, ప్రజలు ధర్నాలు చేశారు. సదరు భూమిలో గతంలో వాలీబాల్ కోర్టు, షటిల్ కోర్టు, వాకింగ్ ట్రాక్ వంటివి ఉండేవి. కానీ ఇప్పుడు ఆ స్థలం అన్యాక్రాంతమై ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ జరుగుతున్నాయి. కాబట్టి వాటిని వెంటనే ఆపేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా మునిసిపల్ శాఖామాత్యులను కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ చీఫ్ విప్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. ఆ వాకింగ్ ట్రాక్ అవన్నీ గతంలో మేం కూడా చూశాము. వీలైనంత తొందరగా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము.

جہاں پر اتنا کچرا ہے کہ لوگوں کے لئے چلنا پھرنا مشکل ہے۔ اسی وجہ سے آج شہر میں ڈینگو، ملیریا وغیرہ بیماریاں پھیل رہی ہیں۔ میں متعلقہ منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ وہ کم از کم ہاپ کارٹس فراہم کریں۔ میرے حلقہ اسمبلی میں ایک بھی رکشا نہیں ہے۔ پرانے رکشوں کو میں مرمت کرکے دینا چاہ رہا تھا، لیکن وہ رکشے اتنی خراب حالت میں ہیں کہ ان کی مرمت بھی نہیں کی جاسکتی۔ میں نے آج آتے وقت دیکھا کہ موتی باؤلی سے سٹی کالج تک کی جو سڑک ہے وہاں پر بہت زیادہ کچرا پڑا ہوا ہے۔ اسی طرح مسلم جنگ پل تو بہت ہی خراب حالت میں ہے اور ایسا معلوم ہو رہا ہے کہ وہ کوئی ویران علاقہ ہے۔ نہ کچرے کی صفائی ہو رہی ہے اور نہ بلدیہ کے ذریعہ کوئی کام ہو رہا ہے۔ بلدیہ کے عہدیدار کہتے ہیں کہ ہمارے پاس پیسہ نہ ہونے کی وجہ سے ہم کام نہیں کر سکتے ہیں۔ تو میری منسٹر صاحب سے خصوصی درخواست ہے کہ وہ کچرے کی صفائی کا کام تو کم از کم صحیح انداز سے کروائیں۔ شکریہ۔

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, పెద్దలు ముంతాజ్ అహ్మద్ ఖాన్ గారు చెప్పిన బల్దియాలోని పారిశుధ్య సమస్యకు సరిపడా వాహనాలు లేవని వారు చెప్పారు. తప్పకుండా పరిశీలించి న్యాయం చేస్తాము.

శ్రీ సుంకె రవి శంకర్:- అధ్యక్షా, మా దగ్గర పవిత్ర పుణ్యక్షేత్రం వేములవాడ ఉన్నది. బోయినపల్లి మండలం నుంచి రోడ్లు సరిగా లేవు. అదే విధంగా నా నియోజకవర్గంలోని కుదురుపాక నుంచి విలాస్‌నగర్ వరకు రోడ్లు సరిగా లేవు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి ఆ పనులన్నీ పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని ఇప్పటికే మా దృష్టికి తీసుకొచ్చారు. తొందరలోనే సదరు విషయంలో చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

جناب ممتاز احمد خاں (JANAB MUMTAZ AHMED KHAN, CHARMINAR CONSTITUENCY):

جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر بلدی نظم و نسق و شہری ترقیات سے کہنا چاہتا ہوں کہ آج خصوصاً پرانے شہر میں کچرے کی بالکل ہی صفائی نہیں کی جا رہی ہے۔ سڑکوں پر کافی مقدار میں کچرا پڑا ہوا ہے۔ ابھی میں نے آتے وقت اے ایم او سے بات کی تو معلوم ہوا کہ دو دن سے گاڑیاں نہیں آ رہی ہیں۔ پرانے شہر میں نہ گاڑیاں ہیں، نہ رکشے ہیں اور نہ ہی ہاپ کارٹس ہیں۔ پورے ساؤتھ زون میں صرف دو ہاپ کارٹس ہیں جو بالکل ناکافی ہیں۔ وہاں پر تنگ سڑکیں اور گلیاں ہیں

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN, KARWAN CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر عوامی تقسیم نظام سے کہنا چاہتا ہوں کہ پچھلے تین سال سے ریاست تلنگانہ اور شہر حیدرآباد کی غریب عوام کی سفید راشن کارڈس کی درخواستیں آج تک بھی زیر التواء ہیں جس کی وجہ سے وہ لوگ آروگیا شری ہیلتھ کارڈ سے بھی محروم ہیں اور ان میں ایک قسم کی بے چینی ہے۔ ایک سال پہلے ہماری پارٹی کے صدر جناب بیرسٹر اسد الدین اویسی صاحب کی ہدایت پر ہم نے سی آر او صاحب سے ملاقات کی تھی۔ اس وقت ایک مہینہ کے لئے راشن کارڈس جاری کئے گئے تھے۔ لیکن اب انکوائری ہونے کے باوجود ان فارمس کو ویسے ہی رکھ دیا گیا ہے۔ لوگ راشن کی دکانوں پر راشن کے لئے جا رہے ہیں لیکن ان کو راشن نہیں مل رہا ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہ رہا ہوں۔

J-132-6

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన వైట్ రేషన్ కార్డుల విషయాన్ని నోట్ చేసుకొని సంబంధిత సివిల్ సప్లైస్ మంత్రి గారికి అందజేయడం జరుగుతుంది.

శ్రీ కె. ఉపేందర్ రెడ్డి:– అధ్యక్షా, మా దగ్గర రోడ్ల పనులు మొదలు పెట్టి మధ్యలో ఆగిపోయినందుకు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. సదరు కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించక పోవడం వలన పనులు ఆగిపోయాయి. కాబట్టి వెంటనే ఆ బిల్లులు క్లియర్ చేసి రోడ్ల పనులు పూర్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ పాలేరు శాసనసభ్యులు ఉపేందర్ రెడ్డి గారు ప్రస్తావించిన అంశాన్ని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వీలైనంత తొందరలో పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాను.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, ములుగు జిల్లా ఏర్పాటు కోసం దాదాపుగా అయిదు సంవత్సరాలు పోరాడిన తరువాత 2వ సారి అధికారంలోకి వచ్చిన మన ముఖ్యమంత్రిగారు వారి పుట్టిన రోజు సందర్భంగా తేది.17.02.2018న ములుగు జిల్లాను 9 మండలాలతో ప్రకటించినప్పటికీ ఇప్పటివరకూ నిధులు కేటాయించలేదు. కొత్తగా రెండు మండలాలను కూడా ప్రకటించారు. వాటికి కూడా నిధులు ఇవ్వలేదు. అదే విధంగా జిల్లాతోబాటు మల్లంపల్లి మండలాన్ని కూడా ముఖ్యమంత్రి గారు ప్రకటించారు, దీనితోబాటు రాజపేట మండలాన్ని కూడా ప్రకటించాలని, అదే విధంగా అయిదు మండలాలకు సెంటరుగా ఐటిడిఏకు కేంద్రంగా ఉన్న ఏటూరు నాగారాన్ని కూడా డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతున్నాను. అదే విధంగా నా నియోజకవర్గంలోని గంగారం, కొత్తగూడెం మండలాలు ఏజెన్సీ మండలాలు. వీటిని మహబూబాబాద్‌లో కలపడం వలన మా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. సాంస్కృతికంగా గానీ, సాంప్రదాయ బద్ధంగా గానీ మా నియోజకవర్గంలో సమీక్షల్లో పాల్గొనడానికి ములుగు జిల్లాకే అనుకూలంగా ఆ రెండు మండలాలు ఉన్నందున ములుగును జిల్లాగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, గంగారం, కొత్తగూడెం మండలాలను ములుగు జిల్లాలో కలపాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నూతనంగా ఏర్పడిన మండలాలకు, జిల్లాకు నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు అనసూయ గారు ప్రస్తావించిన అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

11.50 ఉ. **శ్రీమతి బానోత్ హరిప్రియ:–** అధ్యక్షా, ఇల్లందు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం. ఇల్లందు నుండి దాదాపు 50 నుండి 60 కిలోమీటర్ల వరకు ఉన్నటువంటి ప్రాంతాలు ఇల్లందు కేంద్రంగా ఆధారపడుతున్న ప్రాంతాలు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పరంగా ఇల్లందు చాలా వెనుకబడి ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అలాంటి ఇల్లందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు అత్యధిక నిధులిచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడుతున్నారు. ఇల్లందులో సాయంత్రం 7గంటలు దాటిందంటే బస్సులు అటు కొత్తగూడెం డిపో నుండి వస్తున్నాయా, ఖమ్మం డిపో నుండి వస్తున్నాయా అలాగే మహబూబాబాద్ డిపో నుండి వస్తాయా అని ఎదురు చూసే పరిస్థితి. గౌరవ ముఖ్యమంత్రి గారు రవాణా శాఖ మంత్రి గారిని మా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఇవ్వడమనేది చాలా అదృష్టంగా భావిస్తున్నాము. ఇల్లందులో బస్ డిపో ఏర్పాటు అనేది ఇల్లందు ప్రాంత ప్రజల ఏడు దశాబ్దాల నాటి కల అని తెలియజేస్తున్నాను. కాబట్టి, ఆ కల నెరవేరే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ అంశాన్ని సంబంధిత మంత్రివర్యులకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పైలెట్ రోహిత్ రెడ్డి:– అధ్యక్షా, తాండూరు ప్రాంతంలో కాలుష్యాన్ని పరిశీలించినట్లయితే, ఆ ప్రాంతంలో ఢిల్లీకి మించిన కాలుష్యం నెలకొంది. అక్కడున్న సిమెంట్ పరిశ్రమలు గానీ, నాపరాయి పరిశ్రమలు గానీ ఈ కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. బహుశా భారతదేశంలోనే అత్యధిక కాలుష్యం ఇక్కడ నెలకొని ఉందని భావిస్తున్నాను. కాబట్టి, దయచేసి కాలుష్య నివారణ కొరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా సంబంధిత మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యుడు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సదరు అంశాన్ని సంబంధిత మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ ఎస్.రామలింగారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కొంతమంది రైతాంగం సుమారు 70సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీ అధికారులు వచ్చి ట్రెంచ్ కొట్టడం, కొన్ని చోట్ల ఇండ్ల మధ్యనుండి ట్రెంచ్‌లు కొట్టడం జరుగుతుంది. ఈ అటవీ అధికారులు కేంద్ర ప్రభుత్వం క్రింద పని చేస్తున్నారో, రాష్ట్రప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్నారో లేదా స్వయం ప్రతిపత్తిగా పని చేస్తున్నారో తెలియదు గానీ, వారు ఇండ్లమీదకు వచ్చి దాడులు చేస్తూ ప్రజలను చాలా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

వాస్తవంగా 70 ఏండ్ల నుండి రైతంగానికి ఆ భూమి తప్ప, వేరే భూమి లేదు. ఈ భూములు ఉన్నాయనే ఉద్దేశ్యంతో వారు ఎక్కడ కూడా ప్రభుత్వ భూముల జోలికి గానీ, పోరంబోకు భూముల జోలికి గానీ పోలేదు. ఆ భూముల్లో వారు బావులు తోడుకున్నారు, బోర్లు వేసుకున్నారు, కరెంట్ మంజూరయింది. వారి తండ్రులు, తాతలు చనిపోతే అక్కడ సమాధులు చేసుకున్నారు. ఈరోజు అటవీ అధికారులు వచ్చి ఒకవైపు దౌర్జన్యాలు చేస్తున్నారు. అదేమాదిరిగా రెవెన్యూ అధికారులు గతంలో వారికి పాస్ పుస్తకాలు ఇచ్చారు, జాతీయ బ్యాంక్‌వారు మరియు కో-ఆపరేటీవ్ బ్యాంక్ వారు రుణాలు మంజూరు చేయడం జరిగింది. ఇప్పుడు వారికి రైతుబంధు గానీ, రైతు బీమా గానీ వారికి అందడం లేదు.

ఈ విషయంలో అటవీ శాఖ మంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకొని ఆ రైతాంగాన్ని కాపాడవలసిన అవసరం ఉంది. వాస్తవంగా ఈ విషయానికి సంబంధించి చేగుంట మండలంలో రుక్మాపూర్ గ్రామం, ఇబ్రహీం పూర్ గ్రామం ఉంది, ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో చాలా గ్రామాలున్నాయి.

ఈ సమస్య చాలా తీవ్రమైన సమస్య. అటవీ అధికారులను చూస్తే ఉదాహరణకు క్రింద ఉన్నటువంటి హోంగార్డు సమానమైన అధికారిని చూస్తే ఎమ్మెల్యే కాదు, మంత్రి స్థాయి వ్యక్తి వచ్చి వంగి నమస్తే పెట్టే పరిస్థితి ఉంది. వారికి చాలా మర్యాద ఇవ్వాలి. ఏం మాట్లాడితే ఏం కేసులు పెడతారో అని చెప్పి భయపడే పరిస్థితి నెలకొన్నది. గతంలో 50, 60 ఏండ్ల క్రింద పటేల్, పట్వారీలు, మస్కూర్లకు నమస్తే పెట్టిన పరిస్థితి ఏర్పడ్డది. ఈ సమస్య చాలా తీవ్రమైన సమస్య. దాదాపు నాకు తెలిసినంతవరకు ఈ సమస్య తెలంగాణలో ప్రతి నియోజకవర్గంలో ఉంది.

దీనిపైన ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, శాసనసభ్యులందరి అభిప్రాయం తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. నిజంగా కూడా మేము చెప్పేదాంట్లో ఏమైనా తప్పులుంటే ఎంక్వైరీ చేసి మీదాంట్లో తప్పుందని మీరు చెప్పినా మేము సంతోషపడతాము.

వాస్తవంగా శాసనసభ్యులు గానీ, ఇతరత్రా ప్రజాప్రతినిధులెవరూ గ్రామాల్లోకి వెళ్లలేని పరిస్థితి ఉంది. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ఇదే సమస్యను ప్రస్తావిస్తున్నారు. గొర్లను అటవీ ప్రాంతాల్లో మేపుకున్నా సరేగానీ, మేకలు పోనివ్వకండని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే శాసనసభలో చెప్పారు. మేకల్ని కాదు కదా, ఈరోజు గొర్లను పోనివ్వడం లేదు, మేకలను పోనివ్వడం లేదు చివరికి మనిషిని కూడా పోనివ్వడం లేదు. ఆ విషయంపై సంబంధిత మంత్రి గారు సమాధానమివ్వాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ అంశాన్ని సంబంధిత మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి:- అధ్యక్షా, నా నియోజకవర్గం భూపాలపల్లి జిల్లా కేంద్రంగా ఉంది. భూపాలపల్లిలో 100 పడకల ఆసుపత్రి నిర్మించడం జరిగింది. అయితే, దానికి తగిన సిబ్బంది మరియు కావాల్సిన పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు లేక అది ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. కాబట్టి, డాక్టర్స్‌తో కూడిన తగిన సిబ్బందిని మరియు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి వీలైనంత తొందరలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా ఆరోగ్య శాఖ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ అంశాన్ని సంబంధిత మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ ఆత్రం సక్కు :- అధ్యక్షా, తెలంగాణ శాసనసభలో మొట్ట మొదటి సారి మాట్లాడేందుకు అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, మీకు మరియు నా నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆదివాసీల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నాటి తెలంగాణ ఉద్యమానికి, నేడు ఆదివాసీల పోరాట సమితి తుడుందెబ్బ, ఆదివాసీల సంక్షేమ పరిషత్తు, ఆదివాసీ ఉద్యోగ సంఘాలు చేస్తున్న ఉద్యమానికి చాలా భావ సారుప్యత ఉంది. సామాజిక అంశమైన ఆదివాసీల డిమాండ్ పరిష్కారం కొరకు గౌరవ శాసనసభ్యులందరు సహకరించాలని కోరుతున్నాను.

ఆదివాసీల ప్రాంతాలు ముఖ్యంగా విద్యా, వైద్యం మరియు మౌలిక సదుపాయాల కల్పనలో చాలా వెనుకబడి ఉన్నాయి. ప్రాంతాల అభివృద్ధి, అణచివేయబడ్డ సమాజం కోసమే తెలంగాణ ఉద్యమం నడిచింది. కాబట్టి, గౌరవ సభ్యులందరు ఆదివాసీల అభివృద్ధి కొరకు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఆత్రం సక్కుగారు ప్రస్తావించినటువంటి ఆదివాసీల సమస్యల పరిష్కారం అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈ విషయం తెలియజేయబడుతుంది.

12.00 మ. **శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:-** ఇరిగేషన్ కెనాల్స్ మరియు రోడ్డు సరిహద్దులకు సంబంధించిన విషయం ఇది. రైతులు పూర్తిగా కెనాల్స్ దగ్గర వరకు ఆక్రమించుకుంటూ రావడం వలన, కెనాల్స్ యొక్క మెయింటెనెన్స్‌కి ఇబ్బంది కలుగుతున్నది. ఆఖరికి రోడ్ల పక్కన ఉండే చెట్లను కూడా కొట్టివేసి, ఆక్రమణలు చేస్తున్నారు. రోడ్డు వంద ఫీట్లు ఉన్నా, యాభై ఫీట్లు ఉన్నా ప్రయోజనం లేకుండా పోతున్నది. ముఖ్యమంత్రిగారు విప్లవాత్మకంగా, ఒక యజ్ఞంలా హరిత హారం కార్యక్రమాన్ని చేపట్టారు. కాని కొందరు రైతులు మాత్రం పెట్టిన చెట్లను కాల్చివేస్తున్నారు. పొలాలను దున్నుకుంటూ వచ్చి, రోడ్లను సన్నగా చేస్తున్నారు.

అందువలన, ఈ పంటల సీజన్ అయిపోగానే రోడ్డుకి ఇరువైపులా కంకర కొట్టి, ట్రెంచ్‌లు ఏర్పాటుచేసి, సరిహద్దులను ఖాయం చేసినట్లయితే, చెట్లు బాగా పెరుగుతాయి. అటు కెనాల్స్ యొక్క నిర్వహణ కూడా సక్రమంగా జరుగుతుంది. లేకుంటే ఇరిగేషన్ కెనాల్స్ మొత్తం ఆక్రమణలకు గురవుతున్నాయి. ప్రభుత్వం ఒక పక్క కెనాల్స్ అభివృద్ధి చేస్తుంటే, మరొక పక్క ఈ విధంగా వాటిని ఆక్రమించుకుంటూ పోతున్నారు. తద్వారా వాటి పరిమాణం క్రమంగా తగ్గిపోతున్నది. అందుకని ఈ విషయంలో ఒక పకడ్బందీ చట్టం తీసుకురావడంతో పాటు, అవసరమైన నిధులు కూడా కేటాయించి, ఇటు రోడ్లకు, అటు కెనాల్స్‌కు కూడా ట్రెంచ్‌లు కొట్టి, చెట్లు పెంచినట్లయితే, చెట్లు బతుకుతాయి, మరొక పక్క సరిహద్దులను కూడా కాపాడినట్లవుతుంది.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- గౌరవ శాసన సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని ఇరిగేషన్ శాఖ మంత్రిగారికి తెలియజేయబడుతుంది. అలాగే మా రోడ్ల విషయం కూడా అధికారులతో మాట్లాడి, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ వి.ఎం. అబ్రహాం:- అధ్యక్షా, మొదటిసారిగా నాకు ఈ శాసన సభలో మాట్లాడ్డానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నేను రెండవసారి శాసన సభలోకి రావడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

మా అలంపూర్ నియోజక వర్గానికి సరిహద్దులుగా అటు నల్లమల, ఆ తరువాత రాయలసీమ, అంటే ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. మా ప్రాంతంలో ఉన్న రోగులు ఎక్కడికి వెళ్ళి, వైద్యం చేయించుకోవాలో తెలియని పరిస్థితి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్టు డాక్టర్లు, సర్జన్లు, గైనకాలజిస్టులు, పీడియాట్రిషన్లు వీళ్లందరూ ఉండవలసిన అవసరం ఉంది. మన ప్రాంతం నుండి ప్రజలు కర్నూల్‌కి వెళితే, అక్కడ ఆరోగ్య శ్రీ వర్తించదు. మీరు తెలంగాణ ప్రాంతానికి చెందినవారు కాబట్టి, మీకు ఆరోగ్య శ్రీ రాదు. కాబట్టి మీరు డబ్బు చెల్లించి, వైద్యం చేయించుకోమని అక్కడి డాక్టర్లు చెబుతున్నారు. హైదరాబాద్‌కి రావాలంటే 250 కిలోమీటర్లు.

కాబట్టి ఖచ్చితంగా మా అలంపూర్ నియోజక వర్గంలోనే వైద్య విధాన పరిషత్తు ఆధర్యంలో, నిపుణులైన వైద్యులతో, రాత్రింబవళ్లు వైద్య సేవలు అందించే విధంగా ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే మాకు ఎక్కడా

అవకాశం లేదు. ఎక్కడికీ పోవడానికి వీల్లేదు. కాబట్టి ఈ విషయం గురించి మేము గతంలో ఆరోగ్య శాఖ మంత్రిగారికి కూడా చెప్పాము. అదే విధంగా మేము కర్నూలుగాని, మరెక్కడికైనా పోవాలంటే అంబులెన్సు సౌకర్యం కూడా లేదు. మాది రిజర్వుడు నియోజక వర్గము. అక్కడ ఎక్కువ శాతం మంది దళితులు, నిరుపేదలే నివసిస్తున్నారు.

అదే విధంగా మా ఆలంపూర్, గద్వాల నియోజక వర్గాలకు ఆరోగ్య శ్రీ అమలయ్యే విధంగా చూడాలి. ప్రస్తుతం మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారికి ఏ.పి. ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డిగారితో సత్సంబంధాలు ఉన్నాయి. మాకు కర్నూలు అతి సమీపంగా, ఒక 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హార్ట్ పేషెంట్లు హైదరాబాద్ వరకు రావాలంటే, మధ్యలోనే చనిపోతారు. కర్నూల్ పట్టణంలో మాకు ఆరోగ్య శ్రీ అమలు జరిగే విధంగా ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. వారు మా దగ్గరకు పుష్కరాలకు వచ్చినప్పుడు ఆసుపత్రి ఏర్పాటుకు మంజూరు ఇచ్చినారు. దానిని అతి త్వరలోనే అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ఆరోగ్య శాఖ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అప్పుడు గద్వాల, ఆలంపూర్ నియోజక వర్గ ప్రజలందరూ కూడా దగ్గరలోనే ఉన్న కర్నూలు ఆసుపత్రికి వెళ్లేవారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ఆ విధంగా వెళ్లడానికి కొంత ఇబ్బంది కలిగింది. అందుకే మహబూబ్‌నగర్ ఆసుపత్రిలో ప్రత్యేక బ్లాకులను, తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన అంశం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. రెండు ప్రభుత్వాలు కలిసి అభివృద్ధిలో ముందుకు పోతున్నాయి కనుక, వారు చెప్పిన అంశాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి, ఏ.పి. ముఖ్యమంత్రిగారితో కూడా చర్చించి, ఇబ్బంది లేకుండా చూస్తాము.

శ్రీమతి గొంగిడి సునీత:- ఆలేరు నియోజక వర్గం హైదరాబాద్ నుండి వరంగల్ వెళ్లే జాతీయ రహదారి మీద ఉంటుంది. ఈ జాతీయ రహదారి నుండి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్లు కాని, పంచాయతీ రాజ్ రోడ్లు కాని మా నియోజక వర్గ పరిధిలో ఉంటాయి. ఇప్పుడు జాతీయ రహదారిని ప్రతి గ్రామానికి బైపాస్ చేస్తున్నారు. ఈ బైపాస్ రోడ్‌లో కట్ అవుతున్న ఆర్ అండ్ బి రోడ్డుని జాతీయ రహదారి వాళ్లు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వారికి అనేకసార్లు విజ్ఞప్తులు కూడా చేశాము.

అదే విధంగా సంబంధిత ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి నేషనల్ హైవే వంగపల్లి నుండి వయా మోటకొండూరు, మోత్కూరు వరకు వెళ్లే రోడ్డు ఏదైతే ఉందో అది దాదాపు ఐదు మండలాలకు ఉపయోగపడుతుంది. ఆ రోడ్డుని దాదాపు 15 ఫీట్ల వరకు ఎత్తు పెంచి, జాతీయ రహదారి నిర్మాణం జరుపుతున్నారు. కాబట్టి అక్కడ అండర్ పాస్ యొక్క అవసరం చాలా ఉంటుంది. ఇది ఐదు మండలాల ప్రజల అవసరాలకు సంబంధించిన అంశం కాబట్టి, సంబంధిత ఆర్ అండ్ బి మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే మన ప్రభుత్వం తరఫున అయినా సరే, లేదా జాతీయ రహదారుల శాఖ అధికారులతో చర్చించి అయినా సరే, తప్పకుండా అండర్ పాస్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించవలసిందిగా కోరుతున్నాను. ఇది ఐదు మండలాల ప్రజల అవసరానికి సంబంధించిన అంశం కాబట్టి, దీనిని పరిశీలించి, అండర్‌పాస్‌గాని లేదా మరొక ప్రత్యామ్నాయంగాని ఆలోచించి, నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ఆలేరు శాసన సభ్యురాలు శ్రీమతి సునీతగారు ప్రస్తావించిన అంశాన్ని అధికారులతో మాట్లాడి, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. హర్షవర్థన్ రెడ్డి:- మా నియోజక వర్గం కృష్ణానది పరీవాహక ప్రాంతంలో ఉంటుంది. మాకు ఒక పక్క రాయలసీమ ప్రాంతం మరొ పక్క తెలంగాణ భూభాగం ఉంది. రెండు ప్రాంతాల మధ్య చాలా ఎక్కువగా బంధుత్వాలతోపాటు, పెళ్లిళ్లు జరుగుతూ, అనుబంధాలు కూడా ఎక్కువగా ఉంటాయి. కొల్లాపూర్ ప్రాంతం వాళ్లు ఎక్కువగా నది దాటడానికి పుట్టీలలో ప్రయాణం చేస్తుంటారు. గతంలో ఒకసారి పుట్టి ప్రమాదం జరిగి అరవై మంది వరకు చనిపోయారు.

ఈ సందర్భంగా నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే అక్కడ సోమశిల-సిద్దేశ్వరం వంతెన నిర్మాణం గురించి ప్రజలు ఎప్పటినుండో కోరుతున్నారు. ఆ వంతెన కనుక నిర్మించినట్లయితే హైదరాబాద్ నుండి నంద్యాలకు అరవై కిలోమీటర్ల వరకు దూరం తగ్గిపోతుంది. మేము కొల్లాపూరు

J-132-7

నుండి నందికొట్కూరు, ఆత్మకూరు వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే 140 కిలోమీటర్లు ప్రయాణం చేసి, వెళుతున్నాము. ఈ వంతెన నిర్మాణం కనుక జరిగినట్లయితే కేవలం 40 కిలోమీటర్ల దూరంతోనే మేము ఆత్మకూరు నుండి నందికొట్కూరుకు పోవచ్చు. నాగర్‌కర్నూల్, అచ్చంపేట వంటి ప్రాంతాలకు కూడా ఈ వంతెన ఉపయోగకరంగా ఉంటుంది తమరి ద్వారా నేను గౌరవ మంత్రిగారిని ఈ వంతెన నిర్మాణం దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– గౌరవ సభ్యులు ప్రస్తావించిన ఈ సోమశిల బ్రిడ్జ్ నిర్మాణం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని వారికి మనవి చేస్తున్నాను.

12.10 మ. **శ్రీ బి. సుభాష్‌రెడ్డి:–** అధ్యక్షా, ఉప్పల్ హైవే రోడ్డుకు సంబంధించిన పనులు కొన్నేళ్లుగా పెండింగ్ ఉంది. వరంగల్ నుండి వచ్చే వాహనదారులకు ఇబ్బందిగా ఉంది. ఆ రోడ్డుకు సంబంధించి భూసేకరణ చేయాల్సి ఉంది. అందుకు కావాల్సిన డబ్బులను ప్రభుత్వం విడుదల చేసినట్లైతే, భూసేకరణ చేసుకుని మంజూరైన రహదారి పనులను పూర్తి చేసుకోడానికి వీలుంటుంది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు బి.సుభాష్‌రెడ్డిగారు ప్రస్తావించిన సమస్యను అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు ప్రయత్నం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. లింగయ్య:– అధ్యక్షా, నకిరేకల్ నియోజకవర్గంలో చాలా పవిత్రమైన శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఉంది. ఆ చెరువుగట్టు ప్రాంతానికి ప్రతి అమావాస్యనాడు 25 నుండి 30 వేల మంది భక్తులు సందర్శిస్తారు. అక్కడ ఒకటే రోడ్డు ఉండడం వలన భక్తుల రాకపోకలకు ఇబ్బంది జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారిని సదరు దేవస్థానానికి ఆహ్వానించడం కూడా జరిగింది. వారు రాలేకపోయారు. కాబట్టి, ఒకసారి ఆ దేవస్థానాన్ని సందర్శించి, యాదాద్రి దేవస్థానాన్ని ఏ విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా చేస్తున్నారో అదే పద్ధతిలో చెరువుగట్టు దేవస్థానాన్ని కూడా అభివృద్ధి చేస్తూ, ఘాట్ రోడ్డు వేయడం వలన భక్తులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. కాబట్టి, ఈ విషయంలో చర్యలు చేపట్టాలని కోరుతునాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన చెరువుగట్టు దేవస్థానానికి సంబంధించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఘాట్ రోడ్డు నిర్మాణం వలన భక్తులకు మేలు జరుగుతుందని కోరడం జరిగింది. గౌరవ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి గారికి మరియు సంబంధిత అధికారులకు తప్పకుండా చెప్పడం జరుగుతుంది.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI, YAKUTPURA CONSTITUENCY):

جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ ہماری ریاستی حکومت نے سکریٹریٹ کی نئی عمارت کی تعمیر کا فیصلہ کیا ہے اور عنقریب تعمیراتی کاموں کا آغاز بھی ہوگا۔ ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے اپنی بجٹ کی تقریر میں بتایا تھا کہ وہاں پر ایک مندر اور دو مساجد ہیں۔ ان کو نقصان پہنچائے بغیر تعمیراتی کام جاری رکھے جانے چاہئیں۔ ساتھ ہی ساتھ شہید کردہ ملگانہ مسجد ہاشمیہ کی دوبارہ تعمیر کے تعلق سے بھی توجہ دلائی گئی تھی۔ سکریٹریٹ کی ان دو مساجد میں پنج وقتہ نماز ہوتی ہے۔ میرا مطالبہ یہی ہے کہ ان کو موجودہ حالت میں برقرار رکھتے ہوئے تعمیراتی کام کیے جائیں۔ ان مساجد کو کسی قسم کا نقصان نہ ہونے پائے۔ حکومت کی جانب اس سلسلہ میں وضاحت کرنے کی ضرورت ہے کیونکہ مسلمانوں میں ایک قسم کی بے چینی ہے۔ ایک افواہ پھیلا دی گئی کہ یہاں کی مساجد کو نشانہ بنایا جا رہا ہے۔ ایسا ہو تو حکومت کی نیک نامی متاثر ہوگی۔ مجھے توقع ہے کہ حکومت کی جانب سے ان دونوں مساجد کا تحفظ ہوگا اور ان میں ہمیشہ کی طرح نمازیں ادا ہوتی رہیں گی۔ شکریہ۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు పాషాఖాద్రి గారు ప్రస్తావించిన అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానానుసారం, ఎన్నికలు జరిగిన రెండు నెలల్లోనే నారాయణ్‌పేటను జిల్లాగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తునాను. 11 మండలాలు మరియు 3 నియోజకవర్గాలను కలుపుతూ, ఈ జిల్లాను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాను ఏర్పాటు చేసి

8నెలల కాలం గడుస్తున్నప్పటికీ కలెక్టరు, ఎస్పీ, సి.ఇ.ఒ వివిధ జిల్లా అధికారులు అడ్జెస్ట్‌మెంట్ బేసిస్‌లోనే ఉన్నారు. మా జిల్లాకు పర్మినెంట్ పోస్టులను మంజూరు చేయాలని కోరుతున్నాను.

మేము మహబూబ్‌నగర్ జిల్లాల్లోనే జీతాలను డ్రా చేస్తున్నాము. ఈసారి రెండు నెలల గురించి ఓరల్ పర్మిషన్ ఇచ్చారు. ఫైల్స్ మరియు ఫండ్స్ మాకు ఇంకా ట్రాన్స్‌ఫర్ కాలేదు. మహబూబ్‌నగర్ మరియు నారాయణ్‌పేట జిల్లా కలెక్టర్లతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పి, ఇంకా చేయలేదు. ఫండ్స్, ఫర్నీచర్, కంప్యూటర్లు మాకు ఇంకా రాలేదు. ఈ విషయమై ప్రభుత్వం కొంత దృష్టి సారించాలి. మాది కొత్త జిల్లా అయినప్పటికీ, 24 మంది ఆఫీసర్లను ఇ-ఆఫీసర్లుగా తీర్చిదిద్దిన ఘనత మా జిల్లాకు ఉంది. దయచేసి పర్మినెంట్ పోస్టులను మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ, కలెక్టరును, ఎస్పీని అడ్జెస్ట్‌మెంట్ బేసిస్‌లో వేశామని చెప్పారు. అది తప్పు. పూర్తి అధికారాలతో కలెక్టరు మరియు ఎస్పీ ఆ జిల్లాలో పని చేస్తున్నారు. మిగతా పోస్టుల మంజూరీ గురించి ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతున్నాము. ఆ పోస్టులను కూడా భర్తీ చేయడానికి ఖచ్చితంగా ప్రయత్నం చేస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఇది నా నియోజకవర్గానికి సంబంధించిన నీటి పారుదల సమస్య. ఎల్లికల్‌కు, కుకుటేడు తండాకు లిఫ్టులను మంజూరు చేశారు. కానీ, పరిపాలనా ఆమోదం మాత్రం తెలపాల్సిన అవసరం ఉంది. అక్కడి ప్రజలు నీళ్లకు ప్రక్కనే ఉన్నా, నీళ్లకు నోచుకోలేకపోతున్నారు. అక్కడి ప్రజల పరిస్థితి అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉంది అన్నట్లుగా ఉంది. కాబట్టి, పరిపాలనా ఆమోదం తెలిపితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, శ్రీ నోముల నర్సింహయ్యగారు ప్రస్తావించిన ప్రశ్నను నోట్ చేసుకున్నాము.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య:- అధ్యక్షా, నేనడిగే ప్రశ్న రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించిన ప్రశ్న. ఇది కరీంనగర్ మరియు దేవరపల్లి హైవేలో వందలకు పైగా గ్రానైట్ లారీలు మరియు వెయ్యికి పైగా సింగరేణి లారీలు అనునిత్యం నడుస్తున్నందున ఆ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యింది. తక్షణమే ఆ రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే, వాహనాలు తిరిగే పరిస్థితి లేదు. అది రెండు రాష్ట్రాల సరిహద్దులను కలిపే ప్రధానమైన రహదారి. పరిమితికి మించిన లోడుతో గ్రానైట్ లారీలు కరీంనగర్ నుండి ఆ రోడ్డు మీదుగా వస్తున్నాయి. సత్తుపల్లి నుండి కొత్తగూడెం సింగరేణికి రోజుకు వెయ్యి లారీలు వెళ్తున్నాయి. అందువలన ఆ రోడ్డు పూర్తిగా శిధిలావస్థకు చేరుకుని గంట ప్రయాణానికి నాలుగు గంటల సమయం పడుతోంది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్యేలకు క్యాంప్ కార్యాలయాలను కేటాయించారు. చాల సంతోషం. కానీ; దాని కరెంట్ బిల్లును ఎవరు కట్టాలి? ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా సరిపోయే పరిస్థితి లేదు. క్యాంపు కార్యాలయాల విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలని రోడ్లు మరియు భవనాల శాఖా మాత్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు ప్రస్తావించిన రోడ్డు విషయమై అధికారులతో మాట్లాడుతున్నాము. పరిశీలనలో ఉంది. అదే విధంగా ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల విషయంలో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని, తగిన చర్యలు తీసుకునే ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది పసుపు రైతులకు సంబంధించిన విషయం. నిజామాబాదు, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో ఎక్కువ మంది రైతులు పసుపు పండిస్తారు. ముఖ్యమంత్రిగారు కోట్లాది మొక్కలు నాటాలని హరితహారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అటువంటి సందర్భంలో పసుపు పండించే రైతులకు గత్యంతరం లేక చేలో మొలిసిన చెట్లను నరికేసి పసుపు ఉడికిస్తున్నారు. ఈ విషయం రైతుల ద్వారా నా దృష్టికి వచ్చింది. గ్రామాల్లో అందరితో చెట్లను పెట్టిస్తున్నారు. మాకు గత్యంతరం లేక పెరిగిన చెట్లను నరికేసి పసుపు ఉడికించడానికి వాడుతున్నాము. దీనికి ప్రత్యామ్నాయంగా పసుపును ఉడకపెట్టడానికి డీజిల్ ద్వారా నడిచే యంత్రాలను సబ్సిడీ ద్వారా సరఫరా చేస్తే బాగుంటుంది. వ్యవసాయ శాఖా మంత్రిగారు ఈ విషయమై స్పందించి సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. నిరంజన్ రెడ్డి:– అధ్యక్షా, వారు సూచించిన సూచనను, లేవనెత్తిన అంశాన్ని ప్రభుత్వ అధికారులతో చర్చించిన తర్వాత సరైన రీతిలో సమాధానాన్ని త్వరలోనే తెలియజేస్తాము.

శ్రీ కె.విద్యాసాగర్ రావు:– అధ్యక్షా, మీ ద్వారా
12.20 మ.ం. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారికి నా విన్నపమేమంటే 1998సంవత్సరంలో నేను సివిల్ కాంట్రాక్టర్‌గా ఉన్నప్పుడు రెన్యువల్ చేయమని అడిగిన రోడ్డు ఇప్పటికీ రెన్యువల్ కాలేదు. గత ప్రభుత్వ హయాంలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఈ విషయం గురించి అడిగినప్పటికి, ఇప్పటికీ రెన్యువల్ చేయలేదు. దాదాపు 25 సంవత్సరాల నుంచి ఆ రోడ్డులో నడవలేని పరిస్థితి ఉన్నది. ఇటీవల జరిగిన ఎంపిటిసీ, జెట్‌పిసిటీసీ ఎన్నికల సందర్భంగా నాతో వంద రూపాయల స్టాంప్ పేపర్ మీద ఆరు నెలల్లో రోడ్లు వేస్తేనే మీకు ఓట్లు వేస్తామని అక్కడి స్థానిక ప్రజలు అగ్రిమెంట్ రాయించుకున్నారు. ఆ స్టాంప్ పేపర్ మీద నేను సంతకం పెట్టాను. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ పాడైపోయి నడవలేని పరిస్థితి ఉన్నది. పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయకపోయినా కొన్ని నిధులు ఇచ్చి అయినా రెన్యువల్ చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– గౌరవ శాసనసభ్యులు విద్యాసాగర్ రావుగారు చెప్పిన సమస్యను నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ ఆర్.రవీంద్రకుమార్:– అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఇరిగేషన్ శాఖకు సంబంధించినది. దేవరకొండ నియోజకవర్గం దిండి ప్రాజెక్టులో నీళ్లు లేక, సగటు వర్షపాతం నమోదు కాకపోవడం వల్ల త్రాగడానికి నీళ్లు లేక మంచి నీటి సమస్య ఏర్పడింది. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో మా జిల్లా మంత్రివర్యులు జగదీష్‌రెడ్డిగారి ఆలోచనకు అనుగుణంగా దిండి ప్రాజెక్టులోకి కొన్ని నీళ్లను తీసుకొనిరాగలిగాము. ఈ సంవత్సరం కృష్ణానదిలో రెండు సార్లు వరదలు వచ్చి నీళ్లు సముద్రంలోకి వెళుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన వ్యవసాయ శాఖ, ఎక్సైజ్‌శాఖ మంత్రులిద్దరూ సభలోనే ఉన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులు, కుంటలన్నీ నిండిన తర్వాత అదనంగా క్రిందకు వచ్చే నీళ్లను దిండి ప్రాజెక్టుకు తీసుకొచ్చి మా ప్రాంతంలో కనీసం త్రాగు నీటి సమస్యను పరిష్కారం చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి, గౌరవ మంత్రివర్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రవీంద్రకుమార్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. ఖచ్చితంగా వారికి తగిన సమాచారం అందిస్తాము.

శ్రీ వై. అంజయ్య:– అధ్యక్షా, షాద్‌నగర్ పట్టణం చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలకు చాలా జఠిలమైన సమస్య ఉన్నది. చిట్యాలపల్లి గేటు వద్ద ఆర్.ఓ.బి. నిర్మాణం కాక గంటల తరబడి ట్రాఫిక్ జాం అయి స్థానిక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. మేము గత 5 సంవత్సరాల నుంచి ప్రయత్నం చేస్తే ఆర్.ఓ.బికి రాష్ట్రప్రభుత్వం సగం వాటా ఇచ్చి నిధులను మంజూరు చేసింది, కేంద్రప్రభుత్వం కూడా నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం డబ్బు రిలీజ్ చేస్తే ఆర్.ఓ.బి. నిర్మాణానికి టెండర్లను పిలుస్తామంటున్నారు. దయచేసి నిధులను రిలీజ్ చేయండి. అక్కడ పరిస్థితి ఏ విధంగా ఉన్నదో మంత్రిగారు ఒకసారి వచ్చి సందర్శిస్తే బాగుంటుంది. కాబట్టి మంత్రిగారు వెంటనే ఆర్.ఓ.బి. కోసం నిధులను మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– గౌరవ శాసనసభ్యులు అంజయ్యగారు ప్రస్తావించిన ఆర్.ఓ.బి.అంశంపై తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్.భాస్కర్ రావు:– అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద 42 లిఫ్ట్ ఇరిగేషన్లను మంజూరు చేయడం జరిగింది. అవన్నీ మోడ్రనైజేషన్‌లో పూర్తిగా ఎన్.ఎస్.పి క్రింద తీసుకొని రిపేర్ చేశారు. అందులో ఉన్న ఉద్యోగులకు జీతభత్యాలు ఏ ప్రభుత్వ చెల్లించాలనే విషయంపై సరైన నిర్ణయం లేదు. మంచి టెక్నాలజీతో మోటర్లను ఫిక్స్ చేయడం జరిగింది. ఆధునీక రించిన సదరు మోటార్లను పూర్తి స్థాయిలో రన్ చేయడానికి పాతవాళ్లు పనికిరారు కాబట్టి అనుభవం ఉన్న టెక్నికల్ ఉద్యోగులను నియమిస్తే మిషినరీ ఎక్కువ రోజులు పని చేస్తుంది. కాబట్టి తక్షణమే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి:– అధ్యక్షా, భాస్కర్‌రావుగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ డి.మనోహర్‌రెడ్డి:– అధ్యక్షా, నా నియోజకవర్గానికి, మానకొండూరు నియోజకవర్గానికి మధ్యలో మానేరు నదిపై రూ.40కోట్లతో బ్రిడ్జి నిర్మాణం జరిగింది. కానీ, దానికి సంబంధించి అప్రోచ్ రోడ్డు లేక రెండు సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్నది. మా నియోజకవర్గంలో ట్రిబుల్ రైల్వే లైను వస్తున్నందున ప్రజలకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని 5 ఓవర్‌బ్రిడ్జిలు మరియు అండర్ పాస్‌రోడ్ల నిర్మాణం కొరకు ప్రపోజ్ చేయడం జరిగింది. గౌరవ మంత్రిగారు స్పందించి దానిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:– పెద్దపల్లి శాసనసభ్యులు మనోహర్‌రెడ్డిగారు ప్రస్తావించిన ఆర్‌ఓబికి అప్రోచ్ రోడ్ల అంశం, కొత్తగా అండర్‌పాస్‌లు, ఆర్‌ఓబిలు కావాలని అడుగుతున్నారు. ఆ అంశాన్ని నోట్ చేసుకున్నాము. అధికారులతో మాట్లాడి తగు సమయంలో దాన్ని పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాము.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రంగాపూర్ జాపల్ అబ్జర్వేటరీ ఉన్న సందర్భంలో విశ్వవిద్యాలయానికి సంబంధించిన 200 ఎకరాల స్థలం ఉన్నది. ఇందులో అబ్జర్వేటరీ అని చెప్పి శ్లాబ్ వేసిన భవనం ఇప్పుడు శిథిలావస్థలో ఉన్నది. దాన్ని ఎవరూ చూడడం లేదు. గతంలో అనేకసార్లు నేను చెప్పడం జరిగింది. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న 200 ఎకరాలను విశ్వవిద్యాలయం వాళ్లు ఉపయోగించుకొని పిజీ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చరల్ ట్రైనింగ్ సెంటర్‌ను కానీ, కొత్తగా ఏర్పడిన ఇంజనీర్ల కళాశాలల్లో ఫ్యాకల్టీ వచ్చినందున వాటిని అందులో ఏర్పాటు చేస్తే, 200 ఎకరాలు సేఫ్టీగా ఉంటుంది. సదరు ల్యాండ్ ఖరీదైనందున ఉపయోగించుకునే విధంగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కోరుకుంటున్నాను. విశ్వవిద్యాలయంలో భాగంగానే పిజీ కాలేజీ కానీ, కొత్త ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– గౌరవ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డిగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ బీగాల గణేష్:– అధ్యక్షా, రాష్ట్రమంతా డెంగ్యూ జ్వరంతో, వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు. తమరి ద్వారా ఒక సూచన చేయాలనుకుంటున్నాను. అనేక ఆసుపత్రులకు పాఠశాల విద్యార్థులు వైద్యం కోసం వస్తున్నారు. దయచేసి విద్యాశాఖ మంత్రిగారు ఒక రూలింగ్ పాస్ చేసి విద్యార్థుల యూనిఫామ్‌ను ఫుల్ డ్రస్‌గా మార్చే విధంగా, స్కూల్ యాజమాన్యం వారుకూడా కేవలం స్థానిక మున్సిపాలిటీల మీద ఆధారపడకుండా దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యను పరిష్కరించేవరకు ఫుల్ యూనిఫామ్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు గణేష్ గుప్తాగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి:– ఆర్ అండ్ బి మంత్రిగారు సభలో ఉన్నందున వారి దృష్టికి ఒక అంశాన్ని తీసుకొస్తున్నాను. నా నియోజకవర్గంలో డబుల్ రోడ్డుకు సంబంధించి మూడున్నర సంవత్సరాల క్రితం అయిన టెండర్లు పూర్తి కాక చాలా ఇబ్బందికర పరిస్థితి ఉన్నది. వేముల నుంచి దేవరకద్ర వరకు దాదాపు 30 కోట్ల రూపాయలతో చేపట్టిన వర్క్ ఇంతవరకు పూర్తి కాలేదు. ఇటీవల మంత్రిగారు చార్జ్ తీసుకున్న తర్వాత నేను లెటర్ పెట్టి దాన్ని క్యాన్సిల్ చేస్తారా, పూర్తి చేస్తారా అని లెటర్ పెడితే అప్పుడు ఒక నెల రోజులు పని చేశారు. అక్కడ సగం రోడ్డు త్రవ్వారు, సగం వదిలిపెట్టారు. మూడు ఫీట్ల డౌన్ ఉన్నది. హైదరాబాద్ నుంచి ఆ ఊరికి ఆటోలో పోతున్న క్రమంలో ఆటోలో నుంచి చిన్న పాప క్రింద పడి చనిపోయింది. ప్రభుత్వం మీద కాంట్రాక్టర్ మీద, ఎస్.ఇ గారిపై కేసును నమోదు చేస్తామంటే నేను వద్దని వారికి చెప్పాను. ఆ వర్క్ చేస్తున్నది ప్రతిపక్షనాయకులకు సంబంధించిన జిల్లాలో ఉన్నవాళ్లు కావున, వాళ్ల క్యాంపు వద్దకు వెళ్లి మా ఊరి వాళ్లు చనిపోతున్నారు, ఎందుకు పనులు వేగంగా చేయడం లేదని అడిగితే ఏం సమాధానం చెప్పడం లేదు. వాళ్ల ఉద్దేశం ప్రకారం ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేని బదనాం చేయాలి, అలాగే ప్రజలు వారిని తిట్టాలని, ఆ విధంగా రహదారి నిర్మాణం పూర్తి కాకుండా చేస్తున్నారు. కాంట్రాక్టర్ల పేర్లు చెప్పమంటే చెబుతాను. ఆ జిల్లాలోని మంత్రిగారికి కూడా ఆ విషయం తెలుసు. మంత్రిగారు ఈ విషయంపై కఠిన చర్య తీసుకోవాలి.

J-132-8

12.30 మ. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:-** గౌరవ శాసనసభ్యులు ఆళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి గారి ఆవేదన అర్థమయ్యింది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే వారి సమక్షంలో అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తాం.

శ్రీ రాథోడ్ బాపురావు:- అధ్యక్షా, భోథ్ నియోజకవర్గంలోని కరెంజి గ్రామం నుంచి గుబిడి గ్రామానికి 8 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఆ గుబిడి గ్రామంలో నివసించే వారు వర్షాకాలం వచ్చిందంటే చాలా భయంతో జీవిస్తారు. ఎందుకంటే పెనుగంగ ఒడ్డు మీదనే ఆ గ్రామం ఉంటుంది. ఇప్పటి వరకు ప్రభుత్వం రోడ్డు వేయలేదు. మొన్న అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రభుత్వానికి మేము ఓటు వేయం అని, అక్కడి ప్రజలు తీర్మానం చేస్తే కలెక్టర్ గారు అందులో ఇన్వాల్వ్ అయి ఓటు హక్కు వినియోగించుకోమని చెప్పడం జరిగింది. కాని ఇంతవరకు దానిమీద ఎటువంటి చర్య తీసుకోలేదు. కాబట్టి పంచాయతీరాజ్ శాఖ వారు దీనిమీద దృష్టిసారించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు గారి ప్రస్తావన నోట్ చేసుకున్నాం. సంబంధిత పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారికి ఈ విషయం గురించి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ జి. విఠల్ రెడ్డి :- గౌరవ అధ్యక్షులకు ధన్యవాదాలు. మా ముథోల్ తాలుకా హెడ్‌క్వార్టర్‌లో 30 సంవత్సరాల క్రింద 30 పడకల ఆసుపత్రి ప్రారంభించడం జరిగింది. కొన్ని సంవత్సరాలు బాగా నడిచింది. గత ఐదు సంవత్సరాల నుండి ఆ ఆసుపత్రిలో ఆపరేషన్ గది అంతా చెడిపోయింది. అంబులెన్స్ సౌకర్యం లేక డెలివరీస్ కూడా జరగడం లేదు. మహిళలకు కేసీఆర్ కిట్ కూడా లభించడం లేదు. అందువల్ల సిహెచ్‌సి (కమ్యూనిటి హెల్త్ సెంటర్) నుండి వైద్య విధాన పరిషత్తుకు ట్రాన్స్‌ఫర్ చేయాలని ప్రతిపాదనను పంపించడం జరిగింది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుండి కూడా అప్రూవల్ అయింది. దయచేసి జి.ఓ. ఇప్పించి, తొందరగా టెండర్ పిలిచి పనులు ప్రారంభించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇంకో విషయం ఏమంటే, ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారు సభలో ఉన్నారు కాబట్టి నిర్మల్ జిల్లాలోని అర్లీ బ్రిడ్జి కుంటాల మండలంలో ఉంది. అది ఇప్పుడు కూలిపోయే దశలో ఉంది. ఎప్పుడైనా కూలిపోవచ్చు. మూడు మండలాల ప్రజలు ఆ బ్రిడ్జి నుండి వారి నిజామాబాద్ జిల్లాకు రాకపోకలు చేస్తుంటారు. అందువల్ల దయచేసి ప్రభుత్వం ఆ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి, వెంటనే పనులు మొదలుపెట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు విఠల్ రెడ్డి గారు వైద్య మంత్రిగారికి సంబంధించి ఒక అంశాన్ని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం. ఆ విషయం గురించి సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాం. నా శాఖలో అర్లీ బ్రిడ్జి గురించి ప్రస్తావించారు. దానిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

جناب محمد معظم خاں (JANAB MOHD.MOAZAM KHAN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہ رہا ہوں کہ اردو زبان کے مقامی طور پر شائع ہونے والے جتنے بھی چھوٹے اخبارات ہیں، ان کا دارومدار اشتہارات پر ہوتا ہے۔ پچھلے کئی دنوں سے حکومت تلنگانہ کی جانب سے اردو کے ان چھوٹے اخبارات کو اشتہارات نہیں دئے جارہے ہیں۔ غریب عوام کو بہت ہی کم قیمت میں وہ اخبارات ملتے ہیں اور وہ لوگ وہی اخبارات پڑھتے ہیں۔ حکومت کو چاہئے کہ وہ ان چھوٹے اخبارات کا تعاون کرے اور ان کو سرکاری اشتہارات دے۔ ان کی ایک اپنی ذاتی زندگی ہوتی ہے اور غریب عوام کو پچاس پیسے اور ایک روپیہ میں وہ اخبارات ملتے ہیں۔ ایسے چھوٹے اخبارات چھوٹے چھوٹے محلوں اور گاؤں میں ان غریب لوگوں کے کام آتے ہیں جو مہنگے اخبارات نہیں خرید سکتے۔ حکومت کے لئے ضروری ہے کہ وہ ان چھوٹے اخبارات کا تعاون کرے۔ یہی میرا آپ سے مطالبہ ہے۔ شکریہ۔

جناب محمد محمود علی (JANAB MOHD.MAHMOOD ALI): اسپیکر صاحب! معزز رکن اسمبلی معظم خاں صاحب نے اردو کے چھوٹے اخبارات کے بارے میں کہا۔ اس کو نوٹ کرلیا گیا ہے۔ اس پر غور کیا جائے گا۔

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that as per the decision of the BAC, I have to clarify that during Question Hour after 11.00 A.M., only single supplementary i.e., single signatory pertaining to the question will be allowed to speak.

Now, the House is adjourned for tea break.

(The House then adjourned at 12.35 P.M.)

1.00 మ.

(The House Re-assembled at 1.03 PM)

(Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER:- Now, I will take up the Demands for Grants.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2019-2020.

SRI K.TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT) :- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding RS.3054,15,38,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS & BUILDINGS, LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE MINISTER FOR P.R. & R.D.):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 6700,17,33,000/- under Demand No. XXXI (31) – Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs. 8384,60,23,000/- under Demand No. XXXII (32) – Rural Development."

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS & BUILDINGS, LEGISLATIVE AFFAIRS):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1336,42,04,000/- under Demand No. XI (II) – Roads and Buildings."

SRI T.HARISH RAO (MINISTER FOR FINANCE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.7714,40,92,000/- under Demand No. XXXIII (33) – Major and Medium Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs.642,02,09,000/- under Demand No. XXXIV(34) – Minor Irrigation."

SRI G. JAGADISH REDDY:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.6283,45,17,000/- under Demand No. XXXV (35) – Energy."

MR.SPEAKER:- All the Demands are moved. The Cut Motions from 35 to 76 are deemed to have been moved.

DEMAND NO. II - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక మున్సిపల్ నగరాలు, పట్టణాల్లో డ్రైనేజ్ వ్యవస్థ నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా తయరైనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక మున్సిపల్ నగరాలు, పట్టణాల్లో రోడ్లు అస్తవ్యస్తంగా తయారైనప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

కలుషిత త్రాగు నీటి సరఫరా కారణంగా పలు మునిసిపాలిటీలలో ప్రజలు అవస్థలు పడుతున్నప్పటికి, ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని పలు పట్టణాలలో మున్సిపల్ పార్కుల నిర్వహణ తీరు అస్తవ్యవస్తంగా తయారైనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పట్టణ గ్రంథాలయాలకు తగినన్ని నిధులను మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని పట్టణ విభాగాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXXI - PANCHAYAT RAJ

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

పంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

సర్పంచ్‌లకు చెక్ పవర్‌ను ఇవ్వనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

చాలా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఖాళీలను భర్తీ చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

పంచాయతీ కార్యదర్శులకు సకాలంలో వేతనాలను చెల్లించనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

మండల పరిషత్‌లకు సకాలంలో నిధులను మంజూరు చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

అనేక గ్రామ పంచాయతీలలో రహదారుల నిర్వహణ తీరు సక్రమంగా లేనందుకు నిరసనగా.

DEMAND NO. XXXII - RURAL DEVELOPMENT

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో రహదారుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో వీధి లైట్ల నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా ఉన్నందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో తాగు నీటి సరఫరా తీరు సక్రమంగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

గ్రామీణ పేదరిక నిర్మూలనలో భాగంగా 100 రోజుల పని దినాలను కల్పించడంలో లక్ష్యలను చేరుకోలేకపోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

అనేక గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరు సక్రమంగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించుటలో చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XI - ROADS AND BUILDINGS

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

పునరాకృతి లేదా పునః నిర్మాణం పేరుతో అనేక ప్రభుత్వ భవనాలను కూల్చివేతకు నిర్ణయాలను తీసుకుంటున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఫ్లై ఓవర్ల నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో రహదారులు అస్తవ్యస్తంగా తయారయినప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రోడ్లు భవనాల శాఖలో ఖాళీగా ఉన్న సాంకేతిక మరియు సాంకేతికేతర పోస్టుల భర్తీకి ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రాష్ట్రంలోని అనేక మారుమూల ప్రాంతాలకు సరైన రహదారి సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రోడ్లు భవనాలు శాఖ సిబ్బంది ప్రమోషన్ల విషయంలో సత్వర నిర్ణయాలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXIII - MAJOR AND MEDIUM IRRIGATION

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించబడే విషయంలో రాష్ట్రప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

ప్రాజెక్టుల పునరాకృతి నెపంతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

నిధుల కొరత కారణంగా కోయిల్ సాగర్ నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా మారినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష్యాల మేరకు వరద నీటి వృధాను అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనుల్లో పురోగతి లేనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

మంజీరా ఎత్తిపోతల పథకం పనుల్లో పురోగతి లేనందుకు నిరసనగా.

J-132-9

DEMAND NO. XXXIV - MINOR IRRIGATION

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

పూర్తి స్థాయిలో గొలుసు కట్టు చెరువులు, ప్రాజెక్ట్ కాలువల అనుసంధాన ప్రక్రియను పూర్తి చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

భూగర్భ జలాల రీఛార్జింగ్‌కు అవసరమైన ప్రాంతాలను గుర్తింపు ప్రక్రియలో మందకొడితనానికి నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

రాష్ట్రంలో సూక్ష్మ సేద్య వ్యవస్థను పూర్తి స్థాయిలో విస్తరించనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

జల వనరుల నిర్వహణ, యాజమాన్య విభాగాల్లో నీటి వినియోగ సంఘాలకు పూర్తిగా భాగస్వామ్యాన్ని కల్పించడంలో విఫలం అవుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

సమగ్ర నీటివినియోగంలో మందకొడి తనానికి నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో చెక్‌డామ్‌ల అధునీకరణకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXV - ENERGY

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

ఇతర రాష్ట్రాలతో చేసుకుంటున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవినీతి జరుగుతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

అప్పుల ఊబిలో విద్యుత్ పంపిణి సంస్థలు కూరుకు పోతున్నప్పటికి ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో Prepaid విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

వివిధ ప్రభుత్వ శాఖలు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు పేరుకు పోతున్నందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలను నిర్మింప చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

గృహ వినియోగదారుల యొక్క విద్యుత్ మీటర్ల రీడింగ్ నమోదు ప్రక్రియలో నిర్లక్ష్య వైఖరి ఘటనలు చోటు చేసుకుంటున్నందుకు నిరసనగా.

Mr. Speaker:- Cut motions from 35-76 are moved.

1.10 మ. **MR. SPEAKER**:- Now, discussion on the Demands for Grants.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! آج بلدی نظم ونسق و شہری ترقیات، برقی توانائی، پنچایت راج، دیہی ترقیات اور عمارات وشوارع کے ڈیمانڈس پر بحث ہو رہی ہے۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ آج سے پانچ سال پہلے ہماری ریاست میں برقی کی قلت کی وجہ سے ہمیں کئی مسائل درپیش تھے۔ ریاست تلنگانہ قائم ہونے اور ٹی آر ایس حکومت کے اقتدار میں آنے کے بعد حکومت کی پالیسی اور منصوبہ بندی کے نتیجہ میں ریاست میں چوبیس گھنٹے برقی سربراہ کی جارہی ہے۔ میں سی ایم صاحب کو مبارکباد دیتا ہوں اور ساتھ ہی ساتھ حکومت سے مطالبہ کرتا ہوں کہ شہر حیدرآباد میں مختلف مقامات پر برقی سب اسٹیشنس کے کام زیر التواء ہیں۔ خاص طور سے پرانے شہر حیدرآباد میں چھلہ برج کے منظور شدہ سب اسٹیشن کے کام کو شروع کرنے کی ضرورت ہے۔ اس کے ساتھ ہی ساتھ شہر حیدرآباد میں زیرزمین کیبلس ڈالنے کی بھی ضرورت ہے جس کا وعدہ ماضی میں اس ہاؤز میں کیا گیا تھا۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ حیدرآباد میں عیدین کے موقع پر کیبلس کے نہ ہونے کی وجہ سے ہمارے پاس کئی مقامات پر لووولٹیج کی شکایت موصول ہوتی ہیں۔ میں وزیر برقی کو یہ بھی بتانا چاہتا ہوں کہ ہمارے شہر میں اور خاص طور سے پرانے شہر میں نئے برقی سب اسٹیشنس، نئے ٹرانسفارمرس اور کیبلس کی منظوری کی ضرورت ہے۔

اسپیکر صاحب! بلدی نظم ونسق وشہری ترقیات کے بارے میں میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ بجٹ میں جی ایچ ایم سی کو صرف پچیس کروڑ روپئے ہی دئے گئے ہیں جو سابقہ بجٹ کے مقابلہ میں کافی کم ہیں۔ میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ اس بجٹ میں اضافہ کی ضرورت ہے۔ میں آپ کو یہ بھی بتانا چاہتا ہوں کہ ریاست کے بڑے میونسپل کارپوریشنس جیسے نظام آباد، کریم نگر، ورنگل، راما گنڈم، کھمم وغیرہ کو کچھ بھی بجٹ نہیں دیا گیا۔ ان کارپوریشنس کو بجٹ دینے کی ضرورت ہے۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ بجٹ نہ ہونے کی وجہ سے جی ایچ ایم سی حدود میں نالوں کی توسیع کے مختلف کام بشمول مرکزی نالوں کی desilting کے کام زیر التواء ہیں۔ اسی طرح بجٹ کے نہ ہونے کی وجہ سے سڑکوں کی توسیع کے کام بھی زیر التواء ہیں۔ حالیہ بارش میں کئی سڑکیں تباہ ہو چکی ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے گزارش کرتا ہوں کہ جی ایچ ایم سی کو چاہے وہ سنٹرل زون، ساؤتھ زون، ایسٹ زون یا نارتھ زون ہو، ان تمام زونس کو بجٹ دینے کی ضرورت ہے۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ آج شہر حیدرآباد میں جو وائرل بخار چل رہا ہے، اس کی وجہ یہ بھی ہے کہ جی ایچ ایم سی میں سینیٹیشن اسٹاف کی کئی سالوں سے کمی ہے اور خالی جائیدادوں کو پر نہیں کیا گیا۔ ان کو پر کرنے کی ضرورت ہے۔ آج سینیٹیشن کا مسئلہ درپیش ہے۔ ابھی زیرو اور میں ہمارے ایک سینئر ایم ایل اے صاحب نے بھی بتایا کہ سڑکوں پر بے انتہا کچرا پڑا ہوا ہے جس کی وجہ سے آج شہر میں وبائی امراض مثلاً ملیریا، ڈینگو وغیرہ سے عوام پریشان ہے۔ یہ میں آپ کے ذریعہ ہمارے بلدیہ کے منسٹر صاحب کو بتانا چاہتا ہوں۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ حیدرآباد میں بستی دواخانوں کی جو منظوری دی گئی ہے، ان میں سے کئی دواخانوں کے کام مکمل ہو چکے ہیں مگر وہاں پر ڈاکٹرس، نرسس اور فرنیچر کے نہ ہونے کی وجہ سے ان کا افتتاح نہیں کیا جا سک رہا ہے۔ میں حکومت سے یہ بھی مطالبہ کرتا ہوں کہ وہ سرکاری وخانگی دواخانوں کے ڈاکٹرس کی ایک میٹنگ طلب کرے اور مختلف مقامات پر میڈیکل کیمپس منعقد کرے۔ اسی طرح میٹرو واٹر بورڈ کا 2019-20 کا جو بجٹ ہے، اس میں اس کو ایک بھی پیسہ نہیں دیا گیا۔ آج واٹر بورڈ کو بھی بجٹ دینے کی ضرورت ہے۔ آج پانی میں آلودگی کی شکایت بھی ہر جگہ پائی جاتی ہے۔ عوام میں یہ خوف پایا جاتا ہے کہ پانی میں آلودگی کی وجہ سے ہم میں مختلف بیماریاں آسکتی ہیں۔ اسی طرح پرانے شہر میں نئے واٹر اور سیوریج لائینس کے ڈالنے کی ضرورت ہے۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ ماضی میں موسیٰ ندی کے پراجیکٹ کے لئے بجٹ دیا گیا تھا، لیکن جاریہ سال اس کے لئے ایک پیسہ بھی نہیں دیا گیا۔ میں آج سے چار مہینے پہلے ہمارے زونل کمشنر صاحب اور موسیٰ ندی پراجیکٹ کے آفیسرس کو لے جا کر بتایا کہ وہاں پر گندگی بھری ہوئی ہے جہاں خنزیریں بھی بکثرت نظر آتے ہیں۔ گنڈی پیٹ اور لنگر حوض سے موسیٰ ندی شروع ہوتی ہے، وہاں سے پرانے پل تک اگر آپ جا کر دیکھیں تو آپ کو کئی ناجائز قبضے نظر آئیں گے۔ اس پر بھی آپ کو خاص توجہ دینے کی ضرورت ہے۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ میرے حلقہ کاروان میں جو ضیاء گوڑہ سلاٹر ہاؤز ہے، اس کا کام کئی سال سے رکا ہوا ہے۔ اس سلسلہ میں میری پارٹی کے صدر جناب اسد الدین اویسی صاحب نے کئی مرتبہ حکومت سے نمائندگی کی ہے۔ سنٹرل پولیوشن کنٹرول بورڈ سے این او سی آنے کے باوجود پچھلے تین، چار سالوں سے وہاں پر کام رکا ہوا ہے۔ اس سلاٹر ہاؤز سے کم سے کم پانچ تا سات ہزار لوگوں کا روزگار وابستہ ہے۔ اس سلاٹر ہاؤز کو ایک ماڈرن سلاٹر ہاؤز میں تبدیل کرنے کی ضرورت ہے۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ شہری و دیہی ترقی کے سلسلہ میں مرکزی حکومت کی اسکیمات کے جو فنڈس آتے ہیں، ان کے بارے میں اس ایوان کو بتانے کی ضرورت ہے۔

شہری ترقیات کے سلسلہ میں میں آسرا پنشن کے تعلق سے سی ایم صاحب کا شکریہ ادا کرنا چاہتا ہوں کہ اس کی رقم کو دگنا کیا گیا اور عمر کے سلسلہ میں بھی کمی لائی گئی۔ مگر آج نئی درخواستوں کو منظور کرنے کی بھی ضرورت ہے۔ ماضی میں آسرا پنشن کا جو بجٹ تھا، اس کے مقابلہ میں جاریہ سال کے بجٹ میں کافی کمی آچکی ہے۔ اس میں بھی اضافہ کی ضرورت ہے۔

بڑی اور اوسط آبپاشی کے سلسلہ میں میں کالیشورم پراجیکٹ کی تعمیر کے لئے سی ایم صاحب اور حکومت کو مبارکباد دیتا ہوں جو دنیا کا سب سے بڑا لفٹ اریگیشن پراجیکٹ ہے جس کو چند ہی سالوں میں مکمل کیا گیا۔ گوداوری کے پانی کے بارے میں میں یہ جاننا چاہتا ہوں کہ کیا اس پانی کو شہر حیدرآباد میں بھی سربراہ کیا جائے گا؟ اسی طرح مشن بھاگیرتا کے ذریعہ ریاست کے ہر گھر کو پانی سربراہ کرنے کا منصوبہ ہے۔ سی ایم صاحب کا یہ خواب بھی مکمل ہونے کے قریب ہے۔ ریاست میں کئی

مقامات پر مختلف تالاب اور کنٹے ہیں جن کی بحالی عمل میں لائی گئی۔ اس سے بے شمار کسانوں کو فائدہ ہوا ہے۔ منڈلس اور اضلاع ہی کی طرح شہر حیدرآباد میں بھی کئی تالاب ہیں جہاں پر اسی انداز سے کام کئے جانے کی ضرورت ہے۔

نئے سکریٹریٹ اور اسمبلی کی تعمیر کا حکومت کا جو فیصلہ ہے، میں اس کا خیر مقدم کرتا ہوں۔ میں حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ سکریٹریٹ میں دو مساجد اور ایک مندر ہے جس کی حفاظت کرنا حکومت کی ذمہ داری ہے۔

اسپیکر صاحب! مجھے جو موقع دیا گیا اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

1.20 మ. **శ్రీ నన్నపనేని నరేందర్ (వరంగల్ ఈస్ట్)**:- అధ్యక్షా, MA & UD పద్దుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు గౌరవనీయులు కేటీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి పురపాలక శాఖలో ఉండే చట్టాలు ఏ స్థాయిలో నగరాలు అభివృద్ధి చేశాయి, నగర ప్రజలను ప్రభావితం చేశాయన్నది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. 1994 కార్పోరేషన్ చట్టం, 1965 మునిసిపల్ చట్టాలకు సంబంధించి అభివృద్ధి ఏ స్థాయిలో ఉందనేది చూశాం కాబట్టే పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు తెలంగాణ ప్రజలకు కొత్త చట్టాలకు శ్రీకారం చుట్టాలనే ఉద్దేశంతో మునిసిపల్ చట్టాన్ని మార్చడం జరిగింది. దానికి గల కారణం గతంలోని ప్రభుత్వాలు రాష్ట్రంలోని 50 శాతం నగర ప్రజలున్నటువంటి ఈ రాష్ట్రంలో వారికి ఏపాటి మంచి జరిగిందన్నది కూడా ప్రజలందరికీ తెలుసు. గతంలో 74 మునిసిపాలిటీలుంటే అదనంగా 67 మునిసిపాలిటీలను చేసుకొని మొత్తం 141 మునిసిపాలిటీలుగా రూపాంతరం చెందడం జరిగింది. అదే విధంగా 6 కార్పోరేషన్‌లకు గాను 7 కార్పోరేషన్‌లను అదనంగా ఏర్పాటు చేసుకొని మొత్తం 13 కార్పోరేషన్‌లుగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గతంలో HMDA మాత్రమే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత కేసీఆర్ గారి నాయకత్వాన మునిసిపల్ శాఖామాత్యులు కేటీఆర్ గారి సారధ్యంలో నిజామాబాద్, ఖమ్మం, సిద్దిపేట, కరీంనగర్‌లను అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను చేసుకోవడమే కాకుండా అర్బన్ ఎండోమెంట్ అథారిటీలుగా వేములవాడ, యాదగిరిగుట్టలను చేసుకోవడం జరిగింది. దీనియొక్క ప్రధాన ఉద్దేశం పరిపాలనా సౌలభ్యానికి దగ్గరగా ఉండి పరిపాలనను సవ్యంగా చేసుకోవడానికే ఈ ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది. దీంట్లో భాగంగానే నగరంలో ప్రజలందరికి కూడా వారి వృత్తులపై గానీ ఇండస్ట్రీస్‌పై గానీ లేదంటే కార్మికులుగా గానీ మాత్రమే వారు ఉండటం జరుగుతున్నది. వారికి కావలసిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా చూడాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి గారు వారిపట్ల సరైన సత్ప్రవర్తనతో వారికి ఇన్‌టైంలో చేసుకుంటే బ్రతికే ప్రజలు కాబట్టి వారికి ఇన్‌టైంలో సర్వీసులు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్రం మొత్తం ఆశిస్తున్న ప్రకారం లోకల్ బాడీలలో ఒక నీతి, నిజాయితీ గల పరిపాలన ఉండాలని భావించి రాష్ట్రం మొత్తం ఆన్‌లైన్ విధానాన్ని కేటీఆర్ గారు అమలులోకి తీసుకొచ్చారు. దీనివల్ల ప్రజలందరికీ జవాబుదారీగా అధికారులు గానీ, ప్రజాప్రతినిధులుగానీ ఉండాలనే ఉద్దేశంతోనే ఆ ఏర్పాట్లు చేయడం జరిగింది.

అడవులు అంతరించుకుపోతున్నాయనే ఉద్దేశంతో మొదలుపెట్టిన హరితహారం కార్యక్రమం వల్ల కాలుష్యమున్న నగరాలలో పచ్చదనం తీసుకరావాలి, ఒక హరితవనంగా తీర్చిదిద్దాలని భావించి పార్కులు మరియు ఇంటింటికి మొక్కలు నాటడం, బ్లాక్ ప్లాంట్స్ వంటివి ఏర్పాటు చేసే విధానంలో కేంద్ర ప్రభుత్వం CFC ద్వారా ఇచ్చే నిధులకు సమాంతరంగా మ్యాచింగ్ గ్రాంటును రాష్ట్రప్రభుత్వం ఇస్తుందని చెప్పడం చాలా సంతోషదాయకం. ఎందుకంటే నగరాలలో పచ్చదనం కరువైన తరుణంలో ముఖ్యమంత్రి గారి మానస పుత్రిక అయినటువంటి హరితహారం కార్యక్రమానికి ఇంత పెద్దఎత్తున మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వడం, ఈసారి బడ్జెట్‌లో పెట్టడం చాలా సంతోషదాయకం. పురపాలక శాఖలో బీద, బిక్కి, గ్రామాల నుండి వచ్చి పట్టణాలలో స్థిర నివాసం ఏర్పరచుకొని వారికున్న సంపాదనతో ఎవరైతే 75 గజాల స్థలంలో ఇళ్లు నిర్మించుకుంటారో వారందరికీ బిల్డింగ్ పర్మీషన్ అవసరం లేకుండా వారు బిల్డింగు నిర్మాణం చేసుకున్న సంవత్సరం తరువాత ఇంటి పన్ను కూడా చెల్లించాల్సిన అవసరం లేనటువంటి మినహాయింపు ఇవ్వగా రాష్ట్రప్రజలందరూ ఆరోజు ఊపిరి పీల్చుకున్నారు. ఎందుకంటే ప్రభుత్వ అధికారులు ఎన్ని ఇబ్బందు పెట్టారనేది తెలుసు కాబట్టే అలాంటి అవస్థల నుంచి పేదప్రజలను బయటకు తీసుకరావడానికే గౌరవ మంత్రివర్యులు సదరు పాలసీని అమలులోకి తీసుకరావడం చాలా

అభినందనీయం. ఇవే కాకుండా ఇండ్ల స్థలాలు ఉన్న వారికి కూడా ఈ విధమైన అవకాశం కల్పించడం ప్రజలందరూ హర్షించదగిన విషయం. అదే విధంగా 60 గజాలలో ఇళ్లు నిర్మించుకున్న వారికి సెల్ఫ్ సర్టిఫికేషన్‌పై అప్లైచేసి కట్టుకోవచ్చు. ఆ తరువాత నేరుగా వారికి ఆ పర్మీషన్ వస్తుందని అంత భరోసాగా ప్రభుత్వం చెప్పడం వలన ప్రజలందరూ చాలా సంతోషిస్తున్నారు.

ప్రాపర్టీ ట్యాక్స్‌కు సంబంధించి సెల్ఫ్ అసెస్‌మెంటు వేసుకొని వారి ప్రాపర్టీ ట్యాక్స్‌కు సంబంధించిన చదరపు గజాలను వారే ధృవీకరించి ప్రభుత్వానికి అందజేస్తే దాంట్లో నిజమెంత, అబద్ధమెంత అనేది పరిశీలనకు వచ్చినప్పుడు వారిచ్చిన నివేదిక ప్రకారం, వారిచ్చిన అసెస్‌మెంట్ ప్రకారమే ట్యాక్స్ వేయబడుతుంది. ఒకవేళ అలా వేయని యెడల 25 శాతం వరకు ఫైన్ విధించడం జరుగుతుందనేది చాలా మంచి పాలసీ. ఆ పాలసీ వల్ల ప్రజలు వారికి వారుగా నిజాయితీగా సబ్‌మిట్ చేసే అవకాశం ఇవ్వడం, అదే విధంగా ఎవరైతే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్స్ ఉంటారో వారి నుంచి ఇబ్బంది పడకుండా ప్రజలకు వెసులుబాటు కల్పించినందుకు సంబంధిత శాఖామాత్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా లోకల్ బాడీస్ అంటే ఎలక్ట్రికల్, శానిటేషన్, వాటర్‌సప్లై అనేవి ప్రధానాంశంగా ప్రజలందరూ తీసుకుంటారు. శానిటేషన్‌కు సంబంధించి ఇప్పటివరకు మనం భారతదేశంలోనే ఆరు సంవత్సరాల నుంచి మనం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చాలా అవార్డులు తీసుకోవడం జరిగింది. కేటీఆర్ గారి నాయకత్వాన రాష్ట్రపతి గారి చేతుల మీదుగా స్కోచ్ అవార్డు, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు తీసుకోవడం జరిగింది.

జిహెచ్ఎంసికి సంబంధించి హైదరాబాదుకు నేషనల్ క్యాపిటల్ అవార్డును కూడా తీసుకోవడం జరిగింది. అదే విధంగా చిన్న తరహా పట్టణాలకు సంబంధించి సిరిసిల్ల, సిద్దిపేట, సూర్యాపేట, బోడుప్పల్ వంటి చిన్న నగరాలకు సంబంధించి కూడా మనం అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ విధంగా పురపాలక శాఖలో ఒకవైపు కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టుకుంటూ స్వయంకృత సొంత ఆదాయాన్ని సృష్టించుకుంటూ నగరాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే పెద్దలు కేటీఆర్ గారు గడచిన ఆరు సంవత్సరాల నుంచి ఎంత ముందుకు తీసుకెళ్లారనేది రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు.

ముఖ్యంగా నూతన పురపాలక చట్టంలో వచ్చిన యాక్టు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్నందున ప్రజలందరూ దానిని ముందుకు తీసుకెళుతున్నారు. కరీంనగర్ జిల్లాలో 24/7 నీటి సరఫరాకు సంబంధించి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారు కూడా నిత్యం నీటి సరఫరా అందించినప్పుడు ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని ధృవీకరించడం జరిగింది. కాబట్టి దీనిని రాష్ట్రం మొత్తం ఎప్పుడు అమలు చేస్తారని అడుగుతున్నాను. వరంగల్ పట్టణంలో అండర్ డ్రైనేజీ సిస్టాన్ని కూడా తీసుకరావాలని కోరుతున్నాను. హైదరాబాదు తరువాత వరంగల్ అతి పెద్ద నగరంగా ప్రాచుర్యం పొందినందున అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను ఎప్పుడు అమలు చేస్తారని అడుగుతున్నాను. అదే విధంగా 2016 జనవరిలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒక నగరానికి ఉండాల్సిన దశ, దిశ ఏ విధంగా ఉండాలనేది ఆనాడే కొత్త రాష్ట్రం సాధించుకున్న తరువాత ఒక నగరంలో స్లాటర్ హౌసెస్ గానీ కమ్యూనిటీ హాల్స్ గానీ, డ్రైనేజీ వ్యవస్థ గానీ రోడ్లు గానీ స్మశానవాటికలు గానీ పార్కులు వంటివాటన్నింటితో నగరం ఏ విధంగా తీర్చిదిద్దాలి, పేద ప్రజలకు ఏ విధంగా అందుబాటులోకి రావాలని వారొక డైరెక్షన్ ఇచ్చి ఆరోజు వరంగల్ నగరానికి రూ.300 కోట్లు సి.ఎం అష్యూరెన్స్ కింద ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగింది.

1.30 మ. అధ్యక్షా, ఆరోజు ముఖ్యమంత్రి హామీగా రూ.300 కోట్లు ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగింది. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ నిధులన్నీ roll overగా ఉంటాయి కాబట్టి, ఆ నిధులకు ఎక్కడా కూడా ఇబ్బంది ఉండదనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా మిగతా కార్పొరేషన్స్‌కి కూడా రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. మున్సిపల్ కార్మికులకు 72 సంవత్సరాలుగా ఇంతవరకు ఏ ప్రభుత్వం పెంచనంతగా రెండింతలు వేతనాలు పెంచిన ప్రభుత్వం ఈ ప్రభుత్వమే అని తెలియజేస్తున్నాను. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్‌పిలకు రూ.4,000/- ఇవ్వడమనేది రాష్ట్రంలోని మహిళలకు ఎంతో సంతోషదాయకమైన విషయం. బిపిఎల్ కుటుంబాలకు ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ అనే విధానంలో రూ.700/-లు ఒక

J-132-10

గ్యాస్ సిలెండర్ ధర ఉంటే అందులో రూ.350/-లకే ఇవ్వడమనేది మహిళలందరికీ చాలా సంతోషదాయకమైన విషయం. ఈ విధానానికి నర్సంపేటలో స్వీకారం చుట్టడం జరిగింది.

మున్సిపల్‌లో పబ్లిక్ హెల్త్ వర్కర్స్ క్రింది స్థాయిలో పని చేస్తారు కాబట్టి, ఉదాహరణకు వరంగల్ నగరంలోని అన్ని రకాల విభాగంలో దాదాపు 3019 మంది ఉండగా, అందులో చాలామంది 50 సంవత్సరాలకు పైబడినవారే ఉన్నారు. 50 సంవత్సరాలకు పైబడిన వారి కుటుంబాలకు సంబంధించిన వారినెవరినైనా వారి స్థానంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిలోకి తీసుకోవడానికి గతంలోనే ప్రభుత్వం అవకాశం ఇవ్వడం జరిగింది. దాంట్లో కొంత క్లియర్ డైరెక్షన్ లేకపోవడం వల్ల వారినెవరిని తీసుకోవడం జరగడం లేదు. దాంతో ఇప్పటికే చాలా వయసు పైబడిన వారు పనిచేయడం జరుగుతుంది. కాబట్టి, కొత్తవారిని తీసుకోకపోయినా ఉన్నవారిని ఏవిధంగా ఉపయోగించుకోవాలో ఆలోచించి సానిటేషన్ విధానంలో ఒక కొత్త మార్పు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. క్రింది స్థాయిలో మోసాలు జరిగే అవకాశాలు చాలా ఉండడంతో వరంగల్ మున్సిపల్ కార్యాలయంలోని క్రింది స్థాయి ఉద్యోగులకు వేతనాలను ఆన్‌లైన్ ద్వారా ఏజెన్సీకి చెల్లించి, అదేరోజు ఏజెన్సీ నుండి సంబంధిత ఉద్యోగులకు/కార్మికుల ఖాతాలకు చేరేవిధంగా చేయడం జరిగింది.

అదే విధంగా వరంగల్ పట్టణంలో మొట్టమొదటిసారిగా Faecal Sludge Treatment Plant (FSTP), మానవ వ్యర్థపదార్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. దానిని రాష్ట్రం మొత్తంగా అమలు చేయాలని ఆలోచిస్తున్న గౌరవ మంత్రివర్యులైన కేటీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రోడ్లు, డ్రైనేజీ సిస్టమ్ ఎప్పటికైనా ఉంటుంది. పట్టణాల్లోని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలనుకున్నప్పుడు శానిటేషన్, ఎలక్ట్రికల్, డంపింగ్ యార్డ్స్ అన్నీ కూడా పరిశుభ్రంగా ఉండాలి. గతంలో డంపింగ్ యార్డ్స్ పట్టణ చివరి ప్రాంతాల్లో ఉంటుండేటివి. కానీ, ఇప్పుడు పట్టణాలు అభివృద్ధి చెంది డంపింగ్ యార్డ్స్ పట్టణాల మధ్యలో ఉండడం వల్ల ప్రజలు అనారోగ్య పాలు అయ్యేటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి, ఇప్పుడు వస్తున్న అధునాతనమైన టెక్నాలజీ ప్రకారం ఇంకా నలభై, యాభై సంవత్సరాల పైబడినా కూడా ప్రజలకు ఎటువంటి అసౌర్యకం కలగకుండా డంపింగ్ యార్డ్స్‌ని పట్టణాలకు వెలుపల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హరితహారం కార్యక్రమంలో భాగంగా 85శాతం మొక్కలు పెంచని పక్షానా చట్టానికి ఎవరూ అతీతులు కాదని మున్సిపల్ చట్టం ఏదైతే తీసుకువచ్చారో దానికి నేను హర్షిస్తున్నాను. ఇటువంటి గొప్ప చట్టాన్ని తీసుకువచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి శాసనసభ సాక్షిగా సెల్యూట్ చేస్తూ, నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన సభాపతి గారికి నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సోలిపేట రామలింగా రెడ్డి (దుబ్బాక):- అధ్యక్షా, గ్రామీణాభివృద్ధిపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొట్టమొదటగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో చిన్న రాష్ట్రం అయినప్పటికీ ఎన్నో పెద్ద, పెద్ద కార్యక్రమాలను చెపడుతూ యావత్ భారతదేశాన్నే కాకుండా అగ్ర రాజ్యాలను కూడా ఆకర్షించే స్థాయికి తెలంగాణ ఎదగడమనేది మనందరికీ గర్వకారణమైన విషయం.

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో దేశంలో ఏ మూలకు వెళ్లినా మీది ఏ ప్రాంత మని ఎవరైనా అడిగితే మాది తెలంగాణ అని గుండెమీద చేయి వేసుకొని ధైర్యంగా చెప్పే స్థాయికి ఎదిగిన తెలంగాణ ప్రజలకు ఒక ఆత్మ గౌరవాన్ని ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. వాస్తవంగా తెలంగాణ గ్రామాల్లో ఎక్కడ చూసినా దసరా పండుగ ముందుగానే వచ్చిందా అన్నట్లుగా కనిపిస్తుంది. 30 రోజుల ప్రణాళికకి గౌరవ ముఖ్యమంత్రి గారే కర్త, కర్మ, క్రియగా అయి దానిని రూపొందించి తెలంగాణ గ్రామ ప్రజల ముందుకు తీసుకువచ్చినందుకు, తెలంగాణలో కొత్త గ్రామ పంచాయతీ చట్టం పొందుపరచినందుకు ఈరోజు ఏ గ్రామానికి వెళ్లినా పండగా సందడి ఏర్పడింది. గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామాలలో 30 రోజుల ప్రణాళిక ప్రకటించినప్పుడు మేము కూడా అనుమానపడ్డాం. ఒకవైపేమో గణేష్ నిమజ్జన సందడి, మరోవైపేమో బతుకమ్మ పండుగ వస్తుంది కాబట్టి, అసలు ఈ పథకం ఎలా విజయవంతం అవుతుందని మేము కూడా

అనుమానపడ్డాం. కానీ, మా ఊహలన్నింటినీ తారుమారు చేస్తూ గ్రామాల్లో పెద్దఎత్తున కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ముఖ్యంగా ఈ భారతదేశంలో గ్రామీణ భారతం అభివృద్ధి చెందాలి, గ్రామ స్వరాజ్యం పరిఢవిల్లాలని చెప్పి మహాత్మాగాంధీ గారు గ్రామ స్వరాజ్యం కోసం కలలుగన్న రాజ్యం ఈ భారతదేశం. కానీ, ఈరోజు పల్లే కన్నీరు పెట్టిందో, గ్రామ స్వరాజ్యం గంగపాలైందని చెప్పి ప్రముఖ కవి శ్రీ గోరేటి వెంకన్న గారు పాట వ్రాసిండంటే గత ప్రభుత్వాలు ఈ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎంతమేరకు ఛిద్రం చేశాయో ఒకసారి మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఈరోజు అదే గాంధీ గారి కలలను నిజం చేస్తూ గంగపాలైన గ్రామ స్వరాజ్యాన్ని మళ్లీ పునరుద్ధరింపజేస్తూ గాంధీ గారు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని పునరుద్ధరింపచేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు నడుం బిగించి పంచాయతీరాజ్ చట్టం తీసుకురావడమనేది చాలా గొప్ప విషయం. దేశంలోని అన్ని ప్రాంతాలను ఆకర్షించే విధంగా ఇక్కడ పెద్దఎత్తున కార్యక్రమాలు జరగడం, ఆ కార్యక్రమాలను అంతటితోనే సరిపెట్టకుండా దానికి ఒక పకడ్బందీ చట్టాన్ని తీసుకురావాలని చెప్పి 2018లో నూతన పంచాయతీ రాజ్ చట్టం తేవడమనేది చాలా గొప్ప విషయం, అది సాహసోపేతమైన నిర్ణయంగా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

1.40 మ. ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని నిబంధనలు పెట్టినా అవసరమైన నిధులు లేకుండా పనులు జరగవు. ఏ పనులు జరగాలన్నా డబ్బు అవసరం కాబట్టి, అందుకు సంబంధించి నిధుల కేటాయింపు విషయంలో, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగని విధంగా గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం, గ్రామ పంచాయతీలకు స్వయం నిర్ణయాధికారాన్ని కల్పించడం అనేది కూడా చాలా గొప్ప విషయం. వాస్తవంగా గ్రామాలలో మౌలిక వసతులు పెంపొందించడానికి ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటున్నది. తాగునీటికి సంబంధించి మిషన్ భగీరథ కావచ్చు, కరెంటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు కావచ్చు, ఉపాధి కల్పన, విద్య, వైద్యం వంటి ప్రతి కార్యక్రమానికి గ్రామ పంచాయతీలకు అధికారాలు ఇస్తూ, వారిని బాధ్యులను చేస్తూ, ఈ చట్టం రూపొందించడం అనేది చాలా గొప్ప విషయం.

చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా నేడు గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడం జరిగింది. ఒకప్పుడు ఈ గ్రామ పంచాయతీల్లో పనిచేసేవారికి ఐదు వందలు, రెండువందల చొప్పున జీతాలు చెల్లించలేని పరిస్థితి. చెప్పుకోవడానికి కూడా అవమానం అనిపించేంత తక్కువ జీతాలు ఉండేవి వారికి. అటువంటి పరిస్థితుల్లో సఫాయి కార్మికులకు కూడా రూ.8500 జీతం చెల్లించి తీరాలని ముఖ్యమంత్రిగారు ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది మనం ఆహ్వానించదగ్గ విషయం. దేశంలో ఎక్కడా కూడా వారికి ఇంత ఎక్కువ మొత్తంలో వేతనాలు అందించిన దాఖలాలు లేవని నేను భావిస్తున్నాను. ఇవన్నీ జరగడానికి కారణం ఈ పంచాయతీ రాజ్ చట్టం అని నేను అభిప్రాయపడుతున్నాను. ఇప్పుడు 60 రోజుల ప్రణాళికద్వారా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను గ్రామాల బయట ఉండే డంపింగ్ యార్డుకి తరలించడం, గ్రామాల్లో మంచి ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించాలి, బంగారు తెలంగాణ రాష్ట్రమే కాదు, ఆరోగ్య తెలంగాణ ఏర్పడాలని ఈ రోజు పెద్దఎత్తున కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో జరుగుతున్నాయి.

గ్రామాల్లో చెత్త చెదారాన్ని తొలగించడమే కాదు, డ్రైనేజీలు బాగుచేసుకోవడమే కాదు, మొన్నటిరోజు సిద్దిపేటలో హరీష్‌రావుగారు ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని చేపడుతూ, ఇళ్లలో ఉండే చెత్తనే కాదు, తెలిసోతెలియక అటకల మీద మనం చేరవేసే పాత సామాను, ఇనుపసామాను కావచ్చు, అటువంటి వ్యర్థ వస్తువులను కూడా తొలగించాలని ఆ కార్యక్రమాన్ని కూడా చేపట్టి, ఈ అరవై రోజుల ప్రణాళికలో ఒక కొత్త అంశాన్ని చేర్చి, అందరికీ మార్గదర్శకంగా నిలిచినందుకు వారికి నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంఖ్యను కూడా మనం పెద్దఎత్తున పెంచుకున్నాము. గతంలో పెద్ద గ్రామ పంచాయతీలు ఉండేవి. నేడు లంబాడీ తండాలు, గోండు గూడేలు, ఆదివాసీ గూడేలు వంటి గ్రామ పంచాయతీలుగా రూపుదిద్దుకున్నాయి. గతంలో వాటికి న్యాయం జరగలేదు. ఏ గ్రామానికి చెందిన సర్పంచ్ ఉంటే ఆ గ్రామానికే న్యాయం జరిగింది తప్ప, పక్క గ్రామాలకు సరైన న్యాయం జరగలేదు కాబట్టి, కొత్తగా సుమారు 4,383 పంచాయతీలను ఏర్పాటుచేయడంతోపాటు, వాటికి సంబంధించిన నిర్మాణ

పనులను చేపట్టారు. వాటిని మండల కేంద్రాలతో అనుసంధానం చేస్తూ, రోడ్ కనెక్టివిటీని కూడా ఏర్పాటు చేస్తామని హామీని ఇవ్వడం జరిగింది. వాటిని త్వరగా పూర్తిచేసినట్లయితే వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన వాళ్లమవుతామని తెలియజేసు కుంటున్నాను. ఎందుకంటే కొన్ని ఆదివాసీ గూడేలలో కావచ్చు, మారుమూల గ్రామాల్లో కావచ్చు, గ్రామపంచాయతీ ఏర్పాటు కొరకు తాత్కాలిక భవనం కూడా దొరకని పరిస్థితుల్లో పూరిగుడెసెల్లో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకునే పరిస్థితి నెలకొన్నది కాబట్టి, గ్రామ పంచాయతీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ప్రజల బాగుకు సంబంధించిన అంశాలను ఇక్కడి అధికారులు ఏసి గదుల్లో కూర్చుని తెలంగాణ ప్రణాళికను తయారు చేసేవారు.

కాని ఈరోజు మన ముఖ్యమంత్రిగారు ఆ విధానానికి చరమగీతం పాడుతూ, ఏఊరు ప్రణాళిక ఆ ఊరిలోనే తయారు కావాలి, ఆ గ్రామ ప్రజల ముందు జరగాలి, గ్రామ సభలో రూపు దిద్దుకోవాలని నిర్దేశించారు. ప్రజల మనోభావాలకు, వారి అభిరుచులకు, గ్రామ అవసరాలకు అనుగుణంగా గ్రామ ప్రణాళిక ఉండాలని చెప్పి మన ఊరు-మన ప్రణాళిక పేరు మీద పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దీని ద్వారా సుమారు రూ.40 వేల కోట్లు గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు ఇప్పటికే మంత్రిగారు ప్రకటించి ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు మనం పెద్ద ఎత్తున పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ, కొన్ని సమస్యలు ఉన్నాయి. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్‌కి ఉమ్మడి చెక్‌పవర్ ఇవ్వడం వల్ల, కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీని గురించి తెలంగాణ వ్యతిరేక మీడియా కూడా దుష్ప్రచారం చేస్తున్నది. గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని, సర్పంచ్, ఉపసర్పంచ్‌ల మధ్య అభిప్రాయభేదాలు వస్తున్నాయని రకరకాలుగా విషపూరిత ప్రచారం చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అది గ్రామస్థాయి వరకు చేరలేదు. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వవలసిన అవసరం ఉంది.

గ్రామపంచాయతీల్లో లెక్కలు సరిగానే ఉన్నప్పటికీ, సర్పంచ్ బాగానే పనిచేస్తున్నప్పటికీ, అక్కడక్కడ కొంతమంది ఉపసర్పంచ్‌లు సంతకాలు చేయనప్పుడు దానికి ప్రత్యామ్నాయం గురించి ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. అదేవిధంగా 2018కి ముందు గ్రామపంచాయతీల్లో చెల్లించవలసిన కరెంటు బకాయిలు, ఇంటి పన్నుల వంటివి కొన్ని పేరుకుపోయి ఉన్నాయి. నేడు వాటిని కట్టలేని పరిస్థితి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా కొంత పెద్ద మనసుతో ఆలోచించి, పాత బకాయిలను రద్దు చేయడమా లేకుంటే గ్రామ పంచాయతీల తరపున ప్రభుత్వమే వాటిని చెల్లించినట్లయితే, ఇప్పటినుంచి కొత్తగా వచ్చే కరెంటు లేదా ఇతరత్రా బిల్లులు ఆయా గ్రామ పంచాయతీలు చెల్లించడానికి సిద్ధంగా ఉంటాయి. కాబట్టి ఈ పాత బకాయిల చెల్లింపు విషయం ఆలోచించవలసిందిగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రోజు మన రాష్ట్రంలో చిన్న జిల్లాలు ఏర్పడిన తరువాత ఎమ్మెల్సీ ఎన్నికలలో స్థానిక సంస్థల సభ్యులు తక్కువ సంఖ్యలో ఎన్నికలలో పాల్గొన్నారు కాబట్టి, తమకు కూడా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం కల్పించాలని సర్పంచ్‌లు కూడా అడుగుతున్నారు కాబట్టి, ఈ అంశాన్ని కూడా ప్రభుత్వం ఒకసారి ఆలోచించి, ఒక మంచి, హేతుబద్ధమైన నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒకప్పుడు ఎన్నికలు ముగిసిన మరునాడు వార్డు మెంబర్‌ని మనం గుర్తు పట్టలేని పరిస్థితి ఉండేది. కాని ఈ రోజు అలా కాదు. వార్డు మెంబరు కూడా క్రియాశీల బాధ్యతలను చేపట్టి, గ్రామాభివృద్ధిలో పాలు పంచుకునే పరిస్థితి వచ్చింది. అదే విధంగా ఆయా వార్డు మెంబర్లకి వారి పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ప్రకారం వారిని గుర్తించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తే బాగుంటుందని మనవి చేసుకుంటున్నాను.

13వ ప్రణాళిక కావచ్చు, లేదా 14వ ప్రణాళిక కావచ్చు, వారు మంజూరు చేసే నిధులు అన్నీ కూడా ఎప్పుడో పది సంవత్సరాల క్రితం జరిగిన జనాభా లెక్కల ప్రకారం మనం ఇస్తున్నాము. కాని లేటెస్ట్ జనాభా లెక్కల ప్రకారం చూసినట్లయితే కేంద్ర ప్రభుత్వం నుండి కూడా మనకు అదనంగా నిధులు రావడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని కూడా

ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉంది. మనకు ఈ రోజు అనేక కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడినాయి. వాటి పరిధిలో ఉండే గ్రామీణ ప్రజలు రేషన్ షాపులకు వెళ్లాలంటే వారు సుదూర ప్రాంతంలో ఉండే పాత షాపులకు వెళ్లవలసి ఉంటుంది కాబట్టి, ఏ గ్రామపంచాయతీ పరిధిలో ఉండే రేషన్ షాపులు అక్కడే ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అలాగే ఉపాధి హామీ చట్టం ప్రకారం ఫీల్డ్ అసిస్టెంటు కావచ్చు, మహిళా గ్రూపులకు సంబంధించిన కార్యక్రమాలు కావచ్చు, గ్రామ పంచాయతీ యూనిట్‌గా లెక్కించి, పనులు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అదే మాదిరిగా రోడ్ కనెక్టివిటీకి సంబంధించి ఐదువేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ పంచాయతీలు కావచ్చు, తండాలు కావచ్చు, ఆదివాసీ గూడేలు కావచ్చు, రోడ్డు లేని పరిస్థితులు ఉన్నాయి కాబట్టి, వెంటనే ఆ పనులను చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

1.50 మ. అధ్యక్షా, మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా చాలా నియోజకవర్గాలకు నీళ్లు వస్తున్నప్పటికీ, ప్రకృతి పరంగా ఏర్పడిన ఇబ్బందుల వలన మెదక్ జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు చుక్కనీరు కూడా రాలేదు. దానితో 6 నుండి 7 నియోజకవర్గాల్లో వెయ్యి అడుగుల వరకు బోర్లు తవ్వినప్పుడు దుమ్ము వస్తుంది తప్ప నీళ్లు రావడంలేదు. కొత్త గ్రామ పంచాయతీలు, పాత గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఎక్కడా నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. మేము ఇప్పటికే మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇస్తున్నాము బోర్లు వేసుకోడానికి డబ్బులు ఇవ్వమని అధికారులు అంటున్నారు. ఒకవేళ ఇచ్చినా తక్కువ డబ్బులు ఇస్తున్నారు. ఒక వాటర్ ట్యాంక్ నీళ్లకు ఎంత డబ్బు చెల్లిస్తున్నామో మనందరికీ తెలుసు. ఆ మేరకు ప్రజలకు డబ్బులు చెల్లించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి తెలంగాణకు నీళ్లు వచ్చే వరకు ఈ పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి, తక్కువ వర్షపాతం నమోదై నీటి సమస్య ఉన్న చోట కొన్ని పరిష్కార మార్గాలను చూపించాలని తెలియజేస్తున్నాను. చాలా గ్రామాల్లో మస్కూర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొత్త గ్రామ పంచాయతీల్లో వారిని నియమించే ప్రక్రియ ప్రారంభించి ఆ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. నూతన గ్రామ పంచాయతీ చట్టం చాలా మంచిది. దీనిని చాలా మంది రకరకాలుగా విమర్శలు చేసినప్పటికీ, విమర్శించిన ప్రతి ఒక్కరూ మెల్ల మెల్లగా అర్థం చేసుకుంటూ, ఇది చాలా మంచి చట్టంగా భావిస్తున్నారు. మీడియా కూడా ప్రతి విషయంలో సర్పంచ్‌ను సస్పెండ్ చేస్తారని ప్రభుత్వపరంగా అనని మాటలను కూడా ప్రచారం చేస్తూ, గ్రామ సర్పంచ్‌కి, ప్రభుత్వానికి మధ్య అగాధం పెంచుతున్నారు. కాబట్టి, ఈ విషయంలో ప్రభుత్వం క్లారిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. చేయరాని తప్పు చేస్తే ఒక ఎమ్మెల్యేని, మంత్రిని, ఐఏఎస్. ఆఫీసర్‌ని ఎవరినైనా సస్పెండ్ చేస్తారు. కానీ, సర్పంచ్‌లనే కావాలని సస్పెండ్ చేస్తారనే ఒక విషపూరితమైన ప్రచారం జరుగుతుంది. కాబట్టి, సరైన పద్ధతుల్లో పని చేస్తే ఎవరినీ సస్పెండ్ చేయరని ప్రభుత్వం క్లారిఫై చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (మునుగోడు):- అధ్యక్షా, పద్దుల మీద మొట్టమొదటిసారి మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత, వారిని అభినందించాలని ఉంది. ముఖ్యమంత్రిగారు ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకునివెళ్లాలనే ఆలోచనతో ఎన్నో పెద్ద పెద్ద కార్యక్రమాలను చేపట్టారు. కానీ, అదే సమయంలో మళ్లీ ఈ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అనాలోచితంగా తొందరపడి తీసుకున్న నిర్ణయాల వలన ఈ రాష్ట్రం ఎక్కడికి పోతోంది? 60 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఎంతో కష్టపడి సాధించిన తెలంగాణ ఈరోజు ఏ పరిస్థితుల్లో ఉన్నదనే విషయాన్ని ఒక్కసారి ఆలోచించుకోవాలి. రెండవసారి ముఖ్యమంత్రిగారి బడ్జెట్ ప్రసంగం విన్న తర్వాత ఎంతో నిరుత్సాహం అనిపించింది. ఎన్నో పథకాలకు రూపకల్పన చేసిన వాళ్లే బడ్జెట్‌లో సరిపోయే నిధులు పెట్టలేదు.

ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జలయజ్ఞం వంటి ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తే బడ్జెట్‌లో పెట్టిన నిధులు పాత బకాయిలకు కూడా సరిపోయే పరిస్థితి లేదు. సాగునీటి శాఖ విషయంలో మాత్రమే కాకుండా రోడ్లు, జి.హెచ్.ఎమ్.సి., పంచాయతీరాజ్, విద్యుత్తు ఈ విధంగా వివిధ శాఖలకు సంబంధించి ఎన్ని బకాయిలు ఉన్నాయను అనే లెక్కలైనా

ఉన్నాయా? బడ్జెట్‌లో ఏ విధమైన ప్రొవిజన్ పెట్టాము, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి చేయాల్సిన ongoing works ఎన్ని ఉన్నాయి? జరుగుతున్న పనులకు ఏ విధంగా చెల్లిస్తాము? బకాయిలు ఏ విధంగా చెల్లిస్తాము? తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డిపార్ట్‌మెంట్లలో పని చేసే కాంట్రాక్టర్ల పరిస్థితి ఏ విధంగా ఉంది? కొత్త అగ్రిమెంట్ల సంగతి, కొత్త టెండర్ల సంగతి పక్కన పెడితే, ఈ మధ్యకాలంలో చేపట్టిన రోడ్లు మరియు ఇతర ప్రాజెక్టుల విషయంలో ఏ కాంట్రాక్టరు కూడా పని చేసే పరిస్థితి లేదు. పెండింగు బిల్లులు చెల్లించడంలేదు. కొత్తగా ఏదైనా emergency పనులకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలవాలన్నా, ఎంత emergency work వచ్చినా సరే టెండరు వేసే పరిస్థితి లేదు. ఎందుకంటే చేసిన పనులకు బిల్లులు రావడంలేదని. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, రోడ్లు, ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంటు విషయంలో తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందా? లేక ఇప్పుడు ఉన్న పరిస్థితి మారి ఇంకా ఘోరంగా తయారై అప్పులపాలై అంధకారంలోకి పోతామా అనే అనుమానం మొత్తం తెలంగాణ ప్రజల్లో బలంగా ఉంది.

ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఈ నాలుగేళ్లు కాదు ఇంకా పదేళ్లు ఉంటానని అన్నారు. ఆయన వందేళ్లు ఆరోగ్యంగా ఉండాలని మేము కూడా కోరుకుంటున్నాము. కానీ, ఇప్పుడు ప్రజలు ఇచ్చిన తీర్పు నాలుగేళ్లు మాత్రమే ఉంది. ఈ నాలుగేళ్లు మీరు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటే వచ్చే పదేళ్లు మీరు అధికారంలో ఉంటారు అని మీరు నిర్ధారించుకున్నారు. కానీ, తెలంగాణ ప్రజలు ఐదేళ్లు మాత్రమే సమయం ఇచ్చారు. రెండవసారి కూడా మిమ్మల్ని నమ్మి ఓట్లు వేశారు. ప్రతిపక్షంలో కూర్చోమని 19 మంది కాంగ్రెస్ పార్టీ వారిని ఎమ్మెల్యేలుగా గెలిపించారు. నిజంగా మీమీద మీకు నమ్మకం ఉంటే, ప్రతిపక్ష పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలను తీసుకోవాల్సిన అవసరమే మీకు లేదు. ముఖ్యమంత్రిగారు పదేళ్లు కాదు ఇరవై ఏళ్లు ఉన్నా తెలంగాణ ప్రజలు కాదని అనరు. కానీ, ప్రశ్నించే గొంతు లేకుండా, ప్రతిపక్షం లేకుండా మీరు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వలన జరిగే పరిణామాలు ఏ విధంగా ఉంటాయి?

(కొంత మంది ట్రెజరీ బెంచీల సభ్యుల నుండి అంతరాయం)

నేను ఈ ప్రభుత్వాన్ని గాని, ముఖ్యమంత్రిగాని విమర్శించాలనో, బాధ పెట్టాలనో అన్న మాటలు కావు. నేను కేవలం వాస్తవాలను మాట్లాడుతున్నాను. మీరెలాగూ సబ్జెక్ట్ మాట్లాడలేరు. మీరెలాగూ ముఖ్యమంత్రిగారిని అడగలేరు. మీకు ఆ ధైర్యమూ లేదు. కనీసం మమ్మల్ని కూడా అడగనివ్వరు. ఇదెక్కడి న్యాయం? ప్రజలు మమ్మల్ని గెలిపించి ప్రజల పక్షాన మాట్లాడమని పంపించారు. ఇక్కడ నోరు మూసుకుని కూర్చోమని చెప్పలేదు. ఈ ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రం అధోగతిపాలు అవుతుంటే, ప్రశ్నించమని మమ్మల్ని ఈ శాసనసభకు పంపించారు.

2.00 మ. అధ్యక్షా, నేను తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో పోరాటం చేశాను. తెలంగాణ కోసం గళమెత్తిన గొంతు నాది. నా గొంతును మూయించే శక్తి మీకు లేదు. తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన మనిషిని, కాంగ్రెస్ పార్టీ తరఫు నుంచి పార్లమెంటులో పోరాడిన వ్యక్తిని, నా గొంతును మూయించే శక్తి మీకు లేదు. నాకు ప్రజాస్వామ్యంలో మాట్లాడే అర్హత లేదా? మమ్మల్ని ప్రజలు గెలిపించారు. ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రం కోసం ఏ నిర్ణయం తీసుకున్నా, ఏ మంచి పని చేసినా మాపార్టీ మద్దతు ఉంటుంది.

(కొంత మంది అధికార పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

దానం నాగేందర్ గారూ కూర్చోండి, మీకు వినే ఓపిక ఉండాలి. అధికారపార్టీ సభ్యులు 103 మంది ఉన్నారు.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులకు ఒక మనవి. డిమాండ్ల మీద చర్చ జరుగుతున్నది. డిమాండ్ల మీద అంశాల వారీగా మాట్లాడమనండి, మాకు ఎటువంటి ఇబ్బంది లేదు. అనవసరమైన రాజకీయ ప్రేరేపణలతో మాట్లాడడం మంచిది కాదు. డిమాండ్ల మీద మాట్లాడమనండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, రాజకీయ ప్రేరేపణ కాదు. నేను మీకు ముందే చెప్పాను. ముఖ్యమంత్రిగారు తీసుకున్న మంచి నిర్ణయాలు, సాహసోపేతమైన నిర్ణయాల వలన తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని చెప్పాను. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ

సోనియా గాంధీని కాదని తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్‌పార్టీకి ఓటు వేశారు. ప్రతిపక్షంలో రెండవసారి కూర్చున్న మాకు బాధ లేదు. టిఆర్ఎస్ ప్రభుత్వంలోని పదవులను మేము అడగడం లేదు. మేము ఒకటే అడుగుతున్నాము. మీరు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వలన తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయి రాబోయే రోజుల్లో భారీగా మూల్యం చెల్లించాల్సిన అవసరం ఉంటుందని చెబుతున్నాను. మీ సభ్యులు ఈ విషయాన్ని ఎలాగో మాట్లాడలేరు. కనీసం, ప్రతిపక్షంలో ఉన్న మేము అయినా మాట్లాడుతాము. దానంగారూ కూర్చోండి. నేను మాట్లాడుతుంటే ఎందుకు ఆటంకం కలిగిస్తున్నారు. నేను ఒక్క విషయాన్ని అడుగుతున్నాను ఇప్పటి వరకు 27వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు అన్ని శాఖలకు కలిపి ఉన్నాయి. కనీసం ఇప్పుడైనా......

శ్రీ దానం నాగేందర్ (ఖైరతాబాద్):- అధ్యక్షా, నైతిక విలువల గురించి మాట్లాడే అధికారం వాళ్లకు లేదు. First and foremost thing Sir. ఈ రోజు డిమాండ్ల మీద చర్చ జరుగుతున్నది. వారు ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు. ఆయన బయటకు వెళ్లి మరో మాటను మాట్లాడుతారు. ఆయన మాట్లాడే మాటలకు పొంతన ఉండదు. Sir, let me conclude, give me one minute, నేను సబ్జెక్ట్ డీవియేట్ అయ్యి మాట్లాడడం లేదు. డిమాండ్ల మీద మాట్లాడమని అందరికి అవకాశం ఇచ్చారు. మీరు చర్చ మీద మాట్లాడి constructive suggestions ఇవ్వండి, definitely, we will welcome them. వాళ్లు అప్పుల గురించి మాట్లాడుతున్నాను. భారతదేశంలోనేకాదు ప్రపంచ దేశాల్లో ఏ దేశం అప్పులు లేకుండా ఉన్నది. అమెరికా లాంటి దేశాలు కూడా అప్పుల్లో ఉన్నాయి. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు కానీ, రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సాగునీటి పథకాలు, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు పూర్తి కావాలంటే, నిధులు లేకుండా పనులు ఏ విధంగా పూర్తి అవుతాయి? ఆ విషయాలను మాట్లాడకుండా ఇంకేదో మాట్లాడుతున్నారు. వాళ్లకు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి కంపెనీ ఉన్నది. ఆయనకు అన్ని విషయాలు తెలుసు. అయినప్పటికీ తెలిసి అవివేకంతో మాట్లాడుతున్నాడా లేక వివేకంతో మాట్లాడుతున్నాడా అనే విషయం అర్థం కావడం లేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర):- అధ్యక్షా, సభ్యులు మాట్లాడుతుంటే, పదేపదే అడ్డుపడి వారు చెప్పాలనే ఆలోచనలు బయటకు రానివ్వకుండా సభలో వారి ఆలోచనలు పంచుకోవడానికి అవకాశం లేకుండా చేసే ప్రక్రియ సరైనది కాదు. మరీ ముఖ్యంగా దానం నాగేందర్‌గారు మంత్రి వర్గంలో లేరు. He is not representing the Government, he is only a Member.

(కొంత మంది అధికార పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

వారు మంత్రి కాదు, బహుశా ఇంకా మంత్రి అని అనుకుంటున్నారేమో? ఏదైనా ఉంటే ప్రభుత్వం చెబుతుంది.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఇతర సభ్యులు సహకరించాలి. నాకు తెలిసిన అంశం కాబట్టి మాట్లాడుతున్నాను. ఇరిగేషన్, రోడ్లు, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ శాఖలకు సంబంధించిన డిమాండ్లు చాలా ముఖ్యమైనవి. కాళేశ్వరం ప్రాజెక్టు కూడా ముఖ్యమైనది. ఎన్నో నూతన పథకాలను ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారు. అవి అమలు కావాలని మేము కూడా కోరుకుంటున్నాము. మీ వద్ద నిధులు ఉన్నాయా? బడ్జెట్ సపోర్ట్ లేకుండా టెండర్లు ఎందుకు పిలుస్తున్నారు? ల్యాండ్ అక్విజిషన్ పూర్తి చేయకుండా ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయకుండా టెండర్లను పిలిచి, కాంట్రాక్టర్లను పిలిచి, మిషనరీ పంపించి, పోలీసులను పెట్టి భూములు తీసుకుని పేమెంటు ఇవ్వకుండా కాంట్రాక్ట్ పనులు చేసే విధానం ఇదేనా? మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు ఒక ప్యాకేజీ, శివన్నగూడెం రిజర్వాయర్ డిండి ప్రాజెక్టుకు ఒక ప్యాకేజీ, పాలమూరు ప్రాజెక్టుకు ఒక ప్యాకేజీ అంటున్నారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా? పద్ధతులు లేవా? ఇది రాచరిక వ్యవస్థనా? ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఇస్తారా? ఎవరికి ఏమి ఇవ్వాలనే పద్ధతి ప్రభుత్వానికి లేదా? మీరు ఒక్కసారి ఆలోచన చేయండి. మేము కూడా చదువుకున్నాము కాబట్టి చెబుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్):- అధ్యక్షా, రాజగోపాల్‌రెడ్డిగారికి, వాళ్ల సోదరుడుకు పబ్లిసిటీ పిచ్చి ఉన్నది.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

బాధ్యత లేకుండా వారు మాట్లాడటం కరెక్ట్ కాదు. భట్టి విక్రమార్కగారు డిమాండ్ల మీద మాట్లాడమని వారికి తమరు అవకాశం ఇస్తే, ఆయన డిమాండ్ల మీద మాట్లాడకుండా ఆయనకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి మళ్లీ ఒక నెల రోజు కనిపించకుండా వెళ్లిపోతారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులకు కూడా దొరకరు. ఆయన ఏ పార్టీలో ఉన్నాడనే విషయం కూడా తెలియదు. భట్టి విక్రమార్కగారు సపోర్ట్ చేస్తున్నారు. ఆయన కన్ఫ్యూజన్ మాస్టర్. వాళ్ల సోదరులిద్దరికి పబ్లిసిటీ పిచ్చి ఉన్నది. ఏదో ఒకటి మాట్లాడాలి మళ్లీ కనిపించకుండా వెళ్లిపోవాలి. ఇప్పుడు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులకు కూడా నెల రోజుల వరకు కనిపించడు. దయచేసి గౌరవ సభ్యునికి చెప్పేదేమంటే డిమాండ్ల మీద మాట్లాడి సూచనలు ఇవ్వండి. అది వదిలేసి ఇరిగేషన్ ఏవిధంగా జరిగింది, ల్యాండ్ అక్విజిషన్ జరగలేదు, అప్పుల్లో ఉన్నారు అని మాట్లాడుతున్నారు. ప్రపంచమంతా అప్పుల్లోనే ఉన్నది. ఎవరి కోసం ఖర్చు పెడుతున్నారనే విషయం అవసరం. అది వదిలేసి ఆయన ఇష్టానుసారం మాట్లాడితే మేము కూడా ఒప్పుకోము. దయచేసి మీరు కూడా గుర్తించుకోవాలి. అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబరు 9వ తారీఖు మొదలైతే అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన సభకు రాలేదు. కాంగ్రెస్‌పార్టీ సభ్యులు ఈయనను కాపాడుకుందామనే ఉద్దేశంతో వారు మాట్లాడగానే సపోర్ట్ చేస్తే ఆయన పార్టీలో ఉంటాడని అనుకుంటున్నారు. ఆయన పార్టీలో ఉండరనే విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, నేను ఆయన లాగ ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి వెళ్లి మంత్రి వర్గంలో చేరలేదు. నిజంగా పార్టీ మారాలంటే, రాజీనామా చేసి పార్టీ మారుతాను. వారి లాగ ఒక పార్టీ నుంచి మరొక పార్టీలోకి చేరలేదు. నా గురించి మాట్లాడాల్సిన అవసరం వారికి లేదు. నేను రాష్ట్రం గురించి మాట్లాడుతున్నాను. ముఖ్యమంత్రిగారు తీసుకున్న మంచి నిర్ణయాలకు ప్రతిపక్షంలో ఉన్న శాసనసభ్యునిగ నా మద్దతు ఉంటుంది. కానీ, మాకు ఆవేదన ఉన్నది. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ఆర్థిక పరిస్థితులను చూసిన తర్వాత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. ఏ శాఖలో కూడా సంవత్సరం నుంచి బిల్లులు చెల్లించడం లేదు. విద్యుత్తు శాఖలో చిన్న, చిన్న బిల్లుల కోసం తిరుగుతున్నారు. అది మీ కళ్లకు కనపడుతుందో లేదో కానీ మేము ప్రజల్లో తిరుగుతున్నాము కాబట్టి మాకు తెలుసు. శివన్నగూడెం రిజర్వాయర్ దిండి ప్రాజెక్టుకు 5 సంవత్సరాల క్రితం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రిగారు రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పారు. మళ్లీ ఇంతవరకు అక్కడ చూడటానికి రాలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు ముఖ్యమంత్రిగారు, హరీష్‌రావు గారు పదిసార్లు వెళ్లివస్తారు. నల్గొండ జిల్లా ప్రజలు, మునుగోడు ప్రజలు, ప్రజలు కాదా ఈ విషయం ముఖ్యమంత్రిగారికి తెలియడం లేదా? మా బాధ మేము చెప్పుకోవద్దా? మంత్రిగారికి ఎంత కోపం వచ్చినా సరే ముఖ్యమంత్రిగారిని నిందించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్కువ చేయాలనే ఉద్దేశం మాకు లేదు. కానీ, వివక్ష చూపకూడదు. మా ప్రాంతంలో అభివృద్ధి లేదు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలకు, చింతమడకలో నిధులు ఇస్తున్నారు, ఎర్రవెల్లిలో ఇళ్లు కడితే మునుగోడులో ఇళ్లు కట్టినట్టా? తెలంగాణ మొత్తం ఇళ్లు వచ్చినట్టా? ముఖ్యమంత్రిగారు ఉద్యమకారుడు కాబట్టి ఆయన మీద ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయి.

2.10 ని. ఇంటికొక పది లక్షలు, ఇరవై లక్షలు ఇస్తున్నామనే సమాచారాన్ని నేను ప్రసార మాధ్యమాలలో చూశాను. ఎవరి సొమ్ము అధ్యక్షా? ప్రభుత్వ నిధులను తెలంగాణలోని అన్ని గ్రామాలకు, అన్ని కుటుంబాలకు సమానంగా ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్‌రెడ్డి గారు, స్పెసిఫిక్‌గా దేని గురించి మాట్లాడాలో మీకు తెలుసు. మీరు ప్రాజెక్టుల గురించి అడగదలచుకుంటే అడగండి. వేరే విషయం గురించి చెప్పి, డైవర్ట్ చేసే ప్రయత్నం చేసుకోకండి. మేము చెప్పిన విషయాన్ని అర్థం చేసుకుంటే సంతోషం. డిమాండ్స్ సబ్జెక్ట్ పైన మీరు వివరాలు ఇవ్వండి, క్లారిఫికేషన్స్ అడగండి. మంత్రులు సమాధానం చెబుతారు. కానీ టాపిక్ డైవర్ట్ చేస్తే మైక్ కట్ అవుతుంది. డీవియేట్ కాకుండా మాట్లాడండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- వారు బడ్జెట్‌లో ఏ ఏ రంగానికి ఎటువంటి వాగ్దానాలు చేశారు? వారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏంటి?

(అంతరాయం)

పోయినసారి బడ్జెట్‌లో రూ.25,000 కోట్లు ఇరిగేషన్ కోసం కేటాయించారు. ఈసారి ఎంత కేటాయించారు? ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ కోసం బడ్జెట్‌లో ఎంత కేటాయించారు? రూ.3,000 కోట్లు ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌కు అవసరం పడితే, రూ.300 కోట్లు ఇస్తే ఈ ఆర్థిక సంవత్సరం ఎలా ముందుకు వెళుతుంది? ఎలా అభివృద్ధి జరుగుతుంది? రోడ్ల నిర్మాణాలు ఏ విధంగా పూర్తవుతాయి? నేను డీవియేట్ కావడం లేదు. వారిచ్చిన డిమాండ్స్ మీద, వారు చెప్పే మాటలకు, బడ్జెట్‌కు పొంతన లేదని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మీరు అడగండి. మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:– మున్సిపల్ శాఖ మంత్రి గారిని కూడా అడుగుతున్నాను. మన కేటిఆర్ గారు డైనమిక్ లీడర్. యువకుడు, మంచిమనిషి, ప్రపంచంలోని అమెరికా వంటి దేశాలన్నీ తిరిగివచ్చారు.

(అధికార సభ్యుల నుండి అంతరాయం)

ముఖ్యమంత్రి గారు ఏమన్నారు? హైదరాబాద్ నగరాన్ని డల్లాస్, ఇస్తాంబుల్ నగరాల మాదిరిగా చేస్తామన్నారు. కావాలనే కోరుకుంటున్నాం. డల్లాస్ నగరం లాగా చేయకున్నా ఇక్కడ రోడ్ల మీద ఉన్న గుంతలు పూడ్చివేస్తే చాలా బాగుండేది. రూ.4,000 కోట్ల 'జైకా' నిధులతో మూసీ నదిని సుందరంగా తీర్చిదిద్దుతాం, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం, మూసీ ఇరువైపుల ఉన్న కబ్జాలను తొలగిస్తామని చెప్పి 70ఎంఎంలో మాకు ఒక సినిమా చూపించారు. ఎన్ని రోజులు సినిమా చూడాలి? ఆ మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న భువనగిరి, నల్గొండ జిల్లాలు మాత్రమే కాదు, సూర్యాపేట వరకు బోరు వేస్తే మంచి నీళ్లు రావడం లేదు. మూసీ నీళ్లు వస్తున్నాయి. అనుభవించేది మేము కాబట్టి మా ఆవేదనను మున్సిపల్ మంత్రి గారికి తెలియజేస్తున్నాము.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– సార్, ఆయన బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈదేశంలోని రాష్ట్రాలను 40, 50 సంవత్సరాలు పరిపాలించిన పాపం వారిది. ఈ ఐదారు సంవత్సరాలలో ఏదో కొంపలు ఆరిపోయినట్లు, మీరు ఇది చేస్తున్నారు, అది చేస్తున్నారని అంటున్నారు. మాట్లాడితే పెండింగ్ బిల్స్ గురించి చెబుతున్నారు. ఈయనకు ఎందుకు అధ్యక్షా? వారి నల్గొండ నియోజకవర్గంలో పెన్షన్స్ ప్రభుత్వం ఇస్తుందా, లేదా? మిషన్ కాకతీయ పనులు జరిగాయా, లేవా? గతంలో ఫ్లోరైడ్ నీళ్లను త్రాగిన నల్గొండ జిల్లాకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మిషన్ భగీరథ ద్వారా మంచి నీళ్లు అందిస్తుందా, లేదా? నేను భట్టి విక్రమార్క గారికి చెబుతున్నాను. ఆయన ఈరోజు మాట్లాడటానికి వారి ప్రొటెక్షన్ కావాలి. తరువాత గయబ్ అవుతాడు. నెల అయిన తరువాత మళ్లీ వస్తాడు. ఈయన మాట్లాడిన తరువాత నీళ్ల తమ్ముడు రేపో, ఎల్లుండో స్టార్ట్ చేస్తాడు. ఆయన ఒకటి మాట్లాడతాడు. ఆయన ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే తెలియదు, నా గురించి మాట్లాడుతున్నాడు.

నేను టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు మీదనే గెలిచి వచ్చాను. ఆ విషయం వారు గుర్తు పెట్టుకోవాలి. నేను బిల్స్ మీద, డిమాండ్స్ మీద మాట్లాడమని చెప్పాను. మీరు కూడా చెప్పారు. వారికి ఏమైనా సందేహాలుంటే, క్లారిఫై చేయడానికి మంత్రులు ఆల్‌రెడీ ప్రిపేర్‌గా ఉన్నారు. అది వదిలేసి, ఈ రాష్ట్రానికి అప్పులున్నాయి, అప్పులున్న రాష్ట్రమంటే, ఈరోజు ప్రపంచమంతా అప్పుల్లో ఉన్నది. ఈ రాష్ట్రంలో పనులు జరుగుతున్నాయా, లేదా? మాట్లాడితే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని అంటున్నారు. బిల్లు చెల్లించకపోతే వారికెందుకు? ఆ విషయం ప్రభుత్వం చూసుకుంటుంది. కాబట్టి బాధ్యతతో మాట్లాడాలని కోరుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– సభాపతి గారు, మీరంటే మాకు గౌరవముంది. డీవియేట్ కాకుండా సబ్జెక్ట్ గురించి మాట్లాడండి, లేదంటే మైక్ కట్ చేస్తామని అన్నారు. ఈ మాట మాకు మాత్రమేనా, మంత్రి గారికి కూడా వర్తిస్తుందా? వారు సబ్జెక్ట్ గురించి వదిలిపెట్టి, ఆయన ఏ పార్టీలో ఉన్నాడో, ఆయనకు పబ్లిసిటీ పిచ్చి ఉందని అంటున్నారు, ఇది సబ్జెక్టా? ఇది డిమాండ్స్‌లో ఉందా? వారు ఏం మాట్లాడుతున్నారు? మంత్రిగారంటే మాకు గౌరవం ఉంది.

(అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– మైక్ ఎందుకు కట్ అయిందంటే సార్, భట్టి విక్రమార్క గారు ఇప్పుడు సభలో ప్రతిపక్ష

J-132-12

నాయకుడు కాదు. ఆయన కేవలం ఒక శాసన సభ్యుడు. ఏమైనా ఇబ్బందులుంటే రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడుకుంటారు. అంతేగాని ప్రతిసారి భట్టి విక్రమార్క గారు లేచి, నాకు మైక్ ఇవ్వండని అంటే, మీరు మైక్ ఇస్తే, ఇక అందరూ లేస్తారు. అందరితో సమానమైన సభ్యులు ఆయన.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దయచేసి గౌరవ సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. I am not allowing anybody to deviate from the subject. Please confine only to the Demands.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, శాసనసభ వ్యవహారాల మంత్రి గారు ఈ హౌస్‌లో ఉన్న అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్ కోఆర్డినేట్ చేసుకొని హౌస్ సజావుగా జరిగే విధంగా ప్రయత్నం చేయాలి. వారి ఉద్యోగం అది. Bhatti Vikramarka like any other MLA అని అంటున్నారు. I am a Floor Leader of the Congress Legislature Party. అది కూడా తెలియకుండా మాట్లాడుతుంటే, I am feeling so bad about it. It is not correct. Let him correct it.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- సార్, నేను డీవియెట్ కాను, కానీ ఒక మాట చెబుతాను. ఆవేదనతో మాట్లాడిన ప్రజా సమస్యలను కూడా........

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

MR. SPEAKER:- Please close the subject and speak only on Demands. I don't allow any single word. Nobody should deviate from the subject.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వానికి ongoing projects, development works మీద ఒక ప్రణాళిక ఉన్నదా? అందుకు బడ్జెట్ కేటాయించారా? రెగ్యులర్‌గా పేమెంట్ చేసి కాంట్రాక్టర్లతో, వ్యక్తులతో లేదా కంపెనీలతో పని చేయించుకునే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి ఉందా? అటువంటప్పుడు మీ దగ్గర ఉన్న డబ్బులతోనే టెండర్లు పిలవండి. ప్రణాళికలు రూపొందించండి. ఐదేళ్లా, పదేళ్లా, ప్రజలకు ఉన్నది ఉన్నట్లు చెప్పి, అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లండి కాని, అనవసరంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తామని చెప్పారు. కానీ మా నియోజకవర్గంలో ఎక్కడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించిన దాఖలాలు లేవు. ఒక ఎర్రవెల్లిలో ఇళ్లు కడితే, తెలంగాణ మొత్తం ఇళ్లు కట్టించినట్లు కాదు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఒక టూరిజం ప్రాజెక్ట్ లాగా చేస్తామని వారంటున్నారు.

2.20 మ. **మిస్టర్ స్పీకర్:-** రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడడానికి సమయం ఇచ్చినప్పుడు మీరు డీవియెట్ అవుతున్నారు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమైన విషయం గురించి నేను మాట్లాడుతున్నాను. నేను శాసనసభలో ఉండి నియోజకవర్గంలో నెలకొని ఉన్న పెన్షన్ల సమస్య గురించి మాట్లాడాలి. కానీ, తెలంగాణ రాష్ట్ర సమస్యల గురించి మాట్లాడకూడదని మంత్రిగారు నాకు చెబుతున్నారు. ఇది శాసనసభనా? లేదా జిల్లాలో జిల్లా పరిషత్తు కార్యాలయమా?

MR. SPEAKER:- Please Conclude.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ, ప్రాజెక్టును చూసేందుకు పోయి రమ్మంటున్నారు. అది పర్యాటక ప్రదేశమా? లేకపోతే ఇరిగేషన్ ప్రాజెక్టా? వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకువచ్చి ఆ ప్రాజెక్టును నిర్మించారు. ఒకనాడు సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర పెట్టుబడిదారులు తెలంగాణను దోచుకున్నారు. ఈరోజు ముఖ్యమంత్రిగారు, అదే సీమాంధ్ర పెట్టుబడిదారులు సీమాంధ్ర కాంట్రాక్టర్లు డిజైన్ చేసిన ప్రాజెక్టు అది. రైతుల కోసం డిజైన్ చేసిన ప్రాజెక్టు కాదు. నిజంగా....

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజ్‌గోపాల్ రెడ్డిగారు కాంట్రాక్టర్ మైండ్‌సెట్ నుంచి బయటికి రావడం లేదు. వారు ప్రస్తుతం గౌరవ శాసనసభ్యులు. మాట మాట్లాడితే కాంట్రాక్టు, మాట మాట్లాడితే బిల్లులు అంటారు. రాష్ట్రప్రజలకు ఏం కావాలో, ప్రభుత్వ డిమాండ్ మీద మాట్లాడి, ప్రజల శ్రేయస్సు కోరి ప్రభుత్వానికి ఎలాంటి సూచనలు చేస్తారో, ఎలాంటి విమర్శలు చేస్తారో చేయండి. దయచేసి మాట మాట్లాడితే కాంట్రాక్టు, మాట మాట్లాడితే బిల్లు అనే మైండ్‌సెట్

నుంచి వారు బయటికి రావాలని తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షా, తప్పకుండా (అధికార పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరు ఎప్పుడైతే కాళేశ్వరం అని చెప్పడం బంద్ చేస్తారో, అప్పుడు మేము కూడా మాట్లాడడం బంద్ చేస్తాం. ప్రతి రోజు మేము కాళేశ్వరం గురించే వింటున్నాం. వేరే ప్రాజెక్టులే లేవు. వేరే జిల్లాలో ప్రజలే లేరు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం తీసుకువచ్చే నిధులు అక్కడే స్వాహా చేస్తున్నారు. 2009వ సంవత్సరం కంటే ముందు నేను ఒక కంపెనీ నడిపేవాడిని, ఆ అనుభవంతో చెబుతున్నా, కాంట్రాక్టర్లు కూడా మనుషులే. దేశ నిర్మాణంలో వారు పాత్రదారులు. అలాంటి వారిని విస్మరిస్తే ఈ దేశానికి పుట్టగతులు ఉండవు. వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందన్న సంగతి మర్చిపోవద్దు. 2009వ సంవత్సరం కంటే ముందు మన ముఖ్యమంత్రిగారు మెచ్చుకుంటున్న వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారు వ్యాపారస్థుడు కాదా? అతను వచ్చి పది సంవత్సరాలలో ప్రజల సమస్యలు తెలుసుకొని ముఖ్యమంత్రి కాలేదా? ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు పది సంవత్సరాలు సరిపోదా? మీరు ఆ మాట చెప్పాల్సిన అవసరం లేదు. వారు అనవసరంగా లేనిపోని వ్యక్తిగత మాటలు చెప్పి మంత్రిగారు తొందరపడ్డారు తప్పితే నేను అన్నది ఏమీ లేదు.

మన ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా చేసింది. మా దగ్గర వందల కొద్ది గ్రామ పంచాయతీలకు భవనాలు లేవు. మంత్రివర్గ విస్తరణ చేయకపోవడం వలన గత తొమ్మిది నెలలుగా ముఖ్యమైన శాఖలకు మంత్రులు లేరు. రోడ్లు లేవు. రాష్ట్రంలో ఈవిధమైన సమస్యలు ఎన్నో పేరుకు పోయాయి. ప్రజల సమస్యలు మంత్రికి, ఈ భజనపరులకు అర్థం కావు. వారికి ప్రజల గురించి ఆవేదన ఉండదు. శాసనసభ్యులుగా మేము ప్రజల్లో ఉంటున్నాం కాబట్టి, మాకు తెలుసు. మీరు గ్రామాల్లో శానిటేషన్ పనులు జరిపించడానికి ఆదేశాలిచ్చామని చెబుతున్నారు. ప్రజల దృష్టిమళ్లించడానికి "30 రోజులు-మన ఊరి ప్రణాళిక", గ్రామజ్యోతి వంటి అనేక కార్యక్రమాలు పెడుతున్నారు. పాతసీసాలో కొత్తసారా అన్నట్లుగా చేస్తున్నారు. నిధుల విషయానికి వచ్చేసరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. సర్పంచ్ గెలిచిన తరువాత వారికి చెక్ పవర్ లేక వారు పడ్డ బాధ చూడాలి. నిధులు లేక వారు కనీసం మురికి కాలువ తీసే పరిస్థితి కూడా లేదు. మీరు సంతోషంగా ఉన్నంత మాత్రాన, మీ కుటుంబం సంతోషంగా ఉన్నంత మాత్రాన, మీ పార్టీ బాగున్నంత మాత్రాన తెలంగాణ ప్రజలు బాగున్నారనుకోవడం అపోహ మాత్రమే.

MR.SPEAKER:- Again you are deviating. Please.... I don't allow. Please conclude.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నార్లాపూర్ రిజర్వాయర్‌ను 0.5 టీయంసీల చొప్పున 60 రోజుల్లో 30 టీయంసీల నీళ్లు ఇచ్చి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా దేవరకొండ నియోజకవర్గ మునుగోడు ప్రజలకు, అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తామని చెప్పారు. గత ఆరు సంవత్సరాల నుంచి ఇప్పటివరకు ఇరవై శాతం పనులు పూర్తి కాలేదు. ఇప్పటికి గతంలో WAPCOS వారు ఇచ్చిన డిజైన్ ప్రకారం నార్లాపూర్ నుంచి వస్తాయా? ఈ మధ్యన మన ముఖ్యమంత్రిగారు ఏదుల రిజర్వాయర్ నుంచి గ్రావిటి కెనాల్ ద్వారా తీసుకువెళ్లమని చెబుతున్నారు. ఇంతవరకు దాని మీద స్పష్టత ఇవ్వలేదు. ఒక సమస్యకు నిర్ణయాన్ని తీసుకోకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యం ఈ రోజు భూ సేకరణ చేసిన సందర్భాల్లో వారికి నష్టపరిహారం చెల్లించలేదు. శివన్న గూడెం రిజర్వాయర్ మునుగోడు నియోజకవర్గంలో ఒక రైతుకు అయిదు ఎకరాలు ఉంటే, ఎకరంన్నరకు మాత్రమే డబ్బు చెల్లించారు. మిగతా మూడున్నర ఎకరాలకు ఇవ్వలేదు. పైగా పోలీసులను వెంటబెట్టుకొని వచ్చి దాని చుట్టు త్రవ్వారు. దానివల్ల వారు వ్యవసాయం చేసుకోలేరు. ప్రాజెక్టు పూర్తి కావాలంటే హెడ్‌వర్క్ కంప్లీట్ కాకుండా, Land Acquisition payment ఇవ్వకుండా, R&R చేయకుండా, అక్కడి గ్రామాలను తరలించకుండా, కాంట్రాక్టరు వచ్చి పని చేస్తే ఏం వస్తుంది? ఆ రిజర్వాయర్ పూర్తి అయి నీరు వచ్చేది ఉందా? కనీసం పది సంవత్సరాలైన ఆ రైతులు భూములను వ్యవసాయం చేసుకునేవారు. 2013వ సంవత్సరంలో పార్లమెంటులో పాస్ అయిన భూసేకరణ చట్టాన్ని కాదని, అనవసరంగా జీవో నెం. 123ను అత్రుతగా తీసుకువచ్చి, పొలాల్లో టెంట్లు వేసుకొని

అక్కడి రైతులను రోడ్లపాలు చేయాల్సిన అవసరం ఏం వచ్చింది? అక్కడి రైతులు చాలా మంది రోడ్ల మీద తిరుగుతున్నారు. ఆ ప్రాజెక్టు నిండాలంటే కనీసం పది సంవత్సరాలు పడుతుంది. ఇలాంటి విషయాలపై మాట్లాడుదామనుకుంటే వారికి నచ్చదు, వారికి ఎంత సేపు ముఖ్యమంత్రిగారిని మెచ్చుకోవాలనే ఉంటుంది. ఒక ఉద్యమకారుడు ముఖ్యమంత్రి అయినందుకు, మా పార్టీ అధికారంలోకి రాకపోయినా ఎంతో సంతోషించాము. కానీ మా కళ్ల ముందర మా నియోజకవర్గ ప్రజలు సమస్యలతో బాధ పడుతుంటే, ఏం మాట్లాడకుండా కూర్చోమంటే మా వల్ల కాదు. (అధికార పార్టీ సభ్యులనుద్దేశించి) మీలాగా మేము భజనపరులం కాదు. అన్నీ వదులుకునేందుకైనా సిద్ధమే కానీ, ప్రజల తరుపున ఎప్పుడు మాట్లాడే అవకాశం వచ్చినా మా ప్రాంత ప్రజల కోసం తప్పకుండా మాట్లాడుతాం.

MR.SPEAKER:- I am giving you two minutes time. Please conclude.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాద్ నగరం నుంచి మురికి నీరు నల్గొండ మీదుగా సూర్యాపేట వరకు ప్రవహిస్తుంది. మా నల్గొండ జిల్లా మూసీనది పరీవాహక ప్రాంతం సూర్యాపేట వరకు ఎక్కడ బోరు వేసిన మూసి(రంగు) నీళ్లు వస్తున్నాయి. మీరు లక్షల కోట్ల రూపాయలు ప్రజల కోసం అప్పులు చేస్తున్నారు కదా, Japanese Funds, JICA Funds లేదా ఇంకేమైనా ఇతర నిధులతో హైదరాబాద్ నగరం నుంచి వస్తున్న కలుషిత నీటిని ప్రభుత్వం టాప్ ప్రియారిటిలో పెట్టి, ట్రీట్‌మెంట్ చేసిన తరువాతనే మా జిల్లాకు పంపించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ విషయాన్ని నేను శాసనపరిషత్తులో ఉన్నప్పుడు కూడా ప్రస్తావించాను. ఒక పూట బోజనం లేకున్నా బ్రతకవచ్చు. తొంభై శాతం రోగాలు వచ్చేది కలుషిత నీళ్ల వల్లనే. కాబట్టి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విషయాన్ని ఎన్ని వేల కోట్ల రూపాయలైనా ఖర్చు చేసి treatment plan చేయాలని గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేస్తున్నాను. తెలంగాణ ప్రజల కోసం మీరు ఎన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఓపికగా, మా ప్రజలకు కాపలా కుక్కలా ఉంటాము. తెలంగాణ కోసం నేను పార్లమెంటులో గళమెత్తిన వ్యక్తిని కాబట్టి తెలంగాణ ప్రజల కోసం...

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

2.30 మ. **శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి (మెదక్):-** అధ్యక్షా, ఈరోజు విద్యుత్తు మరియు ఆర్ అండ్ బి డిమాండ్ల మీద నాకు మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఎత్తిన పిడికిలి రాష్ట్రాన్ని సాధించినా కానీ దించకుండా తెలంగాణకు సమైక్య రాష్ట్రంలో పట్టిన జాఢ్యాలను తరిమేందుకు పిడికిలి మరింత బిగించి ఉక్కు సంకల్పంతో తెలంగాణ చీకట్లను తరిమి కొట్టిన నాయకుడు కేసీఆర్ గారు.

తెలంగాణ ఏర్పడే నాటికి తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయం. కరెంటు సంక్షోభం, విద్యుదుత్పత్తి లేక, ఉన్న ఉత్పత్తిని రాష్ట్రానికి ఇవ్వక రైతాంగం నానా ఇక్కట్లకు గురైంది. తెలంగాణ ప్రాంతాన్ని ఎంతో మంది ముఖ్యమంత్రులు పాలించినా కూడా రైతుల రాత మారలేదు, ప్రజల విద్యుత్తు సమస్య తీరలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేకంటె ముందు ఈ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రైతాంగ కష్టాలను, విద్యుత్తు సంక్షోభాన్ని తొలగించేందుకు కేసీఆర్ గారు అనేక ప్రణాళికలు రచించడం జరిగింది. గతంలో ఉన్న పరిస్థితి ఇక్కడ ఉన్న శాసన సభ్యులందరికీ తెలుసు. ఎందుకంటే ఉద్యమం జరుగుతున్న సమయంలో కావచ్చు, అంతకు ముందు కావచ్చు, విద్యుత్తు సమస్యల మీద ప్రజలందరూ గొంతెత్తి రాస్తారోకోలు, ధర్నాలు చేశారు. అయినప్పటికీ నిరంతర విద్యుత్తు కోతలుండేవి. కనీసం మూడు, నాలుగు గంటల కరెంటు రైతాంగానికి ఇవ్వలేని పరిస్థితి గతంలో ఉండేది. పరిశ్రమలకు పవర్ హాలిడే ఇవ్వడం వల్ల ఉత్పత్తి జరగకపోవడం, ఉపాధి కోల్పోవడం వంటి ఎన్నో సమస్యలను మనం ఎదుర్కోవడం జరిగింది. నాణ్యమైన కరెంటు లేక, ఎప్పుడు వస్తుందో తెలియక, అర్థరాత్రి రైతులు పొలం పనులకు వెళ్లినపుడు పాములు కరిచి ప్రమాదాలకు గురై ఎంతోమంది చనిపోవడం జరిగింది. మోటర్లు కాలిపోయేవి, ఆటో స్టార్టర్లు పేలిపోయేవి, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయిన సంఘటనలున్నాయి. సింగిల్ ఫేజు కరెంటు, లోఓల్టేజీ సమస్య, రిపేర్ సెంటర్లలో ట్రాన్స్‌ఫార్మర్ల స్టాక్ ఉండేది కాదు. ఎండిపోయిన పైర్లు, కరెంటు లేని వైర్లతో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంది. ఎన్నో సందర్భాలలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ తెలంగాణాలో కరెంటు సమస్య తీవ్రతను తెలియజేయడానికి శాసనసభ్యులు కందిళ్లతో, ఎండిపోయిన వడ్ల గొలకులతో అసెంబ్లీకి వచ్చి ధర్నాలు చేసిన

సందర్భాలున్నాయి. తెలంగాణ ఏర్పడే నాటికి అంత విద్యుత్తు సంక్షోభం ఉండేది. విద్యుత్ కొరత దాదాపు 2700 మెగావాట్లు ఉండేది. దాన్ని అధిగమించడం కోసం గౌరవ కేసీఆర్ గారు అనేక ప్రణాళికలు రచించడం జరిగింది. అసలు ఆ సంక్షోభానికి కారణమేమంటే, తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ డిమాండు ఎక్కువ. కానీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణాలో అవకాశం ఉన్నప్పటికీ వాటిని ఇక్కడ నెలకొల్పలేక పోవడమే ప్రధాన కారణం. అప్పటికే హైదరాబాదు నగరంలో ఉన్న పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలకు రెండు వేల మెగావాట్ల విద్యుత్తు అవసరం ఉండేది. దాంతోబాటు 23.40 లక్షల పంపుసెట్లను తెలంగాణ రైతాంగం వాడుతున్న సందర్భంలో 3500 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉండేది. మొత్తం 5500 మెగావాట్ల విద్యుత్తు అవసరం ఉన్నప్పటికీ ఇక్కడ ఉత్పత్తి కేంద్రాలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడ్డారు. బొగ్గు ఇక్కడే ఉంటుంది, కానీ ఇక్కడ థర్మల్ విద్యుత్తు కేంద్రాలు నెలకొల్పలేక పోయారు. వేరే ప్రాంతాలలో థర్మల్ విద్యుత్తు కేంద్రాలు నెలకొల్పడం వల్ల రవాణ ఛార్జీలు ఎక్కువ అయ్యాయి, ఆ ఖర్చులు ఎక్కువ అయ్యాయి తప్ప తెలంగాణ రాష్ట్రానికి ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగపడలేదు. విభజన చట్టంపై చర్చ జరుగుతున్న రోజు కూడా చెప్పడం జరిగింది. తెలంగాణాకు విద్యుత్తు డిమాండు ఎక్కువ ఉంది కాబట్టి దానికి అనుగుణంగా 53 శాతం తెలంగాణ ప్రాంతానికి ఇవ్వాలి, 47 శాతం ఆంధ్ర ప్రాంతానికి ఇవ్వాలని విభజన చట్టంలో ఉన్నప్పటికీ ఆ కోరిక కూడా నెరవేరలేదు. థర్మల్ ప్రాజెక్టుల నుంచి మనకు కావలసిన విద్యుత్తును ఆ ప్రాంతం నుంచి ఇవ్వలేకపోయారు. ఈ పరిస్థితిని గమనించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారు ఎత్తిన పిడికిలి దించకుండా ఈ సంక్షోభాన్ని ఒక సవాలుగా స్వీకరించి, ఇసుక నుంచి తైలం తీసినట్లుగా, బూడిద నుంచి ఫీనిక్స్ పక్షి ఉద్భవించినట్లుగా, చీకటిని చీల్చడానికి వచ్చిన భానుడై, తెలంగాణ చీకట్లను పారద్రోలి వెలుగులు నింపారు. అక్కడ వేరే వ్యక్తి ఎవరున్నా చేతులెత్తేసేవారు. అక్కడ ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారు ఉన్నారు కాబట్టి ఈ సవాలును స్వీకరించి, తెలంగాణ ప్రాంతంలో వెలుగులు నింపే విధంగా ఒకవైపు కరెంటును ఉత్పత్తి చేస్తూ, మరొక వైపు కొనుగోలు చేస్తూ, ప్రజలకు చేదోడువాదోడుగా నిలిచి, ముఖ్యంగా తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవడానికి కంకణబద్ధుడై ముందుకు రావడమన్నది ఒక విజయం.

ఒక అగ్ని పరీక్షను కూడా గౌరవ కేసీఆర్ గారు ఎదుర్కొని, గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన విద్యుత్తు సంస్థలను బాగుచేసి తెలంగాణ ప్రజలకు వెలుగు అందించి, ఈరోజు తెలంగాణ రైతాంగానికి 24 గంటలు ఉచితంగా కరెంటు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏదైనా ఉందంటే అది ఒక్క తెలంగాణ రాష్ట్రమే అని గర్వంగా చెప్పుకునే పరిస్థితికి తీసుకొచ్చారు. గతంలో ఏమన్నారు అధ్యక్షా? తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మీరు అంధకారంలో ఉంటారు, చీకట్లో మగ్గిపోతారని మనల్ని అవమానపరిచారు. అక్కడ కూర్చున్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, ఈ ఒక్కసారికి ఇచ్చారు, రెండోసారి ఎండాకాలంలో ఎలా ఇస్తారని హేళన చేసిన వారికి చెంపపెట్టుగా ఈరోజు మనం రైతాంగానికి 24 గంటలు ఉచితంగా కరెంటు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏదైనా ఉందంటే అది ఒక్క తెలంగాణ రాష్ట్రమే అని గర్వంగా చెప్పుకునే పరిస్థితి వచ్చిందంటే దానికి కేసీఆర్ గారేనని ప్రజలందరూ ప్రశంసిస్తున్న పరిస్థితి ఉంది. వారు స్వయంగా రైతు బిడ్డ కాబట్టి తెలంగాణ రైతులు కష్టాలు, ఇబ్బందులు వారికి తెలుసు. వీటిని అధిగమించడం కోసం అనేక పథకాలతోబాటు రైతుబంధు తీసుకొచ్చి రైతు బాంధవుడై, రైతులకు బీమా సౌకర్యం కల్పించి, ఎంత కరెంటు బిల్లయినా సరే ఎత్తిపోతల పథకాలకు సంసిద్ధత వ్యక్తం చేసిన నాయకుడు కేసీఆర్ గారు. కరెంటు పోవడం గత చరిత్ర. ఇప్పుడైతే కరెంటు పోయే పరిస్థితిలో తెలంగాణ లేదు. ఇది తెలంగాణ ప్రగతికి నిదర్శనం. ఈ ఒక్క విజయం వెనుక అనేక ప్రగతి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రగతి కరెంటు వైర్లతో ముడిపడి ఉంది. ఎందుకంటే మిషన్ భగీరథ కరెంటుతో ముడిపడి ఉంది. అనేక ఐటి పరిశ్రమలు మూడు షిఫ్ట్‌లు పని చేస్తున్నాయంటే, దానికి విద్యుత్తుతో సంబంధం ఉంది. ఇక్కడ మెట్రో రైలు నడవాలన్నా విద్యుత్తు అవసరం ఉంది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా టిఎస్ఐపాస్‌ను తీసుకురావడం వల్ల ఈరోజు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయంటే దానికి మనం అంతరాయం లేని 24 గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వడమే కారణమని చెప్పవచ్చు. ఇవన్నీ కూడా మన విజయానికి సోపానాలు. విద్యుత్తులో విజయం సాధించడమన్నది చాలా చిన్న ప్రశంస. తెలంగాణాలోని అన్ని విజయాలకు ఆయువుపట్టుగా మారింది ఈ కరెంటు సమస్యను అధిగమించడమన్నది.

J-132-13

ప్రజలందరికీ చేస్తున్న విజ్ఞప్తి ఏమంటే, ఒక్క కేసీఆర్ గారి వల్లే 24 గంటల కరెంటు ఇవ్వడం సాధ్యమయింది. ఈ నమ్మకంతో ప్రజలు రెండోసారి గెలిపించారు.భవిష్యత్తులో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఇచ్చే దిశవైపు కేసీఆర్ గారు అడుగులు వేస్తున్నారు కాబట్టి భవిష్యత్తులో వారిని నమ్మి, విశ్వాసం ఉంచి మళ్లీ మళ్లీ గెలిపించి పట్టం కట్టడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాను.

లోటు విద్యుత్తు కలిగిన మన రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చడానికి కేసీఆర్ గారు మూడు ప్రధానాంశాల మీద దృష్టి పెట్టడం జరిగింది. విద్యుదుత్పత్తి, సరఫరా, పంపిణీ. ఏకకాలంలో ఈ మూడింటినీ మెరుగుపరుస్తే రాబోవు కాలంలో మన రాష్ట్రం మిగులు విద్యుత్తు రాష్ట్రంగా ఏర్పడే అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో వాటికి మెరుగులు దిద్దడమే కాకుండా, విద్యుత్తు సంస్థలను నిర్వహిస్తున్న అధికారులకే పట్టం కట్టి, వారి ఆధ్వర్యంలోనే దీన్ని మెరుగుపరిచే విధంగా వాళ్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, అక్కడ ఉన్న అధికారులు, ఉద్యోగుల వల్లే ఇది సాధ్యమవుతుందని నమ్మి, వారికి విధులు, నిధులు కల్పించడం మెచ్చుకోదగ్గ పరిణామంగా మేము భావిస్తున్నాం.

2.40 మ. అదే విధంగా రాష్ట్రం ఏర్పడటానికి ఉన్న సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు అప్పటికప్పుడు ఎక్కడ దొరికితే అక్కడ విద్యుత్తును కొనుగోలు చేయడం జరిగింది. అదే విధంగా స్వల్పకాలిక ఒప్పందాల ద్వారా 2వేల మెగావాట్ల విద్యుత్తును కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. 8 సంవత్సరాలపాటు విద్యుత్తును అందించడం కోసం పిపిఏలను కూడా కుదుర్చుకోవడం జరిగింది. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో వెయ్యి మెగావాట్ల కొనుగోలు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. వీటితోబాటు మన రాష్ట్రానికి శాశ్వతంగా ఉపయోగపడే సబ్‌స్టేషన్‌లు కావచ్చు, కొత్త లైన్‌ల నిర్మాణం కావచ్చు, ఉత్తరాధికి నిరంతర లింకు ఉండేందుకు కొత్త వైర్ల నిర్మాణం శరవేగంతో పూర్తి చేయడమన్నది అభినందనీయం. 28వేల మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంతో కొత్త ప్లాంట్ల నిర్మాణం కూడా జరుగుతున్నది. వీటన్నింటి మూలంగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలలు కొంత విద్యుత్తు సంక్షోభం ఉన్నప్పటికీ తదనంతరం నవంబర్, 14 నుంచి 24 గంటల విద్యుత్తు సరఫరాను గృహోపకరణాలకు 8 గంటల నిరంతర విద్యుత్తును రాష్ట్ర రైతాంగానికి అందించడం వంటి విధంగా మెరుగులు దిద్దుకోవడం మంచి పరిణామంగా భావించవచ్చు. అదే విధంగా 28వేల మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంతో ప్రణాళికలు రచించిన మన గౌరవ కేసీఆర్ గారు సోలార్ విద్యుత్తును కూడా కలుపుకొని 2014-15లో 3వేలా 600 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం, అదే విధంగా 2019-20లో కూడా 6వేలా 283 కోట్ల రూపాయలను ఈ శాఖకు కేటాయించడం చాలా మంచి పరిణామంగా భావిస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి స్థాపిత విద్యుత్తు ఉత్పత్తి కేవలం 7వేలా 778 మెగావాట్లు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కేంద్రం విద్యుదుత్పత్తి పనులను వేగవంతం చేయడం జరిగింది. భూపాలపల్లి ప్లాంటు నిర్మాణంలో 600 మెగావాట్లు, జైపూర్ సింగరేణి ప్లాంటు పూర్తిచేస్తే 1200 మెగావాట్లు అదనంగా అందుబాటులోకి వచ్చాయి. అంతే కాకుండా థర్మల్ పవర్‌టేక్ ద్వారా 570 మెగావాట్లు, సిజియస్ ద్వారా 663 మెగావాట్లు, జూరాల హైడ్రో స్టేషన్ ద్వారా 240 మెగావాట్లు, పులిచింతల ద్వారా 120 మెగావాట్లు, సోలార్ ద్వారా 3,416 మెగావాట్లు, అదే విధంగా పవన విద్యుత్తు కేంద్రాల ద్వారా 101 మెగావాట్ల విద్యుత్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అదనంగా మనం అందుబాటులోకి తెచ్చుకోవడం జరిగింది. అదే విధంగా 2014 సంవత్సరంలో స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 778 మెగావాట్లు ఉంటే గడచిన మూడు సంవత్సరాలలో వీటిద్వారా 12,677 మెగావాట్లు అందుబాటులోకి రానుంది. ఎందుకంటే 10వేలా 80 మెగావాట్ల సామర్థ్యం ఉన్న భద్రాద్రి పవర్ ప్లాంటును 7వేలా 857 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నాము. యాదాద్రి అల్ట్రా మెగా పవర్ ప్లాంటు 4వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. ఇది దేశంలోనే ప్రప్రథమంగా నిర్మించబోతున్నారు. కెటిపిఎస్ 7వ యూనిట్‌ను రికార్డు సమయంలో అంటే కేవలం 42 నెలల్లోనే పూర్తిచేసి 800 మెగావాట్లు మనం అందుబాటులోకి తీసుకొచ్చుకోవడం జరిగింది. ఇంత మంచిగా విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ డిమాండుకు తగ్గట్లుగా సామర్థ్యాన్ని కూడా పెంచడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన ఫలాలను అందించబోతున్నారు. ప్రగతి సూచికలుగా విద్యుత్తు వినియోగం 13.62 శాతం, తలసరి విద్యుత్తు వినియోగంలో అత్యధిక వృద్ధి శాతంగా నమోదుచేసి

దేశంలో మొదటి స్థానం సంపాదించి, దేశ సగటు శాతం 6.11 కన్నా ఇది 122.91గా వృద్ధి సాధించడం జరిగింది. తలసరి విద్యుత్తు వినియోగం కూడా 1,727 యూనిట్లకు చేరి 11.34 శాతం వృద్ధి రేటును సాధించుకోవడం చాలా అభినందనీయం. తప్పకుండా విద్యుత్తు కష్టాలను ఏ విధంగానైతే తీర్చి తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తును ఒక గాడిలో పెట్టి తెలంగాణ రైతాంగానికి, తెలంగాణ ప్రజలకు సమస్య లేకుండా చేసిన గౌరవ ముఖ్యమంత్రిగారు భవిష్యత్తులో కూడా అన్ని విజయాలను ప్రజలకు చేరువలోకి తీసుకొస్తారనే విశ్వాసం ప్రజలకు కలిగింది.

అదే విధంగా కొన్ని క్లారిఫికేషన్‌లకు సంబంధించి రాష్ట్ర ప్రజల తరపున మంత్రిగారిని నేను అడగదల్చుకున్నాను. మనం ఛత్తీస్‌ఘడ్ నుంచి కొనుగోలు చేస్తున్న విద్యుత్తుకు సంబంధించి ఒక యూనిట్‌కు మనం ఎంత ధర చెల్లిస్తున్నాము? దీని గురించి చాలా మందికి కన్‌ఫ్యూజన్ ఉన్నందున ప్రభుత్వం మీద అపోహలు కలిగించే అవకాశముంటుంది కాబట్టి మనం ఛత్తీస్‌ఘడ్ నుంచి ఎంత ధరకు విద్యుత్తును కొనుగోలు చేస్తున్నామనేది తెలియజేయాలి. అదే విధంగా మార్వా ప్లాంటు నుంచి మనకు విద్యుత్తు వస్తున్న విషయం వాస్తవమేనా? దానికి బొగ్గు సరఫరా ఎవరు చేస్తున్నారు? అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మనం విద్యుత్తును కొనుగోలు చేస్తున్నామా? ఒకవేళ కొనుగోలు చేయకపోతే ఎందుకు చేయడం లేదు? అదే విధంగా NTPC నుంచి సోలార్ పవర్‌ను తీసుకుంటున్నామా, తీసుకుంటే ఏ ధరతో తీసుకుంటున్నామో తెలియజేయాలి.

రహదారులకు సంబంధించి మెరుగైన రహదారులు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా రవాణా సౌకర్యం బాగుంటే ఆ సమాజం కూడా త్వరితగతిన పురోగమిస్తుంది. అన్నింటి మాదిరిగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందున్న సమైక్య రాష్ట్రంలో రహదారుల గురించి అనేక ఇబ్బందులు ఉండేవి. ఆర్ అండ్ బి రోడ్లు కూడా కేవలం సింగిల్ రోడ్లు ఉండేవి. అవి కూడా గుంతలు పడినప్పటికీ కనీసం వాటికి రెన్యువల్ కూడా లేని పరిస్థితులలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా రోడ్లు లేని పరిస్థితి ఉండేది. కొన్ని గ్రామాలకైతే పిఆర్ శాఖ ద్వారా కావచ్చు లేదంటే ఆర్ అండ్ బి శాఖ ద్వారా కావచ్చు ఉన్న రోడ్లు మరమ్మత్తులు లేక పడిన గుంతలు కూడా పూడ్చుకోలేక బస్సు సౌకర్యం బందయి పిల్లలకు కూడా రవాణా సౌకర్యం లేక కొన్ని సందర్భాలలో ప్రమాదాలు జరిగి అనేక ఇక్కట్లను ఎదుర్కొన్నది ఈ తెలంగాణ సమాజం. కేసీఆర్ గారు అధికారంలోకి రాకముందు మన రోడ్ల పరిస్థితి నరకానికి నఖళ్లు అనేవారు. ఇప్పుడు రెన్యువల్స్ చేయాల్సిన వాటికి రెన్యువల్స్‌తో బాటుగా అనేక రోడ్లను వైడెనింగ్ చేస్తూ ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిధులు మంజూరు చేయడమే కాకుండా పంచాయతీరాజ్ శాఖ ద్వారా కూడా ప్రతి గ్రామానికి రోడ్డు వేయడమనేది గౌరవ కేసీఆర్ గారి ఆధ్వర్యంలో ప్రగతికి బాటలు పడ్డాయని చెప్పక తప్పదు.

గౌరవ కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్‌కు సంబంధించి జాతీయ రహదారుల విస్తరణకు పంచాయతీరాజ్ శాఖ మరియు ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణానికి 2018లో 5వేలా 575 కోట్ల రూపాయలు, 2019లో 2వేలా 518 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ముఖ్యంగా అన్ని మండల కేంద్రాలకు డబుల్ రోడ్లు, ప్రతి గ్రామానికి రోడ్డు అనే నినాదంతో సౌకర్యాలు కల్పించడం మంచి పరిణామం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి 143 మండల కేంద్రాలకు జిల్లా నుండి బి.టి రోడ్లు లేని పరిస్థితి ఉండేది. జిల్లా నుండి బి.టి రోడ్లను మండల కేంద్రాలకు వైడెనింగ్ చేయడమే కాకుండా మంజూరు చేయడం ఒక మంచి పరిణామం. ఎందుకంటే జిల్లా హెడ్ క్వార్టర్‌కు వెళ్లాలంటే కూడా మండల కేంద్రం నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌కు వెళ్లాలంటే కూడా చాలా ఇబ్బందులు పడిన పరిస్థితులు గతంలో ఉండేవి. ఇప్పుడు మన గౌరవ కేసీఆర్ గారు మండల కేంద్రాల నుంచి జిల్లాలకు రోడ్లు ఏర్పాటు చేయడంతోబాటు మండల కేంద్రాల నుంచి గ్రామాలకు కూడా రోడ్లను ఏర్పాటు చేయడం మంచి పరిణామం.

అదే విధంగా రికార్డు స్థాయిలో వంతెనల నిర్మాణం కూడా జరిగింది. గతంలో వంతెనల నిర్మాణాలు చేపట్టాలంటే నిర్మాణాలు లేక వర్షాలు పడిన సందర్భాలలో బస్సులు బందయి మనుషులు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉండేది. ఇప్పుడు కేసీఆర్ గారి ఆధ్వర్యంలో జాతీయ రహదారులలో కూడా వంతెనలను నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించడం జరిగింది. అదే విధంగా గోదావరి ప్రాణహిత వెంబడి ప్రత్యేక రహదారి నిర్మించడం, భద్రాచలం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా ఈ రోడ్ల ద్వారా ప్రయోజనం కలిగింది. రాష్ట్రంలో గణనీయంగా జాతీయ

రహదారుల విస్తరణను పెంచుకోవడం జరిగింది. కేసీఆర్ గారి చొరవతో కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి నిధులను మంజూరు చేయడం వలన వారు అనేక రహదారులను ఇందులో పొందుపర్చడం జరిగింది. అసలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడముందు తెలంగాణ పరిస్థితి చాలా జాతీయ రహదారుల పరిస్థితి చాలా ధారుణంగా ఉండేది. అసలు జాతీయ సగటు తీసుకుంటే 2.80 కిలోమీటర్లు మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ ఉండేది. రాష్ట్ర సగటు కేవలం 2.20 ఉండేది. అంటే చాలా తక్కువ రోడ్ల విస్తరణ మాత్రమే జరిగింది. కేసీఆర్ గారు అధికారంలోకి వచ్చిన తరువాత జాతీయ రహదారుల విస్తరణ గురించి కేంద్రంతో చర్చించి గడచిన నాలుగు సంవత్సరాల వ్యవధిలో 11వేలా 983 కోట్ల రూపాయలతో 3వేలా 150 కిలోమీటర్ల జాతీయం రహదారులను మనం మంజూరు చేసుకోవడం జరిగింది. దీంతో ఇప్పుడు జాతీయ సగటు 3.81 కిలోమీటర్లు అయితే తెలంగాణ సగటు 5.02కు పెరిగిందంటే మనమే ఇప్పుడు జాతీయ రోడ్ల విస్తవరణలో అగ్రభాగంలో ఉన్నాము. నా నియోజకవర్గమైన మెదక్ కూడా జాతీయ రహదారుల విస్తరణలో బొల్లారం నుండి మెదక్ వరకు ఒక జాతీయ రహదారిని మంజూరు చేయడమే కాకుండా పనులు కూడా వేగవంతంగా పూర్తి చేయడానికి సుమారు 400 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హైదరాబాదు నగరం చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలనే ఆలోచనతో 125 గ్రామాలను ఇందులో కల్పుకొని, హైదరాబాదు నగరం పరిధిని పెంచాలంటే ఈ రీజినల్ రింగ్ రోడ్డు అత్యవసరమని భావించి గౌరవ కేసీఆర్ గారు దీనిని మంజూరు చేసి కావలసిన నిధులను కేటాయించారు.

అదే విధంగా చౌటుప్పల్ మొదలుకొని కంది గ్రామం వరకు అన్ని గ్రామాలను రెండు పార్టులుగా చేసి ఒక పార్టును ఇప్పటికే మంజూరు చేయించడం జరిగింది. ఇంకొక పార్ట్ కోసం కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని అడగడం జరిగింది. అదే విధంగా వరంగల్ పట్టణానికి అవుటర్ రింగ్ రోడ్డు కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గతంలో శాసనసభ్యుల గురించి ఎవరూ ఆలోచించలేదు. శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలలో నివశించాలంటే చాలా మందికి సౌకర్యవంతమైన ఇండ్లు ఉండకపోవచ్చు.

2.50 మ. గౌరవ శాసనసభ్యులు నియోజకవర్గంలో నివసించాలంటే అందరికీ తగిన సౌకర్యం కలిగిన ఇండ్లు ఉండకపోవచ్చు, దానిని గమనించిన గౌరవ కేసీఆర్ గారు శాసనసభ్యులందరికీ కూడా వారి, వారి నియోజకవర్గ హెడ్‌క్వార్టర్లలో ఒక్కొక్క క్వార్టర్‌ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో వాటికి నిధులు మంజూరు చేయడమే కాకుండా ఇప్పటికే పలు చోట్ల నిర్మాణాలు కూడా ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా కొత్తగా ఏర్పాటైన జిల్లాల హెడ్ క్వార్టర్లలో కొన్నిచోట్ల కలెక్టర్ భవనాల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి.

కొత్తగా ఏర్పడ్డ జిల్లా హెడ్ క్వార్టర్లలో రింగ్‌రోడ్లు ఏర్పాటు చేస్తే జిల్లాల్లో ఎంత ట్రాఫీక్ రద్దీ పెరిగినా కూడా రవాణా సౌకర్యంగా సదరు రింగ్‌రోడ్లు వాడుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి, కొత్తగా ఏర్పడిన జిల్లాలకు రింగ్‌రోడ్ల సౌకర్యాన్ని కల్పించే చర్యలు కూడా తీసుకోవాలని మీద్వారా మంత్రివర్యులను మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. చివరిగా విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మరియు రోడ్లు, భవనాల శాఖ మాత్యులు ప్రతిపాదించిన పద్దులను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బాల్కసుమన్ (చెన్నూర్):- అధ్యక్షా, ఈరోజు నేను సాగునీటి శాఖ పద్దుపై మాట్లాడాలని అనుకుంటున్నాను. తెలంగాణ ఉద్యమ ట్యాగ్‌లైనే, మా ఉద్యమనేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు 2001కి ముందు ఇచ్చినటువంటి నీళ్లు, నిధులు మరియు నియామకాలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీళ్లల్లో, నిధుల్లో మరియు నియామకాల్లో జరిగినటువంటి నష్టాన్ని సరిదిద్దాలంటే ఆ అన్యాయాల పరంపర తొలగిపోవాలంటే స్వరాష్ట్రంలో మాత్రమే అది సాధ్యం అవుతుంది తప్ప, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అది సాధ్యం కాదని ఆనాడు ఉద్యమ జెండాను ఎగురవేయడం జరిగింది. మాలాంటి వారం అప్పుడు విద్యార్థులం. 2001లో కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేను డిగ్రీ మొదటి సంవత్సరం చదువుకుంటున్నాను. మాలాంటి విద్యార్థులందరినీ, ఒక దశకు వచ్చేసరికి మేమే గంట, రెండు, మూడు గంటల ఉపన్యాసాలు ఇచ్చే స్థాయికి తీర్చిదిద్ది తెలంగాణ ఉద్యమాన్ని పెద్దఎత్తున చేపట్టి స్వరాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గొప్పగా పరిపాలన కొనసాగిస్తున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నీళ్లల్లో పుట్టిన నిప్పు – అదే మలిదశ తెలంగాణ ఉద్యమం. మనిషికి జీవశక్తిని ఇచ్చేదయినా, మాటలకు మంత్ర శక్తిని ఇచ్చేదయినా అది నీళ్లే. సమాఖ్య రాష్ట్రంలో ఆనాడు మేము కన్నీళ్లల్లో కూడా నీళ్లను చూసుకున్నాం. నీరు పల్లం ఎరుగు, నిజం దేవుడెరుగు అన్న నానుడి మనం విన్నాం. కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడూ నీరు కోస్తాను చేరుకునేవి. కానీ, ఈరోజు స్వరాష్ట్రంలో ఐదు సంవత్సరాల మా ముఖ్యమంత్రి గారి నేతృత్వంలోని పరిపాలన అనంతరం స్వరాష్ట్రంలో వాతావరణం ఎంత గొప్పగా ఉందంటే, కాళేశ్వరం నీళ్లు రావడం వల్ల ఉత్తర తెలంగాణ జిల్లాల్లో రైతులు జలజాతరలు జరుపుకుంటున్నారు. అదేవిధంగా దక్షిణ తెలంగాణలో ముఖ్యంగా పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులైనా బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ లాంటివి పూర్తి చేయడం వల్ల, కొత్తగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తీసుకురావడం వల్ల ఇవ్వాళ్ల ఉమ్మడి పాలమూరు జిల్లాలో జల కవితోత్సవాలను జరుపుకోవడం జరుగుతుంది. తెలంగాణ రైతాంగమంతా, తెలంగాణ ప్రజానీకం అంతా ఈ ప్రభుత్వాన్ని చాలా గొప్పగా కొనియాడుతూ, ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను, సాగునీటి శాఖ పరిధిలో జరుగుతున్నటువంటి పురోగతిని ప్రజలు హర్షిస్తున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా జరిగినటువంటి నాలుగు అన్యాయాలను చెప్పదలచుకున్నాను. దానీ తదనంతరం గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం సాగునీటి రంగంలో తీసుకున్న నిర్ణయాల గురించి మీద్వారా సభముందు అదేవిధంగా రాష్ట్ర ప్రజానీకం ముందు ఉంచదలచుకున్నాను. ఆనాడు సమైఖ్య రాష్ట్రంలో కేవలం ప్రాజెక్టులకు రూపకల్పన జరిగేది, పేరు మాత్రమే ఉండేది, పేపర్ల మీద కేటాయింపులు మాత్రమే ఉండేటివి. కానీ, ఎక్కడ కూడా పనులు జరగకపోయేటివి. దానికి ప్రధానమైన తార్కాణం, ఉదాహరణ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు. ఎగువన మహారాష్ట్రతో ఒప్పందం చేసుకోలేదు, తమ్మిడిహట్టి దగ్గర తట్టెడు మట్టి తీయలేదు. కానీ, మిగతా చోట్ల కాలువలు త్రవ్వి, సర్వే ఇన్‌వెస్ట్‌గేషన్ల పేరుమీద మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకోవడం ఇలా ఆనాటి ప్రభుత్వాలు ఏ రకమైనటువంటి పనులు చేశాయో మనం గమనించవచ్చు. వాళ్లకు నీళ్లిచ్చే ఉద్దేశం ఎంతమాత్రం లేదు. తెలంగాణ ప్రజానీకానికి మాయమాటలు చెప్పాలి, గోల్‌మాల్ తిప్పాలి, మాయ చేయాలే, అక్కడ పేరుకు కడుతున్నట్లు బిల్లులు ఇవ్వాలి తప్ప, నిజంగా తెలంగాణ కరువు నేలకు, తెలంగాణ బీడు భూములకు గోదావరి నీళ్లో, ప్రాణహిత నీళ్లో, కృష్ణా నీళ్లో మలిపేటువంటి ప్రయత్నాలు ఆనాటి పాలకులు చేయలేదు. ఆనాడు పాలకులతో ఉన్నటువంటి ఈ తెలంగాణ వాళ్లు కూడా ఎవరూ ఆ ప్రయత్నాలు చేయలేదు.

తెలంగాణ గ్రామాల్లో ఉండే చెరువులు, తెలంగాణ గ్రామీణ సంస్కృతికి, పట్టుగొమ్మల్లాగా ఉండేవి. చెరువులని ఉద్దేశపూర్వకంగా ఆనాడు నిర్వీర్యం చేయడం జరిగింది. ఒకనాడు గంగాళాల్లగా ఉన్నటువంటి చెరువులని, తాంబాల్లగ దగ్గర, దగ్గరగా 46,500 చెరువులని మార్చేశారు. మార్చడమే కాకుండా వాస్తవానికి ఈ చెరువుల క్రింద ఉన్నటువంటి ఆయకట్టుకు గోదావరి బేసిన్‌లో 165టిఎంసిలు, కృష్ణా బేసిన్‌లో 90టిఎంసిలు నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ కూడా సమైఖ్య రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆరు దశాబ్దాలకు పైగా ఆనాడు వాటిని వినియోగించుకునే పరిస్థితి లేకుండా చేశారు.

ఆనాడు తెలంగాణ ప్రాంతంలో పూర్తయిన ప్రాజెక్టులన్నీ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేశారు. ముఖ్యంగా ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్ గానీ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ గానీ అదేవిధంగా నిజాంసాగర్ ప్రాజెక్ట్‌ను గానీ నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఎస్ఆర్ఎస్‌పి క్రింద ఉన్నటువంటి కాకతీయ కాలువ మా స్వంత గ్రామమైన మెట్‌పల్లి ప్రక్కనున్న రేగుంట ద్వారా పోతుంది. నా చిన్నప్పటి నుండి ఎన్నడూ కూడా కాకతీయ కాలువలో సక్కగా నీళ్లు చూడకపోయేది. అసలైతే ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్-1, స్టేజ్-2 క్రింద కలుపుకొని దాదాపు పదమూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లివ్వాలి. కానీ, ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పట్టుమని ఐదు లక్షల ఎకరాలకు కూడా నీళ్లిచ్చినటువంటి దాఖలాలు లేవు.

అదేవిధంగా ఆనాడు తెలంగాణకు నీటి కేటాయింపుల్లో కూడా వివక్ష, అన్యాయం జరిగింది. గోదావరి జలాల్లో మనకు 954టిఎంసిల కేటాయింపులు ఉన్నాయి. కృష్ణా జలాల కేటాయింపుల్లోనే అన్యాయం జరిగింది. కృష్ణా నది కింద తెలంగాణ ప్రాంతం 68శాతం క్యాచ్‌మెంట్ ఏరియా ఉంటే, కేటాయింపులు మాత్రం ఆనాడు 299 టిఎంసీలు మాత్రమే చేశారు. ఈ విషయంలో ఇప్పుడు మన ప్రభుత్వం చాలా

సీరియస్‌గా కొట్లాడుతుంది. ఇలా ఇన్ని రకాలుగా ముఖ్యంగా నేను చెప్పిన చెరువుల విధ్వంసం గానీ, ఆనాడు తెలంగాణ ప్రాంతంలో నిర్మించబడ్డ ప్రాజెక్టులను గాలికి వదిలేయడం గానీ అదేవిధంగా నీటి కేటాయింపుల్లో జరిగిన అన్యాయం గానీ వీటిన్నింటినీ ఉద్యమ నేతగా గమనించిన గౌరవ ముఖ్యమంత్రి గారు 14 సంవత్సరాలు పూర్తిస్థాయిలో తెలంగాణ అణువణువును కృష్ణా, గోదావరి, మంజీర, మానేరు, ప్రాణహిత జలాలు ఏ రకంగా సద్వినియోగం చేయాలో నీటిపారుదల రంగ నిపుణులతో, రిటైర్డ్ ఇంజనీర్లతోని అనుక్షణం అధ్యయనం చేయడం జరిగింది. ఆనాడు ఉద్యమ నేతగా చాలా పోరాటాలు చేసి, రాజోలిబండ డైవర్షన్ స్కీం కోసం పాదయాత్ర చేసి, అదేవిధంగా గోదావరి జలాల కోసం గోదావరి జలాల సాధన యాత్ర చేసి ఇలా అనేక రకాలైన కార్యక్రమాలు తెలంగాణ ఉద్యమంలో చేయడం జరిగింది. సాగునీటి రంగంపై సంపూర్ణ అవగాహన ఉన్నటువంటి ఆనాటి ఉద్యమ నేత ఈరోజు ముఖ్యమంత్రిగా ఉండడం వల్ల గడచిన ఐదు సంవత్సరాల కాలంలో తెలంగాణలోని నీటిపారుదల రంగంలో చాలా ప్రగతి జరిగిందని చెప్పడానికి తెలంగాణ ఉద్యమకారుడిగా, తెలంగాణ రైతు బిడ్డగా నేను గర్వపడుతున్నాను.

గడచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం తీసుకున్నటువంటి కార్యక్రమాలను చూస్తుంటే ప్రధానంగా ఐదు అంశాలపైన దృష్టి సారించినట్లుగా కనిపిస్తుంది. పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని. అందులో భాగంగా ముఖ్యంగా పాలమూరులో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొమరంభీం గానీ, చెన్నూరు నియోజకవర్గంలోని గొల్లవాగు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు గానీ, అదేవిధంగా నీల్వాయ్ ప్రాజెక్టు గానీ, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు గానీ మత్తడివాగు ప్రాజెక్టు గానీ ఇలా పెండింగ్‌లో ఉన్నటువంటి ప్రాజెక్టులన్నింటినీ కూడా ఉరుకులు పరుగులు పెట్టించి రన్నింగ్ చేయించినటువంటి చరిత్ర ఈ ప్రభుత్వానిదని చెప్పి నేను గర్వపడుతున్నాను.

అదేవిధంగా ప్రాజెక్టుల రీడిజైనింగ్ చూసుకుంటే, ఆనాడు తెలంగాణ రైతంగాన్ని కేవలం మాయ చేయడానికి, మభ్యపెట్టడానికి చేసిన ప్రాజెక్టులన్నీ తెలంగాణ ప్రజల కోణంలో, తెలంగాణ రైతాంగం కోణంలో ఆలోచించి స్వయంగా అన్ని అంశాలపట్ల అవగాహన ఉన్నటువంటి ముఖ్యమంత్రి గారు వారు సిఎంగా అంటే ముఖ్యమంత్రిగా కాకుండా ముఖ్య ఇంజనీర్‌గా వారే తన రక్తాన్ని, మెదడును, మాంసాన్ని అన్నింటిని కరిగించి, రంగరించి మొత్తం ప్రాజెక్టులన్నింటినీ తెలంగాణ కోణంలో రీడిజైనింగ్ చేయడం జరిగింది. ఇలా రీడిజైన్‌లో భాగంగా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రెండు భాగాలుగా రీడిజైన్ చేయడం జరిగింది.

ఆసిఫాబాద్ మరియు మంచిర్యాల జిల్లాలకు దాదాపు రెండు లక్షల ఎకరాలకు పైగా నీళ్లిచ్చే దాన్ని, అలాగే దానికి దిగువన ఉన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి అక్కడినుండి నంది మేడారం, మిడ్‌మానేరు, అనంతగిరి, మల్లన్నసాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్, గంగమల్ల బస్వాపూర్ రిజర్వాయర్‌లు అదేవిధంగా కొండపోచమ్మ మరియు మల్లన్నసాగర్ నుంచి సింగూర్ తద్వారా నిజాంసాగర్ ఆయకట్టును స్థిరీకరించడానికి సాగునీటిని కల్పించడం జరిగింది. అదేవిధంగా వరదకాలువ నుండి ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టు పునరుజ్జీవ ప్రాజెక్టు పథకం దిశగా ఇలా దీనిని కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్రంగా ముఖ్యమంత్రి గారు రీడిజైన్ చేయడం జరిగింది.

3.00 మ.

ఖమ్మం జిల్లాలో రాజీవ్ దుమ్ముగూడెం, అదే విధంగా రుద్రమకోట ఇందిరాసాగర్ ప్రాజెక్టును రీడిజైన్ చేసి, సీతారామ ప్రాజెక్టుగా రూపొందించి, దాని క్రింద ఖమ్మం జిల్లాలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అదే విధంగా నేను ఇందాక చెప్పినట్లుగా వరద కాలువను ఆన్‌లైన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేసి, దగ్గరదగ్గర రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం గాని, గిరిజన గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలుగకూడదని కాంతనపల్లి ప్రాజెక్టును కొంచెం ముందుకు జరిపి, తుపాకులగూడెం దగ్గర బ్యారేజి నిర్మించి, దాని ద్వారా 75 టిఎంసిల నీళ్లు వరంగల్ జిల్లాకు ఇవ్వడం గాని, అదే విధంగా దేవాదుల ప్రాజెక్టులో కొన్ని స్వల్ప మార్పులు చేసి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా రామప్ప-పాకల లక్నవరం చెరువులను ఈ దేవాదుల ప్రాజెక్టుతో అనుసంధానం చేయడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ చేసిన మూడవ ప్రధాన అంశం- ఉమ్మడి రాష్ట్రంలో శాంక్షన్ అయి, అటకెక్కిన ప్రాజెక్టులన్నిటినీ

బూజు దులిపి, వాటిని వేగంగా ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేసింది. అందులో ఒకటి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం. దానికి సోర్స్‌గా గతంలో జూరాల ప్రాజెక్టును నిర్ణయించారు. దాని కెపాసిటి 9 టిఎంసిలు. అది కూడా తగ్గిపోయి, నేడు 7 టిఎంసిలకు వచ్చింది. దాని మీద ఆధారపడిన బీమాగాని, నెట్టెంపాడుగాని, కోయిల్‌సాగర్‌కు గాని నీళ్లు సరిపోని పరిస్థితి ఉంది. ఈ విషయం ఆలోచించిన ముఖ్యమంత్రిగారు 215 టిఎంసిల స్టోరేజి కెపాసిటి ఉన్నటువంటి శ్రీశైలం రిజర్వాయర్ నుండి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేయడం జరిగింది. దాని నుండి ఉమ్మడి పాలమూరు జిల్లాలో 7 లక్షల ఎకరాలకు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో, అంటే ప్రస్తుతం వెస్ట్ రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ ప్రాంతానికి ఐదు లక్షల ఎకరాలకు, అదే విధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 30 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే దిశగా రూపకల్పన చేయడం జరిగింది.

గతంలో డిండీ ప్రాజెక్టును ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చి ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు త్రాగునీరు ఇవ్వబోతున్నారు. గత పాలకులు నాలుగు దశాబ్దాలకు పైగా అధికారంలో ఉన్నారు. చాలా పదవులు అనుభవించారు. ఎన్నడు కూడా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచన వాళ్లు చేయలేదు. ఈ రోజు మా ముఖ్యమంత్రిగారు మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు డిండీ ప్రాజెక్టుద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేటటువంటి ప్రయత్నాలు చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పరుగులు పెట్టిస్తున్నారు. దానికి కూడా మా రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు మరియు జల విజ్ఞాన బాంధవుడు, తెలంగాణ ఉద్యమంలో అందరికీ మేథస్సును అందించినటు వంటి స్వర్గీయ శ్రీ విద్యాసాగర్‌రావుగారి పేరు పెట్టినందుకు మేమంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాము.

అదే విధంగా ప్రభుత్వం చెరువుల మీద నాలుగవ అంశంగా దృష్టిసారించింది. అప్పటి ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా చెరువుల నిర్వహణ మీద నిర్లక్ష్యం వహించాయి. నేను ప్రత్యేకంగా ఎవరినీ పేరు పెట్టి అనడం లేదు. అప్పటి పాలకవర్గాలు ఆనాటి చెరువులు గంగాళం లాగా ఉండేవాటిని తాంబాళం లాగా మార్చివేశాయి. అటువంటి 46,500 చెరువులను ఐదు దశల్లో పునరుద్ధరించడానికి ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, ఇప్పటికే దాదాపు నాలుగు దశలను పూర్తిచేసుకుని ముందుకు సాగుతున్నది. తెలంగాణలో ముఖ్యంగా ఎస్సీలుగాని , ఎస్టీలుగాని, బిసిలుగాని, అదే విధంగా ఇతర అగ్ర వర్ణాలుగాని ఊరిలో ఉండే చెరువులపైన ఆధారపడి ఉంటారు. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా ఆనాటి పాలకవర్గాలు దెబ్బతీస్తే, ఈ నాటి మన ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవం పోసే విధంగా గడచిన ఐదు సంవత్సరాల కాలంలో మిషన్ కాకతీయ పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టడం జరిగింది. దానికి Water Man of India శ్రీ రాజేందర్ సింగ్‌గారి ప్రశంసలు వచ్చాయి. నీతి అయోగ్ మాజీ అధ్యక్షులు శ్రీ అరవింద్ పణగారియా గారు కూడా మెచ్చుకున్నారు. దేశంలోని చాలా మంది ప్రముఖులు మిషన్ కాకతీయ గొప్ప పథకం అని ప్రశంసించారు.

అదే విధంగా ఈ ప్రభుత్వం గడచిన ఐదు సంవత్సరాల కాలంలో పాత కాల్వల ఆధునీకరణ పెద్దఎత్తున చేపట్టింది. అందులో భాగంగా ఎస్సారెస్పీ కాల్వల ఆధునీకరణ కొరకు రూ.2,000 కోట్లు విడుదల చేసి, ఆ పనులన్నిటిని తుది దశకు తీసుకువచ్చింది. అదే విధంగా నాగార్జునసాగర్ దిగువన ఉన్న కాల్వలుగాని, నిజాంసాగర్ క్రింద ఉన్న కాలువలుగాని, వాటి ఆధునీకరణ కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సంతోషకరం. ఈ సందర్భంగా కొన్ని విషయాలు ఈ శాసనసభ ద్వారా రాష్ట్రప్రజానీకానికి చెప్పుకోవాలి. ఎందుకంటే కొంతమంది మా ప్రభుత్వం మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మేము మొన్నటి ఎన్నికల్లో ప్రజలతో మూడు నెలలపాటు ఉన్నాము. ఆ సమయంలో వారిని మీకు కాళేశ్వరం కావాలా? లేక శనేశ్వరం కావాలా? అని అడిగితే అప్పుడు తెలంగాణ ప్రజలు కాళేశ్వరమే కావాలని మా పార్టీకి ఓట్లు వేసి, ముఖ్యమంత్రిగారికి తమ మద్దతు తెలిపారు. అంతకుముందు మాకు 63 సీట్లు ఉంటే, ఈ ఎన్నికల్లో మాకు 88 సీట్లు ఇచ్చి, సంపూర్ణమైన మెజారిటీని కట్టబెట్టారు. తెలంగాణ ప్రజానీకం కాళేశ్వరం వంటి ప్రాజెక్టులను నిర్మిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నాయకత్వం కావాలి, మహాకూటమి నేతృత్వంలోని ఆ శనేశ్వరం మాకు వద్దని స్పష్టంగా చెప్పి, వాళ్లను పక్కకు పెట్టిన విషయం మీరు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అదే విధంగా ప్రాజెక్టులకు ఈ ప్రభుత్వం పెట్టినటువంటి పేర్లను చూస్తుంటేనే నాకు సంతోషం కలుగుతున్నది. తెలంగాణ సంస్కృతి నుండి పుట్టిన దేవతలు పోచమ్మ, మల్లన్న. ఈ రోజు ఒక ప్రాజెక్టుకి ముఖ్యమంత్రిగారు మల్లన్నసాగర్ అని, మరొక ప్రాజెక్టుకి కొండ పోచమ్మ ప్రాజెక్టు అని పేరుపెట్టడం అంటే తెలంగాణ సంస్కృతిని ఈ ప్రభుత్వం ఏ విధంగా గౌరవిస్తుందో తెలియజెస్తున్నది. కొంతమంది ఈ మధ్య పదేపదే కాళేశ్వరం ప్రాజెక్టు గురించి విమర్శలు చేస్తున్నారు. అది మామూలు ప్రాజెక్టు కానేకాదు. Man made wonder. నేను ఈ రోజు ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. ఈ దేశంలో మా ముఖ్యమంత్రిలాగా మూడేళ్లలో ఇంతపెద్ద ప్రాజెక్టుని పూర్తిచేయగలిగే దమ్మున్న ముఖ్యమంత్రి ఉంటే చూపెట్టండి. Definitely, it is a man made wonder. ఇది నేను చెప్పడం కాదు. న్యూయార్క్ నగరంలో చెప్పుకుంటున్నారు. వాషింగ్టన్ పోస్ట్ లాంటి పత్రిక మన ఈ ప్రాజెక్టును కీర్తిస్తున్నది. వందలు, వేలు కాదు, లక్షలాదిమంది ప్రజలు వచ్చి, కాళేశ్వరం ప్రాజెక్టుని సందర్శించి,పోతున్నారు. అంతేకాదు, ఇతర పార్టీలకు చెందిన జడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులు కూడా వచ్చి, చూసి పోతున్నారు. మా చెన్నూరులో నేను అలాంటి కొంతమందికి భోజనాలు కూడా ఏర్పాటు చేశాను. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంత తక్కువ వ్యవధిలో పూర్తి చేయడం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధికి, మా ముఖ్యమంత్రిగారి సంకల్పానికి ఇదొక నిదర్శనంగా నేను భావిస్తున్నాను. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా మన కాళేశ్వరం ప్రాజెక్టుకి పేరు ప్రఖ్యాతులు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏదో అయిపోతుందని కొంతమంది మాట్లాడారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం రావడం వల్ల భారతదేశ అభివృద్ధిలో ఈ తెలంగాణ రాష్ట్రం భాగస్వామ్యం పంచుకుంటోంది. భారతదేశానికి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ప్రాజెక్టులను ఎట్లా నిర్మించాలో, అందుబాటులో ఉన్న జలవనరుల్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు మా ముఖ్యమంత్రిగారు ఆదర్శప్రాయంగా నిలబడ్డారని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను. ఈ దేశంలో జల వివాదాలు, ప్రాజెక్టుల గురించి కొట్లాటలు మనం చూస్తున్నాము. కేరళ, తమిళనాడు ప్రజల మధ్య పెరియార్ డ్యాం గురించి గొడవలు. ఆల్‌మట్టి ఎత్తు పెంపు విషయంలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య గొడవలు. కావేరి నదీజలాల విషయంలో కర్నాటక-తమిళనాడు మధ్యన గొడవలు. కాని ఎగువన ఉన్న మహారాష్ట్రతో చిన్న పంచాయతీగాని, చిన్న పేచీగాని లేకుండా, అద్భుతంగా చనాఖా-కొరాటాకు సంబంధించి, ప్రాణహితకు సంబంధించి, మేడిగడ్డకు సంబంధించి గొప్పగా ఒప్పందం చేసుకుని వచ్చి, ఈ రోజు దేశ ప్రధాన మంత్రితో సహా, ముఖ్యమంత్రులు, ఇతర పార్టీ అధ్యక్షులకు మా ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఆదర్శంగా నిలిచారని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను.

ఈ దేశనాయకులు మా ముఖ్యమంత్రిగారి రాజనీతిజ్ఞతను, మా ముఖ్యమంత్రిగారి ప్రజల పట్ల ఉన్న ప్రేమను చూసి వాళ్లు నేర్చుకోవాలని ఈ సందర్భంగా నేను చెబుతున్నాను. ప్రపంచంలోనే ఏ ప్రాజెక్టులో కూడా వాడని విధంగా 139 మెగావాట్ల హయ్యస్ట్ రేటింగ్ ఉన్న పంపులను వాడటంగాని, మూడు బ్యారేజిలు, పంప్ హౌస్‌లు మూడేళ్లలో పూర్తిచేయడంగాని ఒక రికార్డు. అప్పుడు నేను ఎం.పి.గా ఉన్నాను. నా దగ్గరకు మా హరీషన్న, అధికారులు వస్తుండేవారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల విషయంలో మన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ వినోద్ కుమార్‌గారిది ప్రముఖమైన పాత్ర. శని, ఆదివారాలు మా ఎం.పి.లంతా ఇక్కడికి వచ్చేవాళ్లం. కాని వారు మాత్రం ఢిల్లీలోనే ఉండి, అనుమతుల కొరకు పాటుపడేవారు. వారిని కూడా ఈ సందర్భంగా గుర్తుచేసుకోవడం సముచితం అని నాకు అనిపిస్తున్నది. కేవలం సంవత్సర కాలంలోనే పది రకాల అనుమతులు ఈ రోజు దేశంలో ఏ ప్రాజెక్టుకి రాలేదు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకి మాత్రమే పొందగలిగామంటే అది మా ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టు ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మొదటి దశలో 45 లక్షల ఎకరాలకు నీళ్లివ్వడం జరుగుతుంది. హైదరాబాద్ నగరానికి ముప్పై టిఎంసిల తాగు నీరందిస్తుంది. చెన్నైలో తాగునీటికి ఎంత ఇబ్బంది ఏర్పడిందో గత ఎండాకాలంలో మనం చూశాము. ఇతర నగరాల్లో కూడా మంచి నీటికి ఇబ్బంది కలుగుతున్నది. భవిష్యత్తులో మన నగర జనాభా కోటి దాటుతుంది. మనకు అటువంటి ఇబ్బంది రాకూడదని ఈ ప్రభుత్వం ముందు చూపుతో 30 టిఎంసిల నీళ్లను కాళేశ్వరం ప్రాజెక్టు నుండి

హైదరాబాద్‌కు కేటాయించడం జరిగిందని తెలియజేసు కుంటున్నాను.

3.10 మ. అధ్యక్షా, మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు 10 టిఎమ్‌సిల నీళ్లు అందించడం అనేది కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉన్న మల్టీ బెనిఫిట్స్ అని తెలియజేస్తున్నాను. రామగుండం నియోజకవర్గంలోని ముర్‌మూర్ గ్రామానికి చందర్ గారు శాసనసభ్యులుగా ఉన్నారు. ముర్‌మూర్ గ్రామంలో సదాశివుడు అనే కవి పాటలు వ్రాసి, పాడేవాడు. నీళ్లు కిందికి వెళ్లిపోతున్న గోదావరిని చూసుకుంటూ ఒడ్డుకు కూర్చుని "తలాపునే పారుతుంది గోదారి, నీ చేను, నీ చల్కా ఎడారి" అని ఆయన పాటను వ్రాసి పాడాడు.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ఈ ఐదు సంవత్సరాల్లో మేడిగడ్డ నుండి మొదలుకుని అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి దాటిన తర్వాత ధర్మపురి వద్ద ఉన్న జైరా వరకు దగ్గర దగ్గర 150 కిలో మీటర్ల మేర గోదావరి నది సజీవంగా ఉంది. ఇదో ప్రపంచ వింత అన్నట్టుగా మా ప్రాంత ప్రజానీకం అంతా చూస్తున్నారు. ఎక్కడైతే గోదావరి నీళ్లు పోతున్నాయని చూసి కవులు కన్నీళ్లు పెట్టుకుని పాటలు పాడారో, ఆ ప్రాంతంలో 150 కిలో మీటర్ల మేర గోదావరి సజీవంగా ఉంది. ఈ సజీవ గోదావరి ద్వారా సస్యశ్యామల ఉత్తర తెలంగాణ రాష్ట్రాన్ని మేము చూడబోతున్నాము. అందుకు మేము సంతోషపడుతున్నాము.

పాలమూరు జిల్లాలో కూడా ఆనాడు కవులు "పల్లెపల్లెనా పల్లేర్లు మొలిచే నా పాలమూరులోన నా తెలంగాణలోన" అని పాటలు వ్రాసి, పాడారు. ఇటు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అవుతుంది కాబట్టి, పాలమూరు ఎత్తిపోతల పథకం మీద ముఖ్యమంత్రిగారు సీరియస్‌గా దృష్టి పెట్టారు. దానికి సంబంధించి ఇప్పటికే రూ.10వేల కోట్లు రుణాలు కూడా తీసుకుని వచ్చారని తెలుస్తోంది. దానిని కూడా వేగంగా పరుగులు పెట్టిస్తారని నేను ఆశిస్తున్నాను. ఉత్తర తెలంగాణ బిడ్డగా, దక్షిణ తెలంగాణ కూడా సస్యశ్యామలం కావాలని తెలంగాణ ఉద్యమకారునిగా నేను కోరుకుంటున్నాను. అందుకు మా ఉత్తర తెలంగాణ బిడ్డలంతా సంపూర్ణ సహకారం అందిస్తారని తెలియజేస్తున్నాను.

నల్గొండ జిల్లాలో మా ముఖ్యమంత్రిగారు వ్రాసిన పాట ఈ సందర్భంగా నాకు గుర్తు వస్తుంది. "సూడు సూడు నల్లగొండ, గుండె నిండా ఫ్లోరైడ్ బండ" అని మా ముఖ్యమంత్రిగారు వ్రాసారు. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైనటువంటి మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు "డిండి" ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇచ్చే ప్రయత్నం మా ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. ఆ విషయంలో ప్రభుత్వ పనితీరు నాకు చాలా స్పష్టంగా కనపడుతోందని తెలియజేస్తున్నాను. రాబోయే రోజుల్లో ఖచ్చితంగా దక్షిణ తెలంగాణలోని మిగతా ప్రాజెక్టుల విషయంలో కూడా పూర్తి స్థాయిలో ప్రభుత్వ దృష్టిని సారిస్తుందని తెలియజేస్తూ, ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరూ శంకించాల్సిన అవసరం లేదు. పని చేసే ప్రభుత్వానికి ఖచ్చితంగా మద్దతునివ్వాలని ఇతర ప్రతిపక్ష సోదరులకు కూడా తెలియజేస్తున్నాను.

పద్దుల మీద చర్చ సందర్భంగా రెండు మూడు సూచనలను ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ప్రాణహిత ప్రాజెక్టు త్వరగా పూర్తి అవ్వాలని ఆ ప్రాంత ప్రజానీకం కోరుకుంటున్నారు. ప్రాణహిత ప్రాజెక్టును త్వరగా మొదలు పెట్టి, పూర్తి చేసి ఆసిఫాబాదు మరియు మంచిర్యాల జిల్లాల్లో 2లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో కొమరంభీం ప్రాజెక్టును జూన్, 2020 సంవత్సరానికల్లా పూర్తి చేస్తామని చెబుతున్నారు. దానిని కూడా వీలైనంత తొందరగా పూర్తి చేసి 45వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇప్పటికే మిషన్ కాకతీయ ప్రాజెక్టు ద్వారా చాలా చెరువులను నింపుకున్నాము.

మొదటి నాలుగు దశల్లో 27,584 చెరువులను నింపుకోవడం జరిగింది. ఇంకా కొన్ని నింపుకోవాల్సిన చెరువుల విషయంలో కూడా నిర్ణయం తీసుకుని పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను. మొదటి, రెండు, మూడు దశల్లో పూర్తి అయిన మిషన్ కాకతీయ చెరువులను అదే విధంగా వదిలేయకుండా ఏప్రిల్, మే నెలల్లో పూడిక తీయడానికి రైతాంగాన్ని ప్రోత్సహించాలి. వాటి నిర్వహణ సరిగా లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. చెరువు కట్టల మీద మొలుస్తున్న చెట్లు వృక్షాలుగా మారక ముందే ఉపాధి హామీ పథకం కింద కూలీలను ఏర్పాటు చేసి వాటిని తొలగించే కార్యక్రమానికి ప్రభుత్వం రూపకల్పన చేయాల్సిన అవసరం ఉంది.

కాళేశ్వరం ప్రాజెక్టులోని నీళ్లన్నీ నా నియోజకవర్గమైన చెన్నూరు నియోజకవర్గానికి ఆనుకుని ఉంటాయి. మేడిగడ్డ బ్యాక్ వాటర్ ప్రాణహిత నదిలో 68వ కిలో మీటరు వరకు వెళ్తుంది. అదే విధంగా, మేడిగడ్డ నీళ్లు అన్నారంకు, అన్నారం నీళ్లు సుందిళ్లకు, సుందిళ్ల బ్యాక్‌వాటర్ ఎల్లంపల్లి వరకు వెళ్తాయి. మా చెన్నూరు నియోజకవర్గంలో 1,20,000 ఎకరాల భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుంది. దానిలో ఇప్పటికే గొల్లవాగు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 6వేల ఎకరాలకు పారుతోంది. చెరువుల కింద 16,800 ఎకరాల పారకం ఉంది. అంతేకాకుండా పైన ఉన్న ప్రాణహిత ప్రాజెక్టు దగ్గర కట్టి, ఇటు కిందికి నీళ్లు ఇచ్చినట్లైతే మా ప్రాంతం టేలెండ్ అవుతుంది. మాకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నుండి ఒకటో రెండో లిఫ్టులు ఏర్పాటు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మా చెన్నూరు నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకు నీళ్లు అందించాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. దీనికి సంబంధించి ప్రిలిమినరీ ఎక్సర్‌సైజ్ కూడా చేశాను. ప్రాణహితలో మా కోటపల్లి మండలం ఆల్గామ వద్ద ఒక లిఫ్టును ఏర్పాటు చేసి ఆ నీళ్లను శంకరపురం చెక్‌పోస్టు చెరువులో పోసి ఒక కాలువ ద్వారా పారుపల్లి చెరువులో పోస్తే, దాని ద్వారా 15 నుండి 20వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చుకోవచ్చు. నీల్వాయివాగు కెనాల్ వెంచపల్లి వరకు వస్తుంది. దానిని కొంచెం పొడిగించి ఆయపల్లి చెరువు వరకు అక్కడి నుండి తుంగ్‌తుంగ కింద ఒక 10వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. అన్నారం బ్యారేజి నుండి ఒక లిఫ్టు ఏర్పాటు చేసి గొల్లవాగు ప్రాజెక్టులో పోసి దానికి లెఫ్ట్ కెనాల్ కిష్టంపేట్ గ్రామం ద్వారా అర్జునగుట్ట వరకు తీసుకునివెళితే దాని ద్వారా 25వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. గొల్లవాగు నుండి రైట్ కెనాల్ పోలంపల్లి నుండి కిందికి తీసుకొస్తే, దాని నుండి 10వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. సుందిళ్ల బ్యాక్ వాటర్‌లో కూడా ఒక లిఫ్ట్ ఏర్పాటు చేస్తే, దాని నుండి జైపూర్ మండలానికి, మందమర్రి మండలానికి 30వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చుకోవచ్చు.

పక్కనే ఆనుకుని ఉన్న నియోజకవర్గం నీళ్లన్నీ చుట్టూ కనపడుతున్నాయి. మా ప్రాంత రైతాంగం అంతా మాకు ఒక్క చుక్క నీళ్లు రాకపోయినా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అయిన సందర్భంలో అన్నారం బ్యారేజి వద్ద 15వేల మంది వచ్చి జల జాతర కార్యక్రమం నిర్వహించి ఆ నీళ్లను చూసి సంబరపడ్డారు. కాబట్టి, మాకు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీళ్లు ఇవ్వాలని కోరుతున్నాను. అన్నారం బ్యారేజి, సుందిళ్ల బ్యారేజీకి సంబంధించి గతంలో ఉన్న లిఫ్టులు పాడైనాయి. ముఖ్యంగా నర్సక్కపేట 2వేల ఎకరాలు అన్నారం బ్యారేజి కింద ఉంటుంది. దానిని బాగు చేయించాలని కోరుతున్నాను. సుందిళ్ల బ్యారేజి కింద కిష్టాపూర్ లిఫ్టు 2,849 ఎకరాలకు నీళ్లు ఇస్తుంది. బెజ్జాల లిఫ్టు 280 ఎకరాలకు, పెట్‌పల్లి లిఫ్టు 1000 ఎకరాలకు నీళ్లు ఇస్తాయి. వీటన్నింటినీ వీలైనంత తొందరగా పూర్తి చేయించి ఆచరణలోకి తీసుకుని రావాలని కోరుతున్నాను.

సాగునీటి రంగానికి సంబంధించి గౌరవ మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌ని నేను పూర్తిగా బలపరుస్తూ, మిగతా ప్రతిపక్ష సభ్యులు కూడా బలపరచాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ, జై కేసీఆర్.

MR. SPEAKER:- Discussion on Demands for Grants is over. Now, concerned Ministers will give replies. I request the Minister for Municipal Administration & Urban Development to give reply to the discussion on Demands for Grants pertaining to Municipal Administration& Urban Development.

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల):- అధ్యక్షా, గౌరవ సభ్యులు కౌసర్ మోహినుద్దీన్ గారు, రాజగోపాల్‌రెడ్డి గారు, నన్నపునేని నరేందర్ గారు, పద్మా దేవేందర్ రెడ్డి గారు, బాల్కసుమన్ గారు పద్దుల మీద మాట్లాడడం జరిగింది. పురపాలక శాఖకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గడిచిన 5 సంవత్సరాల కాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశానుసారం, వారి సూచన మేరకు నాలుగు ప్రధానమైన సూత్రాలతో ముందుకు పోతున్నాము.

దశాబ్దాలుగా పురపాలక విభాగంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించడానికి పరిపాలనా సంస్కరణలు తీసుకురావాలని, రెండవది అధికార వికేంద్రీకరణ చేసి ప్రజలను భాగస్వాములను చేయడం వలన పారదర్శకంగా సేవలందించాలనే ఆశయంతో ఉన్నాము. ముఖ్యంగా పట్టణాలలో హాఫజార్డ్ అభివృద్ధికి అడ్డుకట్ట వేసి ప్రణాళికాబద్ధంగా పురోగతి ఉండాలనే ఉద్దేశంతో కార్యాచరణ రూపొందించుకుని ముందుకు పోతున్నాము.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికార వికేంద్రీకరణలో భాగంగా ప్రజల సౌలభ్యం కోసం ప్రజల డిమాండ్ మేరకు, ప్రజల ఆశయం మేరకు మన రాష్ట్రంలో కొత్తగా 68 మున్సిపాలిటీలను ఏర్పాటు చేసుకున్నాము. వాటితోబాటు కొత్తగా 7 కార్పొరేషన్లను, పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసుకున్నాము. పట్టణీకరణ అనేది పురోగతికి నిదర్శనంగా పెద్దలు చెబుతారు. ఎక్కువగా పట్టణ జనాభా ఉన్న రాష్ట్రాలను గాని, కేంద్రాలను గాని ఆర్థిక కేంద్రాలుగా విలసిల్లే అవకాశం ఉంది. వాటిని పురోగతికి, ప్రగతికి సూచనగా చూస్తారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో మన రాష్ట్ర జనాభా 42.6 శాతం జనాభా పట్టణాల్లో ఉంటుంది.

3.20 మ. మరో 5 నుంచి 7 సంవత్సరాల కాలంలో జనాభాపెరిగి 50శాతానికి చేరుకుంటుందనే అంచనా ఉన్నది. భారతదేశం మొత్తం చూసినట్లయితే పట్టణీకరణలో తెలంగాణ రాష్ట్రం 5వస్థానంలో ఉన్నది. పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న పట్టణీకరణ ఎంత వేగంగా జరుగుతున్నదో అంతే వేగంగా మౌలిక వసతులు కల్పించడం అంటే, ఒక రకంగా చెప్పాలంటే అది ఒక సవాలు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు అనేక రకాల కార్యక్రమాలు, కొత్త రకం విధానాలు సంస్కరణలు తీసుకుని వచ్చి మౌలిక వసతులు కల్పించడం ద్వారా పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు సేవ చేసే ప్రయత్నంలో ముందుకుపోతున్నాము. గతంలో గ్రామపంచాయతీలుగా ఉన్న లేదా మండల కేంద్రాలుగా ఉన్న కొన్ని పట్టణాలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసుకోవడం ద్వారా కొత్తగా 68 మున్సిపాలిటీలను ఏర్పాటు చేసుకున్నాము. కొత్తగా ఏర్పాటు చేసుకున్న మున్సిపాలిటీలలో కనీస వసతులు ఉండాలన్న ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు మౌలిక వసతులు అందించే ప్రయత్నం చేస్తున్నాము. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం కొత్త మున్సిపల్ చట్టాన్ని తీసుకుని వచ్చింది. ఆ చట్టాన్ని మనం శాసనసభలో ప్రవేశపెట్టుకున్నాము. దాని మీద సవివరమైన చర్చ జరిగినప్పుడు మిగతా అన్ని విషయాలు, చట్టంలోని ప్రధాన అంశాలను నేను తమరి ద్వారా సభ్యుల దృష్టికి తీసుకొని వస్తాను. కొత్త మున్సిపల్ చట్టంలో ప్రధానంగా జవాబుదారితనాన్ని పెంచే ప్రయత్నం చేశాము. గౌరవ పాలకపక్షాలకు అంటే ఎవరైతే పాలకమండలి ఛైర్‌పర్సన్‌గారు గానీ, వైస్ ఛైర్‌పర్సన్‌గారు కానీ, కౌన్సిలర్‌గారు కానీ పారదర్శకంగా సేవలు అందించడంతోపాటు ఓటు వేసిన ప్రజలకు జవాబుదారితనంతో ఉండాలనే మంచి ఆలోచన ఈ చట్టం ద్వారా చేయడం జరిగింది.

పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాల్లో ఒక ఇల్లు నిర్మాణం చేపట్టాలన్నా, గతంలో లంచం ఇవ్వకుండా పని జరగని పరిస్థితి ఉండేది, ఆ పరిస్థితిని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నివారించి automatic approvals, deemed approvals లను ఏ రకంగా టిఎస్ఐపాస్ చట్టం ద్వారా పరిశ్రమలకు తీసుకుని రావడం జరిగిందో, అదే రకమైన పరిస్థితిని భవన నిర్మాణ అనుమతుల కోసం తీసుకుని రావాలనే లక్ష్యాన్ని పెట్టుకొని కొత్త చట్టంలో దాన్ని ఒక ముఖ్యమైన అంశంగా చేర్చుకున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీలల్లో చేసిన కార్యక్రమాల వివరాలను చూసినట్లయితే, energy efficiency కోసం అంటే విద్యుత్తును ఆదా చేయడం ద్వారా మున్సిపాలిటీలకు ఆదాయం పెరగాలనే ఉద్దేశంతో, గతంలో ఉన్న మున్సిపాలిటీలకు మూడు లక్షల నలభై మూడు వేల ఎల్ఈడి లైట్లను సమకూర్చాము. దీని వల్ల దాదాపు ముప్పై ఐదు కోట్ల రూపాయల పైచిలుకు ఆయా మున్సిపాలిటీలకు ఆదా అవుతున్నది. కొత్తగా ఏర్పడిన 68 మున్సిపాలిటీలల్లో కూడా వీటికి సంబంధించిన పనులను ప్రారంభించాము. వీటన్నింటిని కూడా ప్రతి మున్సిపాలిటీ కేంద్రంగా ఎక్కడికక్కడ centralized controlled monitoring systemలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకునే ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్‌లో తెలంగాణ రాష్ట్రం పురోగతిని సాధించిందనే విషయాన్ని సంతోషంగా తెలియజేస్తున్నాను. ప్రతి సంవత్సరం జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని సిద్దిపేట, బోడుప్పల్, సిరిసిల్ల, ఫిర్జాదిగూడ మున్సిపాలిటీలు కేంద్రం ఇచ్చే జాతీయ అవార్డులను అందుకున్నది.

హైదరాబాద్ మహానగరంలో మాదిరిగానే ప్రతి మున్సిపాలిటీలో development permission management system ద్వారా సత్వరమే భవన నిర్మాణ అనుమతులను ఇచ్చే ప్రక్రియను హెచ్ఎండిఎ ఆధ్వర్యంలో ప్రారంభించాము. అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము. వీటితోపాటు వినూత్న

విధానంలో నిధుల సేకరణ కోసం Telangana Urban Finance & Infrastructure Development Corporation పేరిట పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు వేగవంతంగా ఏర్పాటు చేయాలి కాబట్టి పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి కాబట్టి TUFIDC సంస్థ ద్వారా నిధులు మంజూరు చేసి అనేక మున్సిపాలిటీలల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా Open Defecation-Free citiesగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, గతంలో ఉన్న మున్సిపాలిటీలన్నింటిని కూడా కేంద్రప్రభుత్వం గుర్తించింది. వంద శాతం ఓ.డి.ఎఫ్. ట్యాగ్‌ను సాధించుకున్నాము. కానీ, దానితో సంతృప్తి చెందకుండా ODF Plus Plus అనే నినాదాన్ని తీసుకుని సోదరులు నన్నపనేని నరేందర్‌గారు ఇంతకు ముందు చెప్పినట్టు వరంగల్ పట్టణంలో మొట్టమొదటి Faecal sludge treatment plant ను ఏర్పాటు చేశాము. భవిష్యత్‌లో ఈ FSTP లను ప్రతి పట్టణానికి విస్తరింపచేసి ODF Plus Plus ట్యాగ్‌ను భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో చేసే ప్రయత్నం చేస్తున్నాను. దీనితోపాటు గౌరవ ముఖ్యమంత్రిగారికి అత్యంత ప్రీతిపాత్రమైన మానసపుత్రిక అయిన హరితహారం ప్రాజెక్టును పెద్దఎత్తున ప్రతి మున్సిపాలిటీలో చేపట్టాము. పది శాతం ఆయా మున్సిపాలిటీల్లో గ్రీన్ బడ్జెట్ కొరకు నిధులు కేటాయించడం ద్వారా ప్రతి మున్సిపాలిటీలో ఒక గ్రీన్ సెల్‌ను, నర్సరీని ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ ప్రజలను భాగస్వాములను చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాము. వీటితోపాటు ప్రతి మున్సిపాలిటీలో బీదవర్గాలకు సంబంధించిన ప్రజలు వచ్చినప్పుడు వారికి మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో (Citizen Service Centre) పౌర సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము. ఈ విషయాలన్నీ రాబోయే రెండు మూడు రోజుల్లో కొత్త మున్సిపల్ బిల్లు చర్చకు వచ్చినప్పుడు వివరిస్తానని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

మిత్రులు మాట్లాడుతూ, రెండు మూడు మాటలు అన్నారు. మంచినీటి సరఫరా ఇంకా మెరుగు పరచాలని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన, మార్గదర్శకం మేరకు గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ ద్వారా 100 ఎల్‌పిసిడి నీళ్లు అందుతుంటే, పట్టణ ప్రాంతాల్లోని మున్సిపాలిటీల్లో 135 ఎల్‌పిసిడి, కార్పొరేషన్లలో 150 ఎల్‌పిసిడి నీటిని అందజేస్తున్నాము. ఇంకా కొన్ని చోట్ల పురోగతిలో ఉన్న పనులను కూడా వేగవంతం చేసి ముందుకు తీసుకుపోతామని తెలియజేస్తున్నాను.

నన్నపనేని నరేందర్ గారు, మరి కొంత మంది మిత్రులు మాట్లాడుతూ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. వ్యర్థ నిర్వహణలో అది సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ మరియు లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానాల్లో ఇప్పుడిప్పుడే పురోగతిని సాధిస్తున్నాము. ముఖ్యంగా లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అనేది మిషన్ భగీరథ నీటితో లింక్ అయి ఉంది. కాబట్టి, మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత ఈ విషయాన్ని పరిశీలించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. జనాభాను బట్టి, జన సాంద్రతను బట్టి, ఆయా ప్రాంతాల్లో ఉండే పరిస్థితిని బట్టి, ఎక్కడికక్కడ ఇప్పటికే నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ మొత్తంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల విషయంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల మీద దృష్టి సారిస్తాము. భవిష్యత్తులో ఈ విషయమై మరింత స్పష్టతను ఇస్తామని మిత్రులకు తెలియజేస్తున్నాను.

పట్టణ ప్రాంతాల్లో కొన్ని ప్రత్యేకమైన కార్యాచరణలను రూపొందించాము. కేవలం మున్సిపాలిటీలే కాకుండా ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ఇప్పటికే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పేరు మీద ఖమ్మంలో, నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పేరు మీద నిజామాబాద్ కార్పొరేషన్లో, సిద్ధి పేట ఇంకా ఇతర ప్రాంతాల్లో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను ఏర్పాటు చేసుకున్నాము. తద్వారా కొత్తగా ఇచ్చే లేఅవుట్ అప్రూవల్స్ విషయంలో పారదర్శకంగా పట్టణ పాలక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థలు కూడా ఇచ్చే విధంగా కార్యాచరణ రూపొందించుకున్నాము.

గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కి సంబంధించి గౌరవ సభ్యులు కౌసర్ మొహినుద్దీన్ గారు ఇంకా ఇతర మిత్రులు కూడా చెప్పారు. హైదరాబాదు మహా నగరానికి వస్తే దేశంలో 5వ అతి పెద్ద నగరం మన హైదరాబాదు నగరం. ప్రతిరోజు దినదినాభివృద్ధి చెందుతున్న క్రమంలో పట్టణం ఎంత వేగంగా

అభివృద్ధి చెందుతుందో అంతే వేగంగా మౌలిక వసతులు, మౌలిక సదుపాయాలను కల్పించాలంటే కొంత సవాలైనప్పటికీ వేగవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.

పట్టణ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సూచన మరియు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు హైదరాబాదు నగరంలో మొట్టమొదటి సారిగా ఒక వినూత్న ప్రయోగం చేసి మున్సిపల్ బాండ్స్ కూడా తీసుకొచ్చాము. హైదరాబాదు పట్టణంలో అనునిత్యం అందరూ తిరిగే రహదారుల అభివృద్ధి కోసం మున్సిపల్ బాండ్స్ తీసుకొచ్చాము. ఇప్పటికే రూ.495కోట్లను వీటి ద్వారా సేకరించామని తెలియజేస్తున్నాను. మనం ఈ రకంగా ఒక వినూత్న ఆలోచనతో మున్సిపల్ బాండ్స్ సేకరించినందుకు కేంద్ర ప్రభుత్వం కూడా మనల్ని అభినందించి ఇప్పటికి కేంద్ర ప్రోత్సాహకంగా రూ.39కోట్లను విడుదల చేసిందని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

3.30 మ. వ్యూహాత్మక రహదారుల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రూ.1000 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మరొక రూ.2,400 కోట్లతో చేపట్టిన వివిధ పనులు దాదాపు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయి. వీటిని కూడా వేగవంతంగా ముందుకు తీసుకువెళ్లి హైదరాబాద్‌లో జంక్షన్ డెవలప్‌మెంట్స్ అన్నింటిని కూడా సత్వరమే చేసే ప్రయత్నం కూడా చేస్తాం. ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా గత ప్రభుత్వాలు మాకు డంప్ క్రియేట్ చేసి అప్పజెప్పి పోయాయి. ఈరోజు 339 ఎకరాలలోని 4,44,025 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వ్యాపించిన జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌లో మున్సిపాలిటీ వారు పారవేసిన 12 మిలియన్ టన్నుల వ్యర్థాలను క్యాపింగ్ ప్రక్రియ ద్వారా రూ.146 కోట్లతో ప్రారంభించాం. గౌరవ మంత్రి మల్లారెడ్డి గారు కూడా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం అది. ఆ అంశం గురించి అనుక్షణం వారు గుర్తు చేస్తుంటారు. ఆ పనులు 90 శాతం పూర్తయ్యాయి. డంప్‌యార్డ్ చుట్టుపక్కల ఉండే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా రూ.350 కోట్లతో వివిధ దశలలో ఈ పనులు చేపడుతున్నాం. ఈ క్యాపింగ్ పనులు పూర్తి కాగానే మిగతా పనులు కూడా పూర్తి చేసి, జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ నుండి 48 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఆ పనులు కూడా జరుగుతున్నాయనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

హైదరాబాద్ మహా నగరంలో జిహెచ్ఎంసి సేకరించిన చెత్త మాత్రమే కాకుండా మన నగరంలో చాలా చోట్ల construction and demolition waste material కూడా ఉంటుంది. చాలా మంది బిల్డర్లు పాత భవనాలను కూల్చడం గాని, కొత్త భవనాల సెల్లార్లు త్రవ్వడం గాని చేసినప్పుడు పెద్ద ఎత్తున construction and demolition waste ఉత్పత్తి అవుతూ ఉంటుంది. Construction and demolition waste ను కూడా రీసైక్లింగ్ చేయడానికి జీడిమెట్ల, ఫతుల్లాగూడ ప్రాంతాలలో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేశాం. అందులో ఒక ప్లాంట్ ఇప్పుడు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. తద్వారా హైదరాబాద్‌లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి అవకాశం ఉంటుంది. ఒకవైపు solid waste managementలో భాగంగా గతంలో 3,500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తే, ఈరోజు 5000 పైచిలుకు టన్నుల చెత్తను సేకరించడంతోపాటు construction and demolition wasteను కూడా సేకరిస్తున్నాం.

ఇంతకు ముందు చెప్పినట్లు, కేవలం హైదరాబాద్‌లోనే కాదు ఇతర మున్సిపాలిటీలలో కూడా విద్యుత్తును ఆదా చేయడానికి, ఆయా పట్టణ పాలక వర్గాలకు వెసులుబాటు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం EESL అనే ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థతో ఒక ఒప్పందం చేసుకొని హైదరాబాద్‌లోని మొత్తం 4 లక్షల ఎల్ఇడి బల్బులను మార్చడం జరిగింది. దీనివల్ల హైదరాబాద్ జిహెచ్ఎంసికి రూ.35.00 కోట్ల విద్యుత్తు బిల్లు ఆదా అవుతుంది. భారతదేశంలో ఢిల్లీ తర్వాత రెండవ పట్టణం మన హైదరాబాద్ అని అనుకుంటున్నాను. ముఖ్యంగా బస్తీల్లో ఉండే పేద ప్రజలకు సేవలందించడానికి జిహెచ్ఎంసి మరియు ఆరోగ్య శాఖ కలిసి 106 బస్తీ దవాఖానాలను మన హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాయి.

ఈ మధ్యకాలంలో డెంగ్యూ, వైరల్ జ్వరాలు వస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం పారిశుధ్యంతోపాటు మరింత మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని మిత్రులు చెబుతున్నారు. ఆరోగ్యశాఖమంత్రి గారు, నేను ఇప్పటికే పలుమార్లు సమీక్షలు కూడా చేశాం. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు భవిష్యత్తులో బస్తీ దవాఖానాలు పెంచే విధంగా చర్యలు

J-132-16

తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. జిహెచ్ఎంసిలో గాని, ఇతర మున్సిపాలిటీలలో గాని ఏదైనా విపత్తు తలెత్తినప్పుడు వెంటనే స్పందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు మున్సిపాలిటి పాలకవర్గం మీద ఉంటుంది. అటువంటప్పుడు హైదరాబాద్ లాంటి మహానగరంలో ముందు ప్రయోగాత్మకంగా Disaster Response Forceను ప్రత్యేకంగా ఏర్పాటు చేశాం. అనుకోని విపత్తులు ఏర్పడినప్పుడు తక్షణమే స్పందించేటట్లు వారికి తర్ఫీదును ఇచ్చాం. ఒక ఐపిఎస్ అధికారి నేతృత్వంలో Vigilance & Enforcement Directorateను కూడా మన పట్టణంలో ఏర్పాటు చేసుకున్నాం. గతంలో ఫుట్‌పాత్‌ల మీద, నదులు, ఇతరత్రా చెరువుల చుట్టూ ఆక్రమణలు విస్తృతంగా జరిగేవి. ఈరోజు అటువంటివి జరగకుండా వాటికి అడ్డుకట్ట వేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది.

వివిధ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 'మై జిహెచ్ఎంసి' మరియు ఇతర యాప్‌ల ద్వారా ప్రజల దగ్గరకు పరిపాలనను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. మిత్రులు కౌసర్ మొహియుద్దీన్ గారు, నరేందర్ గారు మాట్లాడారు. జిహెచ్ఎంసి పరిధిలో రోడ్లు మరియు పారిశుద్ధ్యం మీద చేస్తున్న ఖర్చు గురించి కౌసర్ మొహియుద్దీన్ గారు ప్రస్తావించారు. 2018-2019వ సంవత్సరంలో హైదరాబాద్ నగరంలో రోడ్ల మెరుగుదల కోసం చేసిన ఖర్చు రూ.1542.23 కోట్లు ఉంటే, 2019-2020వ సంవత్సరంలో దాదాపు రూ.1,300 కోట్లతో భారీ ఎత్తున పెంచి, ఈసారి రూ.2819.03 కోట్లు ఖర్చు చేయబోతున్నామని ఈ సందర్భంగా వారికి తెలియజేస్తున్నాను. తప్పకుండా హైదరాబాద్‌లోని రోడ్లను మరింత మెరుగుపరచడానికి పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

ఆనాడు పారిశుధ్య నిర్వహణ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారే స్వయంగా నాయకత్వం వహించి, స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2018-2019వ సంవత్సరంలో పారిశుద్ధ్యానికి సంబంధించి జిహెచ్ఎంసి పరిధిలో రూ.807.71 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.892.44 కోట్లు మనం ఖర్చు పెట్టబోతున్నామనే మాటను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

హైదరాబాద్ నగరంలో ఉన్న కొన్ని సమస్యల గురించి వారు ప్రస్తావించారు. మూసీ సుందరీకరణ, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల గురించి రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడారు. వారికి మరియు గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేసేది ఏమిటంటే this Government is committed to treat the sewerage in Hyderabad. ఎందుకంటే ప్రస్తుతం 1800 ఎంఎల్‌డిల మురుగునీరు ఈరోజు హైదరాబాద్ నగరంలో ఉత్పత్తి అవుతుంది. అందులో 700 ఎంఎల్‌డిలు అంటే 40 శాతం మాత్రమే ట్రీట్ చేస్తున్నాం. 90 శాతం పైగా మురికినీరు ఈ మూసీలో ప్రవహిస్తోంది. సూర్యాపేట వరకు మూసీ నీళ్లు రావడం వల్ల అక్కడ బోరింగ్‌లు వేసినా, పంటలు పండించుకున్నా నష్టమే జరుగుతుందని వారు చెప్పారు. తప్పకుండా ప్రభుత్వం వారి ఆందోళనను గుర్తిస్తూ, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను కూడా పబ్లిక్-ప్రైవేట్-పార్ట్‌నర్‌షిప్‌లో ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే మూసీ సుందరీకరణ ఏమైందని గౌరవ కౌసర్ మొహియుద్దీన్ గారు, ఇతర మిత్రులు కూడా అడిగారు. ఇప్పటి దాకా 70ఎంఎం సినిమా మాత్రమే చూపించారు తప్ప, ఇంకా ఏ పనులు జరగలేదని రాజ్‌గోపాల్ రెడ్డి గారు అన్నారు. ఈ ప్రభుత్వం రాజ్‌గోపాల్‌రెడ్డి గారికి, వారి పార్టీకి చూపించింది కేవలం ట్రైలర్ మాత్రమే. సినిమా ముందుంది. తప్పకుండా సినిమా చూపించే బాధ్యత మాదేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. సూపర్ హిట్ అవుతుంది. అందులో ఎటువంటి అనుమానం పెట్టుకోవద్దు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, వారు 55 సంవత్సరాలలో చేయని పనులను మా ప్రభుత్వం 5 సంవత్సరాలలో చేసింది. నేను రాజకీయ విమర్శ చేయకూడదని అనుకున్నాను. కానీ వారే గెలికి మరీ కయ్యం పెట్టుకొని, విమర్శలు చేయించుకుంటున్నారు. 15,16 సంవత్సరాలు వారి జిల్లా నుండి కేబినెట్ మంత్రులుగా ప్రాతినిధ్యం వహించారు. ఆనాడు కృష్ణానది పక్కన పారుతున్నా, వారి జిల్లాలో 2 లక్షల మంది ప్రజలు ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులైనా, చేవలేని ప్రభుత్వాలు, గతంలో పని చేసిన ప్రభుత్వాలు. 55 సంవత్సరాల పాటు ఆ జిల్లాలో ఉన్న ప్రజలకు విషతుల్య నీటిని త్రాగించారు. ఈరోజు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న మునుగోడు

మండలంలోని మర్రిగూడ, కుదాభక్షపల్లి గ్రామాలలో ఉన్న ప్రజలు నడుములు వంకరపోయి ఉన్నారు. గత ప్రభుత్వ వైఫల్యానికి, గతంలో జరిగిన దుష్పరిపాలనకు సంకేతాలుగా నిలిచిన లక్షల మంది ప్రజలు, వారి సాక్షిగా ఈరోజు నల్గొండ జిల్లాలో ఉన్నారు. కాబట్టి వారు ఎంత తక్కువ మాట్లాడితే వారి ఆరోగ్యానికి అంత మంచిది. కాదంటే వారి ఇష్టం.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- (మైక్ లేకుండా) వారు సభను తప్పుదారి పట్టిస్తున్నారు.

శ్రీ కె. తారక రామారావు:- ఎవరు ఎవరిని మిస్‌లీడ్ చేస్తున్నారో నల్గొండ ప్రజలు చూస్తున్నారు. కౌసర్ మొహియిద్దీన్ గారు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశారు సంతోషం. హైదరాబాద్‌కి కూడా మంచి నీళ్లు ఇస్తే బాగుంటుందని అన్నారు. హైదరాబాద్‌కు వచ్చే మంచినీరు విషయంలో నేను ఒక మాట చెప్పాలి. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను అడ్డుకోవడానికి వారు ఎన్ని కేసులు వేసినా, ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు నీరు రాకూడదని ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా గౌరవ ముఖ్యమంత్రి గారి సారథ్యంలోని ఈ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది.

చెన్నై నగరానికి ట్యాంకర్లలో, రైళ్లలో నీళ్లు తీసుకువెళ్లే పరిస్థితి వచ్చిందని, మనం వార్తా పత్రికల్లో చూశాం. ఒక మాటను ఈరోజు గర్వంగా చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా కేవలం 40 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించడమే కాదు, హైదరాబాద్ నగరానికి భవిష్యత్తు తరాలు గర్వపడే విధంగా, శాశ్వతంగా తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించారనే మాటను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మల్లన్నసాగర్‌పైన ఉన్న కొండపోచమ్మ సాగర్ నుండి కేశవపురం వరకు మంచినీటి రిజర్వాయర్ నిర్మాణం చేయడం జరిగింది.

3.40 మ. గౌరవ సభ్యులు కౌసర్ మొహినుద్దీన్ గారు కోరిన విధంగా గోదావరి జలాలు తప్పకుండా, డెడికేటెడ్‌గా, శాశ్వతంగా హైదరాబాద్ పట్టణానికి ఎలాంటి పరిస్థితి వచ్చినా, ఒక వేళ కృష్ణా నదిలో వాటర్ లేకపోయినా, రింగ్‌రోడ్డు మెయిన్ చుట్టు HMWSSB చేపట్టిన కార్యక్రమం ద్వారా మనం శాశ్వతంగా హైదరాబాద్‌లో ఏనాటికి ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమాన్ని చేసుకుంటున్నామని మిత్రులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా గౌరవ సభ్యులు హైదరాబాద్ పట్టణంలో రహదారులకు సంబంధించి అధికంగా డబ్బులు కేటాయించి రోడ్డు విస్తరణ చేయమని చెప్పారు. రోడ్డు విస్తరణ విధానంలో కొన్ని వినూత్నమైన విధానాలను తీసుకున్నాము. Transferable Development Rights(TDR) తీసుకువచ్చాము. డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేకుండా ఒక వేళ వారు గనుక ప్రైవేట్ ఆస్తులు సేకరించే క్రమంలో, ప్రైవేట్ ఆస్తులను GHMCకి అప్పగించినట్లైతే TDR విధానం ద్వారా వారు ఆస్తులను అమ్ముకొని డబ్బులు జమచేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాము. TDR ద్వారా 200 శాతం నుంచి 400 శాతం వరకు క్యాష్ కాంపెన్సేషన్ బదులు ఈ కార్యక్రమాన్ని ప్రైవేట్ ల్యాండ్ ఓనర్స్‌కు ఇస్తున్నాము. తద్వారా GHMCకి కొంత డబ్బు ఆదా అవుతుంది. ప్రైవేట్ వ్యక్తులకు రావలసిన నష్ట పరిహారం కూడా వస్తుంది.

అదే విధంగా ప్రస్తుత సంవత్సరంలో తాత్కాలికంగా దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించడానికి ఇప్పటికే GHMC పనులు ప్రారంభించింది. వాటి కోసం 35 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. ఇంతకు ముందు నేను చెప్పిన విధంగా ఎనిమిది వందల కోట్ల రూపాయల పైచిలుకు ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్నారు. తొందర్లోనే పాడైన రోడ్లను బాగు చేస్తానని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు జియాగూడ స్లాటర్ హౌజ్ గురించి కూడా మాట్లాడారు. జియాగూడ స్లాటర్ హౌజ్ మూడు సార్లు పిపిపి మోడల్‌లో టెండర్లు పిలిచాము. దురదృష్టవశాత్తు ఎన్ని సార్లు qualification relaxation చేసినా కూడా ఈ మూడు సార్లు రెస్పాన్స్ రాలేదు. అందుకే నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ మీట్ (NRCM) వారిని కూడా కన్సల్ట్ చేశాం. Goat Development Corporation వారిని కూడా సంప్రదించాము. వీరిద్దరి సలహాతో దీనిని మరింత సరళతరం చేసి సాధ్యమైనంత వేగంగా జియాగూడ స్లాటర్ హౌజ్ వినియోగంలోకి తీసుకువస్తామని మిత్రులకు తెలియజేస్తున్నాను.

మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 1900 కోట్ల రూపాయల ఖర్చుతో కొత్తగా 56 రిజర్వాయర్లను 2100 కి.మీల

పైప్‌లైన్లను వేయడం జరిగింది. గతంలో కుత్బుల్లాపూర్ ప్రాంతంలో గానీ, కూకట్‌పల్లి ప్రాంతంలో గాని 13,14 రోజులకు ఒకసారి నీరు వచ్చేది. ఈ రోజు ఆ పరిస్థితిని నివారించి 90 శాతం సమస్యను పరిష్కరించాము. ఇంకా ఎక్కడైనా 10శాతం ఉంటే రింగ్ రోడ్డు మెయిన్ చుట్టు మనం వేయబోయే పైప్‌లైన్ ద్వారా సంపూర్ణంగా ఆ సమస్యను పరిష్కారం చేస్తామని మిత్రులందరికి నేను తెలియజేస్తున్నాను. ఇప్పుడే తమరికి విన్నవించినట్టు ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి జలాలను, మంజీరా, సింగూర్ వ్యవస్థలకు అనుసంధానం చేశాము. దానికి దాదాపు 398 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 43 కి.మీల దూరం పైపులైన్ పూర్తి చేశాము. మిగిలిన పనిని పూర్తి చేసే ప్రయత్నం చేస్తాం.

విప్లవాత్మకమైన మార్పులు, సంస్కరణలు ఏం తెచ్చామంటే, మన హైదరాబాద్ పట్టణం రాజధాని నగరంలో గతంలో Manual Scavengingని పూర్తిగా తొలగించాము. వాటి స్థానంలో HMWSSB పరిధిలో 76, మిగతావి GHMC పరిధిలో మొత్తం దాదాపు 195 కొత్త Mini Jetting Machineలను తీసుకువచ్చాము. వాటి వల్ల ఈ రోజు జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి కార్యాలయం వారు HMWSSB Managing Director (MD) గారిని పిలిచి మరీ దేశం మొత్తానికి కూడా ఈ ప్రజెంటేషన్ పంపించి ఇతర నగరాల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని వారు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. దీనితో పాటు తమరికి విన్నవించినట్లు కేశావాపురంలో Hybrid Annuity Model (HAM)లో రూ.4,777 కోట్ల అంచనా వ్యయంతో శాశ్వత ప్రాతిపదికన ఒక తాగునీటి రిజర్వాయరును కూడా తీసుకురాబోతున్నాము. ఈ విధంగా హైదరాబాద్ మహానగరం కానీ, ఇతర మున్సిపాలిటీలు కానీ, ఎక్కడికక్కడ నేను ఇంతకు ముందు చెప్పిన విధంగా పరిపాలన సంస్కరణలు వికేంద్రీకరణ ఫలాలు, పారదర్శకమైన విధానాలు అదే రకంగా ప్రణాళికాబద్ధమైన పురోగతి ఆలోచనతో ముందుకు పోతున్నాము. ప్రజారవాణ వ్యవస్థకు కూడా పెద్దపీట వేస్తున్నాం. హైదరాబాద్ మెట్రో రైలును ప్రస్తుతం 65 కి.మీల వరకు పూర్తి చేసుకున్నాం. దాని ద్వారా రోజుకు దాదాపు మూడు లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. మరొక కారిడార్ చివరి దశలో ఉంది. దానిని కూడా పూర్తి చేస్తాం. అదేవిధంగా శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో ఎక్స్‌ప్రెస్‌ను గతంలో ప్రభుత్వం ఏవైతే అనుమతులిచ్చిందో దానిని కూడా ముందుకు తీసుకెళ్లి హైదరాబాద్ నగర ప్రజల కోరికను నెరవేర్చి ఖచ్చితంగా రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలియజేస్తూ, గౌరవ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకొని, ప్రభుత్వం చేపట్టిన కొత్త మున్సిపల్ చట్టాన్ని కానీ, ప్రస్తుతం ప్రవేశ పెట్టిన బడ్జెట్ విషయంలో కూడా వారి సందేహాలు నివృత్తి అయ్యాయని ఆశిస్తూ, ఈ పద్దును పాస్ చేయడానికి సహకరించాలని కోరుతూ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని):- అధ్యక్ష్యా, గౌరవ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ గారు ప్రధానంగా అర్బన్ పాపులేషన్ గురించి, అర్బనైజేషన్ గురించి, ప్రాథమిక సౌకర్యాల గురించి, రిఫామ్స్ గురించి వారు మాట్లాడడం జరిగింది. The Spirit of Indian democracy is local bodies' autonomy. ఆ స్ఫూర్తిని కొనసాగించే కార్యక్రమంలో భాగంగా, మా నాయకుడు రాజీవ్‌గాంధీగారు 1973,1974వ సంవత్సరంలో రాజ్యాంగ సవరణల ద్వారా అధికార వికేంద్రీకరణ చేస్తున్న సందర్భంలో, దాని తదుపరి చట్టం తీసుకువచ్చింది పి.వి. నరసింహారావు గారు. రాజీవ్‌గాంధీగారు ఉన్నప్పుడు దీనిని ప్రతిపాదించడం జరిగింది. ఈ రోజు మంత్రిగారు వికేంద్రీకరణ జరగాలని చెబుతున్నారు. గత సమావేశంలో మునిసిపల్ చట్టాన్ని ప్రవేశ పెట్టిన సందర్భంలో అంతా కూడా అధికారాన్ని కేంద్రీకరించడం జరిగిందని ప్రత్యక్షంగా కనపడ్డది. దాని ప్రతిఫలం కూడా చూశాము. నేను దాని గురించి చెప్పదలచుకోవడం లేదు. అధికారాన్ని వికేంద్రీకరించడంలో ప్రజలతో ఎన్నుకోబడ్డ మేయర్ గారు గానీ, ఛైర్మన్ గారు కానీ, మున్సిపల్ కౌన్సిలర్ గారి అధికారాలని ఇంకా ఎక్కువ స్థాయిలో చేసే దిశలో మీరు ముందుకు నడవాలి. కానీ కేంద్రీకృతమైన అధికారాలను ఆలోచింప చేసే కార్యక్రమం, ఈ రోజు మీరు ప్రవేశ పెట్టిన మునిసిపల్ చట్టానికి సంబంధించిన విషయాలను మేము ఇంకా పూర్తి స్థాయిలో చదవలేదు. అది ఏమైనా ఉంటే రాజ్యాంగంలోని 73,74 సవరణలకు సంబంధించిన స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఉదాహరణకు చెబుతున్నాను. ఇది ప్రజాస్వామ్యం. ఈ రోజు ప్రజాస్వామ్యానికి సంబంధించిన ఏదైనా సమస్య పరిష్కారం

కావాలంటే పై స్థాయిలో ఇక్కడ మనం శాసన సభలో గౌరవ శాసన సభ్యులు ఆలోచించి చట్టాలను చేస్తుంటాము. స్థానిక సంస్థలకు సంబంధించి అక్కడ కౌన్సిలర్లు గానీ, లేకుంటే గ్రామ స్వరాజ్యానికి సంబంధించి గ్రామీణ ప్రాంతంలో ఉన్న వార్డు సభ్యులు, సర్పంచ్‌లు చేస్తుంటారు. వారికి సంబంధించిన అధికారాలను దయచేసి తగ్గించవద్దని నేను కోరుతున్నాను. కొన్ని కఠినమైన రూల్స్, నియమాలు మరియు విధానాలు తీసుకువస్తున్న తరుణంలో గత 60 సంవత్సరాల నుంచి సౌకర్యాలు చూడనట్లు గౌరవ మంత్రిగారు మాట్లాడుతున్నారు. అసలు ఆనాడు గ్రేటర్ హైదరాబాద్‌కి సంబంధించి ఇక్కడ ఉన్న నీటి కొరత రాబోయే వంద సంవత్సరాల వరకు కొరత ఉండకూడదని ఆలోచించి నీళ్లను అందించే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అబుల్ కలాం ఆజాద్ తాగునీటి ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. దాదాపు 99శాతం పనులు పూర్తైన తరువాత ప్రభుత్వాలు మారాయి. ఆ ప్రభుత్వాలకు అదృష్టం ఉండి వారు వాటిని ప్రారంభోత్సవం చేసి ఉండవచ్చు. కానీ నీరు అందించే కార్యక్రమాన్ని సంకల్పించింది మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో. ఆనాడు ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టారు. ఈ రోజు మెట్రో రైలుకు సంబంధించి కూడా గౌరవ మంత్రి గారు 65 కి.మీ వరకు నిర్మాణం పూర్తి అయిందని చెప్పారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టుకి సంబంధించిన అంశం విషయంలో ఆరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టిన మెట్రోరైలు 65 కి.మీ.లకే కాగా, ఇప్పుడు 80,82 కి.మీ వరకు కావాలని చాలా వరకు విజ్ఞప్తులు వస్తున్నాయని మేము పత్రికల ద్వారా చూస్తున్నాము. దానిని కూడా మీరు ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమాన్ని చేయాలని కోరుతున్నాను.

3.50 ము. ఎల్ఆర్‌టిఎస్ విషయం చెప్పారు. పొల్యూషన్ గురించి ఒక మాట చెబుతారని అనుకున్నాం. ఢిల్లీ తర్వాత ఎక్కువ పొల్యూషన్ ఇక్కడే ఉంది. కాలుష్య నివారణకు ఏదైనా ప్రత్యేక కార్యాచరణ తీసుకుంటున్నారా? చెప్పాలని కోరుతున్నాను. ఆటోమేటిక్ అప్రూవల్స్ విషయం క్షేత్ర స్థాయిలో ఏమేరకు సఫలీకృతం అవుతోందో ఒకసారి రెవ్యూ చేయాలని కోరుతున్నాను. గతంలో మాదిరిగా తిరిగి అదే విధంగా మున్సిపల్ ఆఫీసుకు వెళ్లాలా, ఆ ప్రయత్నంలో సామాన్య ప్రజానీకం పడుతున్న ఇబ్బందులను ఒకసారి రెవ్యూ చేయాలని కోరుతున్నాను. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్య గురించి చాలా సందర్భాలలో చెప్పారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వంలో పెద్దలు జైపాల్‌రెడ్డి గారు ఉన్నపుడు, ఇక్కడ ఉన్న జానారెడ్డి గారు, ఇతర ప్రముఖ నాయకులమంతా కలిసి ఢిల్లీకి వెళ్లి, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను పారద్రోలాలని కోరాము. ఆమేరకు నల్గొండలో ఒక డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టును అమలు చేశాము. చాలా గ్రామాలలో ఆ కార్యక్రమాన్ని చేపట్టడంతోపాటు పనులు జరిగాయి.

మంత్రిగారు మాట్లాడుతూ, ఇప్పుడు ట్రెయిలర్ మాత్రమే చూపెడుతున్నామన్నారు. ఏ సినిమా అయినా రిలీజ్‌కు ముందు డిస్ట్రిబ్యూటర్స్‌కి అమ్ముకోవాలంటే వాళ్లకు ట్రెయిలర్ చూపెట్టాలి. అప్పుడే డిస్ట్రిబ్యూటర్స్ సినిమాను తీసుకుంటారు. సినిమా హిట్ అవుతుందా, ఫెయిల్ అవుతుందా తర్వాత సంగతి. ఎవరికీ తెలియకుండా ట్రెయిలర్ చూపించి సినిమా అమ్ముకుంటున్నారు. ఆవిధంగా కావొద్దని కోరుతున్నాను. ఐదు సంవత్సరాలు మీరు ప్రభుత్వంలో ఉంటారు. కేవలం ట్రెయిలర్ వరకే పరిమితం కాకుండా అసలు సినిమా రిలీజ్ అయ్యే కార్యాచరణ చేపట్టి, పథకాలు సరైన విధానంలో నడిచే కార్యక్రమం చేయాలని మనసారా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- శ్రీధర్‌బాబు గారూ, దయచేసి మా అసలు సినిమాను టికెట్ కొనుక్కుని చూడండి.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب کو محکمہ آب رسانی کے تعلق سے متوجہ کرنا چاہتا ہوں کہ شہر حیدرآباد میں کئی مقامات پر نئے sewerage اور واٹر لائنس کی ضرورت ہے۔ شہر میں بڑھتی آبادی کی شکایتوں کے سلسلہ میں میں نے ڈیمانڈس میں اس کا تذکرہ کیا تھا۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے اس کی وضاحت چاہتا ہوں۔

శ్రీ కె.తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కౌసర్ మొహినుద్దీన్ గారు మాట్లాడుతూ, హైదరాబాదు వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్‌కి సంబంధించి ఇంకా సపోర్టు చేయాలని, కార్వాన్ నియోజకవర్గం, ఇతర నియోజకవర్గాలలో ఉన్న సీవరేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని చెప్పారు. తప్పకుండా దాన్ని పరిష్కరించే ప్రయత్నం చేస్తాం.

శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, వికేంద్రీకరణ ఉండాలని, పంచాయతీరాజ్ స్ఫూర్తి ఉండాలని, లోకల్ బాడీస్ అధికారాలను తీసేసుకుంటున్నామని అన్నారు. ఒకటి మాత్రం వాస్తవం. గతంలో 60, 65 సంవత్సరాల పాటు మున్సిపాలిటీలు, పంచాయతీలు ఏరకంగా పని చేశాయో చూస్తే, ఈరోజు ఇన్ని సమస్యలు అయా గ్రామాలు, పట్టణాలలో ఉండవు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏమంటే, ప్రభుత్వాలు నిధులు ఇవ్వడంతోబాటు విధులను కూడా నిర్వచించాలని, ఆ విధులను నిర్వహించనపుడు, జవాబుదారీగా లేని పక్షంలో వారి మీద చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన అంశం. దాంట్లో తప్పు పట్టవలసిన అవసరమేమీ లేదు. లోకల్‌బాడీస్ అధికారాలు తీసుకుంటున్నామన్నది ఏమీ లేదు. శ్రీధర్‌బాబు గారికి కూడా తెలియాలి. బడ్జెట్ పుస్తకాలలో ఉంది. ఈ బడ్జెటులో పట్టణ ప్రాంతాలకు, మున్సిపాలిటీలకు రూ.1038 కోట్లు తు.చ.తప్పకుండా ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న చెప్పారు. దీని వల్ల పట్టణ ప్రాంతాలు మరింత బాగు పడాలని అందరమూ కోరుకుంటున్నాం. వారు రాజకీయాలు, సినిమాల గురించి చెప్పారు, వాటి జోలికి పోను.

ప్రజా రవాణా వ్యవస్థ గురించి మాట్లాడారు. మెట్రో రైలును పొడిగించాలని కోరారు. తప్పకుండా పొడిగిస్తాం. నల్గొండలో డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు మేమే చేశామన్నారు. ఒకటి మాత్రం వాస్తవం. పోలిక సహేతుకంగా ఉండాలి. వాళ్లు 55,60 ఏళ్లు ప్రభుత్వం నడిపిన వాళ్లు. శ్రీధర్‌బాబు గారి తండ్రి కాలం నుంచి మొదలుపెడితే మొన్నటి వరకు నడిపారు. మమ్మల్ని కూడా ఇక్కడ అధికారంలో 20, 25 ఏళ్లు కూర్చోబెట్టిన తర్వాత పోల్చుకుంటే బాగుంటుంది. మీ 50 ఏళ్ల ప్రభుత్వాన్ని మా ఐదేళ్ల ప్రభుత్వంతో పోల్చి, 50 ఏళ్లలో మేము చేశాం, ఐదేళ్లలో మీరేమీ చేయలేదని మాట్లాడితే అది అర్థవంతంగా లేదు. చివరగా వారికి ఒక విజ్ఞప్తి. ప్రజలు మా నుంచి ఏదైతే ఆశిస్తున్నారో, కోరుకుంటున్నారో ఆ దిశగా ముందుకు పోతున్నాం. ముఖ్యంగా వేగంగా పెరుగుతున్న పట్టణీకరణను దృష్టిలో పెట్టుకొని నిధులు, విధులు, పారదర్శకత, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ఇవన్నీ ప్రభుత్వం చేస్తుందని తెలియజేస్తూ, దయచేసి వారు ఈ పద్దులను ఆమోదించ వలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ మంత్రి గారికి ఒక విజ్ఞప్తి. వారికి సినిమా టికెట్ కొనివ్వండి, పని అయిపోతుంది. Now, I request the Minister for Panchayat Raj and Rurual Development to give reply to the discussion on Demands for Grants(PR & RD).

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, డిమాండ్ నెం.31 పంచాయతీరాజ్, డిమాండ్ నెం.32 రూరల్ డెవలప్‌మెంట్లను చర్చించడం జరిగింది. తమరి అనుమతితో పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారు పడవ ప్రమాద ప్రాంతంలో సహాయ చర్యలు చేపడుతున్నందున పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ల డిమాండ్స్‌పై జరిగిన చర్చకు రేపు సమాధానం ఇస్తారు.

MR.SPEAKER:- I request the Minister for Roads & Buildings to give reply to the discussion on Demands for Grants(Road & Buildings).

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, రోడ్ల అభివృద్ధికి మరియు ప్రగతికి బాటలు. రోడ్లన్నవి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి మరియు నిలబెట్టడానికి ఉపయోగపడే మౌలిక సదుపాయాలు, best tools. ఏ ప్రాంతంలోనైతే రోడ్ నెట్‌వర్క్ పటిష్టంగా ఉంటుందో ఆ ప్రాంతం అభివృద్ధి చెందిన ప్రాంతంగా చెప్పుకోవచ్చు. అందుకే టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రోడ్ నెట్‌వర్క్‌ను మెరుగుపరచడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. దాంట్లో భాగంగా అన్ని మండల హెడ్‌క్వార్టర్స్ నుంచి జిల్లా హెడ్‌క్వార్టర్‌కి డబుల్ లేన్ రోడ్లు ఉండాలని, అలాగే అన్ని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ నుంచి స్టేట్ కేపిటల్‌కి ఫోర్ లేన్ రోడ్లు తీసుకోవాలని, ఎక్కడైనా అవసరమున్న మేజర్ జిల్లా రోడ్లు అవసరముంటే వాటిని కూడా డబుల్ లేన్ రోడ్లుగా చేసుకోవాలని, ట్రాన్స్‌పోర్టేషన్ ఫెసిలిటీస్ పెంచుకోవడానికి, ఐదు సంవత్సరాలు దాటి బాగా చెడిపోయిన రోడ్లను రెన్యువల్ చేసుకోవాలని, అలాగే సెంట్రల్ గవర్నమెంటు మరియు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాతో సంప్రదింపులు జరిపి ఎన్ని వీలైతే అన్ని స్టేట్ హైవే రోడ్లను నేషనల్ హైవేస్‌గా కన్వర్ట్ చేసుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి అనేక రకాల చర్యలు తీసుకోవడం మూలంగా తెలంగాణ రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్‌లో గణనీయమైన మార్పులు వచ్చాయని ప్రభుత్వం భావిస్తోంది.

గణాంకాల వివరాలలోకి వెళితే, ఈ డబుల్ లేన్, ఫోర్‌లేన్ విషయానికి వస్తే– before Telangana మొత్తం రాష్ట్రరహదార్లు 24425 కిలోమీటర్లుంటే, అందులో 16864 కిలోమీటర్లు సింగిల్ రోడ్లు. అంటే 24వేల కిలోమీటర్ల పైచిలుకు రోడ్లుంటే, అందులో 16వేల కిలోమీటర్ల పైచిలుకు సింగిల్ రోడ్లున్నాయి. డబుల్ రోడ్లు 7561 కిలోమీటర్లు ఉండేవి. తెలంగాణ వచ్చిన తర్వాత, కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత నేను ఇంతకు ముందు చెప్పిన చర్యలన్నీ తీసుకున్న మూలంగా దాదాపు 9920 కిలోమీటర్ల సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చుకోవాలనే ఉద్దేశ్యంతో రూ.13842 కోట్లు మంజూరు చేసుకున్నాం. 7086 కిలోమీటర్ల సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా చేసుకున్నాం. దానికి రూ.7828 కోట్లు రిలీజ్ అయిపోయాయి. అంటే 60 సంవత్సరాలలో తెలంగాణ ప్రాంతంలో 7665 కిలోమీటర్ల డబుల్ రోడ్లు ఉండేవి. పోయిన ఐదు సంవత్సరాల కాలంలో గౌరవ కేసీఆర్ గారి నాయకత్వంలో ఈ రాష్ట్రప్రభుత్వం, ఆర్ అండ్ బి డిపార్టుమెంటు చేసిన డబుల్ రోడ్లు 7086 కిలోమీటర్లు.

4.00 మ. అంటే 60 సంవత్సరాలలో 7 వేల 500 కిలోమీటర్ల డబుల్ రోడ్లు ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉంటే గడచిన అయిదు సంవత్సరాలలో 7వేలా 86 కిలోమీటర్లు డబుల్ రోడ్లు వేసుకున్నాము. అంటే సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా వంద శాతం మార్చుకున్నాము. గడచిన 50 సంవత్సరాలలో 70 శాతం సింగిల్ రోడ్లు, 30 శాతం డబుల్ రోడ్లు ఉండేవి. ఇప్పుడు డబుల్ రోడ్లు వేసుకోడంతోబాటు కొన్ని పంచాయతీ రోడ్లను కూడా ఆర్ అండ్ బికి మార్చుకున్నాము. 24వేల కిలోమీటర్లు పాత ఆర్ అండ్ బి రోడ్లు ఉంటే దానికి పంచాయతీ రోడ్లు 3వేలు యాడ్ అయ్యాయి. అంటే మొత్తం 27వేల కిలోమీటర్లలో ఇప్పుడు కొత్తగా వేసుకున్న డబుల్ రోడ్లను కలుపుకుంటే 14వేలా 647 కిలోమీటర్లు అయింది. అంటే 70 శాతం సింగిల్ రోడ్లు అప్పుడుంటే ఇప్పుడు వాటిని డబుల్ లేన్ రోడ్లుగా మార్చుకున్నందుకు సింగిల్‌రోడ్లు 47 శాతానికి చేరింది. 30 శాతం డబుల్ లేన్ రోడ్లు గతంలో ఉంటే ఇప్పుడు అవి 20 శాతానికి పెరిగింది. This is what change has taken place in these 5 years. అట్లాగే గడచిన 60 సంవత్సరాల చరిత్రలో 581 కిలోమీటర్ల ఫోర్‌లేన్ రోడ్లు ఉండేవి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గడచిన అయిదు సంవత్సరాలలో 126 కిలోమీటర్ల ఫోర్‌లేన్ రోడ్లు వేసుకున్నాము. అంటే గతంలో 500 కిలోమీటర్ల ఫోర్‌లేన్ రోడ్లు ఉంటే గడచిన అయిదు సంవత్సరాలలోనే 126 కిలోమీటర్ల ఫోర్‌లేన్ రోడ్లు వేసుకున్నాము. డబుల్ లేన్ రోడ్లు ఫోర్‌లేన్ రోడ్లుగా మార్చుకోవడానికి రూ.13వేలా 800 కోట్లు మంజూరు చేసుకుంటే దాంట్లో రూ.7వేలా 828 కోట్లు మాత్రమే రిలీజ్ అయ్యాయి. 9వేలా 920 కిలోమీటర్లు చెయ్యాలనుకుంటే 7వేలా 86 కిలోమీటర్లు పనులు పూర్తి చేయాల్సి ఉన్నది. అంటే 2వేల కిలోమీటర్లు ఇంకా బాకీ ఉన్నది. సదరు స్కీంలో నాబార్డ్ 80 శాతం, ఆర్‌డిఎఫ్ 20 శాతం అనే స్కీం కింద గత అయిదు సంవత్సరాలలో 1395 కోట్ల రూపాయలతో 1840 కిలోమీటర్ల రోడ్లు అంటే కొత్త రోడ్లు మరియు రెన్యువల్స్ కలుపుకొని మంజూరు చేసుకున్నాము. దీంట్లో రూ.1395 కోట్లు మంజూరు చేయగా రూ.1141 కోట్లు చెల్లింపులు జరిగి 1289 కిలోమీటర్ల రోడ్లు పూర్తయ్యాయి. అంటే 1840లో 1289 అయిపోయింది. రూ. 1395 కోట్లకు రూ.1141 కోట్లు డిస్‌బర్స్ అయిపోయాయి. అలాగే లెఫ్ట్ వింగ్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు సంబంధించి 60 శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్రప్రభుత్వం వాటాతో వేసే రోడ్లకు సంబంధించి గడచిన అయిదు సంవత్సరాలలో 450 కిలోమీటర్ల రోడ్లు వేయాలనే ఉద్దేశంతో రూ.546 కోట్లు మంజూరు చేసుకుంటే దాంట్లో రూ.130 కోట్లు ఖర్చు చేసి 75 కిలోమీటర్ల రోడ్లు పూర్తి కాగా మిగిలినవి ఆన్ గోయింగులో ఉన్నాయి. అట్లాగే బ్రిడ్జెస్‌కు సంబంధించిన నిర్మాణాలను ఈ ప్రభుత్వం తీసుకున్నంత పెద్దఎత్తున ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోలేదు. ఎందుకంటే 30 కిలోమీటర్ల రోడ్డు వేస్తుంటే దాని మధ్యలో చిన్న కాలువ ఉంటే అక్కడ బ్రిడ్జి లేకపోవడం వలన ఆ కాలువ పారినప్పుడు ఆ మొత్తం 30 కిలోమీటర్ల రోడ్లు వృథా అవుతుంది. కాబట్టే ఆ అవసరాన్ని గుర్తించి మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్రంలో పెద్దఎత్తున బ్రిడ్జీల నిర్మాణాలను మంజూరు చేసుకోవడం జరిగింది. రూ.2,495 కోట్లతో 511 బ్రిడ్జీలను మంజూరు చేసుకున్నాము. దీంట్లో 392 బ్రిడ్జీలను వంద శాతం పూర్తి చేయడం జరిగింది. వీటికి రూ.975 కోట్లు డిస్‌బర్స్ చేయడం జరిగింది. మిగతా బ్రిడ్జీల నిర్మాణాలు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయి.

గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకోవాలనే ఆత్రుత వారికి ఉంటుంది. కాబట్టి ఆర్ అండ్ బి బ్రిడ్జీలకు చెక్‌డ్యాములను కట్టించాలని ప్రయత్నం చేశారు. మనం మంజూరు చేసుకున్న 511 బ్రిడ్జీలలో 184 చెక్‌డ్యాములను కట్టాలనే ప్రతిపాదన పెట్టగా దీంట్లో కూడా కొన్ని పనులు పూర్తయ్యాయి, కొన్ని ఆన్‌గోయింగ్‌లో ఉన్నాయి. 184 బ్రిడ్జీలకు అప్పుడే చెక్‌డ్యాములు కడితే అక్కడ ఉండే స్థానిక రైతులకు లాభం చేకూరుతుందనే ఉద్దేశంతో ఇరిగేషన్ కమ్ ఆర్ అండ్ బి కలిపి ఈ ప్రాజెక్టును తీసుకుంటున్నాము. అట్లాగే రెన్యువల్స్‌కి సంబంధించి రూ.2,791 కోట్లు మంజూరు చేసుకొని 7వేలా 609 కిలోమీటర్లు రెన్యువల్స్ చేయాలని మంజూరు చేసుకున్నాము. రూ.2,791 కోట్లలో రూ.2031 కోట్లు ఖర్చుచేసి 6వేలా 142 కిలోమీటర్లు రెన్యువల్స్‌ను పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు ఇంకా కొన్ని కొత్త రెన్యువల్స్ చేయాల్సి ఉన్నాయి.

అట్లాగే బిల్డింగులకు సంబంధించి గడచిన అయిదు సంవత్సరాల కాలంలో రు.1530 కోట్లు మంజూరు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకోవడం వలన వెనువెంటనే ఆయా జిల్లాలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్స్‌ను డిజైన్ చేసుకొని సుమారు 26 జిల్లా కేంద్రాలలో భవనాల నిర్మాణాల గురించి రూ.118 కోట్లు మంజూరు చేసుకున్నాము. పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే నియోజకవర్గ కేంద్రాలలో ఎమ్మెల్యేకు అఫీషియల్‌గా ఒక ఇల్లు ఉంటే ప్రజల సౌకర్యార్థం బాగుంటుందని ముఖ్యమంత్రి గారు భావించి సుమారు 104 ప్రదేశాలలో ఎమ్మెల్యే ఆఫీసులు కడుతున్నారు. ఇప్పటివరకు 70 భవనాలు పూర్తయ్యాయి. 26 వర్క్ ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. 10 భవనాలేమో భూసేకరణ ఇబ్బంది వలన పనులు ప్రారంభించలేదు. ఈ భవనాలను పూర్తి చేయడానికి రూ.118 కోట్లు మంజూరు చేసుకోవడం జరిగింది. ఇవన్నీ కలిపితే 5 లక్షల స్క్వేర్ ఫీట్లు అవుతుంది.

4.10 మ. అట్లాగే మనం అమర వీరుల స్మారకార్థం లుంబిని పార్కు వద్ద ఒక మెమోరియల్ నిర్మించుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్రం ఎందరో త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం. వారిని గౌరవించుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా గొప్పగా, అంటే ఎంత గొప్పగా ఉండాలని ఆయన భావనంటే, హైదరాబాద్‌కు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చినా, ఇతర దేశాల ప్రతినిధులు వచ్చినా ఖచ్చితంగా అమరవీరుల స్మారక మెమోరియల్ వెళ్లి సందర్శించుకొని వెళ్లాలని అనుకోవడం జరిగింది. ఆర్కిటెక్ట్స్‌ని ఆయనే పర్సనల్‌గా పిలిపించుకొని ఎన్నో గంటలపాటు వారితో చర్చించి డిజైన్ చేసి రూ.80కోట్లతో అత్యంత వేగంగా నిర్మిస్తున్నాము. అలాగే దళితుల పిల్లల కోసం Centre for Dalith Studies అని ఒక భవనాన్ని నిర్మించుకోవడం జరిగింది, దానికి రూ.21కోట్లు ఖర్చు చేయడం జరిగింది. రూ.160కోట్లతో శాసనసభ్యుల రెసిడెన్షియల్ ఫ్లాట్స్ నిర్మించుకోవడం జరిగింది. దానిని తమరే ప్రారంభోత్సవం చేశారు. అలాగే ప్రెస్ అకాడమీకి రూ.15కోట్లు మంజూరు చేసుకోవడం జరిగింది. ఆ పనులు కూడా జరుగుతున్నాయి. కొత్తగా ఏర్పడిన 16 జిల్లాల్లో 4 సూట్స్ గల గెస్ట్ హౌసెస్‌ని రూ.50కోట్లతో మంజూరు చేసుకోవడం జరిగింది. వాటి పనులు కూడా జరుగుతున్నాయి.

అధ్యక్షా, గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రోడ్లు, భవనాల శాఖ మొత్తంగా చూసుకుంటే రోడ్ల విషయంలో మంజూరు చేసిన నిధుల విలువ రూ.21,069 కోట్లు. ఇప్పటికే ఖర్చు చేసిన నిధులు రూ.12,405 కోట్లు. అట్లాగే భవనాల విషయంలో రూ.15,030 కోట్లు మంజూరు చేసుకోగా, ఖర్చు చేసిన మొత్తం రూ.598కోట్లు. రోడ్లు, భవనాలు, బ్రిడ్జీలు అన్నీ కలిపి మొత్తంగా మంజూరు చేసుకున్న నిధులు రూ.22,599కోట్లు కాగా, అందులో రూ.13,003కోట్ల నిధులు చెల్లించడం జరిగింది. కొన్ని పనులు పురోగతిలో ఉన్నాయి, కొన్ని పనులు దాదాపు పూర్తవడానికి దగ్గరగా ఉన్నాయి, ఎన్నికల కారణాల వల్ల కొన్ని పనులు ఇంకా ప్రారంభించనే లేదు. ఇప్పటికే ప్రారంభించనటువంటి వాటిని ప్రక్కకు పెట్టి, ప్రారంభించిన వాటిని వెంటనే పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించుకొంది.

రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర రహదారులు 27,521కిలో మీటర్లు ఉండగా, జాతీయ రహదారులు 3,824కిలో మీటర్లు కలిగి ఉన్నాం. మొత్తంగా 31,345కిలోమీటర్ల నెట్‌వర్క్ ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా భవనాల విషయానికి వస్తే - పాతవి కార్యాలయాలు 11.73లక్షలు ఉండగా, రెసిడెన్స్ భవనాలు 18.70లక్షల స్క్వేర్

ఫీట్స్ ఉన్నాయి. కొత్తగా 58 lakhs sft. లను మనం నిర్మించుకుంటున్నాము.

గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు దాదాపు 30lakhs sft. ఉండగా, అది ఇప్పుడు దాదాపు 88 lakh sft. లకు చేరుకుంది. రోడ్ల నెట్‌వర్క్, భవనాలు బాగుండాలని ఇంత పెద్ద కార్యక్రమం తీసుకోవడం జరిగింది. అలాగే జాతీయ రహదారులు చూసుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు 2500 కిలోమీటర్లు ఉండేవి. గౌరవ ముఖ్యమంత్రి గారి నిరంతర పర్యవేక్షణ వలన కేంద్ర మంత్రివర్యులైన శ్రీ నితిన్ గడ్కరీ గారు మనకు సహాయం చేశారు. కొత్తగా 3823 కిలో మీటర్ల జాతీయ రహదారులు కావాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపించగా, అందులో 1366 కిలో మీటర్ల జాతీయ రహదారులకి కేంద్ర ప్రభుత్వం డిక్లేర్ చేయడం జరిగింది, అందులో 1769 కిలోమీటర్లకి in principle agree అయ్యారు కానీ, ఇంకా డిక్లేర్ చేయలేదు. 688 కిలోమీటర్లకు ప్రతిపాదన ఉన్నప్పటికీ ఇంకా in principle agree కాలేదు, డిక్లేర్ చేయలేదు. 3135కిలో మీటర్లు కేంద్ర ప్రభుత్వంచే in principle అంగీకరించినవి. Earlier we had 2511 KMs. Our National average was 3.44 before formation of Telangana i.e., 2525 kms. per 100 Sq. Kilo Meters. 3135 కిలో మీటర్లు కేంద్ర ప్రభుత్వంచే అంగీకరించినవి కాబట్టి, now our average is 3.41 against the National average of 4.0. కొత్తగా ప్రతిపాదనలు పంపించిన 688కిలో మీటర్లకు కేంద్రం గానీ ఒప్పుకుంటే our average would be 5.03 KMs. per 100 Sq.Kilo Metres whereas National Average is 4.0. అప్పుడు కేంద్ర ప్రభుత్వ యావరేజ్ కంటే కూడా మన యావరేజ్ పెరుగుతుంది.

గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవ వల్ల మనం పెద్దఎత్తున జాతీయ రహదారులు సాధించుకోవడం జరిగింది. దానివల్ల మన యావరేజ్, జాతీయ యావరేజ్ కంటే గొప్పగా ఉందని చెప్పుకోవచ్చు. అదే విధంగా నెట్‌వర్క్‌ను కూడా పెంచుకోవడం జరిగిందని తెలియజేస్తూ, ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రతిపక్ష నాయకులు పెండింగ్ బిల్లుల గురించి చెప్పాలని కోరారు. నేను ఇంతకుముందు చెప్పినట్లుగా ఈ ఐదు సంవత్సరాల కాలంలో రోడ్లు, భవనాల శాఖ క్రింద జరిగిన చెల్లింపులు మొత్తంగా చూసుకుంటే రూ.13,003కోట్లు. అదే విధంగా పెండింగ్ బిల్స్ చూసుకుంటే రోడ్లపై రూ.1185కోట్లు, భవనాలపై రూ.98కోట్లు. అంటే పెండింగ్ బిల్స్ దాదాపుగా రూ.1200కోట్ల వరకు ఉంటుంది. We have paid Rs.13,000/- crores in these 5 years. Outstanding dues are less than 10%. గౌరవ సభ్యులు ఇంతకుముందు మాట్లాడుతూ, పెండింగ్ బిల్స్‌పైన అడిగారు కాబట్టి, ఈ వివరణ ఇవ్వడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రజలకు కూడా ఈ విషయాలు తెలియాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల కాలంలో రోడ్లు, భవనాల నిర్మాణాలకి రూ.13,003కోట్లు గుత్తేదారులకు చెల్లించింది, కేవలం రూ.1200కోట్లు ఇంకా చెల్లించాల్సి ఉంది. ఇంకా పనులు కూడా జరుగుతున్నాయి. ఇంకా 10శాతానికి తక్కువగానే గుత్తేదారులకు చెల్లింపులు చేయాల్సి ఉంది.

ఈ ఆర్థిక మాంద్యం ఇలానే కొనసాగితే ఇప్పటికీ ప్రారంభించకుండా ఉన్న పనులను అలాగే ఉంచి, ప్రారంభించబడినవి ఏవైతే ఉన్నాయో వాటిని మాత్రం పూర్తి చేసుకుంటామని తెలియజేస్తున్నాను. ఆర్థిక మాంద్యం వల్ల బడ్జెట్‌లో నిధులు ఎక్కువగా కేటాయించలేకపోయినా, ప్రస్తుతం ఈ బడ్జెట్‌లో ప్లాన్, నాన్‌ప్లాన్ అన్నీ కలిపి రూ.1376కోట్లు కేటాయించుకోవడం జరిగింది. దీంట్లో రోడ్ల పనుల కొరకు దాదాపు రూ.220కోట్లు, అట్లాగే రూ.277కోట్లు ఇప్పటికే ఉన్నాయి. ఇది కాకుండా Rs.1000/- crores loan is in disbursement stage. అట్లాగే ఇంకో రూ.1,000కోట్ల లోన్‌కి వెళ్తున్నాము. ఇట్లా అన్నింటిని కలిపి రూ.2,500కోట్లు సమీకరించుకొని ప్రారంభించబడిన పనులు పూర్తి కావడానికి దగ్గరలో ఉన్నటువంటి వాటిని ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేసుకొని మిగతా పనులను, స్టేజ్‌వైజ్‌గా వచ్చే ఆర్థిక సంవత్సరానికి తీసుకునేవిధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

4.20 మ. కాబట్టి అన్ని విషయాలు కూడా సభ ముందు ఉంచడం జరిగింది. కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకుని, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖకు ప్రతిపాదించిన బడ్జెట్‌ని ఆమోదించవలసిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చాలా బాగా వివరణ ఇచ్చారు. రోడ్ నెట్‌వర్క్ అనేది మన ప్రగతికి సూచిక. చాలా ముఖ్యమైన అంశం. కేసీఆర్‌గారు ఈ మండలం, ఆ మండలం అని కాకుండా, అనేకమైన రోడ్లను డబుల్ లేన్ రోడ్లుగా విస్తరించడానికి ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవం. గత ఐదు సంవత్సరాల్లో జరిగిన చెల్లింపుల గురించి నేను మాట్లాడుతున్నాను. పనులు చేశారు, చెల్లింపులు కూడా జరిగాయి. కాని ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. మా మునుగోడు నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యే కాకముందు కొన్ని పనులకు టెండర్లు పిలిచారు, అగ్రిమెంట్లు కూడా జరిగాయి. మునుగోడు మరియు చందూరు మండలంలో రెండున్నర కోట్లు. ఈ రోజు వరకు కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టమని అడిగితే ఏమంటున్నాడంటే చేసిన పనులకే చెల్లింపులు దిక్కులేదు, నేను ఎందుకు మొదలుపెట్టాలని అంటున్నాడు. వర్షాకాలంలో నీళ్లొచ్చి, ఇళ్లలోకి నీళ్లు వస్తుంటే, కాంట్రాక్టర్‌ని అడిగితే, అగ్రిమెంటు జరిగి పది నెలలవుతున్నా, పనులు మొదలుపెట్టడం లేదు. అంటే రాష్ట్రంలో రోడ్డు కాంట్రాక్టర్ల పరిస్థితి ఏ విధంగా ఉన్నదంటే కొత్త టెండర్లు పిలిచినా పాల్గొనే పరిస్థితి ఈ తెలంగాణ రాష్ట్రంలో లేదు అన్న మాట వాస్తవం. ఈ విషయం తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకుపోతున్నాను. ప్రస్తుతం ఎమర్జెన్సీ పనులకు టెండరు పిలిచినా సరే టెండరు వేసే నాథుడు కూడా ఈ తెలంగాణ ప్రభుత్వంలో లేడు. ఈ ప్రభుత్వం ప్రాపర్ ప్లానింగ్ లేకుండా, విశ్వసనీయత కోల్పోయింది. కాంట్రాక్టర్లను మీ చుట్టూ ఎందుకు తిప్పుకుంటున్నారు? దీని వల్ల మొత్తం వ్యవస్థ మీద నమ్మకం పోతుంది. ప్రతి డిపార్టుమెంటులో కూడా ప్రభుత్వం మీద నమ్మకం పోతున్నది.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రాజగోపాల్‌రెడ్డిగారు నేను చెప్పిన విషయాన్ని ఆ విధంగా అర్థం చేసుకుని ఉంటే, నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. నేను కూడా వ్యాపారవేత్తనే. నేను కాంట్రాక్టర్లని చిన్న చూపు చూసే ప్రసక్తే ఉండదు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. తెలంగాణ రాష్ట్రంలో ఆర్ అండ్ బి శాఖలో కాంట్రాక్టర్ల బకాయిలు కేవలం రూ.1,200 కోట్లు మాత్రమే. రూ.13,000 వేల కోట్లు చెల్లింపులు జరిగాయి. రూ.1,200 కోట్ల చెల్లింపులు మాత్రమే ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. అతి త్వరలోనే ఆ బిల్లులు కూడా చెల్లిస్తాము. ఆన్‌గోయింగ్ పనులను ఈ ఆర్థిక సంవత్సరంలో చేపడతాము. మా రాజగోపాల్‌రెడ్డిగారికి ఎటువంటి ఇబ్బంది అక్కరలేదు. వారు బాధపడనక్కరలేదు. కాంట్రాక్టర్ల తరఫున వారు వకాల్తా పుచ్చుకోవలసిన అవసరం లేదు. పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించే పూర్తి బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తమరి ద్వారా సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

MR.SPEAKER:- I request Minister for Energy to give reply for the Demands for Grants relating to Energy.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి (సూర్యాపేట):- అధ్యక్షా, మా పద్దుపైన గౌరవ సభ్యులు శ్రీ కౌసర్ మొహియుద్దీన్‌గారు, నన్నపనేని నరేందర్‌గారు, శ్రీ రాజగోపాల్‌రెడ్డిగారు, శ్రీమతి పద్మా దేవేందర్‌రెడ్డిగారు, శ్రీ బాల్కసుమన్ గారు చర్చలో పాల్గొని, వివిధ అంశాలను ప్రస్తావించారు. విద్యుత్తు శాఖ విషయానికి వస్తే, ఈరోజు తెలంగాణ ప్రజల విద్యుత్తు తలసరి వినియోగం 1727 కిలోవాట్లు. అతి ఎక్కువగా విద్యుత్తు తలసరి వినియోగం ఉన్న రాష్ట్రాల్లో భారతదేశంలోని అతికొద్ది రాష్ట్రాల్లో మనం ఒకరం ఇప్పుడు. తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికి ఈ తలసరి వినియోగం 1356 కిలోవాట్లు. అంటే దాదాపుగా 400 కిలోవాట్ల తలసరి వినియోగం తెలంగాణ రాష్ట్రంలో పెరిగింది. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 16,207 మెగావాట్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి 7,778 మెగావాట్లు. అంటే ఈ ఐదేళ్లలో 8,429 మెగావాట్ల అదనపు విద్యుత్తు స్థాపిత సామర్థ్యాన్ని తెలంగాణ రాష్ట్రం సమకూర్చుకున్నది. అంతకుముందు అరవై సంవత్సరాల అద్భుతమైన ఏలుబడిలో 7,778 అయితే, ఈ ఐదేళ్ల కాలంలోనే 8,429 మెగావాట్ల అదనపు విద్యుత్తు సామర్థ్యాన్ని మనం సమకూర్చుకున్నాము.

ఈ రోజు 24.09 లక్షల రైతాంగానికి, 9 వేల మోటర్లకి ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్తును భారతదేశంలో అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికి సంప్రదాయేతర ఇంధన వనరులు అంటే సోలార్, విండ్ కావచ్చు, ఇతర ఇంధన వనరులు కావచ్చు, అంతా కలిపి 74 మెగావాట్లు. కేవలం ఈ ఐదేళ్ల కాలంలో దాని సంఖ్య 3,899 మెగావాట్లకు చేరుకుంది. తెలంగాణ రాష్ట్రం ఇంకొక అద్భుతాన్ని కూడా సృష్టించింది.

800 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టును కేవలం 48 నెలల కాలంలోనే నిర్మించిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ. ఇదొక చరిత్ర. రికార్డు సమయంలో పూర్తిచేసుకుని, ప్రారంభించి, ఉత్పత్తిని కూడా మొదలుపెట్టుకున్న ఏకైక విద్యుత్తు ప్రాజెక్టు మనది. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇదొక రికార్డు. కేవలం 48 నెలల కాలంలోనే ఒక ప్రాజెక్టు ప్రారంభించబడి, పూర్తిచేసుకుని, ప్రజలకు సేవలందిస్తున్న ప్రాజెక్టు ఇది.

భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 23 వేల మంది తాత్కాలిక మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సంవత్సరాల తరబడి వారు అనుభవిస్తున్న వేదనను అర్థం చేసుకుని, వారిని శాశ్వతమైన ఉద్యోగులుగా గుర్తించి, వారికి ప్రత్యక్షంగా జీతాలు చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమే.

4.30 మ. అధ్యక్షా, దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం 5సంవత్సరాల కాలంలోనే దాదాపు రూ.30వేల కోట్లు ఖర్చు చేసి ట్రాన్స్‌మిషన్ లైన్లు, సబ్ స్టేషన్లు పూర్తి చేసుకుని అన్ని రంగాల వినియోగదారులకు 24గంటల నాణ్యమైన విద్యుత్తును అందించే ఏకైక రాష్ట్రంగా భారతదేశ చిత్ర పటంలో తెలంగాణ రాష్ట్రం నిలబడింది.

గౌరవ కాంగ్రెస్ సభ్యులు నిజాలు విని తట్టుకోలేక సభ నుండి బయటకు వెళ్లిపోయినట్టు ఉన్నారు. 5 సంవత్సరాలకు ముందు తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా ఉండేదో ఒకసారి మిత్రులకు గుర్తు చేయాలని అనుకున్నాను. 02.06.2014 సంవత్సరం కన్నా ముందు ఈ రాష్ట్రంలో విద్యుత్తు కోతలు, సబ్ స్టేషన్లను ఆక్రమించే రైతులు, ఇందిరా పార్కు వద్ద పారిశ్రామికవేత్తల ధర్నాలు, రోజుల తరబడి, వారాల తరబడి విద్యుత్తు లేక చీకట్లో మగ్గుతున్న గ్రామాలు, ప్రజలకు మరియు పశువులకు కూడా మంచినీళ్లు లేని పరిస్థితులను తలచుకుంటేనే, మనమేనా ఆరోజు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది అని అనుకునే పరిస్థితి ఉంది. కేవలం 5 సంవత్సరాల్లో ఇదంతా ఎట్లా సాధ్యమైంది? ఈనాటికి 5సంవత్సరాలు పూర్తి అయ్యింది. కాబట్టి, నేను 5సంవత్సరాల సమయం అని చెబుతున్నాను. 5సంవత్సరాల సమయం కూడా తీసుకోలేదు.

కేవలం 6నెలల కాలంలోనే ఒక్క వ్యవసాయ రంగానికి తప్ప మిగతా అన్ని రంగాలకు చెందిన వినియోగదారులకు 24గంటల నాణ్యమైన విద్యుతును అందించే స్థాయికి చేరుకోవడం అనేది కేవలం మన ముఖ్యమంత్రిగారి దార్శనికత అనడానికి ఎవరికీ ఎటువంటి సందేహం లేదు. అప్పటికే విద్యుత్తు రంగంపై పూర్తి అవగాహన ఉన్న ముఖ్యమంత్రిగారు, ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తీసుకున్న మొదటి చర్య ఏమంటే, జెన్‌కో మరియు ట్రాన్స్‌కో సంస్థలకు సిఎమ్‌డిగా ప్రభాకర్‌రెడ్డి గారిని నియమించారు. విద్యుత్తు విషయంలో ముఖ్యమంత్రిగారికి ఉన్న తపన, అవగాహన ఏమిటో తెలుసుకోడానికి ఆ ఒక్క విషయం చాలు. ఏ చర్యలు తీసుకోవడం ద్వారా ఈ రాష్ట్రంలోని విద్యుత్తు వ్యవస్థను మెరుగుపరచవచ్చు అని ఆలోచించి పనులు చేపట్టారు.

చాలా మంది మిత్రులు గమ్మత్తుగా మాట్లాడుతున్నారు. తెలిసీ తెలియక మాట్లాడుతున్నారో, కావాలని మాట్లాడుతున్నారో తెలియడంలేదు. ప్రభుత్వంపై బురద జల్లడమే మా పని, తుడుచుకునే ఖర్మ ప్రభుత్వానిది అన్న క్రమంలో కొంత మంది మాట్లాడుతున్నారు. ప్రత్యేకించి ఈర్ష్యాద్వేషాలతో మాట్లాడుతున్నారు. విద్యుత్తు రంగం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై, గౌరవ ముఖ్యమంత్రిగారిపై గౌరవాన్ని పెంచిందనే విషయం ప్రజలందరికీ తెలుసు. విద్యుత్తు విషయంలో ఎన్నికల ముందే ముఖ్యమంత్రిగారు ప్రజలకు స్పష్టంగా అప్పీల్ చేశారు. 2014 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో దేశంలోని ఏ నాయకుడు చెప్పని ఒక నెగెటివ్ అంశాన్ని కూడా ప్రస్తావించి, తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం, ఈ ఎన్నికల్లోనే నేను ముందుకు వస్తున్నాను. మీరు నాకు అధికారం ఇచ్చిన తెల్లవారే విద్యుత్తును తెమ్మంటే నేను తేలేను. ఒక సంవత్సరం సమయం ఇవ్వండి తప్పకుండా విద్యుత్తును సరి చేస్తాను. మూడేండ్లు నిండే నాటికి కడుపు నిండా విద్యుత్తును ఇస్తానని ఎన్నికల సమయంలో చెప్పిన ఏకైక నాయకుడు కేసీఆర్‌గారు.

ప్రజలు కేసీఆర్‌గారి మాటలను మన్నించారు. ఈ రాష్ట్రంలోని ప్రజలకు ఏమి కావాలో అన్ని విషయాలు తెలిసిన నాయకుడిగా కుండబద్దలు కొట్టినట్టుగా ధైర్యంగా చెప్పిన నాయకుడు కేసీఆరే కావాలని చెప్పి వారికి తిరిగి అధికారం కట్టబెట్టారు. అయినప్పటికీ సంవత్సరం సమయం తీసుకోకుండా కేవలం ఆరు నెలల్లోనే పారిశ్రామిక రంగాన్ని గాడిలో పెట్టడానికి, విశ్వాసం కలిగించడానికి 24గంటల నాణ్యమైన విద్యుత్తును

గృహ వినియోగానికి, వ్యాపార వాణిజ్య రంగాలకు అందించే కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనుకున్న విధంగానే, రైతాంగానికి మొదటి సంవత్సరం 7గంటల నాణ్యమైన విద్యుత్తు, రెండు సంవత్సరాలు నిండే సమయానికి 9గంటల విద్యుత్తును, మూడేండ్లు నిండే నాటికి 24గంటల ఉచిత విద్యుత్తును చెప్పినదానికన్నా ఎక్కువగానే రాష్ట్ర రైతాంగానికి అందించి ఈ దేశంలో పరిపాలనకు ఒక కొత్త నిర్వచనాన్ని ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. ఈరోజు ప్రతిపక్షాలకు అదే కంటగింపు అయ్యింది.

బయట ప్రజల్లో అనుమానాలు రేకెత్తించే పద్ధతుల్లో కొంతమంది మాట్లాడుతున్నారని గౌరవ సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డిగారు తెలిపారు. ఆ అంశాలపై వారికి కూడా సందేహం వచ్చిందని అన్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సంబంధించి గౌరవ సభ్యులకే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా ఉన్న ప్రతీ ఒక్కరికీ తెలుసు. తెలంగాణ రాష్ట్రం విడిపోతే చీకటి అయిపోతుందని, తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్తే రాదు. కాబట్టి, మీరు విడిపోవద్దని ఆనాటి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి కామెంట్లు చేస్తూ, ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేసినప్పుడు, ఉద్యమ నాయకుడిగా 24గంటల సమయం తిరగకముందే అదే స్థాయిలో పత్రికా సమావేశం నిర్వహించి, తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్తు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ విద్యుత్తు లేక కాదు, విద్యుత్తును ఇచ్చే వాళ్లకు చిత్తశుద్ధి లేకపోవడం వలన తెలంగాణ రాష్ట్రం చీకట్లో ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, బొగ్గు ఉన్నాయి. ఇక్కడే విద్యుదుత్పత్తి చేసుకుందామని చెప్పారు. కావాలంటే పక్కనే ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది. అక్కడి నుండి వెంటనే తీసుకునే అవకాశం ఉందని ఉద్యమ నాయకుడిగానే కేసీఆర్‌గారు చెప్పిన అంశాన్ని గుర్తు చేస్తున్నాను.

ఛత్తీస్‌గఢ్ నుండి తీసుకుంటున్న విద్యుత్తు ధర ఎంత, అది పారదర్శకంగానే తీసుకున్నామా, "మార్వా" ప్లాంట్ ఎవరిది, దానికి బొగ్గు ఎవరు సప్లై చేస్తున్నారు అనే ప్రశ్నలను గౌరవ సభ్యులు లేవనెత్తారు.

4.40 మ. దానికి బొగ్గు ఎవరు సప్లై చేస్తున్నారు? కొంత మంది ఏదో ఒక అనుమానాన్ని ప్రజల్లో సృష్టించాలన్న ప్రయత్నం చేశారు. గత ప్రభుత్వంలో విద్యుత్తుశాఖ మంత్రిగా నేను అనేకసార్లు గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాను. మళ్లీ ఒకసారి చెబుతున్నాము. చత్తీస్‌ఘడ్ విద్యుత్తు ప్లాంటు పూర్తిగా ప్రభుత్వ విద్యుత్తు సంస్థకు సంబంధించినది. రాష్ట్రంలో జెన్‌కో ఏ విధంగా ఉన్నదో అక్కడ కూడా ప్రభుత్వ విద్యుత్తుశాఖకు సంబంధించిన ప్లాంటు ఉన్నది. దానికి కోల్ ఇండియా నుంచి బొగ్గు సప్లై చేస్తున్నారు. అక్కడ నుంచి రూ.3.90పైసలు మాత్రమే మనం వాళ్లకు చెల్లిస్తున్నది. వివిధ విద్యుత్తు సంస్థలు చెల్లిస్తున్న యావరేజ్ రూ.4.46 పైసలు అయితే, చత్తీస్‌ఘడ్‌లో మనం కొంటున్న విద్యుత్తుకు మనం చెల్లిస్తున్నది రూ.3.90పైసలు, ట్రాన్స్‌మిషన్ కోసం రూ.0.45పైసలు చెల్లిస్తున్నాము. మొత్తం కలిపి రూ.4.35పైసలు మాత్రమే మనం ఆ విద్యుత్తుకు చెల్లిస్తున్నాము. చాలా తక్కువ ధరకు విద్యుత్తు వస్తుందనే విషయాన్ని సభ ద్వారా గౌరవ సభ్యులకు, ప్రజలకు తెలియజేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి మనం విద్యుత్తు ఏమైనా కొంటున్నామా, అందులో ఏమి జరిగిందనే విషయాన్ని తెలియజేయాలని గౌరవ సభ్యులు సందేహాలు లేవనెత్తారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్తుకు సంబంధించి పది సంవత్సరాల వరకు ఏ రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉన్నా, మొట్టమొదటగా పక్క రాష్ట్రం వారికి ఇవ్వాలి, ఆ ప్లాంటుకు ఎంత ఖర్చు అవుతుందో ఇఆర్‌సి నిర్ణయించిన రేటు ప్రకారం ఇవ్వాలని చట్టంలో ఉన్నది. దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు విద్యుత్తు మిగులుగా ఉన్నదని, తెలంగాణ రాష్ట్రానికి అవసరం ఉన్నదని చెప్పి తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ కమర్షియల్ కో ఆర్డీనేషన్ వారు ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీర్‌కు మార్చి 16, 2016 సంవత్సరం నాడు ఉత్తరం రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయానికి స్పందించకపోగా వాళ్లు ముందుకు రాలేదని మనం ఓపెన్ ఆఫర్‌లో పిలిచినప్పుడు ఆ బిడ్‌లో పాల్గొని రూ.5.35లకు కోట్ చేశారు. అదే బిడ్‌లో తెలంగాణ రాష్ట్రానికి అతి తక్కువ టెండర్ ఎల్.1గా వచ్చిన వారు రూ.4.62లను కోట్ చేశారు. ఆ తర్వాత మళ్లీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీర్‌కు లెటర్ రాసి మీరు చట్ట ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సిన విద్యుత్తును ఇవ్వడానికి ముందుకు రావడం లేదు మీరు బిడ్‌లో పాల్గొంటున్నారు, అందులో ఎల్.1వచ్చిన వాళ్లు రూ.4.62 పైసలకు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఇప్పటికీ మీకు మళ్లీ ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

రూ.4.62పైసలకు మీరు ఇవ్వండి మేము తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పి లెటర్ రాయడం జరిగింది. ఆ ఉత్తరానికి కూడా వాళ్లు స్పందించలేదు. ఇది జరిగిన వాస్తవం.

ఎన్‌టిపిసి నుంచి తక్కువ ధరకు వాళ్లు ఇస్తున్నా మీరు తీసుకోలేదని కొంత మంది మాట్లాడుతున్నారు. దానిపైన వాస్తవాలు ఏమిటని సభ్యులు అడగడం జరిగింది. ఎన్‌టిపిసి రాష్ట్రానికి ఎప్పుడూ రూ.4.50పైసలకు ఆఫర్ చేయలేదు. రూ.4.61ల నుండి రూ.5.19లపైసలు మధ్యన 400మెగావాట్లు ఇస్తున్నారు. ఇది వాస్తవం. మరో విషయాన్ని నేను గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొనివస్తాను. ఎన్‌టిపిసి తక్కువ ధరకు ఇస్తున్నా మనం తీసుకోలేదని కొంత మంది దుష్ప్రచారాలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్‌టిపిసి మనకు ఇచ్చిన విద్యుత్తుకు ఇప్పటి వరకు కొండంగల్ నుంచి ఇస్తున్న విద్యుత్తుకు రూ.10లపైన పే చేశాము. జడ్చెర్ల నుంచి ఇస్తున్న విద్యుత్తుకు రూ.6.80పైసలు పైన పే చేస్తున్నాము. ఈ విధంగా ఎన్‌టిపిసి మనకు ఈ ధరలకు ఇచ్చింది. రాష్ట్ర యావరేజ్ రూ.4.60పైసలు ఉంటే ఎన్‌టిపిసి ఈ ధరలకు ఇస్తున్నది. వాస్తవాలు ఈ విధంగా ఉంటే బయట ఎవరి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. విద్యుత్తు పైన తెలంగాణ ప్రజలకు విశ్వాసం వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పింది ఏదైనా చేయగలరు, అనుకున్నది సాధిస్తారనే విషయం ఈ విద్యుత్తు ఇవ్వడం వల్ల నిరూపితమైనది. ఆ విశ్వాసాన్ని ఏదో రకంగా చెడగొట్టాలన్న దురుద్దేశంతో కొంత మంది దుర్మార్గమైన ప్రచారాలు చేస్తున్నారు. ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పమని గౌరవ సభ్యులు కోరినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు కౌసర్ మెయినుద్దీన్‌గారు ఓల్డ్‌సిటీలో సమస్యలున్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాత నగరంలో విద్యుత్తు పంపిణీ వ్యవస్థను సరిచేయడానికి దాదాపు రూ.265కోట్లు ఖర్చు పెట్టి, 32/11 కె.విసబ్‌స్టేషన్లను పూర్తి చేశాము. రెండు సబ్‌స్టేషన్లకు సంబంధించిన వర్క్స్ ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. త్వరలోనే పనులు పూర్తి అయి సేవలు అందిస్తాయి. మూడు చోట్ల స్థలానికి సంబంధించిన సమస్యలు రావడం వల్ల పనులు ఆగి ఉన్నాయి. 54 అడిషనల్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఫిట్ చేశాము. 16 పిటిఆర్‌లను ఎన్‌హ్యాన్స్ చేశాము. 2386 అడిషనల్ డిటిఆర్స్‌లను కొత్తగా ఫిట్ చేశాము. 63కిలోమీటర్ల వరకు అండర్ గ్రౌండ్ కేబుల్‌ను అమర్చుకోవడం జరిగింది.

ట్రాన్స్‌కో ద్వారా 5 ఇహెచ్‌సి సబ్‌స్టేషన్లు నిర్మాణం చేశాము. గతంలో ఉన్న 7ఇహెచ్‌సి సబ్‌స్టేషన్లు కలిపి మొత్తం 12 ఇహెచ్‌సి సబ్‌స్టేషన్లు ఉన్నాయి. దాదాపు రూ.429కోట్లు ట్రాన్స్‌కో ద్వారా ఖర్చు పెట్టి ట్రాన్స్‌మిషన్ ఏర్పాట్లు, సబ్‌స్టేషన్లు ఏర్పాటు, కొత్తగా 133/11 సబ్‌స్టేషన్లు కావచ్చు, 220 కె.వి. సబ్ స్టేషన్ జె.ఎస్. సబ్‌స్టేషన్‌ను చంచల్ గూడ వద్ద నిర్మాణం చేస్తున్నాము. డిసెంబర్ వరకు పూర్తి అవుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పేట్లబుర్జుకు సంబంధించి కోర్టుకు వెళ్లి వాళ్లు స్టే తీసుకున్నందున పని ఆగిపోయింది. వీలైనంత త్వరగా స్టే వెకేట్ చేయించడానికి కావాల్సిన పద్ధతుల్లో అన్ని అనుమతులను తీసుకుని సబ్మిట్ చేయడం జరిగింది. త్వరలోనే స్టే వెకేట్ అవుతుందన్న విశ్వాసం ఉంది, వెకేట్ అయితే వెంటనే పనులు ప్రారంభిస్తాము. ఎక్కడ కూడా లో ఓల్టేజ్ సమస్య రాకుండా చూస్తాము.

ఎప్పటికప్పుడు గౌరవ శాసనసభ్యులు మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లినప్పుడు వారు వెంటనే తగు చర్యల కోసం సూచనలు చేస్తున్నారు. ప్రధానంగా సిఎమ్‌డిగారు కూడా ఆ అంశాలపైన దృష్టి పెట్టి ఎక్కడా చిన్న సమస్య రాకుండా పని చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత విద్యుత్తు రంగంలో భారతదేశంలోనే అగ్రగామిగా నిలచిన తెలంగాణ రాష్ట్రవిద్యుత్తు సంస్థలను సభ్యులందరూ అభినందించాలని తెలంగాణ రాష్ట్రంలోపోల్చుకుంటే దేశంలో ఏ రాష్ట్రప్రగతి 25శాతం కూడా లేదని సగర్వంగా చెబుతున్నాను. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు ఎక్కడైనా సరే ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రప్రగతితో పోలిస్తే ఏ రాష్ట్రంలో 25శాతం ప్రగతి లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు కోతలు ప్రతిపాదించారు వాటిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

4.50 సా. మన రాష్ట్ర విద్యుత్తు విషయంలో ప్రజలకు ఉన్న అపోహలను, అనుమానాలను తొలగిస్తూ, రికార్డ్ సమయంలోనే విద్యుత్తు ఉత్పాదనను పెంచడం జరిగింది. ఈ విధంగా నాణ్యమైన విద్యుత్తును ప్రతి వినియోగదారునికి ఇంటింటికి సరఫరా చేస్తున్నాం. వ్యవసాయంపైన రైతాంగానికి

J-132-19

విశ్వాసం ఏర్పడే విధంగా నిరంతరాయంగా విద్యుత్తును అందించిన విద్యుత్తు శాఖలోని క్రింది స్థాయి ఆపరేటర్ల నుండి సిఎండి వరకు సభ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ పద్దును కోతలు లేకుండా ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER:- I request the Minister for Finance on behalf of Chief Minister to give reply to the discussion on Demands for Grants pertaining to Major, Medium and Minor Irrigation.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట):– అధ్యక్షా, సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్కరు కూడా లేరు. ప్రశ్నలైతే అడిగారు కానీ, సమాధానం వినే ఓపిక వారికి లేనట్లు కనబడుతోంది. దీనిని బట్టి, సభ పట్ల గాని, సభా మర్యాదలను ఏ రకంగా కాంగ్రెస్ పార్టీ పాటిస్తుందో ఈరోజు మనం చూస్తున్నాం అధ్యక్షా. వారు మాట్లాడినప్పుడు మీరు మైక్ ఇస్తే, నోటికి వచ్చినట్లు ప్రభుత్వం మీద కామెంట్స్ చేశారు, నోటికి వచ్చినట్లు మాట్లాడారు. కానీ సమాధానం చెబితే కూడా వినే ఓపిక లేదు. ఇది ఎంత మేరకు కరెక్ట్? తమరి సమక్షంలో జరిగిన బిఏసి సమావేశంలో, మాకు మాట్లాడటానికి సమయం సరిపోదు, సభ కాలాన్ని పెంచండి, ఇంకా ఎక్కువ రోజులు సమావేశాలు నిర్వహించాలని వారు అన్నారు.

ఈరోజు గౌరవ మంత్రులు, శాసన సభ్యులందరూ ఉన్నారు. ఎవరైతే సభా సమయం సరిపోదు, పెంచాలని అన్నారో వాళ్లు మాత్రం ఒక్కరు సభలో లేరు. వాళ్ల పరిస్థితి చూడండి, ఎంత బాధ్యతారహితంగా ఉన్నారు అనే విషయాన్ని దయచేసి గమనించాలని, మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మేము చాలా సంవత్సరాలుగా ఈ సభలో చూశాం. వాళ్లకు ఏదైనా పని ఉంటే, ఇద్దరినో లేక ముగ్గురినో సభలో ఉంచి బయటికి వెళతారు తప్ప, మొత్తం పక్షమే బయటికి వెళ్లినా పరిస్థితి ఇప్పుడే చూస్తున్నాం.

గౌరవ సభ్యులు నీటిపారుదల అంశం మీద కొన్ని విషయాలను మాట్లాడారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ప్రసంగం ప్రారంభంలోనే ఈ బడ్జెట్ చూస్తుంటే నాకు నిరుత్సాహం కలుగుతుందని అన్నారు. బహుశా! ఆయనకు నిరుత్సాహం కలగడం కొంత సబబుగానే ఉంది. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఏమనుకున్నారంటే, ఆర్థికమాంద్యం వచ్చింది కాబట్టి, ఈ ప్రభుత్వం అనుకున్న కార్యక్రమాలు చేయలేదని, నిధుల కేటాయింపులో ఏమైనా కోతలు విధిస్తారనో, రూ.2016/-ల పెన్షన్ ఇవ్వలేరనో, లేకపోతే కళ్యాణలక్ష్మీ పథకం పనులు ఆగిపోతాయనో, రైతుబంధు పథకం అనుకున్న ప్రకారంగా ఎకరానికి రూ.5,000/-లు ఇవ్వలేరనో, రుణమాఫీ చేయలేరనో అనుకున్నారు. కానీ ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, సంక్షేమ ప్రభుత్వమని మన ముఖ్యమంత్రి కేసిఆర్ గారు పూర్తి స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు జరిపిన తరువాత వాళ్లకు నిరుత్సాహం తప్ప, ఏమి మిగులుతుంది? కాంగ్రెస్ పార్టీకి నీరస పడటం తప్ప ఇక మిగిలేదేమి లేదు అధ్యక్షా. ఎందుకంటే, మీరే చూశారు.

ముఖ్యమంత్రి గారు బడ్జెట్‌లో ఇంకా ఏదైనా తగ్గించుకుంటాం గాని, పేద ప్రజల సంక్షేమం విషయంలో వెనకడుగు వేసేది లేదని స్పష్టంగా చెప్పారు. రైతుబంధు కోసం ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంగా రూ.12,000 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. అదేవిధంగా పెన్షన్స్ కోసం రూ.10,000 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించి, ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారంగా రూ.2,016/-ల పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వం ఇది. రుణమాఫీ కూడా చేయలేరని వాళ్లు కలలు కన్నారు. కానీ బడ్జెట్‌లో రూ.6,000 కోట్లు రుణమాఫీ కోసం కేటాయించిన తరువాత పాపం వాళ్లకు ఏదీ పాలుపోవడం లేదు. ప్రభుత్వం ఇంత బాగా పనిచేస్తుంటే, వారు అనవసరమైన మాటలు మాట్లాడారు. వారు ఉంటే బాగుండేది. ఉంటే, కొన్ని వాస్తవాలు మీ ద్వారా వారికి, యావత్తు తెలంగాణ ప్రజానీకం ముందు చెప్పాలనుకున్నాం అధ్యక్షా.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గారి నాయకత్వంలో ప్రాజెక్టులంటే దశాబ్దాలు కాదు, కొన్ని నెలల్లో, కొన్ని సంవత్సరాల్లో చేయవచ్చని ఒక దశ, దిశను ఇచ్చిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. ఈనాడు దేశానికే ఒక కొత్త మోడల్‌ని తెలంగాణ ప్రభుత్వం అందించింది. ఎందుకంటే, చరిత్ర గురించి మనకు తెలుసు. గతంలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టును 40 సంవత్సరాలు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టును 38 సంవత్సరాలు, జూరాల ప్రాజెక్టును 28 సంవత్సరాలు కట్టారు. ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తరువాత ఒక భక్తరామదాసు ప్రాజెక్టును 9 నెలల్లో పూర్తి చేసి, చరిత్రను తిరగరాసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును 9 నెలల్లోనే పూర్తి చేసి, రైతాంగానికి నీళ్లు ఇచ్చిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. కాళేశ్వరం లాంటి ఒక మెగా ప్రాజెక్టును ఉదృతమైనటువంటి గోదావరి నది మీద మూడు బ్యారేజిలు, మూడు పంపు హౌజ్‌లను మూడున్నర సంవత్సరాలలోనే పూర్తి చేసి, చరిత్రను టిఆర్ఎస్ ప్రభుత్వం తిరగరాసింది. యావత్తు దేశమంతా ముక్కు మీద వేలు వేసుకుని, అరె! ప్రాజెక్టులు ఇట్లా కట్టొచ్చా అని మనల్ని చూసి నేర్చుకుంటున్నది.

సెంట్రల్ వాటర్ కమీషన్ ఛైర్మన్ మసూద్ హుసేన్ గారు కాళేశ్వరం ప్రాజెక్టు పనులను చూడటానికి వచ్చి, ఆయన ఆశ్చర్యపోయి దేశం మొత్తానికి మేము అథారిటీ అని సెంట్రల్ వాటర్ కమీషన్ సభ్యులు అనుకుంటారని ఆయన మీడియా ముందు చెప్పారు. దేశానికి మొత్తం నేర్పించే వాళ్లం మేమైతే, సిడబ్ల్యుసి ఛైర్మన్‌గా నేనే మీ దగ్గర నేర్చుకొని వెళుతున్నానని అన్నారు. ఆనాడు నేను నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నాను. చివరి రోజు మర్యాద పూర్వకంగా వారిని కలిస్తే, మంత్రిగారు మీతో ఒక విన్నపం అన్నారు. క్యా బతాయియే సాబ్ అంటే,

میں نے پوچھا کہ کیا بتایئے صاحب؟ تو انہوں نے کہا کہ ہمارے ملک میں جتنے بھی CWC Engineers ہیں، ان کو ہم آپ کے پاس بھیجیں گے۔ وہ تین یا چار مرحلوں میں آپ کے پاس آئیں گے۔ انہوں نے پوچھا کہ کیا آپ لوگ ہمارے انجینئرس کو کالیشورم پراجیکٹ دکھائیں گے؟

ఇది నిజంగా ఎంత గర్వమో చెప్పండి. దేశానికి డైరెక్షన్స్ ఇచ్చే సిడబ్ల్యుసి ఇంజనీర్లు నాలుగు దఫాలుగా తెలంగాణకు వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టును చూసి, నేర్చుకొని అభినందించి వెళ్లారంటే, ఈ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం ఇంతకంటే ఏమి కావాలని, నేను తమరి ద్వారా వారిని అడుగుతున్నాను.

ఇలా ఒక్కటి కాదు అధ్యక్షా. ఖమ్మం జిల్లాలో మనం పూర్తి చేసుకున్న భక్తరామదాసు ప్రాజెక్టు విషయంలో ఆనాడు ఏళ్ల తరబడి ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్-2లో కాలువలు త్రవ్వితే తుమ్మచెట్లు మొలిచాయి. ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలేదు. ముఖ్యమంత్రి గారు ఖమ్మం జిల్లాకు వెళ్లినప్పుడు, అక్కడ శాసన సభ్యులు ఆ ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. వారి ఆదేశాల మేరకు 9 నెలల్లో భక్త రామదాసు ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. ఖమ్మం జిల్లా ప్రజలు పతి సంవత్సరం బ్రహ్మాండంగా రెండు పంటలు పండిస్తున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్ ఉన్న ఆయకట్టును కోల్పోయింది. 87,500 ఎకరాలకు నీళ్లు రావలసిన ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్, కాంగ్రెస్, తెలుగుదేశం పరిపాలనలో 20,000, 30,000 ఎకరాలకు పడిపోయింది. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ గారు ఆర్‌డిఎస్ ప్రాంతంలో పాదయాత్ర చేసి, అక్కడ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, తిరిగి ముఖ్యమంత్రి అయిన వెంటనే తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్‌ను శాంక్షన్ చేసి, 9 నెలల కాలంలో పూర్తి చేయడం జరిగింది. ఈ సంవత్సరం 60,000 ఎకరాలకు ఆర్‌డిఎస్ కింద నీళ్లు ఇచ్చి, తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకురావడం జరిగింది.

ఆనాడు మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. చంద్రబాబు నాయుడు గారు శంకుస్థాపన చేస్తే, వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు మొక్కలు నాటారు. తిరిగి రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత చంద్రబాబునాయుడు గారు వెళ్లి మొక్కలు నాటారు. చివరికి ఆ ప్రాజెక్టుల పేర్లే పెండింగ్ ప్రాజెక్టులుగా పేరు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులది. దేశంలో ఎక్కడైనా పెండింగ్ ప్రాజెక్ట్ అని పేరు ఉంటుందా అధ్యక్షా? మాట్లాడితే కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టులని అనాలి. గత పాలకుల పుణ్యమా అని ప్రాజెక్టుల పేరు మారిపోయింది. మేము గెలిస్తే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని నినాదాలు చేసే వారు. మేము గెలిస్తే పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామనే దిశకు తీసుకువెళ్లిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులది. ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో ఆ పెండింగ్ ప్రాజెక్టులన్నీ కూడా రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి, మహబూబ్‌నగర్ ప్రాజెక్టులన్నీ కూడా పూర్తి చేసి 7 లక్షల ఎకరాలకు నీరందించిన చరిత్ర ఈరోజు టిఆర్ఎస్ పార్టీకి దక్కుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నట్లయితే ఆ ప్రాజెక్టులు పూర్తయ్యేవా అధ్యక్షా?

5.00 సా.

పోయిన సంవత్సరం మహబూబ్‌నగర్ జిల్లాకు 84 టిఎంసిల నీళ్లను అందించడం జరిగింది. భూములు

నెర్రెలు బారి, వలసల జిల్లాగా పేరుపొందిన పాలమూరు జిల్లాకు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టు ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు 84 టిఎంసిల కృష్ణానది నీళ్లను ఇవ్వడం వల్ల సస్యశ్యామలంగా మారిపోయింది. మార్కెట్‌కు ధాన్యం వస్తుంటే, మార్కెట్‌లో సరిపడా పంట పండినటువంటి జిల్లా, ఈ రోజు పాలమూరు జిల్లాగా మారింది. అలాంటి మహబూబ్‌నగర్ జిల్లాలో 2016-2017వ సంవత్సరంలో 478 చెరువులు, 2017-2018వ సంవత్సరంలో 706 చెరువులను నింపాము. గత సంవత్సరం 2018-19లో 933 చెరువులు నింపి కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ క్రింద ఏడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి వలసలు వాపస్ చేసిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదని నేను మనవి చేస్తున్నాను. ఆయ్యా మీ కాలంలో పాలమూరుకు వలసలు ఇచ్చారు. ఆకలి చావులు, రైతు ఆత్మహత్యలు ఇచ్చారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పసిడి పంటలు పండించే పాలమూరు జిల్లాగా మార్చాము. వలసలను వాపస్ తీసుకొచ్చిన చరిత్ర ఈరోజు తెలంగాణ ప్రభుత్వానికి ఉంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలా విషయాలు ఉన్నాయి. కానీ, సభలో ప్రతిపక్ష సభ్యులు లేరు. గౌరవ సభ్యులు ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమవుతున్నట్లు ప్రచారం చేస్తుంటారు. మేము 90శాతం పూర్తి చేశామని అంటున్నారు. మరి 90శాతం పూర్తి చేస్తే 30వేల ఎకరాలకు నీళ్లు ఎందుకు ఇవ్వలేదు? మీరు నిధులు మాత్రం 90శాతం ఖర్చు చేశారు. పనులు మాత్రం యాభై శాతమే చేశారు. మిగిలిన పనులన్నీ పూర్తి చేసి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి 2,652కోట్ల రూపాయలు ఖర్చు చేసి, 7లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాము. సభ్యులు మాట్లాడుతూ, మాట మాట్లాడితే కాళేశ్వరమేనా అని అంటున్నారు. వారికి అలా కనపడుతుంది. ఈ రోజు మహబూబ్‌నగర్ వెళ్లి చూడండి. అక్కడి శాసన సభ్యులను అడగండి. అక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులను, అక్కడి రైతాంగాన్ని అడగండి. వారి ముఖాల్లో, కళ్లల్లో ఆనందాన్ని చూడండి. పచ్చ కళ్లద్దాలు పెట్టుకుంటే లోకమంతా పచ్చగా కనపడినట్లు వీరికి కూడా పచ్చ కామెర్ల రోగం వచ్చినట్లుంది. అందుకే ఎంతైనా విమర్శ చేయడమే తప్పా, మంచి వినగలిగే స్థితి కానీ, గ్రహించ గలిగే స్థితిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లేనట్టు కనబడుతుంది.

మన రాష్ట్రంలో గత కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ హయాంలో సమైక్య పాలనలో చెరువులు, కుంటలు దెబ్బతింటే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత దేశంలో ఎవ్వరు చేయని విధంగా "మిషన్ కాకతీయ" కార్యక్రమం తీసుకొని రాష్ట్రంలోని చెరువులు, కుంటలకు పూర్వ వైభవం తీసుకువచ్చాము. మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా 27,584 చెరువులను తీసుకొని 26,690 చెరువులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశాం. ప్రజల భాగస్వామ్యంతో పూర్తి చేశాము. మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 14లక్షల 15వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించగలిగామని తెలియజేస్తున్నాను. మిషన్ కాకతీయ గురించి తెలంగాణ రాష్ట్రం మాత్రమే కాకుండా యావత్తు దేశం అంతా కూడా హర్షిస్తోంది. ఈ మధ్య కాలంలోనే కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ శాఖ మనకు బెస్ట్ ప్రాక్టీసెస్ ఇన్ వాటర్ కన్జర్వేషన్ క్రింద "మిషన్ కాకతీయ" కార్యక్రమానికి కేంద్రం అవార్డు ప్రకటించడం జరిగింది.

"మెగసెసె" అవార్డు గ్రహీత వాటర్‌మేన్ ఆఫ్ ఇండియాగా పేరు పొందిన రాజేందర్‌సింగ్ గారు మిషన్ కాకతీయ చెరువులు చూసి అభినందించి ఆయన జన్మదినాన్ని కూడా చెరువు కట్టల మీద జరుపుకోవడం జరిగింది. అదేవిధంగా 'The Father of Green Revolution' యం.యస్. స్వామినాథన్ గారు కూడా మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు. అదేవిధంగా "నీతిఆయోగ్" వైస్ ఛైర్మన్ అరవింద్ పనగారియా గారు కూడా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ చాలా అద్భుతమైన కార్యక్రమం అని, కేంద్రం కూడా ఐదు వేల కోట్ల రూపాయలు ఇవ్వాలని కేంద్రానికి సిఫారసు చేసి మన ప్రభుత్వం చేసిన మంచి పనిని వారు అభినందించారు. అదేవిధంగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కూడా తెలంగాణ ప్రభుత్వం చెరువులను, నీటి వనరులను కాపాడడానికి మిషన్ కాకతీయ లాంటి మంచి కార్యక్రమాన్ని చేయడం అభినందనీయం అని నిండు హైకోర్టులో చీఫ్ జస్టిస్ ప్రశంసించడం జరిగింది. మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని దేశ, విదేశాలు మరియు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్, సెంట్రల్ వాటర్ కమీషన్ వారందరు వచ్చి చూసి నేర్చుకొని, వారి వారి రాష్ట్రాల్లో దీన్ని అమలు చేయడం జరుగుతుంది.

అదేవిధంగా అమెరికాలోని మిచిగాన్ విశ్వవిద్యాలయం, చికాగో విశ్వవిద్యాలయం, ఇంటర్నేషనల్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, నాబార్డ్ సంస్థ అయినటువంటి న్యాస్కాన్స్ వారు కూడా మిషన్ కాకతీయ మీద అధ్యయనం చేసి మన పని తీరును వారు అభినందించడం జరిగింది. బ్రిటన్ దేశం నుంచి పార్లమెంట్ డెలిగేషన్ కూడా వచ్చి మిషన్ కాకతీయ పనులను చూసి అభినందించి పోయారు. ఇలా అనేక అవార్డులను, ప్రశంసలను తెలంగాణ ప్రభుత్వం పొందడం జరిగింది.

మిడ్‌మానేరు ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టారు. ఎనిమిది సంవత్సరాల నాలుగు నెలలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే, కేవలం 10పైసల వంతు మాత్రమే పని చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నర, నాలుగు నెలల్లోనే మిడ్‌మానేరు ప్రాజెక్టు పూర్తి చేసుకొని సిరిసిల్ల జిల్లాకు బ్రహ్మాండంగా త్రాగు, సాగునీరును అందించుకోవడం జరిగింది. మిడ్‌మానేరు ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 2006వ సంవత్సరంలో ప్రారంభించబడి 2014వరకు ఎనిమిది సంవత్సరాల కాలంలో వారు చేపట్టిన కాంక్రీటు పనులు 51వేల క్యూబిక్ మీటర్లు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు లక్షల ఏడువేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనిని పూర్తి చేసి మిడ్‌మానేరు ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మించి రాష్ట్ర రైతాంగానికి అంకితం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మిడ్‌మానేరు ప్రాజెక్టు గత ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కాలంలో ఖర్చు చేసినది 107కోట్ల రూపాయలైతే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రాజెక్టు పనుల మీద పెట్టిన ఖర్చు 617కోట్ల రూపాయలతో ప్రాజెక్టును పూర్తి చేశాము. ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీ ఏం చేస్తుంది, ఏం చేయలేదు, మాకు నిరుత్సాహం వస్తుందని వారు మాట్లాడుతున్నారు.

మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంకొక విప్లవాత్మకమైన గొప్ప నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వ కాలంలో కాల్వలకు, చెరువులకు ఓటీలు పెట్టేవారు కాదు. కాల్వలో నీరు ప్రవహిస్తున్న ప్రక్కన ఉన్న చెరువు ఎండిపోయేది. ఆ నీళ్లు వాడుకుంటే కృష్ణా, గోదావరిలో నీళ్లు రావనే బాధ. వాళ్లకు ఎక్కడ నీళ్లు తగ్గుతాయనే బాధ. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపక్షనాయకులు ఏనాడు మాట్లాడిన పరిస్థితి ఉండేది కాదు. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో ఉన్న మేజర్, మిడియం, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాల్వల కింద 3,300 ఓటీలు నిర్మించి, 8,800 చెరువులు నింపే గొప్ప నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. చాలా వరకు ఓటీలు పూర్తి చేసుకొని దాని ద్వారా చెరువులను నింపే కార్యక్రమం కూడా జరుగుతోంది. ఈ ఓటీలు పెట్టడం ద్వారా వర్షం వచ్చినా, రాకపోయినా, కాలం అయినా కాకపోయిన ఇరిగేషన్ స్కీం ల ద్వారా వచ్చే నీళ్లతో చెరువులు నింపడం ద్వారా మత్స్య సంపద, భూగర్భ జలాలు పెరగడం, రైతాంగానికి పంటలు పండే గొప్ప నిర్ణయాన్ని రైతు బిడ్డగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. ఈ రోజు గౌరవ సభ్యులు రాజ్‌గోపాల్ రెడ్డి గారు వచ్చారు సంతోషం. వారు వినాలని అనుకున్నాను. వారు కాళేశ్వరం ప్రాజెక్టు టూరిస్టు కేంద్రంగా అయ్యిందని మాట్లాడుతున్నారు.

5.10 సా. అవును వాస్తవమే. ఈ ప్రభుత్వం చేసిన మంచి పనిని చూసి అభినందించడానికి వాళ్లు వస్తున్నారు. గతంలో ఏమి జరిగింది? రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రజలందరూ ఎక్కడికి పోయే వాళ్లు? నాగార్జునసాగర్‌కో, శ్రీశైలం డ్యాముకో వెళ్లేవారు. ఎలాంటి పరిస్థితి కల్పించారంటే, కనీసం పుష్కరాలు జరిగితే గోదావరి పుష్కరాలంటే రాజమండ్రికి పోవాలి, కృష్ణా పుష్కరాలంటే ఆంధ్రాకి పోవాలి. గోదావరి తెలంగాణాలోనే ఉంటుంది, కృష్ణా తెలంగాణాలోనే ఉంటుంది. ఆరోజు మీరు మాట్లాడే పరిస్థితుల్లో లేరు. గోదావరి, కృష్ణా జిల్లాల మాదిరిగా గోదావరి నది అన్నా, కృష్ణా నది అన్నా ఆంధ్రాకే పోవాలనే పరిస్థితి మీరు చేశారు. ఈ రోజు ఆ ప్రజానీకం మన గడ్డ మీద మన నీళ్లు చూడడానికి స్వచ్ఛందంగా పోతుంటే మీ కళ్లు మండుతున్నాయి. అక్కడికి పోయిన ప్రజలు, రైతాంగం ఆ ప్రాజెక్టును చూసి, ఆ నీళ్లను చూసిన తర్వాత వాళ్ల కళ్లల్లో ఆనందభాష్పాలు రాలుతుంటే, కాంగ్రెస్ నాయకుల కళ్లల్లో కన్నీళ్లు కారుతున్నాయి. నీళ్లు ఓర్వలేకపోతున్నారు. ఈ నీళ్లు రేపు కాలువల ద్వారా రైతాంగం పొలాల్లోకి పోతే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవు, మా అడ్రసు గల్లంతు అవుతుందని, ఇప్పటికే సభలో ప్రతిపక్షపాత్ర పోయింది, సిపిఐ, సిపిఎం పార్టీల

J-132-20

అడ్రసు ఈ సభలో గల్లంతు అయింది, రేపు మా పని కూడా అంతే అవుతుందనే ఆందోళన వాళ్లలో కనబడుతోంది.

ఈరోజు రాజగోపాల్‌రెడ్డి గారు అనేక విషయాలు మాట్లాడారు. వారు ఏమంటున్నారంటే, మాకు ప్రజా సమస్యలు అర్థం కావట. అసలు ప్రజా సమస్యలు, ప్రజల సంక్షేమం గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఆలోచించి ఉంటే పరిస్థితి ఈవిధంగా ఉండేది కాదు. మీరు భజనపరులు, మీకు ప్రజా సమస్యలు అర్థం కావన్నారు. నోటితో ఏదో ఒక డైలాగు కొడితే, రేపు పేపర్లలో హెడ్డింగు కోసం ఏదైనా మాట్లాడవచ్చు. మేము అంతకంటె ఎక్కువ మాట్లాడగలుగుతాం. కాని మాకు సంస్కారం ఉంది. మేము అలా మాట్లాడం. గౌరవం ఇవ్వడం, గౌరవం తీసుకోవడం మాకు తెలుసు. ఈ భారతదేశంలో ఎక్కడా జరగని ప్రజా సంక్షేమం ఎక్కడైనా జరుగుతోందంటే అది తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతోంది. మచ్చుకు కొన్ని ఉదాహరణలు చెబుతాను. వారు నోటికొచ్చినట్లు మాట్లాడారు కాబట్టి చెప్పవలసి వస్తోంది, వాస్తవానికి అవసరం లేకుండె. పెట్టుబడి సహాయం క్రింద రైతుకు ఎకరానికి రూ.10 వేలు ఇస్తున్న ప్రభుత్వం ఈదేశంలో, ఈ ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? అని అడుగుతున్నాను. రైతు సంక్షేమం గురించి ఈ దేశంలో, ఈ ప్రపంచంలో ఎవరైనా ఆలోచించారా అంటే అది ఒక్క టిఆర్ఎస్ ప్రభుత్వమే, మన ముఖ్యమంత్రి గారు మాత్రమేనని మనవి చేస్తున్నాను. రైతు బీమా గురించి ఎవరికైనా ఆలోచన వస్తుందా? కనీసం కలలోనైనా కలగంటారా కాంగ్రెస్ నాయకులు? ఒకగుంట ఉన్నా, ఐదు గుంటలున్నా, పది గుంటలున్నా, ఒక రైతు చనిపోతే ఆ కుటుంబం రోడ్డు మీద పడకుండా రూ.5 లక్షల చెక్కు వారం తిరగకుండానే రైతు దగ్గరకు పోతున్న విషయం ప్రజా సంక్షేమం కాదా? పోతలేవా చెక్కులు? మీ మునుగోడు నియోజకవర్గంలో పోతలేవా చెప్పండి. రైతు చనిపోతే పది రోజుల్లో రూ.5 లక్షల చెక్కు ఇస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. ఇప్పుడే మా విద్యుత్తు శాఖామంత్రి జగదీష్‌రెడ్డి గారు చెప్పారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను, ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనైనా రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తును ఇస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందా? అని అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ పంజాబు, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో అధికారంలో ఉంది కదా, ఎక్కడైనా ఇస్తున్నారా? ఈ దేశానికే ఒక మోడల్ టిఆర్ఎస్ ప్రభుత్వం. రైతు సంక్షేమ ప్రభుత్వం, రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇచ్చిన నిజమైన రైతు పక్షపాత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. ఆ రైతుల కోసం మిషన్ కాకతీయ కార్యక్రమం తీసుకొచ్చి వేలాది చెరువులను యుద్ధప్రాతిపదికగా పూర్తి చేసి, వాటిని బాగు చేసిన ప్రభుత్వం ఇది. మీకసలు ఎప్పుడైనా ఆలోచన వచ్చిందా? అసలు మీ ప్రభుత్వ హయాములో ఏనాడైనా ఈ చెరువులను, తూములను, అలుగులను, కాలువలను మరమ్మత్తు చేయాలనే ఆలోచన కలిగిందా? రాజగోపాల్‌రెడ్డి గారిది నల్గొండ జిల్లా. వాళ్ల నల్గొండ జిల్లాలో దాదాపు వేలాది చెరువులున్నాయి. మొత్తం నల్గొండ జిల్లాకు కాంగ్రెస్ పాలనలో ఒకే ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉండేవారు. సబ్జెక్టు టు కరెక్షన్, నల్గొండ జిల్లాలో ఐదు వేల చెరువులుంటాయి. ఐదు వేల చెరువులకు ఒకటే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ నల్గొండ జిల్లాలో భువనగిరి, దేవరకొండ, నల్గొండ, సూర్యాపేటలకు నలుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను పెట్టి, ఒక సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను పెట్టి జిల్లాలో ఉండే ఐదు వేల చెరువులను మరమ్మత్తు చేస్తే మీ అన్నగారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఇదే సభలో లేచి నిలబడి కాంగ్రెస్ హయాములో పనులు కాలేదు, మీరు మంచి పనులు చేస్తున్నారు, మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. రికార్డులు తీయండి, మీ అన్నగారే చెప్పారు. నల్గొండలో బత్తాయి మార్కెట్ కావాలంటే, నేను ఆనాడు మార్కెటింగ్ శాఖ మంత్రిగా శాంక్షన్ చేసి, నేనే కొబ్బరి కాయ కొట్టి ప్రారంభిస్తే, మీ అన్నగారు ఇదే సభలో లేచి నిలబడి, అయ్యా మీకు అభినందనలు, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు, మా కాంగ్రెస్ ముఖ్యమంత్రులను పదిసార్లు అడిగినా మాకు బత్తాయి మార్కెట్ ఇవ్వలేదు, మీరిచ్చారు. నకిరేకల్‌లో నిమ్మకాయల మార్కెట్ ఇచ్చారు, మీకు అభినందనలు అని మీ అన్నగారు ఇదే శాసనసభలో నిలబడి చెప్పారు. అన్నగారు ప్రశంసిస్తారు, తమ్ముడు గారు విమర్శిస్తున్నారు, అది మీ విజ్ఞత.

మీరు సంక్షేమ కార్యక్రమాలు చేయడం లేదు, మీదగ్గర పైసలు ఎక్కడున్నాయి, మీరేమి చేస్తున్నారు, మీరు భజనపరులు అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీలకు చెందిన ఒక పేదింటి ఆడపిల్ల పెళ్లికి రూ.1,00,116 సహాయం చేసే ప్రభుత్వం ఈ దేశంలో ఏదైనా ఉందా అని అడుగుతున్నాను. మీరు పంచడం

లేదా కళ్యాణలక్ష్మి చెక్కులు? మీరు కళ్యాణలక్ష్మి చెక్కుల మీద సంతకాలు పెట్టి పంచడం లేదా? మేము ఈరోజు పారదర్శకంగా ఉన్నాం కనుక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలైనా కళ్యాణ లక్ష్మి చెక్కులపై సంతకాలు పెట్టే అవకాశం ఇచ్చాం రాజగోపాల్‌రెడ్డి గారూ. మీదగ్గర మాపార్టీకి చెందిన జిల్లా మంత్రికి ఆ అవకాశం పెట్టుకొని మేము చేయవచ్చు. కానీ మాకు విజ్ఞత ఉంది, గౌరవం ఉంది, సంస్కారం ఉంది కనుక ఏ పార్టీ ఎమ్మెల్యేలైనా కళ్యాణలక్ష్మి చెక్కులపై సంతకాలు పెట్టే అవకాశం ఇచ్చాం. ఎక్కడుంది సంక్షేమం అన్నారు, మీకు కనబడడం లేదా? కాంగ్రెస్ పార్టీ పాలనలో ఒక ఆడపిల్ల పెళ్లికి వెయ్యి రూపాయలైనా ఇచ్చారా? ఈ పథకం ఎన్నికల కోసం పెట్టలేదు. ఎన్నికల్లో మాట ఇవ్వలేదు మా ముఖ్యమంత్రి గారు. ఎన్నికలలో హామీ ఇవ్వకపోయినా పేద ప్రజల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కనుక గెలిచిన మొదటి సంవత్సరమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెచ్చిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. ఇప్పుడు చెప్పేది కొత్తగా చేస్తున్నది కాదు, పక్క రాష్ట్రాలలో చేసింది కాదు. భారతదేశంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి చేయని పథకాల గురించే చెబుతున్నాను. అసలు హిస్టరీ చెబితే చాలా పెద్దగా ఉంది.

దేశంలో ఏడెనిమిది రాష్ట్రాలలో బీడీ కార్మికులు ఉంటారు. ఏ రాష్ట్రంలోనైనా ఈ బీడీ కార్మికుల అక్కాచెల్లెళ్లకు మనం ఇస్తున్నట్లుగా నెలకు రూ.2016ల భృతి ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా? కాంగ్రెస్ పార్టీ ఆరేడు రాష్ట్రాలలో అధికారంలో ఉంది కదా, ఎక్కడైనా ఇస్తున్నారా అని అడుగుతున్నాను. ఈ భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ పేద విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెడుతున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. మధ్యప్రదేశ్‌కి పోదామా, ఛత్తీస్‌ఘఢ్‌కి పోదామా, పంజాబుకి పోదామా, రాజస్థాన్‌కి పోదామా? అక్కడ మొత్తం దొడ్డు బియ్యంతో అన్నం పెడుతున్నారు. సన్నబియ్యంతో కడుపు నిండా అన్నం పెడుతున్న పేద ప్రజల ప్రభుత్వం, సంక్షేమ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. న్యాయవాదులు, జర్నలిస్టులు, బ్రాహ్మణుల సంక్షేమం గురించి ఆలోచించిన ప్రభుత్వం ఇది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల పిల్లలకు 661 గురుకుల పాఠశాలలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయంటే అవి తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయి. పేద పిల్లలకు మంచి కార్పోరేటు విద్య అందించాలని, హైదరాబాదు పబ్లిక్ స్కూల్ లేదా పెద్ద పెద్ద కార్పోరేటు స్కూల్స్‌లో లక్షలు ఖర్చు పెట్టి మా పిల్లలు, మీ పిల్లలు ఎలానైతే చదువుకుంటున్నారో, పల్లెల్లో ఉండే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ పిల్లలకు కూడా ఒక్కొక్కరికి లక్ష ఖర్చు పెట్టి 661 గురుకులాలు తెచ్చిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం.

2004లో,2009లో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో తండాలను గ్రామ పంచాయతీలను చేస్తామని ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చారు. ఆ విధంగా గిరిజనులను మోసం చేశారు. కానీ ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గోడు గూడెంను, కోయ గూడెంను, లంబాడీ తండాలను గ్రామ పంచాయితీలుగా చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 75 శాతం సబ్సిడీతో గొర్రెల పంపిణీ చేశాం. తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఇది కనబడడం లేదు కానీ కర్ణాటక కాంగ్రెస్ వాళ్లు మాత్రం వచ్చి మెచ్చుకున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవణ్ణ అనే బిసి వెల్ఫేర్ మంత్రి ఉండేవారు. ఆయన ఒకసారి హైదరాబాదుకు వచ్చి నాకు ఫోన్ చేసి, మీ ముఖ్యమంత్రి గారి అపాయింట్‌మెంటు కావాలని అడిగారు. ఎందుకని నేను అడిగితే, నేను గొల్ల కుర్మ జాతిలో పుట్టాను, మీదగ్గర గొల్లకుర్మలకు చేస్తున్నట్లుగా మాదగ్గర 75 శాతం సబ్సిడీతో మా గొల్లకుర్మలకు సహాయం చేయలేకపోయాం, మీ ముఖ్యమంత్రి గారిని కలిసి ఒక గొంగళి కప్పి ఆయనను అభినందించాలని అనుకుంటున్నానని అపాయింట్‌మెంటు అడిగారు. వారిని ముఖ్యమంత్రి గారి దగ్గరకు తీసుకుపోతే, ఆ కర్ణాటక కాంగ్రెస్ మంత్రి మన ముఖ్యమంత్రిగారికి ఒక గొంగడి కప్పి అభినందించి వెళ్లారు. వాళ్లను చూసైనా మీరు కళ్లు తెరవమని ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరుతున్నాను.

కేసీఆర్ కిట్ లాంటి పథకం దేశంలో ఎక్కడైనా ఉందా? ప్రభుత్వ దవాఖానాలో పిల్లలు పుడితే రూ.13వేలు ఇచ్చి, కేసీఆర్ కిట్ ఇచ్చి, ఆటో కిరాయి లేకుండా తల్లిని, పిల్లను ఇంటి దగ్గర దింపే గవర్నమెంటు ఈ దేశంలో ఎక్కడైనా ఉందా రాజగోపాల్ రెడ్డి గారూ? నల్గొండ దవాఖానాకు పోయి చూసిరాపో. కేసీఆర్ కిట్ ఇస్తున్నారా లేదా, ఆటో కిరాయి లేకుండా తల్లి, పిల్లను

ఇంటి దగ్గర దింపుతున్నారా లేదా అని చూసి రాపో. అప్పుడు నువ్వు కూడా భజన చేస్తావు. మంచిని మంచి అంటే ప్రజలు మెచ్చుకుంటారు. కాంగ్రెస్ పార్టీ హయాములో ఒకటి మాత్రం చేశారు. గల్లీగల్లీకి పేకాట క్లబ్బులు మాత్రం తెరిచారు. విచ్చలవిడిగా గుడుంబాను అమ్మిపెట్టారు. ఇసుకను మాత్రం మొత్తం మింగేశారు. ఇసుక మాఫియాల పేరు మీద రాష్ట్రానికి ఒక్క రూపాయి ఆదాయం రాకుండా కాంగ్రెస్ వాళ్లు చేశారు.

5.20 సా. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇసుక మీద సంవత్సరానికి 5 కోట్ల రూపాయల ఆదాయం వస్తే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంవత్సరానికి 800 కోట్ల రూపాయల ఆదాయాన్ని తెచ్చాము. అప్పుడు ఈ డబ్బంతా ఎక్కడికి పోయింది? ఈ 800 కోట్ల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని అడుగుతున్నాను.మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంవత్సరానికి ఇసుక మీద ఆదాయం 800 కోట్ల రూపాయలు తెచ్చాము, పేకాట క్లబ్బులను నిర్మూలించాము, గుడుంబాను నిర్మూలించాము. షీటీమ్స్‌ను పెట్టి మహిళలకు రక్షణ కల్పించాము. కర్నాటక, మహారాష్ట్రలు మన రాష్ట్రంలో ఏర్పాటు చేసిన షీటీమ్స్‌ను చూసి వారు కూడా షీ టీమ్స్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అంటే ఏ కార్యక్రమం చేసినా కూడా యావత్ దేశం ప్రశంసించడమే కాకుండా మన రాష్ట్రానికి వచ్చి నేర్చుకొని వెళ్లే విధంగా మా ప్రభుత్వం చేస్తున్నదనేది రాజగోపాల్‌రెడ్డి గారు మర్చిపోవద్దు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పంజాబ్ మంత్రి సిద్ధు మన రాష్ట్రానికి సందర్శనకు వచ్చిన సందర్భంలో మన రాష్ట్రంలో అవలంబిస్తున్న మైనింగ్ పాలసీ బాగుందని చెప్పి మనం అవలంభించిన పద్ధతులను అధ్యయనం చేసి పంజాబ్ రాష్ట్రంలో కూడా ప్రారంభించారు.

రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏం ప్రామిస్ చేసింది, ఏం బడ్జెట్ పెటిందని అన్నారు. కాబట్టి దానికి సంబంధించి నేను చెప్పదల్చుకున్నాను. మాకు మాట తప్పడం అనేది తెలియదు. మా నాయకుడు కేసీఆర్ గారు అన్న మాట ఏమిటంటే కేసీఆర్ చచ్చుడో తెలంగాణ తెచ్చుడో అని అన్నారు. నేను తెలంగాణకు సంబంధించి మాట తప్పితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే వరకు ఎత్తిన జెండాను దించనని చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ సభ్యుల మాదిరిగా మాకు మాట తప్పడం రాదు. మేం ఏదైనా చెప్పామంటే దాని అమలుకు ఒకరోజు ఆలస్యం కావచ్చు గానీ తప్పనిసరిగా దానిని అమలుచేసి చూపిస్తాము. ఏం చెప్పారు, ఏం చేస్తున్నారని మమ్మల్ని కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంటున్నారు. కాబట్టి ముందుగా కాంగ్రెస్ పార్టీ సంగతి చెప్పిన తరువాత మా సంగతి చెబుతాను. ఎందుకంటే 2009 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు ఉంటే 2008 సంవత్సరంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం గురించి కాంగ్రెస్ పార్టీకి గుర్తుకొచ్చింది. నాలుగు జిల్లాలలో కొబ్బరికాయలు కొట్టారు. ఎక్కడికక్కడ శిలాఫలకాలు పెట్టి, పబ్లిక్ మీటింగులు పెట్టి, టి.విలలో యాడ్‌లు, పంచరంగుల పోస్టర్లను చూపిస్తూ ఇగ నీళ్లు వచ్చేస్తున్నాయని చెప్పడంతోబాటు నాలుగు సంవత్సరాలలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేసి తెలంగాణలో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు గెలిస్తేనే ప్రాణహిత ప్రాజెక్టు, కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే రైతులకు సాగునీరు వస్తుందని చెబితే తెలంగాణ ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు. మళ్లీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా జరిగిందేమంటే 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే నాలుగు సంవత్సరాల తరువాత ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు మీద వారు ఖర్చు పెట్టింది రూ.168 కోట్లు. కాంగ్రెస్ పార్టీ చెప్పినదేమో 38వేలా 500 కోట్ల రూపాయలతో ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేసి 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. అంటే ఈ రూ.168 కోట్ల చొప్పున 38వేలా 500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి తెలంగాణలో 16 లక్షల ఎకరాలకు సాగునీరు పారాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారి ముని మనవడు రావాలి. ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఖర్చు వృథా కాకుండా నీళ్లు లేని తమ్మిడిహట్టిని నీళ్లున్న మేడిగడ్డ దగ్గరికి మార్చుకొని అద్భుతంగా మూడు సంవత్సరాలలోనే పూర్తి చేసుకొని ప్రాజెక్టు అంటే ఏండ్లలోనే కట్టవచ్చుననే కొత్త డైరెక్షన్‌ను ఈ దేశానికి ఇచ్చాము. ఒక దశ, దిశ ఇచ్చాము. ప్రాజెక్టులు ఎలా కట్టొచ్చనేది మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించిన ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తొలి ఫలితం వచ్చింది. ఈ సంవత్సరం రబీ పంటకు నల్గొండ జిల్లాలోని సూర్యాపేట, కోదాడ వరకు నీళ్లు తెస్తాము. ఎస్సారెస్పీ స్టేజ్-II 4 లక్షల ఎకరాలు, ఎస్సారెస్పీ స్టేజ్-I 9 లక్షలా 68వేల ఎకరాలు, సరస్వతి, లక్ష్మి కెనాల్, గుత్పా అలీ సాగర్ వంటివన్నీ కలిపి ఈ సంవత్సరమే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పైన గోదావరిలో నీళ్లు రాకపోయినా 14 లక్షల ఎకరాలకు ఈ ప్రభుత్వం సాగునీరు అందించబోతున్నదని మనవి చేస్తున్నాను. ఇది తెలంగాణ ప్రభుత్వం సాధించినటువంటి విజయం. మేం చేసినటువంటి ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ అనేది దేశానికే ఒక కొత్త మోడల్, కొత్త ఆలోచన. కాలువను రిజర్వాయర్‌గా మార్చి అతి తక్కువ ఖర్చుతో, అతి తక్కువ సమయంలో ఎక్కువ సాగునీరు అందించగలిగిన ప్రాజెక్టు ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్‌ను పూర్తి చేసుకొని దీనిద్వారా 14 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వబోతున్నాము. ఇలాంటివి కాంగ్రెస్ పార్టీకి కలలో కూడా సాధ్యం కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ఇది సాధ్యమైన విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను.

రాజగోపాల్‌రెడ్డి గారు గ్రామ పంచాయతీల గురించి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఒక కొత్త ప్రణాళికను పెట్టారు, అది సాధ్యమయ్యేదా, గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా నిధులు లేవని చెప్పారు. రాజగోపాల్‌రెడ్డి గారికి ఎవరైనా తెలిసిన సర్పంచ్ ఉంటే ఫోన్‌చేసి విషయం తెలుసుకుంటే అర్థమవుతుంది. 30 రోజుల ప్రణాళిక కింద గ్రామాలన్నీ శుభ్రం అవుతున్నందుకు ప్రజలు సంతోషంగా ఉన్నారు. గ్రామాలలో మొండి గోడలు పోతున్నాయి. బ్రహ్మాండంగా హరితహారం కార్యక్రమం జరుగుతున్నది. ముఖ్యమంత్రి గారు మా ఆర్థిక శాఖకు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం XIV ఫైనాన్స్ కమిషన్ కింద ఎన్ని డబ్బులు ఇస్తున్నదో రాష్ట్రప్రభుత్వం నుంచి కూడా అన్ని నిధులు జమచేసి ప్రతినెలా ఉద్యోగులకు 1వ తారీఖున జీతం ఎలా వస్తున్నదో అదే పద్ధతిలో గ్రామ పంచాయతీలకు ప్రతినెలా రూ.339 కోట్లు విడుదల చేస్తున్నామనే విషయాన్ని సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటికే రెండు ఫేజ్‌ల నిధులు విడుదల చేశాము. ప్రతినెలా గ్రామ పంచాయతీలకు రూ.339 కోట్లు నిధులు విడుదల చేస్తున్నందున గ్రామ పంచాయతీలలో బ్రహ్మాండంగా డబ్బులు ఉన్నాయి. ఆ నిధులతోనే గ్రామాలలో 30 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారనే విషయం తెలియకపోతే తెలుసుకోమని గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారికి తెలియజేస్తున్నాను. నిన్న ఇదే సభలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు జగ్గారెడ్డి గారు లేచి మా ముఖ్యమంత్రి గారిని మెచ్చుకొని, దండం పెట్టారు. ఇలాంటి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల కథ ఏంటో అర్థం కాదు. మొన్న సిపిఐ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి గారు కాళేశ్వరం నీళ్లు వారి ఊరికి వచ్చాయని అక్కడికెళ్లి నెత్తిమీద ఆ నీళ్లను చల్లుకొని ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేయడమే కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టును వారి జన్మలో మర్చిపోనని అన్నట్లుగా వార్తాపత్రికలలో వస్తే నేను చదివాను. చాడ వెంకట్‌రెడ్డి గారు మెచ్చుకుంటారు, కాంగ్రెస్ పార్టీ సభ్యుడు జగ్గారెడ్డి గారు మెచ్చుకుంటారు, కర్నాటక రాష్ట్రం నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి రేవన్న మెచ్చుకుంటాడు, పంజాబ్ రాష్ట్రం నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సభ్యుడు సిద్ధు మెచ్చుకుంటాడు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మెచ్చుకుంటాడు, రాజగోపాల్‌రెడ్డి గారు మాత్రం విమర్శిస్తాడు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 12 లక్షలా 90వేల ఎకరాలకు కొత్త ఆయకట్టు ఇచ్చుకున్నాము. 1 లక్షా 7వేల ఎకరాలు మేజర్, మీడియం ఇరిగేషన్ కింద స్థిరీకరణ చేసుకున్నాము. మిషన్ కాకతీయ లాంటి కార్యక్రమాన్ని అమలు చేసుకొని 14 లక్షలా 15వేల ఎకరాల స్థిరీకరణ చేసుకోవడం జరిగింది. అదే విధంగా ప్రతిపక్ష సభ్యులు కేవలం బడ్జెట్‌లో కేటాయించిన నిధులు మాత్రమే చూశారు. కొంత లోన్‌ల కింద కూడా నిధులు ఉన్నాయి. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 8 వేలా 356 కోట్లు కేటాయించుకున్నాము. సీతారామ, పాలమూరు ఎత్తిపోతల కావచ్చు, కాళేశ్వరం కావచ్చు, దేవాదుల ప్రాజెక్టు కావచ్చు వీటికి వివిధ కార్పోరేషన్‌ల నుంచి కూడా రుణాలు ఉన్నాయి.

5.30 సా. దాని క్రింద రూ.12,302కోట్లు బడ్జెట్‌లో ఉన్నాయి. రెండూ కలిపి ఈ సంవత్సరం రూ.20,668కోట్లు సాగునీటి కొరకు ఖర్చు చేయబోతున్నాము. ఈ నిధుల ఖర్చు వల్ల పూర్తి చేయబడ్డ పనులతో కొత్తగా మరో 9,93,000 ఎకరాలకు వచ్చే ఖరీఫ్‌లో నీరందించే ఉద్దేశంతో ప్రభుత్వం

ముందుకు పోతుంది. ప్రతిపక్ష నాయకులు పెండింగ్ బిల్స్ గురించి మాట్లాడారు. కానీ, వారు చెప్పినంత పెండెన్సీ మాదగ్గర లేదు. ప్రభుత్వంలో ఎప్పుడైనా కొద్దిగా కుడి-ఎడమా జరుగుతుంది. రైతుబంధు క్రింద రైతులకు రూ.6,000కోట్లు ఇస్తున్నాము. ఋణ మాఫీ క్రింద రూ.6,000కోట్లు ఇవ్వబోతున్నాము. చేసిన పనులకు బిల్లులు కచ్చితంగా ఒక నెల అటు, ఇటూ జరుగుతుంది తప్ప, ప్రభుత్వం వెనుకకు పోయి, ఆగిపోయేటువంటి పరిస్థితి మాత్రం ఉండదు. వారు ఎలా చెబుతున్నారంటే, ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు కాబట్టి, పనులు ఆగుతున్నాయని అంటున్నారు. అసలు కారణాలేంటని ప్రతిపక్షాలు తెలుసుకోవాలి. పాలమూరు-రంగారెడ్డి పనులు ఆపాలని కోర్టుకు ఎవరు పోయారు? హైకోర్టులో, గ్రీన్ ట్రైబ్యునల్‌లో కేసులు వేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులే. ముందు నల్లగొండకో, మహబూబ్‌నగర్‌కో నీళ్లు రావాలని వారికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పి కోర్టులో ఉన్న కేసులను విత్‌డ్రా చేసుకొని రావాలని కోరుతున్నాను. అక్కడ మల్లన్నసాగర్ మీద కేసులు వేస్తారు, ఇక్కడ పాలమూరు మీద కేసులు వేస్తారు. ఒకవైపు కేసులు వేస్తారు, ఇంకోవైపు వారిని ప్రజలు నమ్మాలని పని అవుతలేదు అని ఎంతో అమాయకంగా అడుగుతారు. పనులు ఆపేది వీరే, మళ్లీ ఇక్కడకు వచ్చి పనులు అవుతలేవని ధర్నాలు చేసేవారు వీరే. ఇప్పుడు ప్రజలకు అన్నీ తెలిసిపోయాయి. మునుపటిలాగా లేరు ప్రజలు. వారేమీ అమాయకులు కారు, వారు చాలా తెలివైనటువంటి వారు. ఎవరు అడ్డం పడుతున్నారో, ఎవరు చిత్తశుద్ధితో పనులు చేస్తున్నారో అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారు. డిండి ప్రాజెక్టు విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. తప్పకుండా దానిని కూడా ముందుకు తీసుకొని పోతాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాల్లో ప్రాణహిత ప్రాజెక్టు పూర్తి చేస్తామని రూ.38,500కోట్లు కేటాయిస్తే, అందులో ఖర్చు పెట్టింది మాత్రం కేవలం రూ.163కోట్లు. నార్లపూర్ నుండి నీరివ్వాలా, వట్టెంల నుండి ఇవ్వాలా అనేది ప్రభుత్వం స్టడీ చేస్తుంది. అధ్యక్షా, డిండి విషయంలో నల్లగొండ జిల్లాకు ఎలా మేలు అవుతుందో అన్ని విషయాలు ఆలోచించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది, వారేమి భాద పడాల్సిన అవసరం లేదు.

తప్పకుండా డిండి ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తాం. దానిమీద ప్రభుత్వం ఇప్పటికే రూ.1,100కోట్లు ఖర్చు చేసింది. మిగతా నిధులు కూడా బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. పనులు వేగవంతం చేస్తాం, సోర్స్ ఏమిటనేది సాంకేతికంగా వారు గానీ, నేను గానీ చెప్పడానికి ఉండదు, ఇంజనీర్లు ఆలోచించి చెబుతారు. ఇప్పటికే కల్వకుర్తి ప్రాజెక్టును పూర్తి చేసుకొని దాని కింద నాలుగు లక్షల ఎకరాలకు నీరందిస్తున్నాం. రేపు పాలమూరు పూర్తయితే దాని క్రింద నీళ్లిచ్చేటప్పుడు జాలు నీళ్లు అనేటివి డిండి నదిలోకి బాగా వచ్చే అవకాశం ఉంది. ఆరేడు లక్షలు సాగు చేస్తున్నప్పుడు ఆ వాటర్ క్వాంటమ్ ఎంత, మనం ఇంకా ఎంత సప్లిమెంట్ చేయాలి, ఇప్పుడు ప్రతిపక్షాలు ప్రస్తావించిన దాంట్లో ఒక దాని క్రింద 14 కిలోమీటర్ల టన్నెల్ వస్తుంది, ఒకదాంట్లో 12 కిలోమీటర్ల టన్నెల్ వస్తుంది, ఇంకో ప్రాసెస్‌లో టన్నెలే లేకుండా వాగు ద్వారా సులువుగా తీసుకుపోయే అవకాశం ఉంది. కాబట్టి, ఆ రైతాంగం విషయంలో ఏది కరెక్ట్, వారికి ఏ రకంగా నీరిస్తే బాగుంటుందనే విషయాన్ని ఇంజనీర్లు స్టడీ చేస్తున్నారు. ఆ స్టడీ రిపోర్ట్ వచ్చిన వెనువెంటనే దానిని కూడా మేము పూర్తి చేస్తాం, దాని గురించి కూడా మీరు రంది పడాల్సిన అవసరం లేదని మీద్వారా గౌరవ సభ్యులు శ్రీ రాజగోపాల్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

వారిమీద మాకు కూడా గౌరవం ఉంది. కాకపోతే మర్యాద అనేది ఇచ్చి పుచ్చుకోవాలి. కచ్చితంగా ప్రతిపక్ష సభ్యులు ఎంత అడిగితే మాకు అంత మంచిది. ఈరోజు వారు మమ్మల్ని రెచ్చగొట్టారు గనుక, మేము చాలా విషయాలు చెప్పకోగలిగాము. అలా మాట్లాడకపోతే ఇన్ని విషయాలు మీకు చెప్పకపోయేవాన్ని, ఈసభ ద్వారా ప్రజలకు చెప్పుకునే అవకాశం మాకు లేకపోతుండేది. ఒక రకంగా ప్రతిపక్షం గట్టిగా ఉండాలనే కోరుకుంటాం తప్ప, విమర్శణాత్మకమైన ప్రతిపక్షం ఉండాలని అంటాం. కానీ, అడ్డగోలు మాట్లాడితే అభాసుపాలు అయ్యేది ప్రతిపక్షాలే అన్న విషయాన్ని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను. వాస్తవాలను మేము చెప్పిన తరువాత ఇప్పటికైనా నిజాలు గ్రహించి వారిచ్చిన కట్‌మోషన్స్ అన్ని విత్‌డ్రా చేసుకొని ఈ పద్దును ఏకగ్రీవంగా ఆమోదించాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావు గారంటే మాకు నమ్మకం, గౌరవం ఉంది. నీటిపారుదల శాఖ మంత్రివర్యులుగా గత ఐదు సంవత్సరాల కాలంలో రాత్రింబవళ్లు కష్టపడే పని రాక్షసుడు ఎవరంటే హరీష్‌రావు గారు. తెలంగాణలోని రాజకీయ నాయకుల్లో అత్యధికంగా నిద్రపోకుండా హార్డ్‌వర్క్ ఎవరు చేస్తారంటే హరీష్‌రావు గారు. నేను ఈరోజు పార్టీలకు అతీతంగా మెచ్చుకుంటున్నాను. కానీ, కష్టపడతాడని మెచ్చుకున్నంత మాత్రానా ప్రభుత్వానికి ఇష్టమైన ప్రాజెక్టులు ప్రయారిటీ బేసిస్‌లో పూర్తి చేసుకోవడానికి వేల కోట్ల రూపాయలు అప్పులు చేసుకుంటూ పూర్తి చేసుకొంటూ, మా జిల్లాకు సంబంధించిన ఉదయ సముద్రం ప్రాజెక్ట్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 90శాతం పనులు పూర్తి చేసుకుంటే గత ఆరు సంవత్సరాల్లో మిగతా 10 శాతం పనులు పూర్తి చేయకపోతే గౌరవ మంత్రివర్యులను అడగాలా, వద్దా. మా ప్రాంత ప్రజల మనోభావాలను నేను తెలియజేయాలా వద్దా చెప్పాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

అదే విధంగా 90శాతం ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులు 2014కి ముందే పూర్తయ్యాయి. కృష్ణా నదిలో నీళ్లు ఉన్నాయి. కాబట్టి, దానిని ఎందుకు పూర్తి చేయలేకపోయిందో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే, శ్రీశైలం సొరంగమార్గం ఆగిపోయిందని స్వయానా గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో తెలియజేయడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంత అద్భుతం సృష్టించినప్పుడు నల్లగొండ జిల్లా ప్రజలు చేసుకున్న పాపమేమని నేను అడుగుతున్నాను. ఇప్పటికే సొరంగ మార్గం పూర్తి చేసి ఉంటే నల్లగొండ ప్రజలు సంతోషించేవారని తమరికి తెలియజేస్తున్నాను.

మూసీ రివర్ వాటర్ మంచినీళ్లు కావు. అయితే, మూసీ రివర్ మీద మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించి భునియాదిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువ, పిలాయిపల్లి కాలువ విషయాలన్నీ గౌరవ మంత్రివర్యులకు తెలుసు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రూ. 250 కోట్లతో వాటి విస్తరణ పనులు చేపట్టి ఆరు సంవత్సరాలు పూర్తయింది. ఆ విస్తరణ కార్యక్రమం ఇంతవరకు చేయలేదంటే, మరి మాట్లాడాలా వద్దా? ఇక్కడున్న ఒక్క మనిషికేమో జవాబు ఇవ్వకుండా లేని మా అన్న గురించి మాట్లాడుతారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పదవి త్యాగం చేయడం జరిగింది.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు చెప్పినదాంట్లో వాస్తవం లేదు. వారు ఉదయ సముద్రం గురించి మాట్లాడుతూ 90శాతం పనులు పూర్తయ్యాయని చెప్పడం జరిగింది. ఎక్కడ 90శాతం పనులు పూర్తయ్యాయో వారు చెప్పాలి. కావాలంటే దానికి సంబంధించిన మొత్తం వివరాలు నేను పంపిస్తాను. ఉదయ సముద్రంలో 10.6కిలోమీటర్ల టన్నెల్ ఉంది. స్వయంగా నేను నాలుగుసార్లు ఆ ప్రాజెక్ట్ సైటుకి క్షేత్రస్థాయి పర్యటన చేయడం జరిగింది. నేను పూర్తి అవగాహనతో మాట్లాడుతున్నాను గానీ, అవగాహన లేకుండా మాట్లాడడం లేదు. కాంగ్రెస్ హయాంలో వారు ఏమిచేశారంటే, టన్నెల్ త్రవ్వకముందు, పంప్‌హౌజ్ త్వవ్వకముందు గడ్డమీద మోటార్లు పెట్టి బిల్లులు మాత్రం తీసుకున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ టన్నెల్ పనులు పూర్తి చేయడం జరిగింది. పంప్‌హౌజ్ తవ్వాం, రెండు మోటార్లు ఫిక్స్ చేశాం, రిజర్వాయర్ పూర్తయింది. ఇప్పుడు ఆ టన్నెల్ యొక్క లైనింగ్ పని పెండింగ్‌లో ఉంది. ఇంకొక 6.7కిలోమీటర్ల టన్నెల్ లైనింగ్ పని పెండింగ్‌లో ఉంది. ఈ పనులు గతంలో Mythos companyకి పనులు అప్పగించడం జరిగింది. ఆ Mythos Company మునిగిపోయిన తరువాత ILFS Companyగా మారింది. ఆ ILFS Company కూడా దివాళా తీసి ఆ పనులు NCLTకి వెళ్లాయి. దాంతో గత సంవత్సరమే ILFS Company పనులు రద్దు చేసి మరొక కొత్త కంపెనీకి ఇచ్చి లైనింగ్ పనులు పూర్తి చేసేటువంటి దశలో పనులు నడుస్తున్నాయి. ఇంకొక ఆరు కిలోమీటర్ల లైనింగ్ త్వరితగతిన పూర్తిచేసి ఉదయ సముద్రం ద్వారా నీళ్లు అందిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఏఎంఆర్‌పి టన్నెల్ విషయంలో కూడా మనం తవ్వుతున్న టన్నెల్ లాగా ఉంటే, ఎప్పుడో తవ్వేవాళ్లం. ఏఎంఆర్‌పి దాంట్లో టి-బీం సిస్టమ్ పెట్టడం ద్వారా మధ్యలో మనకు ఎక్కడా ఓపెనింగ్ లేకపోవడం ద్వారా రోజుకు పది మీటర్లకంటే ఎక్కువ పనులు జరగవు. అవుట్‌లెట్‌కి సంబంధించిన అవుట్‌లెట్ బేరింగ్ ఒకటి ఫెయిల్ అవ్వడం ద్వారా దానిని ఒక నెల క్రిందనే అమెరికా నుండి

తెప్పించడం జరిగింది. దానిని ఇప్పుడు ఫిట్ చేస్తున్నాము. ఇంకో నెలలో అది పూర్తవుతుంది. ఆ బేరింగ్ పోయినందుకు ఇప్పుడు ఏడు నెలల నుండి పని బంద్ అయింది. ఎందుకంటే బేరింగ్‌లో నట్టు పోయినా అమెరికా నుండే రావాలి. ఆ టిబీం అనేది బయటకు తీయరాదు, ఇంకోటి పెట్టరాదు. పని అంతా అయిపోయాక కూడా దానిని లోపలికే పంపించాలని గానీ, అది బయటకు రాదు. కాబట్టి, అటువంటి టెక్నాలజీ పెట్టడం ద్వారా ఇబ్బంది అయింది. దాంట్లో కూడా 43కిలోమీటర్లకు గాను, 33 కిలోమీటర్లు పూర్తయింది, ఇంకొక 10 కిలోమీటర్లు మాత్రమే ఉంది. ఆ ఫెయిల్ అయినటువంటి బేరింగ్‌ను కూడా తెప్పించి పనులు పూర్తి చేయడం జరుగుతుంది.

టన్నెల్-2 7.2కిలోమీటర్లు ఉంటే, మొత్తం 7.2కిలోమీటర్లు పూర్తయింది. వీలైనంత తొందరగా దానిని పూర్తి చేస్తాం. వారు చెప్పింది ఎట్లా ఉందంటే, తెలంగాణ వచ్చిన తరువాత మేము పనేమి చేయలేదు, మొత్తానికే పనులు బంద్ చేశారని అన్నారు. వాస్తవానికి తెలంగాణ వచ్చిన తరువాత ఏఎంఆర్‌పి సొరంగం పనుల మీద రూ.935కోట్లు ప్రభుత్వం ఇప్పటివరకు ఖర్చు చేసింది.

5.40 సా. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సొరంగ పనుల కొరకు ఇప్పటివరకు రూ.935 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. ఇంకా మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

తరువాత మా గౌరవ సభ్యులు యువకుడు, ఉత్సాహవంతుడు బాల్కసుమన్‌గారు నేను చెప్పే సమాధానాన్ని ఆయనే చెప్పి, పని తగ్గించినందుకు తమ్ముడిని అభినందిస్తూ, ఆయన మూడు విషయాలు అడిగారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కొనసాగింపజేసి, మా చెన్నూరుకు, తూర్పు ఆదిలాబాద్‌కు నీళ్లు ఇవ్వాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తూర్పు ఆదిలాబాద్‌కు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో కేవలం 50 వేల ఎకరాలకు మాత్రమే నిర్దేశించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో స్థిరమైన నిర్ణయం తీసుకున్నారు. తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజి నిర్మిస్తాము. యాభైవేల ఎకరాలు కాదు, రెండు లక్షల ఎకరాలకు తూర్పు ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీరు అందిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులు బాల్కసుమన్‌గారు మరియు చిన్నయ్యగారికి తెలియజేస్తున్నాను.

అలాగే సుమన్‌గారు కొమరంభీం ప్రాజెక్టు గురించి అడిగారు. ఈ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. వచ్చే సంవత్సరం జూలై నాటికి పనులు పూర్తిచేసి, కొమరంభీం కింద పూర్తి ఆయకట్టుకు నీళ్లు అందిస్తామని తెలియజేస్తున్నాను. ఇది కాకుండా వారు ఇంకా ఏమన్నారంటే మా చెన్నూరుకి పూర్తి స్థాయిలో లిఫ్టులు పెట్టి, సాగు నీరు ఇవ్వాలన్నారు. తప్పకుండా ఈ విషయంలో సర్వే చేస్తాము. తూర్పు ఆదిలాబాద్‌కు తమ్మిడిహట్టి ద్వారా రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలనుకుంటున్నాము. దాని ద్వారా చాలావరకు కవరయ్యే వీలుంటుంది. అలా కానప్పుడు, గోదావరి ద్వారా లిఫ్టులు పెట్టి ఇవ్వడమా లేక మరొకటా అనేది ఇంజనీర్ల ద్వారా సర్వే చేయించి, వివరాలు తెప్పించి, తప్పకుండా సాధ్యాసాధ్యాలు గుర్తించి, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Replies are over. The question is:

DEMAND NO. II - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక మున్సిపల్ నగరాలు, పట్టణాల్లో డ్రైనేజ్ వ్యవస్థ నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా తయారైనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక మున్సిపల్ నగరాలు, పట్టణాల్లో రోడ్లు అస్తవ్యస్తంగా తయారైనప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

కలుషిత త్రాగు నీటి సరఫరా కారణంగా పలు మునిసిపాలిటీలలో ప్రజలు అవస్థలు పడుతున్నప్పటికి ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని పలు పట్టణాలలో మున్సిపల్ పార్కుల నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా తయారైనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పట్టణ గ్రంథాలయాలకు తగినన్ని నిధులను మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.3054,15,38,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

రాష్ట్రంలోని పట్టణ విభాగాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXXI - PANCHAYAT RAJ

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

పంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

సర్పంచ్‌లకు చెక్ పవర్‌ను ఇవ్వనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

చాలా గ్రామాల్లో పంచాయతీ కార్యవర్గాల ఖాళీలను భర్తీ చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

పంచాయతీ కార్యదర్శులకు సకాలంలో వేతనాలను చెల్లించనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

మండల పరిషత్‌లకు సకాలంలో నిధులను మంజూరు చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6700,17,33,000/- for Panchayat Raj Rs. 100/-

అనేక గ్రామ పంచాయతీలలో రహదారుల నిర్వహణ తీరు సక్రమంగా లేనందుకు నిరసనగా.

DEMAND NO. XXXII - RURAL DEVELOPMENT

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో రహదారుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో వీధి లైట్ల నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా ఉన్నందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో తాగు నీటి సరఫరా తీరు సక్రమంగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

గ్రామీణ పేదరిక నిర్మూలనలో భాగంగా 100 రోజుల పని దినాలను కల్పించడంలో లక్ష్యాలను చేరుకోలేకపోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

అనేక గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరు సక్రమంగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8384,60,23,000/- for Rural Development Rs. 100/-

గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించుటలో చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XI - ROADS AND BUILDINGS

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

పునరాకృతి లేదా పునః నిర్మాణం పేరుతో అనేక ప్రభుత్వ భవనాలను కూల్చివేతకు నిర్ణయాలను తీసుకుంటున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఫ్లై ఓవర్ల నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో రహదారులు అస్తవ్యస్తంగా తయారయినప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రోడ్లు భవనాల శాఖలో ఖాళీగా ఉన్న సాంకేతిక మరియు సాంకేతికేతర పోస్టుల భర్తీకి ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రాష్ట్రంలోని అనేక మారుమూల ప్రాంతాలకు సరైన రహదారి సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1336,42,04,000/- for Roads and Buildings Rs. 100/-

రోడ్లు భవనాలు శాఖ సిబ్బంది ప్రమోషన్ల విషయంలో సత్వర నిర్ణయాలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXIII - MAJOR AND MEDIUM IRRIGATION

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించబడే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

ప్రాజెక్టుల పునరాకృతి నెపంతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు నిరశనగా.

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

నిధుల కొరత కారణంగా కోయిల్ సాగర్ నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా మారినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష్యాల మేరకు వరద నీటి వృధాను అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనుల్లో పురోగతి లేనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7714,40,92,000/- for Major and Medium Irrigation Rs. 100/-

మంజీరా ఎత్తిపోతల పథకం పనుల్లో పురోగతి లేనందుకు నిరసనగా.

DEMAND NO. XXXIV - MINOR IRRIGATION

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

పూర్తి స్థాయిలో గొలుసు కట్టు చెరువులు–ప్రాజెక్ట్ కాలువల అనుసంధాన ప్రక్రియను పూర్తి చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

భూగర్భ జలాల రీచార్జింగ్‌కు అవసరమైన ప్రాంతాలను గుర్తింపు ప్రక్రియలో మందకొడితనానికి నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

రాష్ట్రంలో సూక్ష్మ సేద్య వ్యవస్థను పూర్తి స్థాయిలో విస్తరించనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

జల వనరుల నిర్వహణ, యాజమాన్య విభాగాల్లో నీటి వినియోగ సంఘాలకు పూర్తిగా భాగస్వామ్యాన్ని కల్పించడంలో విఫలం అవుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

సమగ్ర నీటివినియోగంలో మందకొడితనానికి నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.642,02.09,000/- for Minor Irrigation Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో చెక్‌డామ్‌ల ఆధునీకరణకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXV - ENERGY

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

ఇతర రాష్ట్రాలతో చేసుకుంటున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవినీతి జరుగుతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

అప్పుల ఊబిలో విద్యుత్ పంపిణి సంస్థలు కూరుకు పోతున్నప్పటికి ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో Prepaid విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

వివిధ ప్రభుత్వ శాఖలు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు పేరుకు పోతున్నందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ట్రాన్స్ ఫార్మర్లకు కంచెలను నిర్మింప చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.6283,45,17,000/- for Energy Rs. 100/-

గృహ వినియోగదారుల యొక్క విద్యుత్ మీటర్ల రీడింగ్ నమోదు ప్రక్రియలో నిర్లక్ష్య వైఖరి ఘటనలు చోటు చేసుకుంటున్నందుకు నిరసనగా.

(PAUSE)

The Motion was negatived and the Cut Motions were lost.

MR. SPEAKER:- I shall now put the demands for grants for voting.

The question is:

" That the Government be granted a sum not exceeding Rs.3054,15,38,000/- under

Demand No.XVII (17) – Municipal Administration and Urban Development. "

" That the Government be granted a sum not exceeding Rs.1336,42,04,000/- under Demand No.XI (11) – Roads and Buildings".

" That the Government be granted a sum not exceeding Rs.7714,40,92,000/- under Demand No.XXXIII (33) – Major and Medium Irrigation. "

" That the Government be granted a sum not exceeding Rs.642,02,09,000/- under Demand No.XXXIV (34) – Minor Irrigation. "

" That the Government be granted a sum not exceeding Rs.6283,45,17,000/- under Demand No.XXXV (35) – Energy. "

(PAUSE)

The Motions were adopted and the Demands were granted.

The House is adjourned to meet again on Wednesday, the 18th day of September, 2019 at 10.00 A.M.

(The House then adjourned at 5.44 P.M., to meet again on Wednesday, the 18th day of September, 2019 at 10.00 A.M.)

“PUBLISHED UNDER RULE 347 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA LEGISLATIVE ASSEMBLY AND PRINTED AT ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD.”